A.—(a) (b) and (c)-A statement is placed on the Table of the House.

Statement Placed on the Table of the House.

Statement showing the Number of Degree and Diploma Holders of Engineering Institutes Registered with Employment Exchanges.

S. No.	Employment Exchange	Registered Degree & Diploma holders trained and untrained	No. secured jobs.	*No. without jobs.	Steps taken to provide Employment
(1)	(2)	(3)	(4)	(5)	(6)
1.	Hyderabad	326	—	326	1. Of the Total 959 registered with the
2.	Kurnool	46	5	41	Employment Exchanges, almost all
3.	Nizamabad	23	1	18	the applications have been submitted
4.	Vijayavada	13	3	10	against vacancies notified by the
5.	Visakhapatnam	80	13	62	State P. W. D., Central P. W. D.,
6.	Warangal	32	—	32	Survey of India Training Direc-
7.	Adilabad	17	4	13	torate, and the Defence establish-
8.	Anantapur	38	1	24	ments. The results of selection in
9.	Chittoor	27	—	21	most cases are still awaited. 70 per-

(1)	(3)	(4)	(5)	(6)
10. Cuddapah	10	1	9	sons are already reported to have
11. Eluru	13	4	9	been selected and placed in employ-
12. Guntur	43	—	43	ment.
13. Kakinada	63	7	56	2. All suitable vacancies both within
14. Karimnagar	7	—	7	the purview of the Exchanges and
15. Khammam	12	1	8	those outside are brought to the
16. Mahaboobnagar	36	3	33	notice of the applicants and they are
17. Nalgonda	8	3	5	sponsored against these vacancies
18. Nellore	25	—	24	after taking their consent.
19. Sangareddy	7	1	6	3. The Employment officers establish
20. Srikakulam	9	2	7	personal contacts with private em-
21. Nagarjunsagar	71	20	51	ployers in particular and make spe-
22. University Employment Bureau, Osmania	20	—	19	cial efforts to secure employment for these personnel.
23. University Employment Bureau, Waltair	33	1	28	4. While technical personnel are in great demand in general, the adverse
24. Secunderabad	—	—	—	factors impeding the pace of employ-

(1)	(2)	(3)	(4)	(5)	(6)
25.	Employment Office, Handicapped, Hyderabad	—	—	—	ment of these personnel are the lack of nobility on the part of the applicants and their lack of work experience.
	Total :	959	70	852	

* The figures shown in the column excludes not only those who had secured employment but also those whose registrations have lapsed due to non-renewal. .

Number of Employment Exchanges

229—

3301 Q:—*Sri P. Subbaiah*:—Will the hon. Minister for Labour and Transport be pleased to state.

(a) the number of Employment Exchanges that are functioning in the State: and

(b) the number that are proposed to be opened by the end of this financial year?

A:—

(a) 22, Sir. One each at the District Headquarters of each district, one at Nagarjunasagar and one Special Employment Exchange for the physically handicapped at Hyderabad.

(b) None Sir,

PRIVILEGE MOTION

re : Remarks of the Vice-Chancellor of Sri Venkateswara University as quoted in the Indian Express dated the 3rd March, 1964.

Mr. Speaker:— The hon. Member Sri T. Viswanatham has given notice of a privilege motion. It reads like this:

"Dear Sir,

Please see passage marked 'A' in page 4 of the Indian Express dated 3rd March 1964. The remarks made by the Vice - Chancellor of Sree Venkateswara University as quoted in it affect the privileges of the Assembly. I wish to move that the matter be referred to the Privileges Committee.

I am also reading the extract from the Indian Express:

"Mr. Govindarajulu criticized the tendency among the politicians to interfere in educational matters He cited the case of the proposed Agricultural University in this connection. All parties were united that legislators should have a majority in the governing body of the university. Unless this kind of attitude changes the standard of education will be as it is."

That is the passage you (Mr. Viswanatham) are referring to ?

Sri T. Viswanatham:— Yes. (pause)

అధ్యక్షా, దీనిలో ఒక స్పిరిట్ కనిపిస్తున్నది. ఏమనిఅంటే – ఈ అసెంబ్లీలో ఉన్న మెంబర్స్ అందరూ ప్రతిదాంట్లో డామినేట్ చేద్దామనేఉద్దేశంతో ఉంటారు గాని, వాళ్ళముందు ఉన్న సమస్యలు మెరిట్ పై ఆలోచించే పెండన్సీలేదు అని. అందుచేత అ పెండన్సీ పోతేతప్ప లేకపోతే యీస్టాండర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ కూడా తగ్గిపోతుందని వారు చెప్పారు. అంటే, అసెంబ్లీమీద, లెజిస్లేటర్స్‌మీద ఆరోపించింది ఏమిటంటే – లెజిస్లేటర్స్ అంతమంది పొలిటీషియన్స్ అని పొలిటిషియన్స్ అంటేనే దానికి ఒక (బేడ్ ఫ్లేవర్) ఉంది. పొలిటీషియన్స్ అంటే నమ్మలేనివాడు కాదు అని అందులో ఒక బెడ్ ఫ్లేవర్ ఎప్పుడూ కూడా ఉంటుంది. ఆ శబ్దానికి ఉన్న బెడ్ ఫ్లేవర్ అది.

Mr. Speaker:— About the word 'politicians', several writers have said several things.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— ఒక చిన్న bad flavour దాని సెనకఉంది. పొలిటీషియన్ అన్న టరమ్‌ఓ 'Politicians cannot be trusted'అని వ్రాస్తున్నాడు. లెజిస్లేటర్స్ అందరిని పొలిటీషియన్స్ అని వారు use చేశారు. లెజిస్లేటర్స్‌కు యీ విధమైన యాటిట్యూడ్ ఉన్నట్లయితే ఎడ్యుకేషన్ స్టాండర్స్‌ఆస్ని పడిపోతాయి అన్నారు. అంటే లెజిస్లేటర్స్‌కు సెన్స్ ఆఫ్ రెస్పాన్సిబిలిటీతో బిహేవ్

చేసే కెండస్సీలేదని ఆరోపణ చేశారు. మన కాన్స్టిట్యూషన్ క్రింద-మంచోచెడ్డో-లెజిస్లేటర్స్ చేతిలో మన యొక్క 3 కోట్ల 50 లక్షల ప్రజలయొక్క ఫార్ మ్యూన్ పెట్టారు. ఎకనమికల్ గానే గాక, పొలిటికల్ ఎడ్యుకేషనల్ అన్నికూడ వీరిచేతిలో ఉన్నివి. కాన్స్టిట్యూషన్ చేసినపుడు ప్రజల అందరియొక్క ఆమోదంతో జరిగింది. లెజిస్లేచర్ను ట్రస్ట్ చేయవచ్చును అని ఒక ఉద్దేశం ఉన్నది. ఇండివిడ్యువల్ గా ఒక్కొక్క వ్యక్తు ఏదైనా మనస్సులో మనవు రిజర్వేషన్స్ ఉన్నా, అవి ఎక్కడా పెద్దలైన వాయు చెప్పవలసినటువంటివి కావు. ఎందుచేతనంటే, మన రాష్ట్రానికి ఏదైతే సాంక్షన్ బాడీ అని మనం అనుకొంటున్నామో దానికి తగినటువంటి రెస్పెక్ట్ ఇచ్చే మో స్తుగా మనం మాట్లాడాలి. ఒకవేళ మాట్లాడటానికి ఇష్టం లేకపోతే ఊరు కోవాలి. అంతేగాని వాళ్ళయొక్క డిగ్నిటీకి ఎఫెక్ట చేసి, వాళ్ళకు ఉన్నటువంటి రెస్పెక్టను తగ్గించేటటువంటి రిఫ్లెక్షను ఏవైతే ఉన్నవో ఆ రిఫ్లెక్షన్స్ అన్నీకూడా అవి బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అవుతుందని ఇనివరకు చాలా ఉదాహరణలలో చెప్పారు. ఈ మధ్య యీ కెండస్సీస్ చాలా హెచ్చు అయినవని చెప్పటానికి తమ దృష్టికి యీ రోజు పత్రికలలో పడిన ఒక ఉత్తరమును తెస్తాను. ఈ కెండస్సీ – యీ విధంగా లెజిస్లేచర్యొక్క డిగ్నిటీ తగ్గించేటటువంటి రిఫ్లెక్షన్స్ మనం చెక్ చేయకపోతే ప్రాపర్ లైన్లో వచ్చేటటువంటి అనర్థం అరికట్టటంకోసం యీ రోజు పత్రికలలో లెటర్స్ టు ది ఎడిటర్లో ఉన్నటువంటి భాగం నేను చదివి తమకు వినిపిస్తున్నాను

"INDIAN EXPRESS Dated 17th March 1964: 'Our people's representatives may be right in imagining that what they say or do is automatically approved by all or most of the people they represent. But they should not forget that not all the people can appreciate all their speeches and actions — especially where decency is transgressed.

Actually the people are only too well aware of the notoriety and doggedness with which some of their representatives in the State Assemblies and Parliament have been behaving In fact, very few such sessions, now a days, take place without at least one demonstration of excessive aberration. What is worse, some of these self-righteous

individuals have been giving a poor account of themselves even outside the legislatures ' నేను మనవిచేసేది సాధారణులుకాని ఇటువంటి రిఫ్లెక్షన్స్ చేసినట్లయితే భరవాలేదు. కాని, వారు పెద్దవారు; వైస్ ఛాన్సలర్. ఆయనంటే వ్యక్తిగతంగా నాకు చాలా గౌరవం ఉంది. పెద్దవాళ్ళైన వారు ఇటువంటి రిమార్క్స్ చేసినట్లయితే అది తప్పకుండా అసెంబ్లీయొక్క డిగ్నిటీకి, యీ అసెంబ్లీయొక్క అధారిటికి ఎఫెక్ట్ అవుతుంది. అసెంబ్లీఅంటే ప్రజలకు ఒక కాన్ఫిడెన్స్ ఉండాలి. ఆ కాన్ఫిడెన్స్ తగ్గేవిధంగా ఇతరులు మాట్లాడితే ఇక్కడ మేము చేసే యత్నంఎడల ప్రజలలో విశ్వాసం తగ్గుతుంది కాబట్టి, ఇది కాము కమిటీ ఆఫ్ ప్రివిలేజ్ కు రిఫర్ చేయాలని ప్రార్థిస్తున్నాను.

Mr. Speaker:— You can seek the permission of the House.

Sri Tenneti Viswanatham:— I move for leave of the House that this matter for which I have given notice be referred to the Committee of Privileges.

Mr. Speaker then asked the Members who are in favour of leave being granted, to stand in their seats.'

(Forty -- four Members stood up)

Mr. Speaker: – You have got the requisite number for granting leave of the House. We can now proceed.

I think for discussion we might fix up some other time. Because you have got the leave of the House we have to go into the matter. I think I have to decide some other time.

Sri P. Sundaraiah: — Once leave is granted, it goes to the Privileges Committee and after the Privileges Committee submits its report then only discussion will take place in the House.'

Mr. Speaker:— Then I will refer it to the Privileges Committee. The rule itself is not clear. After once leave is granted, as to what should be done, the rule is not clear. What I feel is, once leave is granted the House will go into the question and decide. Whether it should be referred to the Privileges Committee or the House should decide, only the House itself should decide the matter.

Sri P. Sundarayya:— Anyway the qustion is 'that this should be sent to the Privileges Committee' విశ్వనాథంగారు అడిగింది – ప్రివిలేజ్ కమిటీకి పంపించేదానికి అనుమతి ఇవ్వాలనేది. ఎప్పుడైతే అనుమతి వచ్చిందో ...

Mr. Speaker:— He has been granted the leave for moving the motion. The question is whether the House should decide or whether the House will decide to send it to the Privileges Committee. The rule itself is not clear. I have gone through the rules and I will go through them again.

Sri Tenneti Viswanatham:— I moved 'That leave of the House be given for referring the matter to the Committee of Privileges'.

Sri P. Rajagopala Naidu:— Sir, discussion comes in whether to send it to the Privileges Committee or not;

Mr. Speaker:— Any how I will go through the rules.

Sri P.Sundarayya(Gannavaram):The rule may be ambiguous, as far as parliamentary procedures are concerned. The motion is moved that leave be granted and the question be referred to the Privileges Committee. It automatically goes to the Privileges Committee and only when the report comes the House will consider it.

Mr. Speaker:— After leave is granted, as to what should be done the rules are not clear.

Sri P. Sundarayya: – Practice shows what it is.

Mr. Speaker:— I go according to the previous practice.

శ్రీ పి. రాజగోపాలనాయుడు:— ఈ విషయంలో ఒకమాట చెప్పవలసి ఉన్నది. రూల్స్ అన్నీ ambiguous గా ఉన్నవి కాబట్టి...

Mr. Speaker:— Rules Committee has been constituted. Only it has to meet and discuss. It has already been constituted. Anyway I will decide about it. I will announce it in the House tomorrow or so.

BUSINESS OF THE HOUSE

Sri A. Venkateswara Rao:— I have given notice of another privilege motion regarding the arrest of Mr. K. L. Narasimha Rao and that is pending decision for a long time.

Mr. Speaker:— The file has not yet come to me. I will call for it.

Sri A. Venkateswara Rao:— It is already too late.

Mr. Speaker:— I understand from the Assistant Secretary that he is sending the file today. Most probably, tomorrow or day-after it will come.

Sri Vavilala Gopalakrishnayya:— There is one privilege motion in my name also, Sir. It is overdue.

Mr. Speaker:— You can speak to me in my chambers.

Sri Vavilala Gopalakrishnayya:— You have given me notice to move the motion.

Mr. Speaker:— You have received notice?

Sri Vavilala Gopalakrishnayya: – Yes, Sir.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE.

re : Strife betwcen the students and the Head Master of the Basic Training School, Mynampadu, Ongole Taluq.

శ్రీ జి. సి. కొండయ్య:— అధ్యక్షా, మైనంపాడు బేసిక్ ట్రయినింగ్ స్కూలు విషయం ఇవాళ ఆకస్మికంగా వచ్చిన సంగతి కాదు. ఒక సంవత్సరంనుండి ఆ స్కూలులో వివాదం జరుగుతున్నది. ఆ స్కూలులో ఒక హాస్టల్ ఉంటే, దానిని విద్యార్థులు ఒక వార్డెనుద్వారా మేనేజ్ చేస్తున్నప్పుడు నెలకు ఒకరికి 16 రు. ల ఖర్చుతో హాస్టల్ నడుస్తూవచ్చింది. దానిని హెడ్‌మాస్టర్ స్వాధీనం చేసుకొని నెలకు 20 రు. ఇవ్వకపోతే హాస్టలులో మీకు తిండిలేదని చెప్పి నిర్బంధం చేయటం ఎక్స్‌కర్షన్ అని డబ్బు వసూలుచేసి దానిని దుర్వినియోగంచేసి, విద్యార్థులు అడిగితే చెప్పకుండా పోవటం, గ్రామంలో రెండు కత్తులుంటే ఒక కత్తుకు యీ హెడ్‌మాస్టరు నాయకుడై విద్యార్థుల చేత చెట్టిచాకిరి చేయించుకోవటం జరుగుతూ వచ్చింది. ఇవి ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు విద్యార్థులు వరుసగా చెప్పుకొంటూ వచ్చినప్పటికీ, ప్రభుత్వంవీటికి ఏమీ సమాధానం చెప్పలేదు. ఆ విద్యార్థులు మొత్తం 200 మంది కలిసి నిరాహార దీక్ష పూని యీ అవ్యాయాన్ని పరిష్కారం చేయమని తెలియజేశారు. తరువాత, జిల్లా విద్యాధికారి, రీజనల్ డైరక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ – వీళ్ళందరు వచ్చి ఎంక్వయిరీ చేసినాడు పరిష్కారం చేయలేదు. దానిఫలితంగా ఆ విద్యాలయం క్లోజ్ చేసి 20 రోజులపైగా దాటిపోయింది. ఒక నెల రోజులలో పరీక్షలు ప్రారంభం కాబోతున్నవి. ఈ స్కూలు క్లోజ్ చేయడము వందలాది విద్యార్థుల భవిష్యత్తుకు నష్టము. సంవత్సరం రోజులుగా వివాదం జరుగుతున్నా. ఎవరిది అవ్యాయమో విచారించి, ఆ సమస్య పరిష్కారం చేయటానికి ప్రభుత్వం ప్రయత్నించకపోగా, దానిని ఆ రకంగా వదలివేయటం అన్నది విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం చేస్తున్నది. అందుకని ప్రభుత్వం

యీ విషయాన్ని తక్షణమే తీసుకొని అక్కడఉన్న హెడ్‌మాస్టరును ట్రాన్స్‌ఫర్ చేసి తరువాత కావాలంటే న్యాయాన్యాయములు విచారించుకోవచ్చును. ఇంకొక ఎఫెక్టివ్ హెడ్‌మాస్టర్‌ను వేసి మ్యాటర్ ఫంక్షన్ అయ్యేటట్లు చూడవలసినదిగాకోరుతూ యీ విషయాన్ని ప్రభుత్వదృష్టికి నేను తెస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ:— అధ్యక్షా, 1963 April 27 వ తేదీన నిరాహార దీక్ష చేశారు. D. P. I. Regional Director వారంతా వెళ్ళి విచారించిన తరువాత ఒక memorandum submit చేశారు. ఆ గోజునుంచే కత్తి సాధించే టందుకు ఆ head master ప్రయత్నం చేస్తూ ఉన్నాడు. Basic training school లో Village parties లో ఆయన ఒక పాత్ర వహిస్తున్నాడు ఆ పేటటు వంటిది తెలియడంతో Students ను కూడ దానిలో involve చేయాలనేది ఒక ప్రయత్నం Stipend లో Commission తీసుకుంటున్నాడు First aid training యిస్తానుని ఒక్కొక్క విద్యార్థి దగ్గర డబ్బు తీసుకొని 1400 రూపాయలు వసూలుచేసిన తరువాత గుంటూరునుంచి శేషగిరిరావుగారిని పిలిపించి 5 రోజులు ఆట్టి పెట్టి 300 రూపాయలు మాత్రం యిచ్చారు. తతిమా 1100 రూపాయలు ఏమి చేశాడో ఎవరికీ తెలియదు. Special fees అని collect చేస్తూ ఆ డబ్బు తినేస్తున్నాడు. ఫోటోతీయాలని తనకు యిష్టమైన వాళ్ళను పిలిపించి ఫోటోగ్రాఫర్‌కు యిచ్చే డబ్బులోకూడ కమిషన్ తీసుకోవడం, Hostel లో కట్టెలు మామూలుగా tender మీద కొంటూఉంటే - 9, 10 డబ్బాల కిరసనాయిలు ఖర్చు పెట్టడానికి పచ్చి కట్టెలు కొనుక్కువచ్చి పెట్టారు ఇట్లాంటి mismanagement చేసి basic training school యొక్క ఆశయాన్ని కూడ నెరవేర్చకుండా చివరికి విద్యార్థులు గత్యంతరములేక, మొత్తం 400 మంది school నుంచి వైటకు పోయినటువంటి పరిస్థితి ఏర్పండింది. ఇప్పుడు ఆ school మూసి వేయబడ్డది. 20 వ తేది పరీక్షలు అలాంటి పరిస్థితులలో ఈ విధంగా చేస్తున్నటువంటి ఆ Headmasterను అక్కడ ఉంచడంవల్ల school కు శ్రేయస్సు లేదని, వెంటనే ఆ Headmaster ను

transfer చేసి ఆ విద్యార్థులను తీసుకువచ్చి పరీక్షలు జరిపిస్తే మనం పెట్టినటువంటి basic school కొక్క- ఆశయం నెరవేరుతుంది. వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని Headmaster ను transfer చేసి, విద్యార్థులయొక్క- grievances పరిశీలించి training school సక్రమంగా నడవడానికి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

The Minister for Education (*Sri P. V. G. Raju*):— Due to ill-feelings between the Headmaster of the Government Basic Training School, Mynampadu village and the teacher trainees of that school, the students were on hunger strik from 23—2—1964.

The District Educational Officer, Bapatla, visited Mynampad on 25th February along with the B. D. O., Panchayat Samithi and had discussions with the gazetted Headmaster of the Basic Training School and the trainees of that school. The trainees expressed that they would call off their strike if the Headmaster was transferred from that place immediately. But before any action was taken the teacher — trainees left the school for their homes on 26th February. During the period of strike from 20th February to 11th March the Model Primary School attached to the Training School was functioning and even the training institution was not closed since all the staff were attending the school.

The Deputy Director of Public Instruction, Mr. V. Ramachandran, visited the place on 12th March 1964 and enquired into the matter. His report has been received by Government and the same is under examination. The teacher - trainees have called off the strike and have

since rejoined the school. The school is now functioning as usual.

re : The accident on 5th March, 1964 on the main road before the Branch Post Office, Himayatnagar, Hyderabad.

శ్రీ పి. రాజగోపాల్ నాయుడు :-ఆధ్యక్షా, హిమాయత్ నగర్ post-office ప్రక్క Hyderabad R. T. A. పెట్టినారు. Hyderabad, R. T. A. పెట్టినందువల్ల షుమారు 30, 40 లారీలు మొదలైన heavy vehicles అక్కడ నిలుస్తూ ఉంటాయి. అవి కొన్ని break ఉండేవి, కొన్ని break లేనివి. ఈ విధంగా పెట్టడంవల్ల చాల చిక్కు కలుగుతున్నది. అది liberty road కనుక చాల heavy traffiicఉంటుంది. ఆ ప్రక్కనే Italia School ఉన్నది. Kindergarden school ఉన్నది. చిన్నపిల్లలంతా అక్కడికి వెడుతూ ఉంటారు. ఈ విధంగా ఉండడంవల్ల చిన్న చిన్న accidents ఇంతకు ముందే అవుతున్నాయి. దీనిని ఎలా గవర్న మెంటు noticeకు తేవడం అని ఆలోచిస్తూ ఉంటిమి. 5th వాడు ఒక కారు పోతూ ఉన్నది. ఆ car No. A P X 3024. ఈ కారు ఒకవైపుకు వచ్చేసింది. అక్కడ ఒక ముసలాయన ఉన్నాడు. ఆ ముసలాయనకు బాగా దెబ్బ తగిలి రక్తం బాగా కారిపోయింది. హాస్పటల్‌కు తీసుకపోయేదానికి ప్రయత్నం చేశారు. అక్కడ R. T. A. ఉండడంవల్లనే ఈ విధంగా accidents జరుగుతున్నాయి. Main road మీద Traffic ఎక్కువ ఉన్నచోట పిల్లలందరు పారాడుతున్నచోట R.T.A. Officeను పెట్టి, అక్కడ 30, 40 vehicles ప్రతిదినం తెల్లవారినుంచి సాయంత్రం వరకు అలాగే నిలబడి ఉండేటట్లయితే cycles రావడానికిగాని, రిక్షాలు రావడానికికాని, చాల ఇబ్బందిగా ఉండి ఇలాంటి accidents అంతా జరిగేదానికి వీలుగా ఉన్నది. కనుక R T. A. Officeను అక్కడనుంచి వేరే మాయమూల ప్రాంతానికి తీసుకపోయేదానికి ప్రయత్నం చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ విధంగా ఎందుకు జరిగిందో ఈ విషయంలో enquiry చేసి తగిన చర్య తీసుకోవాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

Calling attention to matters of urgent public importance: re:- The accident on 5th March, 1964 on the main road before the branch post office, Himayathnagar, Hyderabad.

The Minister for Labour and Transport Sri B. V. Gurumurthy :—Sir, the hon. Member Mr. Naidu has sought to draw the attention of the Government to an alleged accident which took place on the 5th March, 1964 on the main road before the Himayatnagar Branch Post Office involving serious injuries to one of the pedestrains because number of vehicles are blocking the main road near the Regional Transport Authority Office located there.

Sri P. Rajagopala Naidu :— I will tell the name of the person - Mr. Rafiuddin.

Sri B. V. Gurumurthy :— It is not the name but the matter being reported to the nearest police station that comes to the notice of the Government.

The Government are not aware of the occurrence of the accident alleged to have taken place on 5—3—1964 on the main road before the Himayatnagar Branch Post Office. No report has been made to the Traffic Police also in this connection.

The office of the Secretary, Regional Transport Authority, Hyderabad, is at present located in Himayatnagar which is a built-up area and the width of the road is 30 feet. with footpath provided on either side. Vehicles coming to this office are being parked on only one side of the road leaving the rest of the road free for other vehicles traffic. The traffic there is regulated by a Traffic Police Constable regularly. A 'No Parking' board on the other side of the road has also been fixed.

As the present building wherein the office of the Secretary Regional Transport Authority, Hyderabad, is located is found to be insufficient and unsuitable, Government approved the proposal of the Transport Commissioner to shift the office of the Secretary, Regional Transport Authority, Hyderabad from the existing building and the Transport Commissioner has been asked to pursue the matter vigorously and arrange for shifting the office to some other convenient place, preferably beyond the busy localities of the city.

Business of the House

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఈమధ్య వ్యవసాయశాఖ మంత్రిగారు పాగాకు విషయంలో ఢిల్లీవెళ్ళి వచ్చినతరువాత statement చేస్తాము అన్నారు. వారు ఢిల్లీ వెళ్ళి మాట్లాడి వచ్చినారు. అది చాల ముఖ్యమైన విషయం. ఇప్పుడు ఏమి చేయాలి అనేదానికి రైతుకు guidanceగా ఉంటుంది. Statement చేస్తే అది ఒక రకమైన relief. అది ఏమి జరిగిందో Statement చేస్తాము అన్నారు. కనుక చేయమనండి.

Mr. Speaker :—The Minister for Agriculture is not here now.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఎప్పుడైనా సరే earlyగా.....

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—చీఫ్ మినిష్టర్ గారు కూడ వెళ్ళారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—చీఫ్ మినిస్టర్ గారుకూడ వెళ్ళారు గనుక వారు చేసినా ఫరవాలేదు.

Mr. Speaker :—The Chief Minister might have gone in connection with some other work. We do not know whether he has gone in connection with this matter. The Minister for Agriculture is the concerned Minister.

[The Minister for Labour and Transport Sri B. V. Gurumurthi, who was then seen leaving the House, was called back by the Speaker.]

Sri P. Sundarayya :—Hunger-strike is going on, and about 3000 workers are involved in this strike at Chilakalurpet.

Mr. Speaker :— I do not know to what date it is put.

శ్రీ పి. సుందరయ్య :—Call attention notice యిచ్చినప్పుడు దాని మీద ఏదైనా statement చేస్తారని ఆదుర్దాతో ఉంటాము. 7 రోజులు అయినా కూడ రాకుండాపోతే ఏమి?

Sri B. V. Gurumurthy :—I have received information. But it was not included in the agenda and I have not brought it. Tomorrow I will answer.

Mr. Speaker :—We will have it tomorrow.

శ్రీ వి. శ్రీకృష్ణ :—గుంటూరులో ఇలాంటి hunger-strike విషయమే దాదాపు 15 రోజులక్రితం మంత్రిగారుకూడ interest తీసికొని వ్రాశారు. కాని యిప్పటివరకు department information పంపించలేదంటే— hunger-strike ఎన్నాళ్ళు చేస్తారు? ఆ issue అక్కడ settle అయిపోయిందికూడా. ఇక్కడ Houseలో చెప్పడానికి మంత్రిగారికి department వాళ్ళు ఎందుకు పంపించలేదో వారు వరిశీలించాలి. దాదాపు 15 రోజులు అయిపోయింది. Hunger-strike issue ఆది. ఆది ఏమైనదో తెలియజేయాలి.

శ్రీ బి. వి. గురుమూర్తి :— ఇంతకు పూర్వం చెప్పినది అదే subject కదా!

శ్రీ పి. సుందరయ్య :—నేను చెప్పినది చిలకలూరిపేట లోనిది.

శ్రీ వి. శ్రీకృష్ణ :— నేను యిచ్చినది, Tobacco Companyలో ఉండే clerical staff, employees చేసినటువంటిది. దానిమీద నేను యిచ్చాను. Union ఆధ్యక్షులద్వారా, వావిలాలగోపాలకృష్ణయ్యగారుకూడ యిచ్చారు. మంత్రిగారుకూడ వెంటనే తెప్పిస్తామని చెప్పి ప్రయత్నం చేశారు. ఎందుకు రాలేదు? Hunger-strike settle అయిపోయిన తరువాత వారికి information పంపించకుండా యింతకాలం ఆగడానికి కారణం ఏమిటో పరిశీలించకపోతే ఈ Houseలో వాటికి... ..

శ్రీ బి. వి. గురుమూర్తి :— దానిని గురించే చెప్పినాను. సుందరయ్య గారు ఏది చెప్పినారో నాకు తెలియదు. నేను information కనుక్కుని మళ్ళీ మనవి చేస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— పొగాకు అమ్మకం విషయంలో చీఫ్ మినిస్టర్ గారు చెప్పాను— "నేను వెడుతున్నాను. ఆ issue గురించి నేను serious గా move అవుతున్నాను. వచ్చినతరువాత చెపుతాము" అన్నారు. అందువల్ల వారు అయినా చెప్పవచ్చు.

Sri K. Brahmananda Reddy:—I request the Minister for Agriculture to make a statement tomorrow, if possible.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1964–65.

Voting of Demands for Grants.

Demand No. 1 – *Land Revenue Rs.* 93,97,000/–

Demand No. X District Administration and Miscellaneous Rs. 5,76,22,000/–

Demand No. XLIII Compensation to Zamindars Rs. 48,64,500/–

Mr. Speaker:—Now, we will resume discussion on Revenue Demand. Mr. Sundarayya will continue his yesterday's speech and conclude in 5 or 10 minutes.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, నిన్న సమావేశం పూర్తిఅయ్యేటప్పుడు ముఖ్యమంత్రిగారు 4 కోట్ల, 80 లక్షలు వున్నది, అంతకుపైగా వున్నట్లయితే ఆలోచిస్తాం అన్నారు. కాని, వివరాలుమాత్రం యివ్వలేదని మేము అనుకుంటున్నాము.

తెలంగాణాలో యిదివరకే రేట్లు ఎక్కువగా వున్నాయి. ఇప్పుడు, మినిమమ్ మాక్సిమమ్ పెట్టేటప్పటికి, నూటికి నూరుపాళ్ళు పెంచేటప్పటికి తెలంగాణాలోని అన్ని కేటిగిరిభూములు మాక్సిమమ్‌కి పోతున్నవి. ఇదివరకే భారంవున్న వారిపై

మరింత భారంవేయడం ఏ మాత్రం న్యాయం కాదని చెబుతున్నాను. ఆచరణలో ప్రభుత్వం ఈ విషయాలేవీ దృష్టిలో పెట్టుకొనడం లేదు. అదేవిధంగా, సెలెక్ట్ కమిటీలో వున్నప్పుడు, ఆంధ్రప్రాంతంలో ఒక తరానికి తెలంగాణాలో ఆర్థణా అని equate చేశారు. దీనివలన అదనంగా పన్ను భారం వారిపై పడింది. భూ సారాన్ని బట్టి నీటి వనరులను బట్టి వేయకపోవడం వలన యిది భారంగా పరిణమిస్తున్నది. ఇలాంటి అనామలీస్ దీనిలో వున్నాయి.

చిన్న చిన్న కాల్వలు, నాగావతి మొదలైనవి 30 వేల ఎకరాలకు మించి వున్నవని మొదటి కేటగిరీలో చేర్చడం జరిగింది. సెలెక్ట్ కమిటీలో చాలా పర్యాయాలు ఎప్పుడు, లక్ష ఎకరాలకు మించిన ప్రాజెక్ట్‌క్రింద మాత్రం మొదటి తరం చేయాలని, మిగిలినవి యితర కేటగిరీస్‌లో పెట్టుతామని చెప్పడం జరిగింది. ప్రభుత్వం దానికి అంగీకరిస్తే, నాగావళిక్రింద రెండు రూపాయలు కట్టేవారు 15 రూపాయలు కట్టుకోవలసిన పరిస్థితి వచ్చివుండేది కాదు. గవర్నమెంటు యివన్నీ ఆలోచిస్తామని వాగ్దానం చేసింది. కాని చట్టం చేసేటప్పుడు ఏ కారణంచేతనో యివన్నీ వినక పోవడం జరిగింది. మన శాసనసభలో యిచ్చిన లెక్కలనుబట్టి ఈ అదనపు పన్నుల చట్టంవల్ల 6 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి గిట్టుబాటు అవుతుందని స్పష్టంగా తెలుస్తున్నది. ఇప్పుడు బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, నిన్న మొన్న రాజస్థాన్ రాష్ట్రాలన్నీకూడా ఎమర్జెన్సీ రాకముందు వేసిన అధికపన్నులు, సర్చార్జీని పూర్తిగా రద్దు చేసినప్పుడు మన గవర్నమెంటు 4 కోట్ల, 80 లక్షలు అంటూ ఆరున్నర కోట్లకు అదనంగావేసిన పన్నులను ఎందుకు రద్దుచేయటం లేదు? వెంటనే దానిని రద్దుచేయాలని మా కోరిక. కాని, ప్రభుత్వం 'చూస్తాం' అంటుందితప్ప ఆలోచించడం జరగడం లేదు. పూర్తిగా రద్దుచేయకపోతే, ఎంతవరకు రద్దు చేయదలచుకున్నారు? రైతాంగంపై భారం వున్నదని అంగీకరించిన తర్వాత 4, 5 లక్షల మేరకు తీసివేశాం అనిగాకుండా పూర్తిగా తీసివేయడానికి ప్రభుత్వానికున్న అభ్యంతరం ఏమిటి? ఒకవేళ పూర్తిగా తీసివెయ్యకపోతే సగం అయినా తీసివేశారా? అదేమీ చెప్పకుండా ముఖ్యమంత్రిగారు సత్యాగ్రహాన్ని ఆపుజెయ్యండి అనడం ఏ విధంగా సమంజసమని అడుగుతున్నాను. సత్యాగ్రహం అంటే ప్రభుత్వాన్ని స్తంభింపజేయడానికని కాదు. ప్రదర్శన రూపంగా ప్రజలు తమభావాన్ని ప్రభుత్వానికి తెలుపుకొనడం. లక్షమందికి పైగా ప్రజలు పన్నులభారం వున్నదని, యిందులో అనామలీస్ వున్నదని చెప్పినప్పుడు దానిని సాధ్యమైనంతవరకు తగ్గించడానికి కృషి చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. తగ్గించడానికి ప్రభుత్వం తయారుగా ఉన్నదా? పూర్తిగా తీసివెయ్యాలని మా కోరిక. పూర్తిగా కాకపోతే ఒకవంతు తీసివేశారా, మూడువంతులు తీసి

వేశారా, సగం తీసివేశారా, పాతిక వంతు తీసివేశారా, ఆకేమీ చెప్పకుండా ప్రభుత్వం ఊరుకొనడం న్యాయం కాదు.

బంజరులనుగురించి మా కోరికలను చెప్పాము. వాటిపైకూడా ప్రభుత్వం స్టేటు మెంటు చేయవలసి వున్నది. ఇదేమీ ప్రిస్టేజ్ సమస్య కాదు. ప్రభుత్వాన్ని స్థంభింపజేయాలని చేస్తున్నదేమీ కాదు. మంత్రిగారు అన్నట్లుగా యిదేమీ మేము పోగొట్టుకొన్న పలుకుబడిని చిటక్కులతో తిరిగి తెచ్చుకోవాలని కాదు. ఎన్నో సంవత్సరాలు కృషిచేస్తే వచ్చింది తప్ప యిదేమీ చిటక్కులతో వచ్చిన పలుకుబడి కాదనే విషయాన్ని గమనించాలి. అసలు ప్రభుత్వం కార్యాచరణ సమితితో, సత్యాగ్రహం చేస్తున్న వివిధ పార్టీలతో కూర్చుని చర్చించడానికి ఎందుకని తయారు కావడం లేదో అర్థం కావడంలేదు. మేము ఈ రకంగా యివ్వదలచుకున్నాం అని ప్రభుత్వం చెప్పవలసి ఉన్నది. ఇదేదో ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి చేస్తున్నదేమీ కాదు. సామాన్య రైతాంగం తమపైబడిన భారాన్ని గూర్చి చెప్పుకుంటున్నారు. అందువలన ప్రభుత్వం ఏమేరకు ఈ భారాన్ని తగ్గించడానికి తయారుగా వున్నదో, అవసరమైతే సత్యాగ్రహం చేస్తున్నవారితో సంప్రదించి, దానిని పరిష్కరించడానికి చూసుకోవాలని, యిదేమీ ప్రతిష్ఠ సమస్య కాదని మరొక సారి మనవిచేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, ఈ రెవిన్యూ డిమాండుపై దాదాపుగా 25 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ఈ డిమాండ్సు ప్రతిపాదిస్తూ, విపులంగా 63–64కు సంబంధించిన ఒక noteనుకూడా అందజేయడం జరిగింది. గత సంవత్సరం, ఈ సంవత్సరంకూడా– 61–62; 62–63; 63–64కు సంబంధించిన noteలో కూడా యిదే విధంగా యివ్వడం జరిగింది. ఆయితే, ప్రథమంలో 63–64కు సంబంధించిన note యివ్వడం జరిగింది. Policy matters గురించి ఏమీ చెప్పడం జరగలేదనే ఒక ఆక్షేపణ చేశారు కొంతమంది సభ్యులు. దానికి నే చెప్పేదేమంటే– రెవిన్యూడిపార్టుమెంటు పూర్తిగా అడ్మినిస్ట్రేషన్ సంబంధించిన వ్యవహారాలకు ఎక్కువ ప్రాముఖ్యం యిచ్చి నడిపించవలసి వుంటుంది. అంటే డిపార్టుమెంటుకు పాలసీ ఏమీ లేదని కాదు. పాలసీ తప్పకుండా వున్నది. అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన వ్యవహారాలకు హెచ్చుప్రాముఖ్యం ఇవ్వడం జరుగుతున్నది కాబట్టి 'అడ్మినిస్ట్రేషన్ నోట్' అని యివ్వడం జరిగింది. ఆ noteలోనే, 64–65లో ఏ లెజిస్లేషన్ తీసుకురావలసిన అవసరముంటుంది, దానిని ఏవిధంగా తీర్చిదిద్దుకోవలసి వుంటుంది, అది మనకు ఎంతవరకు దోహదకారిగా వుంటుంది అనే విషయాలుకూడా

చర్చించడం జరిగింది. దానిని అనుసరించి, నామకరణం ఆ విధంగా వున్నంత మాత్రాన దానికి అభ్యంతరం వుండకూడదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

అంతేగాక, బడ్జెట్ చర్చలకు సమాధానం చెబుతూ, కేవలం ఈ సభలోనే గాక, కౌన్సిల్‌లోకూడ ముఖ్యమంత్రిగారు కొన్ని విషయాలు, అడిషినల్ లాండ్ ఆసెస్ మెంటు ఆక్టుకు సంబంధించి, బంజరుభూముల పంపిణీ మొదలైన విషయాలన్ని క్లుప్తంగా, కొంతవరకు చెప్పారు. ఆ విషయాలన్నీ బహుశా గౌరవసభ్యులు గమనించి వుంటారు. అయితే, యిప్పుడు, ఈ noteలో వివరంగా యిచ్చిన వ్యవహారాలకు సంబంధించినంతవరకు, ప్రథమంలో నేను మనవిచేశాను. చివరిలోమాత్రం అడిషనల్ లాండ్ ఆసెస్ మెంటు అయితే నేమి, బంజరుభూములకు సంబంధించి అయితే నేమి మనవిచేస్తున్నాను. అయితే, గౌరవసభ్యులు చాలామంది పేర్కొన్న విషయాలను దృష్టిలో వుంచుకున్నప్పుడు— రైతులోకంలో ఒక అస్థిమిత పరిస్థితి ఏర్పడిందని, వారు ఎంతడబ్బు కట్టాలో తెలియని అనిశ్చిత విధానం వున్నదని, కట్టిన డబ్బుకు రశీదులు యివ్వడంలేదని, అందుకు ప్రభుత్వం సరియైన చర్యలు తీసుకోలేదని ఏవైతే ఆక్షేపణలు తెలిపారో, వాటిని అనుసరించి, ఆ noteలో చెప్పడం జరిగింది. పాస్ బుక్స్‌కు సంబంధించి యిదివరకు వాలంటరీగా వుండేది. ఇష్టంవచ్చినవారు తీసుకుంటున్నారు. అయితే విలేజ్ ఆఫీసర్స్ సక్రమంగా పంపిణీ చేయడం లేదని ఆక్షేపణ వచ్చింది. దానికి సంబంధించి, సక్రమమైన పద్ధతిలో అవి తప్పకుండా అందజేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. దానిని అమలులో పెట్టడానికి లెజిస్లేషనుకూడ అవసరం ఉంటుంది కనుక వచ్చేసమావేశంలో బిల్లు తెచ్చి పట్టాదారు పాస్ బుక్స్ కంపల్సరీగా రైతులందరకూ అందజేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అది అమలులోకి వచ్చినతరువాత గ్రామోద్యోగులు చేతిరశీదులిచ్చే రెవిన్యూ కలెక్షను చేయడానికి అవకాశం వుండదు. ఆ బిల్లు త్వరలోనే వస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—అధ్యక్షా, పాస్ బుక్స్ విషయమై లెజిస్లేషను కావాలంటున్నారు. లెజిస్లేషను కావాలా ? ఆ పాస్ బుక్స్ నేనుచూచాను. అవి ప్లిమ్సా వేపరుమీద, ప్లిమ్సా అట్టతో వున్నాయి. ఒక్క సంవత్సరం హాండిల్ చేస్తే అట్ట, కాగితాలుకూడ మిగలవు. దానికి లెజిస్లేషను అవసరం ఎందుకువచ్చింది ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— సభ్యులందరూ చాల విషయాలు చెప్పారు. నా సమాధానంలో చెప్పవలసి వుంటుంది. ప్రతి ఒక్క విషయానికి అప్పటికప్పుడే ఆక్షేపణ చెబితే కష్టం అవుతుంది. చివరలో ప్రశ్నలుగా వేస్తే సమా

వుంటుందో మిగతాది ఏ విధంగా పంపిణీ చేయాలో పరిశీలించడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను. ఇంతవరకు ఎంతభూమి యివ్వడం జరిగింది, యింకా ఎంత భూమి వుంది అని ప్రతిపక్ష నాయకులు అడుగుతున్నారు. దానికి సమాధానం చివరలో చెబుతాను. భూదాన, గ్రామదానముల బిల్లు జాయింటు సెలక్టు కమిటీ రిపోర్టు చేశాము. త్వరలోనే చట్టం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. పిక్నీ దారుల రైట్స్ గురించి గౌ. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడేటప్పుడు విమర్శ చేయడానికి అనుకూలంగా వున్న విషయాలే ఎత్తుకొన్నారు కాని మంచి విషయాలుకూడ వున్నప్పుడు కనీసం ఆ పేరైనా ఉచ్చరించడానికి కూడ వారు వెనుదీసినందుకు విచారం కలుగుతోంది. పిక్నీదారులు చాల రోజులనుంచి తమ రైట్సు ఎక్సర్‌సైజ్ చేసుకోనందున అటువంటి అవకాశం ప్రభుత్వ *suomotto* తీసుకొని పట్టాదారులుగా మార్చడానికి చట్టాలుకూడ చేసుకున్నాము. ప్రశిడెంటు అసెంటుకూడ వచ్చింది కనుక అమలు పెట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. పేస్టు లాండ్ రిక్లమేషన్ కమిటీ 22,000 ఎకరాలు 5,210 ఫామిలీస్‌కు యివ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇది సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీము కనుక ఇండియా గవర్నమెంటునుంచి కొంత సహాయం లభ్యం కొనున్నది. దాని ననుసరించి రిహాబిలిటేషను కావడానికి కూడ అవకాశం వున్నది. Adverse seasonal conditions — ప్రతి సంవత్సరం ఎదో ఒక జిల్లాలో వాతావరణ పరిస్థితులు తారుమారుగా ఉండడంవల్ల కొంత నష్టం అక్కడక్కడ కలుగుతూనేఉంది. వెంబడే కలెక్టర్లు, ఆర్-డి-వోలు, తహసిల్దారులు వెను వెంటనే వెళ్ళి చూచి intensive ఆజమాయిషీ చేసి liberalised rules apply చేసి రిమిషన్ ఇవ్వడం జరుగుతున్నది. రిమిషన్ మాత్రమేకాదు. Relief works కూడా ఇవ్వడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. Fire accidents ఎక్కడైక్కడ జరుగుతున్నాయో అక్కడకూడా relief ఇవ్వడం జరుగుతోంది. ఆ amount రు 30 లు నుంచి రు 50 లకు గత సంవత్సరమే enhance చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. Abolition of malguzari system and maqtedari system — వీటి విషయం ఇదివరకే మనవిచేశాము. ప్రశ్నల సమయంలో సమాధానం చెప్పడంకూడా జరిగింది. అది చివరిదశలలో ఉన్నది. త్వరగా రెగ్యులేషన్ issue చేయడమే మిగిలిఉంది. Law department వారు draft చేస్తున్నారు. ఇదివరకు draft చేసిన దానిలో contradictory terms ఉండడంవల్ల పునరాలోచన చేయాలని law department కు పంపారు. బహుశా వారం పదిరోజులలో రావచ్చును. రిగ్యులేషన్ issue చేసినపుడు మాల్ గుజారి సెటిల్‌మెంట్, మక్తేదారీ సెటిల్‌మెంట్ రెండింటికి స్వస్తి చెప్పడానికి మధ్యవర్తిత్వానికి

స్వస్తి చెప్పడానికి అవకాశం కల్పించుకున్నవారు అవుతామని మనవి చేస్తున్నాను. సర్వే, సెటిల్మెంటు భోగట్టా detailed గా ఇవ్వడం జరిగింది. అంతేకాదు, Rectification of survey errors గురించి శ్రీకాకుళం, విశాఖపట్నం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో rectification అవసరమని సర్వే జరిగినపుడు అందులో ఆక్కడక్కడా కొన్ని లోపాలు వచ్చాయని ప్రభుత్వ దృష్టికి గౌరవసభ్యులు తెచ్చినందున ఎవో limits పెట్టి వడేవడే extend చేసి చివరకు వచ్చిన అప్లికేషన్లు అన్నీ dispose of చేయాలని special staff ను జిల్లాలలో వేయడం జరిగింది. చాలా వరకు rectification ఇదివరకే జరిగినట్లు సమాచారం వచ్చింది. Extents విషయంలో పరిశీలన చేసి చేయాలి కనుక ఆ కార్యక్రమం ఆ జిల్లాలలో క్రమంగా జరుగుతుందని మనవి చేస్తున్నాను. Assessments లో కూడా వ్యత్యాసం ఉన్నచోట్ల క్రమంగా సరిచేయడానికి నాలుగైదు జిల్లాలలోను కార్యక్రమం జరుగుతోందని మనవి చేస్తున్నాను. Splitting of joint pattas విషయంలో చాలా సంవత్సరాలుగా చిక్కు ఉందని గౌరవసభ్యులు చెబుతూనే ఉన్నారు. వాటి విభజన జరుగకపోవడం వల్ల loans తీసుకోడానికి solvency certificates obtain చేయడానికి ఎంత ఎంతవరకు బాధ్యులో నిర్ణయం చేయడానికి జాయింటు పట్టాలువల్ల చిక్కులు వస్తున్నాయని ఇదివరకు తెలిసిన విషయమే. దానిని అనుసరించి జాయింటు పట్టాలను విభజన చేస్తేనే బాగుంటుంది. ఈ నాడు శాఖ పోయినా శీఘ్రమైనా జరగాలి. లేకపోతే partitions, sub-partitions చేసుకున్నప్పుడు ఎన్నో చిక్కులు వచ్చి ఏ రైతు స్వాధీనంలో ఎంతభూమి ఉన్నదో, కట్టబడిన శిస్తు ఎంతో తెలియక చిక్కులకు గురిఅవుతున్నారు కనుక జాయింటు పట్టాలను విభజన చేయాలని ప్రభుత్వం నిర్ణయంచేసి అమలులో పెట్టడానికి ప్రయత్నం చేస్తోందని మనవి చేస్తున్నాను. తెలంగాణా సీలింగ్ యాక్టుకు సంబంధించి పరిశీలన జరుగుతోంది. దీనికి నోటీసులు ఇవ్వవలసి ఉందనో ఆ formalities సందర్భంలో కొంతమేరకు కార్యక్రమం జరిగింది. మిగతాది ప్రభుత్వం అనుమతులో పెట్టడానికి ప్రయత్నం చేస్తోంది. Unified tenancy బిల్లు జాయింటు సెలక్టు కమిటీ ముందు ఉన్నది. దాదాపు జాయింటు సెలక్టు కమిటీ sittings అయిపోయాయి. త్వరలోనే పళ్ళ మందు ప్రవేశపెట్టడానికి ప్రయత్నం జరుగుతుందని మనవి చేస్తున్నాను. తెలంగాణాలో validation విషయం ఉంది. ఒక వ్యక్తినుంచి మరొక వ్యక్తికి భూములు పట్టినవి లేకుండా హస్తాంతరాలు జరిగాయి. వాటి విషయంలో పట్ట శాసన సభలలో చట్టం చేసుకోవలసి వచ్చింది. దానికి assent ఈ మధ్యనే ప్రసిడెంటునుంచి వచ్చింది. కనుక తూర్పు తీరాంధ్ర కొన్ని ప్రాంతాలలో పెడుతున్నారు. ఈ చట్టం abolition విషయాన్ని

ఇండియా గవర్నమెంటుకు వ్రాయడం జరిగింది. చిత్తు బిల్లు చేసి పంపాము. దానికి ఇండియా గవర్నమెంటునుంచి ఆమోదం రాగానే చట్టం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆంధ్ర ప్రాంతంలో చాలావరకు ఈ కార్యక్రమం చేయడం అయిపోయింది. తెలంగాణా ప్రాంతములో కూడా కొన్ని ప్రాంజిజన్సు abeyance చేయడంవల్ల నిలుపుదల అయినవి కనుక కార్యక్రమం సాగించవచ్చును. లా కమిషన్ ఏర్పాటు చేసుకున్న తరువాత లాండ్ రివెన్యూకోడ్, లాండ్ కోడ్ తయారు చేశారు. దానిని పంపించడం జరిగింది. లాండ్ రివెన్యూ కోడ్ ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. రివెన్యూ బోర్డు పరిశీలన జరిగింది. త్వరలోనే గవర్నమెంటు పరిశీలన చేసిన తరువాత తుది రూపం ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. లాండ్ కోడుకు రివెన్యూ బోర్డువారు పరిశీలన చేస్తున్నారు. తరువాత ప్రభుత్వానికి వస్తుంది. ప్రభుత్వం పరిశీలన చేసిన తరువాత రెండింటిని అమలులో పెట్టుటకంటూ లాండ్ రివెన్యూకోడ్, లాండ్ కోడునకు సంబంధించిన వ్యవహారాలను ఉభయ ప్రాంతాలలోను వేయివేరుగా ఉన్న చట్టాలను సమన్వయం చేసుకోవడానికి మనకు అవకాశం చిక్కుతుంది. ఎన్నో తోజుల క్రితం చేసుకున్న Board's standing ordersకు హైదరాబాదు లాండ్ రివెన్యూ యాక్టు, రూల్సుకున్నూ పరస్పరంగా ఉండే తేడాలను సమన్వయం చేసుకుని uniform legislation చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఎన్నో సంవత్సరాల క్రితం చేసుకున్న Board's standing orders ను మన పరిస్థితులకు అనుగుణంగా లేకుండా ఉండేవాటిని తీసివేసిన చారమవుతామని మనవి చేస్తున్నాను. బిలేజి ఆఫీసర్ల విషయంఉంది. నోట్‌లోకూడా ఉదహరించాము. ముఖ్యమైన విషయం, ఇదివరకే మనవి చేసినట్లుగా ఉన్నికృష్ణ కమిటీవి వేయడం, వారి రిపోర్టు ప్రభుత్వానికి రావడం జరిగింది. దానిని జాప్యం చేస్తున్నారని వెళ్ళారు. జాప్యం జరిగినది శాస్త్రప్రకారమే కాని ఎందుకల్లజరిగింది? ఒకరిని తీసివేసి ఫలానాకరిని పెట్టాలంటే తొందరగా చేయడానికి అవకాశం ఉంటుంది. కాన after effects ఏమి ఉంటాయో తూలంగా పరిశీలన చేసిన తరువాతనే చేయవలసి ఉంటుంది. తూలంగా పరిశీలన చేసిన తరువాతనే ఒక విన్నయానికి వస్తే బాగుంటుందనే ఉద్దేశంతో జాప్యం జరిగింది. దానిని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. త్వరలోనే నిర్ణయం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. వారి వేతనాల విషయంలో కూడా ఇదివరకు వారి వేతనాలు తప్పుపగా ఉన్నాయనే దృష్టితో 1962 వ సంవత్సరం నుంచి interim relief ఇవ్వడం జరిగింది. దాని క్రింద రూపాయి 82 అక్షరాలకు ఇవ్వడం జరిగింది. That is serving as a relief to some extent in the interim period, కర్ణాటలో చాలామంది గౌరవసభ్యులు అడవుల భూమిశిస్తు చట్టం గురించి

చెప్పారు. చట్టం అమలులోకి వచ్చేముందు సభలో చర్చించు కోవడం, చట్టం చేసుకున్న తరువాతకూడా హెచ్చుగా భారం ఉందని ప్రభుత్వ దృష్టికి గౌరవసభ్యులు తెచ్చిన తరువాత మరల సవరణ చట్టంకూడా తెచ్చి అమలుచేసిన విషయం అందరికి తెలుసును. ఆ సవరణ మూలంగా దాదాపు రెండు కోట్లు తగ్గిపోయిన విషయంకూడా మనకు తెలుసును. ఆది అమలులోనికి వచ్చిన తరువాత అక్కడక్కడ అనామలీస్ ప్రతి జిల్లాలోని శాసన సభ్యులను సమావేశపరచి వాటిని చాలావరకు తీసివేయడానికి కూడా ప్రయత్నం జరిగింది. వేరే కమిటీకూడా వేశారు. Classification of sources విషయంలో వ్యత్యాసం ఎక్కడెక్కడఉందో దానిని study చేయడానికి first member of the Board of Revenue, Chief Engineer లతో ఒక కమిటీవేసి ఏలేరు సిస్టమ్‌వంటి అనామలీస్‌ను పరిశీలనచేసి రిపోర్టు ఇవ్వాలని కోరాము. ఆ రిపోర్టు వచ్చిన తరువాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఏలేరు సిస్టమ్ మాత్రమేకాదు; ఆటువంటి వాటిలోని అనామలీస్‌ను సరిచేసుకోవడం జరుగుతుంది. అదనపు భూమిశిస్తు చట్టంవల్ల భారం హెచ్చుగా ఉందని సత్యాగ్రహం ప్రారంభమైనది. బంజరు భూముల పంపిణీ సక్రమంగా జరుగలేదు. పూర్తిగా జరుగలేదని ఆరోపణలు చేస్తూ సత్యాగ్రహం ప్రారంభమైనది, చాలా రోజులనుంచి జరుగుతోంది. ఈ సత్యాగ్రహం ఎంతవరకు సమంజసమనే విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. ఇదివరకే ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ సమయంలో సత్యాగ్రహం చేయడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం పై ఏమీ వత్తిడి తీసుకురావడం లేదని ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింప చేయడానికి ఏమీ ప్రయత్నం చేయడంలేదని ప్రతిపక్షనాయకులు చెప్పారు. వారి ఉద్దేశం ఆ విధంగా నైతే కావచ్చును. ప్రభుత్వ కార్యకలాపాలకు direct గాను indirect గాను సత్యాగ్రహం ఆటంకం కలిగిస్తున్నదా, లేదా? సత్యాగ్రహాన్ని watch చేయడానికి precautionary measures పోలీసువారు ఇతరులు తీసుకోవలసి వస్తున్నదా లేదా; మిగతా కార్యక్రమాలు వదలుకుని. ఈ కార్యక్రమంలో ఉండవలసి వస్తున్నందు ప్రభుత్వ యంత్రాంగాన్ని indirect గా స్తంభింప చేయడానికి దోహదం ఇస్తున్నదా లేదా అనేది ఆలోచిస్తే మిగతా కార్యక్రమాలు కుంటుపడుతున్నాయనే నిర్ణయానికి రాకతప్పదు.

అయితే ముఖ్యమంత్రిగారు కవున్సిల్‌లో చెప్పినారు, నాలుగుకోట్ల ఎనభై లక్షలకంటె హెచ్చుగా ఉన్నప్పుడు తీసివేస్తామని చెప్పినారు. దానిపైన సుందరయ్యగారు తలపెట్టిన ఆరుకోట్ల యాభయి లక్షలవరకు యిప్పుడు వేసిన పన్ను ఉన్నదా

ధానం చెబుతాను వాలంటరీగా వున్నదానిని కంపల్సరీ చేయబోతున్నాము కనుక లెజిస్లేషను అవసరం వుంది. కంపల్సరీగా అయితే లెజిస్లేషను అవసరం లేదు. కంపల్సరీ అన్నప్పుడు ఎగ్జిక్యూటివ్ ఇన్‌స్ట్రక్షన్సు యివ్వడానికి అవకాశం లేదుకనుక లెజిస్లేషను అవసరం అని మనవి చేస్తున్నాను.

సీజనల్ రెమిషన్స్ విషయం ఇందులో పేర్కొన్నాము. రిమిషను రూల్సు గురించి ప్రతిపక్ష నాయకులు కొంత చర్చించారు. లిబరలైజేషను ఆనేపదం వుంది కాని లిబరలైజేషను ఎక్కడా కనుపించడం లేదన్నారు. అదిమాత్రం న్యాయం కాదని మనవిచేస్తున్నాను. జిల్లాల గౌరవ సభ్యులు వున్నారు. వారి వడిగితే వివరాలు తెలుస్తాయి. 4 మాండ్స్‌కు తక్కువవుంటే ఫుల్ రెమిషను యివ్వడానికి అవకాశం వుంటుందని చెప్పాము. 1/4 వుంటే ఫుల్ రెమిషను యివ్వాలనేదానిని మాండ్స్‌లోకి కన్వర్టు చేయడం జరిగింది. ఇంతవరకు రూల్సు ప్రకారం కలెక్టర్సు తమ యిష్టం వచ్చినట్లుగా జిల్లాల్లో ఒకేవిధంగా నిర్వచనం చేస్తున్నారు. దానివల్ల రైతుకి నష్టం కలుగుతున్నది కనుక– తూర్పుగోదావరి జిల్లాలో రెమిషను యివ్వడానికి అరబస్తా వుంటే యిస్తున్నారు. ఆ నిర్వచనం ప్రకారం అరబస్తా పంటవుంటే రెమిషను యివ్వడం జరుగుతోంది. 4 మాండ్స్ అంటే 2 బస్తాలు అవుతాయి. అరబస్తా నుంచి 2 బస్తాలవరకు రెమిషను యివ్వడానికి ఒక యూనిటుగా ఏర్పాటు చేయబడింది. ఆవిధంగా రెమిషను రూల్సు లిబరలైజు చేయడం జరిగింది. ఇదేకాక 4 కుంచి 6 అణాలవరకువున్నప్పుడు– ఇవన్నీ అందులో చేర్చడం జరిగింది. వైడ్ స్ప్రెడ్ కెలామిటీ వచ్చినప్పుడు యిన్వెస్టిగేషన్ అజమాయిషీ చేయించి, రిపోర్టులు తెప్పించి లిబరలైజ్డు రూల్సు ఆప్లయి చేయడానికి ప్రయత్నం జరుగుతోంది కనుక ఆడిషనల్ అసెస్మెంటు ఆక్టు వచ్చినతరువాత లాండ్ రెవిన్యూ పెరిగినందువల్ల రూల్సు లిబరైజు చేస్తే బాగుంటుందనే వుద్దేశంతో యీ రూల్సు అమల్లో పెట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇరిగ్యులర్ ఇరిగేషను జరిగితే పెనాల్టీల గురించి చాలసార్లు చెప్పాను. రైతులపై మోయలేనిభారం వేయాలనేది ప్రభుత్వం వుద్దేశంకాదు. కాని, ఒరిజినల్ ఆయకట్టుదాయకు అన్యాయం జరగకూడదు. వాటర్స్ అవైలబిలిటీవున్నా, లేకపోయినా ఇరెగ్యులర్ ఇరిగేషను హెచ్చు అయినందున కంప్లయింట్స్ వస్తున్నాయి. దీనికి సంబంధించి కొన్ని సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. చీఫ్ ఇంజనీర్లు, రెవిన్యూబోర్డు మెంబర్సు, పి. డబ్లూ. డి. మంత్రిగారు—అందరూకూర్చుని చర్చించడం జరిగింది. పెనాల్టీలు వేయడంవల్ల రైతులపై భారం పడుతుందని ప్రభుత్వానికి తెలియక పోలేదు. చట్టాలను ఉల్లంఘించడం అరికట్టాలి. అందుకు పెనాల్టీలు తప్ప మరొక

మార్గం లేదు కనుక ఆవిధంగా చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాలలో పెనాల్టీలు 20 రెట్లు వేసినప్పుడు — జమాబంది ఆఫీసరులకు డిస్క్రిషనరీ పవర్స్ వున్నందువల్ల 18 రెట్లు, 19 రెట్లు రెమిట్ చేసి, ఒకటి, రెండు వంతులు వసూలు చేయడం జరుగుతోంది. ఇరిగ్యులర్ ఇరిగేషను అరికట్టడానికి అవకాశం లేకపోతున్నదని గత సంవత్సరం ఆ డిస్క్రిషనరీ పవర్స్ తీసేయడం జరిగింది. ఆ తరువాత భారం హెచ్చుగా వున్నదని శాసనసభ్యులు నా దృష్టికి తెచ్చిన తరువాత, ఇరిగ్యులర్ ఇరిగేషను మొదటిసారి చేస్తే కొంత అవకాశం యిచ్చి, రెండవసారి, మూడవసారి అదే విధంగా కొనసాగిస్తుంటే హెచ్చు పెనాల్టీలు వేయడానికి నిర్ణయాలు తీసుకొని కలెక్టరులకు, జమాబంది ఆఫీసరులకు ఉత్తరువులు పంపించడం జరిగింది. అది గౌరవ సభ్యులందరికీ తెలపడం జరిగింది. జమాబందికి వచ్చిన రైతులకు సక్రమంగా ప్రచారం చేయవలసిందని ఆదేశాలివ్వడంకూడా జరిగింది. వచ్చే సంవత్సరంనుంచి యీవిధంగా ఇరిగ్యులర్ ఇరిగేషను జరిగితే పెనాల్టీలు తప్పకుండా వేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం డిస్క్రిషనరీ పవర్సు తీసేసి 20 పైసాలు పెనాల్టీ వేస్తే బాగుంటుంది. అట్లా చేసినప్పుడే ఆరికట్టడానికి అవకాశం వుంటుందని ఆ నిర్ణయం తీసుకోబడింది. తరుపరి, గౌరవసభ్యులు 20 హెచ్చుగా వున్నదని చెబుతున్నందున ఆపీలు పెట్టుకున్నప్పుడు 10 పైసాలు, 5 పైసాలకు కూడ చేయడానికి అవకాశం వుంటుందని ఆ సవరణ ఇంగులో చేర్చడం జరిగింది.

(*Sri K. Punnaiah in the Chair*)

అసైన్‌మెంట్ ఆఫ్ లాండ్స్ గురించి ప్రశ్నోత్తరాల సమయంలో గత సంవత్సరం వివరాలు చెప్పడం జరిగింది. ఇంతభారఖర్చుతో పథకాలు పెట్టి చాల డబ్బు – 40 లక్షల వరకు ఖర్చుచేసి అసైన్‌మెంటు చేయడానికి ప్రయత్నం చేసిదంటే విషయం గౌరవ సభ్యులందరికీ తెలిసినదే. ఎమర్జన్సీ వచ్చిన తరువాత, జవానులు యుద్ధంనుంచి వాపసు వచ్చినతరువాత, వారికి కొంత భూమి — మంచి భూమి యివ్వడం న్యాయమనే పుద్దేశంతో, ఇప్పుడు ఒక బాబ్ పెట్టడం జరిగింది. ఉన్న భూములను పంపిణీ చేయకుండా అట్లాగే పెట్టాలనే ఉద్దేశంలేదు. ఉత్పత్తిలో నష్టం రావడంలేదు. పొజెషనులోవుండి కల్టివేట్ చేస్తున్న వాళ్ళు సక్రమంగానే సాగిస్తున్నారు. ఇప్పుడు పట్టాలు రాకపోయినంత మాత్రాన వాళ్ళకు లిక్కింగా నష్టం కలగడంలేదు. వ్యవసాయం చేసుకుంటూనే వున్నారు కాష్ తీసివేసిన తరువాత జవానులను ఎక్కడెక్కడ యివ్వవలసి

ఆ విధముగా యింతవరకు పోయింది, వ్యత్యాసం కమపిస్తున్నదని చెప్పారు. దీనికి సమాధానం యిదివరకే ఎన్నో సార్లు చెప్పడం జరిగింది. Additional Assessment figure దాచుకోవాలని ప్రభుత్వానికి ఉద్దేశ్యం లేదు. దాని district break-up మాత్రం యిదివరకే సభ్యులకు అందజేయబడింది. అంతకంటే హెచ్చుగా వేయడానికి, వేసినట్లుకనిపించడానికి అవకాశం లేదు. కావలిస్తే వచ్చే సమావేశంలో తాలూకా break-up తెప్పించుకొనడానికి అవకాశం ఉంటుంది. డిమాండు ఏదయితే ఉందో ఎక్కువ వేసినది తక్కువ వేసినది డిమాండునుంచి తేలుతుందిగాని వేరే నిర్ణయానికి రావడానికి అవకాశం లేదు. అయితే హెచ్చు వేసినారని నిరూపించడానికి చాలమంది సభ్యులు ఒకచోట బడ్జెటు ఎస్టిమేట్సు దృష్టిలో తీసుకున్నారు. ఇంకొకచోట revised estimates కలిపినారు. వేరేచోట arrears D. C. B. Statement తీసుకునివచ్చి కలిపినారు. ఈ సంవత్సరం estimates తయారుచేసుకునే టప్పుడు additional assessment ఎంత చేర్చినారు. లేకుంటే బకాయిలు వసూలు చేస్తున్నారు దానిలో ఏ భాగం యిమిడి ఉంది? కలెక్టు అయిపోయిన తరువాత ఇన్ని arrears ఎక్కడనుంచి వస్తాయి. కనుక 18 కోట్లు, 19 కోట్లు వసూలు చేస్తున్నారు. 8 కోట్లు ఎక్కువగా వసూలు చేస్తున్నారని నిర్ణయం చేయడం సక్రమమైన విషయం కాదు. డిమాండు ఎంత, ఏ తాలూకాలో ఎంత, wet land ఎంత, dry land ఎంత పెరిగిందని సాఫీగా లెక్కలున్నప్పుడు arrears demand, లేకుంటే budget estimates, revised estimates అన్నీ కలిపిస్తున్నారా. Land Revenue estimatesలో miscellaneous items కూడా చాలా ఉన్నాయి. అవన్నీ కలిపి 8 కోట్లు వసూలు చేస్తున్నారంటే ఎక్కడనుంచి వసూలు చేస్తున్నామో తామే నిర్ణయించండి. డిమాండు ప్రతి తాలూకాలోను wet land యింతపన్ను వేసుకున్నామని నిర్ధారణగా సభవారిముందు చెప్పే పరిస్థితి ఉన్నప్పుడు round about way తీసుకుని హెచ్చుచ్చుగా వేస్తున్నారని నిరూపించడానికి పనికివస్తుందిగాని డిమాండుకంటే హెచ్చుచ్చుగా పన్ను వేస్తున్నామని నిర్ణయానికి రావడానికి సమంజసం కాదు, సక్రమం కాదు, భావ్యం కాదు అని మనవిచేస్తున్నాను. అయితే ఈ విధముగా పన్ను హెచ్చుచ్చుగా ఎందుకోసం వేయవలసి వచ్చిందో ప్రత్యేకంగా ఇప్పుడు చెబితే పునరుక్తి అవుతుంది కాని మరేమీ కాదు. మధ్యప్రదేశ్‌లోను, ఉత్తరప్రదేశ్‌లోను, మైసూరులోను రాజస్థాన్‌లోను surcharge వేసినారు తీసివేసినారు. అన్ని రాష్ట్రాలలో మార్పులు తీసుకువచ్చినప్పుడు ఈ రాష్ట్రానికి బరువు ఎందుకు వేయవలసి వస్తుందనే వాదన తెచ్చినారు. ఇతర రాష్ట్రాలలో తాత్కాలికంగా వేసినారు కాని land

revenue increment మాత్రం చేయడం జరగలేదు అని ఇదివరకే మనవి చేశాను. అయితే ప్రణాళికా కార్యక్రమాలు ముందుకి కొనసాగించాలంటే ప్రజల శ్రేయస్సుకొరకు హెచ్చుగా కార్యక్రమాలు ముందుకుతీసుకువెళ్ళాలంటే రైతులకు సౌకర్యాలు హెచ్చుగా చేయవలసిన అవసరం ఉన్నప్పుడు డబ్బు కావాలన్న దృష్టితో Additional Assessment Act అమలులోకి తీసుకొని రావడానికి ప్రయత్నం జరిగిందని పదే పదే చెప్పడం జరుగుతున్నది. ప్రణాళికా కార్యక్రమాలు ముందుకు కొనసాగించడానికి ప్రయత్నం చేసుకుంటున్నప్పుడు ప్రభుత్వంలో మూడవ ప్రణాళిక రూపొందించుకుంటూ ప్రయత్నం చేసుకున్నప్పుడు 290 కోట్ల మొత్తం నిర్ణయం చేద్దాం అనుకోడం జరిగింది. 200 కోట్లు పెంటరువారు యిస్తారు. 90 కోట్లు మనం raise చేసుకోవాలనుకున్నాము. 200 కోట్లు పెంటరు ఇచ్చినట్లయితే పునరాలోచన చేసి 105 కోట్లు పెంచుకొనడానికి అవకాశం ఉంది అని నిర్ణయానికి రావడం జరిగింది. కాని ఇప్పటి పరిస్థితి చూసుకుంటే మన గవర్నమెంటు కార్యక్రమం జరిగే విధానం చూసుకొంటే మూడవప్రణాళికలో 305 కోట్లువరకు 313 కోట్లవరకు పోతాం అని ఆ విధముగా వ్యవహారం జరుగుతున్నది. కనుక మనం నిజంగా అభినందించుకుంటే తప్పు లేదు. ఇతర రాష్ట్రాలుచూస్తే కేవలం బొంబాయి రాష్ట్రం, మదరాసు రాష్ట్రం ఈరెండు రాష్ట్రాలు అంచనాకంటె ముందుకువెళ్ళడానికి ప్రయత్నం జరుగుతోందిగాని మిగతా రాష్ట్రాల వ్యవహారం చూస్తే నేను criticise చేయడంలేదుగాని వాస్తవికదృష్టితో పరిశీలన చేసినప్పుడు ఉన్న ప్లాన్సు అన్నిటిని తమయొక్క provisionని raise చేసుకోలేని పరిస్థితిలో ప్లాన్సు prove చేయాలని ప్రయత్నం జరుగుతున్నప్పుడు Additional Assessment Act పన్ను వేసినది సక్రమంగా సద్వినియోగం అవుతుంది. ప్రజల శ్రేయస్సుకొరకు ఉపయోగపడుతుంది. కేవలం రైతుల పైన మోయలేని భారం తీసుకొనివచ్చి బండలు ఎత్తి వసూలు చేయాలని ప్రభుత్వానికి ఉద్దేశం లేదు. అందువల్ల ప్రభుత్వానికి వచ్చేది ఏమీ లేదు. ఈ విధముగా మనం resourcesను తగ్గించుకోకుండా resourcesను పెంచుకొనడానికి ప్రయత్నం చేస్తే development economyలో ముందుకు వెళ్ళగలుగుతాం. అందు చేత పన్నులయొక్క justification చూస్తే సెటిల్మెంటు ఎప్పుడయినాయి, రీసెటిల్మెంటు ఎప్పుడయినాయి వాటిని అనుసరించి యిప్పుడు మరల ఆలోచనచేసి అవన్నీ దృష్టిలో పెట్టుకొని సెటిల్మెంటు కార్యక్రమం పెట్టుకుని పన్నులు వేసుకుండా మంటే అయిదవ ప్లానులో ఆరవ ప్లానులో వేసుకొనడానికి అవకాశం ఉంటుంది. కాని మూడవప్లానులో పెంటనే కార్యక్రమం కొనసాగించడానికి సెటిల్మెంటు వ్యవహారాలు ముందుకు వెళ్ళడానికి అవకాశం ఉండదు. దాని చిక్కులు ఎంత కాలయా

పన ఎంత జరుగుతుంది, ఎంత డబ్బు ఖర్చవుతుంది అనే విషయం గౌరవసభ్యులు మరచి కేవలం సెటిల్మెంటు చేసినారా అనడం ఎంతవరకు న్యాయంగా ఉంది. ఆ విధముగా వాదనచేస్తే న్యాయం కాదు. Taxation Enquiry Commission 1952లో రిపోర్టయిచ్చినారు. ఎప్పటికప్పుడు రివిజనుచేస్తే బాగుండదు. కాలయాపన చాలా జరుగుతుంది. కనుక ఎప్పుడైనా taxation revision జరగాలంటే మిగతా factors ఉన్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. Market facitities, prices of agricultural land, present prices, పంట విలువగాని, భూముల విలువగాని వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని taxను revise చేసుకొనవలసిన అవసరం ఉంటుంది. కేవలం సెటిల్మెంటు తప్పకుండా జరగాలంటే ఎంతడబ్బు, కాలయాపన ఎంతఅవుతుంది? కాలానికి importance యివ్వాలి. అవన్నీ చూసుకున్నప్పుడు లాభం కంటె నష్టం ఎక్కువగా జరుగుతుందని నిర్ణయానికి రావడం జరుగుతుంది. ఈ రాష్ట్రంలోనేకాక ఇతర రాష్ట్రాలలోకూడా కార్యక్రమం అదేవిధముగా జరుగుతున్నది. దానిని అనుసరించి tax revise చేసి Additional Assessment Act తీసికొనిరావడం వ్యవహారం చేసుకొనడం జరిగింది. కేవలం అదేకాదు. దీనిలో ఎక్కడెక్కడైతే relief వచ్చినదో దానిని ప్రతిపక్ష సభ్యులు నామరూపమాత్రం ముట్టుకున్న పాపాన పోలేదు. ఎదో ఎక్కువ అవుతోంది, 200% అవుతోంది, 300% అవుతది, 400% అవుతోందని చూపించడం జరిగింది. కొంతమంది సభ్యులు; విశ్వనాథంగారు, సుందరయ్యగారు కొన్ని గ్రామాలకు వెళ్ళినప్పుడు 100% పెరిగింది, 200% పెరిగింది అన్నారు. పెరగలేదని అనడంలేదుగాని uniformగా 209%, 100% పెరిగిందని ఒప్పుకొనడానికి తయారుగా లేను. కొన్ని ప్రాంతాలలో పెరిగాయి. 100%, 200% ఉన్నాయి. వాటిని ఉదాహరణగా తీసుకొని 200% రాష్ట్రం మొత్తంపైన పెరిగిందని అనడం న్యాయం కాదు. అయితే 200% ఎందుకు పెరిగిందని సమాధానం అడిగితే సమాధానం చెప్పవచ్చు. ఎక్కడైతే tax చాలా lowగా ఉందో ఎన్ని సార్లు అయినా ఎవరూ ముట్టుకున్న పాపాన పోలేదో wet land 2 రూపాయలు 3 రూపాయలు ఆవిధముగా ఉంది. ఆలా ఉన్నచోట 7 రూపాయలు 8 రూపాయలు పెరిగితే 40% పెరిగిందని ఉపన్యాసాలు చెప్పుకోవచ్చుగాని wet landకి 8 రూపాయలు హెచ్చుకాదనికి ఆ నిర్ణయానికి రావడానికి అవకాశం ఉంది. కేవలం అదేకాదు. తెలంగాణా ప్రాంతంలో reliefదొరికినచోట relief దొరికింది. కేవలం ఒక్క మెదక్ రామచంద్రారెడ్డిగారు చెప్పినారు. ఎక్కడైతే అదనంగా ఉందో తగ్గించడంకూడా జరిగింది. ఎక్కడైతే యిదివరకు హెచ్చుగా ఉందో దానిని

limit కంటె maximum పెట్టుకున్నామో దానిని తగ్గించడానికి ప్రయత్నం జరిగిందని చెప్పినారు. అయితే గౌరవ సభ్యులు విశ్వనాధంగారు శలవిస్తూ యిప్పుడు నేను చేర్చిన్న విషయాలుకూడా వారు చెప్పారు. తరువాత హృదయపూర్వకంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. వ్యతిరేకించే స్వేచ్ఛమాత్రం వారికి లేదని కాదు. కాని enhancement కొరకు ప్రభుత్వంచెప్పిన reasonsపైన శాంతియుతంగా ఆలోచన చేస్తే కొంతవరకు justified అని వారుకూడ నిర్ణయానికి రాక తప్పదు. District administration సక్రమంగా జరగాలంటే statutory authorities ఉన్నాయి. District levelsలో స్వేచ్ఛగా నిర్వహణచేయడానికి అవకాశం యివ్వాలని చెప్పారు. ఆయితే వేరే విధముగా transfers విషయం చెప్పారు. కనుక నేను ఆ సూచనలను తప్పకుండా పరిశీలన చేయిస్తాను. Frequent transfers కాకుండా యిప్పుడుకూడా అమలులో ఉన్నాయి. Two years, three years ఆ విధముగా ఉండడానికి యిదివరకే కార్యక్రమం అదే విధముగా జరుగుతున్నది. విధిలేనప్పుడు promotions వచ్చినప్పుడు జరిగితే జరిగి ఉండవచ్చు. అక్కడక్కడ ఏదయినా జరిగితే వాటిని తప్పకుండా అమలులో పెట్టడానికి ప్రయత్నం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Administrative Tribunalsని create చేస్తే బాగుంటుందని సూచన ఇచ్చారు. ప్రతిదిక్కటి ప్రభుత్వానికి రావడము లేదు. కొన్ని statutoryగా పెట్టుకొన్నాము. గవర్నమెంటుకు jurisdiction లేదని చెబుతున్నాను. బోర్డే final authorityగా వుంటున్నారు కనుక ఈ చిన్న వ్యవహారము ప్రభుత్వానికి అవశ్యకము లేదు. కేవలము వారి ఉద్దేశము అంతవరకేకాదు. అన్ని ప్రభుత్వాలకు వస్తాయని కాదు. Administrative Tribunalsని పెట్టాలనే సూచనను పరిశీలన చేయవలసి వుంటుంది. Relief దీనిలో దొరుకుతుందా లేక తొందరగా disposals దానిలో వస్తాయా అనే విషయము చూడవలసి వుంటుంది. దానిలో వున్న defects దానిలో వున్నవి. దీనిలో వున్న మంచి దీనిలోవుంది. Enquiry చేసినపుడు రిపోర్టులు క్రింద ఆఫీసర్లకు పంపవలసి వుంటుంది. ఏ తహశీలుదారు నుంచో, R. D. O. నుంచో, కలెక్టరునుంచో రిపోర్టులు తెప్పించవలసిన అవసరము వున్నపుడు, బోర్డు స్థాయిలోనే tribunalsని ఏర్పాటు చేసుకొని ఆ documentory evidence ఆధారముగా వ్యవహారం జరుగవలసిన అవసరము వుంది కనుక దానిలోమంచిగుణాలు దానిలో వున్నవి. అన్ని రాష్ట్రాలలో ఇదే విధముగా కార్యక్రమము జరుగుతోంది. అవసరము అనుకొన్నప్పుడు వాటిని ఆలోచన చేసుకొనే

దానికి అభ్యంతరము లేదని మనవి చేస్తున్నాను. ఈ విధముగా tribunalsని మనము పెట్టుకున్నప్పుడు ఆఫీసర్లపై ఎంతవరకు కంట్రోలు వుంటుందని ఆలోచన చేసుకోవలసి వుంటుంది. దానిలో ఎవరు ఎంతవరకు పొచ్చుములు అవుతాము; ఎంతవరకు control చేయగలుగుతాము అనే విషయము ఆలోచించినప్పుడు ఇప్పుడు వున్న system బాగావుంటుందేమో అనేనిర్ణయానికి రావలసి వస్తుంది.

ఇక విలేజి ఆఫీసర్ల విషయము విశ్వనాధముగారు చెప్పారు. దానికి ఇదివరకే సమాధానము చెప్పాను. తాత్కాలికముగా relief ఇవ్వడము జరిగింది. Main questionని పరిశీలనచేయడం జరుగుతోంది. Original land revenue పీదయితే వసూలు చేస్తున్నారో దానికి ఇప్పుడు statutory authority లేదని వారు శలవిచ్చారు. Statutory authority వుందా లేదా అనే objectionను గత బడ్జెటు సమావేశములోను raise చేశారు. అప్పుడే దానికి సమాధానము చెప్పాను. Statutory authority వుండడము వల్లనే వసూలుచేయడము జరుగుతున్నది. Recovery చేయడానికికూడ Revenue Recovery Act ప్రకారము వసూలుచేయడానికి ఆ విధముగా provisions వున్నని. మరల Additional Assessment Actని అమలులో పెట్టడానికి ప్రయత్నము చేసినపుడు అన్ని ప్రొవిజన్సు సక్రమముగా చూసుకొని, statutory authority వుందా లేదా అని ఆలోచన చేసినతరువాత, ఏ schedule క్రింద వస్తుంది, దానిని ఎట్లా అమలు చేయడానికి ప్రయత్నము చేయాలి, ఎవరి assent వుండాలి అనే విషయాలు చూసుకొన్న తరువాతనే ఈ చట్టాన్ని అమలులోకి తీసుకొనిరావడానికి ప్రయత్నము చేయడము జరిగింది. Additional Assessment Act అమలులోకి వచ్చిన తరువాత ఇప్పుడు 100% increase చేయాలని ప్రభుత్వము పీదయితే నిర్ణయము చేసినదో దానిలో sanctity లేదని వారు అన్నారు. ఒకేసారి 100% increase చేయరని వారిజ్ఞాపన. కాని 1956 లోను, 1957లోను 18-3/4%, 37-1/2% పెంచు చేయడము జరిగింది. గత 30 సంవత్సరాలనుంచి పెంచుచేయలేదు. ఇప్పుడు 100% పెంచు చేశారు అనే వాదన సక్రమము కాదు. Settlement ఎప్పుడయితే జరిగినదో అప్పుడున్న basic ratesని increase చేసుకొన్నాము. 100% increase అంటే ఇదివరకు basic rates పైన increase అయినది కూడ దానిలో కలిసివుంది కాని ఇప్పుడున్న rates పైన 100% increase కాలేదు అని మనవి చేస్తున్నాను.

సత్యాగ్రహం విషయము కలవిస్తూ వారి పర్యటనలో వారి దృష్టికి వచ్చిన విషయాలు చెప్పారు. దానికి సమాధానము ముఖ్యమంత్రిగారు అదివరకే చెప్పారు. దీనికి ప్రత్యక్షముగా సంబంధము లేదు కనుక మనవి చేయడము లేదు. 19 కోట్లు వసూలు చేస్తున్నారనేదానికి ఇదివరకే మనవి చేశాను. 19 కోట్లు డిమాండే లేన ప్పుడు 16 కోట్లు వసూలు చేయడం ఎట్లా జరుగుతుందో నాకు తెలియడము లేదు. ఒక చోట revised estimates, ఒక చోట estimates, ఇంకొకచోట D.C.B. Statements, arrears collections అన్నింటిని దృష్టిలోనికి తీసుకొన్నప్పుడు 19 కోట్లు వస్తుందని చెప్పుకోడానికి పనికి వస్తుంది కాని ఆదనపు శిస్తుప్రకారము వెంచ్చువేసినది 5.70 కోట్లు. దానిలోనుంచి సర్చార్జి, commercial crops పైన repeal చేసిన పన్నులు 9 లక్షలు తీసివేసినతరువాత మిగిలినది 4.80 లక్షలే అదే విధముగా cesses, water cessలు ఈ రెండు కలిపినపుడు 6.31 కోట్లు వస్తుందనే figuresలో తేడా ఏమీ లేదు. 4.0 లక్షలు అంటున్నారు కాని 659 లక్షలు వసూలు చేస్తున్నారని అంటున్నారు. ఈ చట్టముక్రింద 480 లక్షలు వసూలు చేస్తున్నాము కాని వేరే చట్టాలక్రింద వసూలు చేయడములేదని చెప్పడము లేదు. ఆ figures విషయంలో వారి అభిప్రాయానికి, మా అభిప్రాయానికి తేడా లేదు. ఆ విధము ఆ మూడింటిని కలిపి 650 లక్షలు వసూలుచేస్తున్నట్లుగా ప్రభుత్వముకూడ ఒప్పుకొంటున్నది. రైతులపైన భారము పడ్డములేదా అనే వాదన వారు చేస్తే కొంతవరకు ఆ వాదన సక్రమముగా వుంటుంది. అయితే income taxఅనిగి sales tax అని వున్నవి. అవన్నీ ఎక్కడ పడుతున్నవి. 2, 3 చేతులు మారినప్పటికి ప్రభుత్వములో రైతులపైన పరోక్షముగా భారము పడుతుందనే నిర్ణయాని, రాదలచుకొంటే తప్పకుండా రావచ్చును. సెస్సులు సమితులకు, పరిషత్తులకు పోతున్నవి. ఈ కార్యక్రమాలుకొనసాగించడానికి directగా ప్రభుత్వానికి రావడము లేదు కనుక వాటన్నింటిని వేరుగా చూపించడము జరిగింది. 480 లక్షలకంటె ఎక్కువగావస్తే దానిని తగ్గించడానికి ప్రభుత్వము తప్పకుండా ప్రయత్నము చేస్తుం దని ముఖ్యమంత్రిగారు కాన్సిలులో చెప్పారు. కనుక దానిని అమలులో పెట్టడానికి ప్రయత్నము చేస్తుంది. తాలూకావారీ break up కావాలంటే వచ్చే సమావేశ ములో తెప్పించి ఇవ్వడానికి అభ్యంతరము లేదు. కాని శ్రీకాకుళం జిల్లాలో 116 లక్షలు వస్తుందని కలెక్టరు స్టేటుమెంటు ఇచ్చారు. ప్రభుత్వం 80 లక్షలే వస్తుం దని చెప్పివది ఈ వ్యత్యాసము ఎక్కడనుంచి వస్తున్నది అనే వాదన ఏదయితే చేశారో అదికూడ సమంజసము కాదని మనవి చేస్తున్నాను. First statementలో ఇచ్చిన wet lands, dry landsపైన వచ్చే పన్నులను కూడి 80 లక్షలు అంటు

న్నారు. కాని రెండవ స్టేటుమెంటులో ఇచ్చిన సెస్సులకూడ కలిపితే 116 లక్షలు వస్తుంది. ఆ రెండు స్టేటుమెంటులలో ఇచ్చిన figuresని కలిపినపుడు కలెక్టరు ఇచ్చిన స్టేటుమెంటుకు, ప్రభుత్వము ఇచ్చిన స్టేటుమెంటుకు వ్యత్యాసము ఏమీ వుండదని మనవి చేస్తున్నాను. ఈ బిల్లును మొదట ప్రతిపాదించినపుడు 539 లక్షలు వస్తుందని చెప్పారు. తరువాత 2 కోట్లవరకు relief ఇచ్చాము అని చెప్పాము, 539 లక్షలలోనుంచి 2 కోట్లు తీసివేస్తే 339 లక్షలు రావాలిగాని 480 లక్షలు ఎట్లా వస్తుందని విశ్వనాథంగారు శలవు ఇచ్చారు. మొదట ఇచ్చిన 539 లక్షలు estimate. అది హెచ్చు కావచ్చు, తక్కు కావచ్చు. ఇప్పుడు actual figures వచ్చినవి. కనుక additional assessment ద్వారా ఎంత వస్తుందని నిర్ణయము చేసుకొనడానికి figures మనముందు వున్నవి. కనుక estimatesని తీసుకోవలసిన అవసరము ఏమి ఉన్నదో గౌరవసభ్యులు ఆలోచించి చేయాలని మనవి చేస్తున్నాను.

(*Mr. Speaker in the Chair*)

అయితే 58 పర్శంటుకంటె హెచ్చుకాలేదని జనరల్‌గా చెప్పారు. మా పర్యటనలో మా దృష్టికి 200 పర్శంటు 300 వచ్చాయి. అది సగటున 58 పర్శంటు ఇంక్రీజ్ అయినదనే వాదనకు సరిపోవటంలేదు అనే వాదన తీసుకురావటం సరైనది కాదు. ఒక చోట సగటున 58 పర్శంటు అయినది. చేర్ ఇన్‌సిడెంట్ 200 పర్శంటు, 300 పర్శంటు ఇంక్రీజ్ అయి వుండవచ్చు. కాని కొన్నిచోట్ల తగ్గినవి కూడ వున్నాయి. మొత్తంమీద సగటున 58 పర్శంటు ఇంక్రీజ్ అయినది. ఒక చోట 16 పర్శంటు, 20 పర్శంటు మాత్రమే ఇంక్రీజ్ అయినవి కూడా వున్నాయి. ఎక్కడా కూడా 200 పర్శంటు ఇంక్రీజ్ కాలేదని నేను మనవిచేయటంలేదు. కొన్ని కేసులలో 200 పర్శంటు ఇంక్రీజ్ అయినమాట వాస్తవమే. ఎసెస్‌మెంట్ అయినచోట 200 పర్శంటు ఇంక్రీజ్ అయి వుండవచ్చు. కాని యూనిఫారమ్‌గా 200 పర్శంటు ఇంక్రీజ్ కాలేదు. సగటున 58 పర్శంటు ఇంక్రీజ్ అయినదని నేను మనవి చేస్తున్నాను. దానిలో ఫిగర్స్ ఏమీ ప్రభుత్వం మధ్యపెట్టటానికి ప్రయత్నం చేయలేదు. ఎస్టిమేట్స్, రివైజ్డ్ ఎస్టిమేట్స్, చూసుకొని ఈ సంవత్సరం నాలుగైదు మాసాల తరువాత యాక్చువల్స్ వస్తాయి, అని కూడా దృష్టిలో పెట్టుకొని 4.7 కోట్లు హెచ్చు వచ్చిందోలేదో చూసుకోవచ్చును. ప్రభుత్వ బొక్కసంలోకి యాక్చువల్ ఎమౌంట్స్ వచ్చిన తరువాత, జమాబంది ఫిగర్స్ వచ్చిన తరువాత, ఎ. జి. ఆఫీసునుండి వచ్చిన తరువాత వ్యత్యాసం కనిపించటానికి అవకాశంలేదు. ఆ ఫిగర్స్‌ను చూసు

కోవాలి కాని చేసిక్ గా వున్న డిమాండును దృష్టిలో పెట్టుకోనికాని, మిగిలి ఎస్టిన మేట్స్‌ను, డి. సి.బి. స్టేటు మెంటును దృష్టిలో పెట్టుకొంటే సక్రమమైన నిర్ణయానికి మనం రాలేమని మనవి చేస్తున్నాను.

కృష్ణంరాజుగారు ఈ డిమాండును బలపరిచారు. వారు ఎరియర్ సిస్టమ్‌లో వున్న తగాదాను పరిశీలన చేయవలసిందిగా చెప్పారు. దానికి సంబంధించిన ఏర్పాటు చేసిన కమిటి దానిని పరిశీలనచేస్తుంది. శ్రీశాఖళంలో ఇటువంటివ్యవహారాలు, పాడాడ ఛానల్ పీటిన్నింటిని ప్రభుత్వం కమిటికి అప్పగించింది. ఆ కమిటి రిపోర్టు వచ్చిన తరువాత పరిశీలిస్తుంది.

Estimation of banjar lands గురించి మాట్లాడుతూ సుందరయ్యగారు చాదాపు కోటి ఎకరాలు వున్నాయని చెప్పారు. వున్నాయని అంటే వున్నాయని నేనూ అంటాను కాని ఎక్కడ వున్నాయి అనేవరకే తగాదా వస్తుంది. 22 లక్షలు బంజర్ లాండ్స్, గైరాన్, పార్చర్స్ అన్నీ కలిపి 45 లక్షలు, ఫారెస్ట్ లాండ్స్ — ఎక్కడయితే బుష్, టిగ్రోత్, ఫారెస్ట్ బెల్డులాండ్స్ వీటినన్నిటిని కలిపారు — 10 లక్షలు ఫోర్ షోర్ లాండ్స్ అని మొత్తం అన్నీ కలిపి చెప్పారు. ఈవిధంగా మొత్తం అన్నీ కలిపితే కోటి ఎకరాలు వున్నమాట వస్తవమే. ఈ ఫిగర్స్‌ను నేను డిస్‌ప్యూట్ చేయటంలేదు. కాని దీనిలో ఎసైన్‌మెంట్‌కు ఎంత వుంది అనే విషయంలోనే తగాదా వస్తుంది. ఫారెస్టు లాండ్స్ అన్నీ మనం పంపిణి చేసుకోదలచుకొన్నామా అన్న విషయాన్ని వారే విపులీకరించి చెప్పారు. ఫారెస్టు అన్నీ కొట్టివేసి ఇవ్వాలని నా ఉద్దేశంకాదు. ఎక్కడ ట్రిగ్రోత్ లేదో అక్కడ ఇస్తే బాగుంటుంది, అని వారు సూచించారు. అయితే tree growth వున్నది, లేనిది అంతా కలిస్తేనే 22 పర్శంటు వున్నది. ఫారెస్టు ప్రిన్సిపుల్స్ ప్రకారం 30 పర్శంటు, 32 పర్శంటు వుండవలసిన చానికి ఇప్పటికే 10 పర్శంటు మన దగ్గర తక్కువ వుంది. ఇప్పుడు tree growth ఎక్కడ లేదో అది ఎసైన్‌మెంట్ చేయటానికి మనం ఒప్పుకొంటే ఇంకా కొద్ది లోపలకు పోయి వున్న ట్రీస్ కూడా మాయమైపోయే పరిస్థితి వస్తుంది. ఇప్పటికే ఇన్ని ఆడ్డంకులు పెట్టి, ఇంత సిబ్బందినిపెట్టి ఆపు చేయటానికి ప్రయత్నిస్తేనే మన రాష్ట్రంలోని వారికి కాక పొరుగు రాష్ట్రాల నుండి కూడా ఎన్‌క్రోచ్‌మెంట్ చేయటానికి ప్రయత్నం జరుగుతున్నదని, అదిలాబాద్ జిల్లాలో అక్కడక్కడ కొన్ని ఉదాహరణ లున్నట్లు ఫారెస్టు మినిష్టరుగారు చెప్పారు. బారన్ లాండ్స్‌ను క్లాస్ చేసిన తరువాతనే ఫారెస్టు లాండ్స్‌లోనికి రావలసివుంటుంది. ఇన్ని నిబంధనలు

పెట్టినప్పటికీ బారూన్ లాండ్స్‌ను క్రాస్ చేసి ఫారెస్టు లాండ్స్‌లు ఎక్కోచ్ మెంట్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు ఆ బారూన్ లాండ్స్‌ను ఎసైన్ మెంట్ చేస్తే ఫారెస్టు లాండ్స్‌లో ఇంకా కొద్ది లోపలకు రావటానికి అవకాశం వుంటుంది. ఫారెస్టు లాండ్స్ తగ్గించినందువల్ల వచ్చే దుష్పలితాలు మనకు తెలిసినవే, కనుక దానిని ఎసైన్ మెంట్ చేస్తే చిక్కులు వున్నాయని మనవిచేస్తున్నాను పోచ్చర్స్ మొదలైన విషయాలకు సంబంధించి ఇదివరకే ఎన్నోసార్లు పాలసి మేటర్ మనవిచేయటం జరిగింది. తెలంగాణాలో గైరాన్ విషయం ముఖ్యమంత్రిగారు కాన్సిల్‌లో చెప్పారు. చిన్నవిషయాలు ఏవి వున్నా ఆలోచించటానికి అవకాశం వుంటుంది, సానుభూతిలో ఆలోచిస్తామని వారు చెప్పారు. ప్రత్యేకంగా నేను ఆ బంజర్ లాండ్స్ గురించి ఇంత కంటె హెచ్చుగా చెప్పవలసిన అవసరంలేదు. ఇంతవరకు మనం ఎంత పంపిణి చేశామనేది కూడా చర్చనీయాంశం. ఇదివరకు ఈ రాష్ట్రంలో దాదాపు 21 లక్షల ఎకరాలు మాత్రము పంపిణిజరిగింది. ఇతర రాష్ట్రాలలో పోల్చిచూస్తే మన రాష్ట్రం అన్నిటికంటె ముందంజ వేసిందని నేను ప్రశ్నోత్తర సమయంలోనే చెప్పాను. మన డెప్యూటి సెక్రటరిగారు ఢిల్లి కాన్ఫరెన్సుకు వెళ్ళినప్పుడు, అక్కడకు ఇతర రాష్ట్రాల ప్రతినిధులు వచ్చినప్పుడు ఏ రాష్ట్రంలో ఎంత పంపిణి జరిగింది ఎసైన్ మెంట్ ఎక్కడ ఎలా జరుగుతున్నది అన్న విషయం చర్చకు వచ్చినప్పుడు మన ప్రతినిధి ఇక్కడ 21 లక్షల ఎకరాలు పంచారని చెప్పారు. ఇతర రాష్ట్రాలలో 3 లక్షలు, నాలుగు లక్షలు కంటె ఎక్కువ పంపిణి జరగలేదు. అంటే ఇక వున్న లాండ్ పంచవద్దని నాఉద్దేశము కాదు. దానికి తరుణం వచ్చినప్పుడు తప్పకుండా మిగతా లాండ్ కూడా పంచవలసిందే. అయితే దానికి రూల్స్ ఏ విధంగా వుండాలని ఆ సమావేశంలో చర్చకు వచ్చింది. మన రూల్స్‌ను మోడల్ రూల్స్‌గా ఎడాప్ట్ చేయాలని, మన ఎసైన్ మెంట్ రూల్స్ సక్రమంగా వున్నాయని వారు అభినందించి ఆ రూల్స్‌నే ఇతర రాష్ట్రాలలో ఎప్లయి చేయవలసిందనుకోవటం జరిగింది. అంటే ఇతర రాష్ట్రాలతో పోల్చిచూసి మన కార్యక్రమాలను స్థభింప చేయవలసిందని నా ఉద్దేశంకాదు. అయితే ఇప్పుడు మనం 21 లక్షల ఎకరాలు పంచాము. ఇంకా పంచవలసిన భూమిని తప్పకుండా పంచవలసిందే, కేవలం 7 లక్షల 65 వేల ఎకరాలు పంపిణి కావలసిన అవసరంవుంది. కేవలం అదే కాదు, ప్రాజెక్ట్ ఎఫెక్టడ్ లాండ్స్, హ్యూజ్ ట్రాక్స్ ఆఫ్ అన్‌కల్టి వబుల్ ఏరియా ఏది వున్నదో అది, అదేగాక 250 ఎకరాలు బ్లాక్స్ ఏరియాలో వున్న వాటిని ఇవన్నీ చూస్తే పదకొండున్నర లక్షల ఎకరాలు అవిభంగా వున్నాయి. వాటి నన్నింటిని ఏ విధంగా ఎప్పుడు పంపిణి చేసుకోవలసిన అవసరం వుంటుందని ఆలోచన చేసి చేసుకోవచ్చు. డిమోబిలైజ్డ్ సోల్జర్స్ ఎంతమంది వున్నారు, ఎవరు వస్తారో,

ఏ విధంగా భూమి ఆంధ్ర చేయాలి దానిలో నుండి ఎంత భాగం రిజర్వ్ చేస్తే బాగుంటుంది అనే విషయంలో సూచనలు ఇచ్చారు. తప్పకుండా ఆ సూచనలు గ్రహించి ఆలోంచిచటం జరుగుతుంది. ఒకవేళ అవసరం అనుకుంటే ఇప్పుడే రిలీజ్ చేయటానికి అవకాశం వున్నదా లేక ఎక్కడెక్కడ ఏ విధంగా రిజర్వ్ చేయటానికి అవకాశం వుంటుంది అనేది సానుభూతిలో సక్రమంగా ఆలోచించుకొనేటప్పుడు ఒక నిర్ణయానికి రావటానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను.

వెంకన్నగారు మాట్లాడుతూ ఎడిషినల్ ఎసెస్‌మెంట్ యాక్ట్ ఎప్పుడు వచ్చిందో అప్పుడే గ్రేడెడ్ టాక్సేషన్ చేయాలని చెప్పారు. గ్రేడెడ్ టాక్సేషన్‌లో, ఎక్కౌంటింగ్‌లో ఎన్నో చిక్కులున్నాయ నే విషయాన్ని వారు మరచిపోయి మరల గ్రేడెడ్ టాక్సేషన్ తీసుకువస్తే బాగుంటుందని చెబుతున్నారు. ఇదివరకే ఎన్నో టాక్సులు సర్‌ఛార్జ్, కమ్యూనియల్ క్రాప్ టాక్స్ కడుతుంటే వాటిలో నాలుగు ఎకరాలు మూడు ఎకరాలని వ్రాయటం, మూడు ఎకరాలు చేస్తున్నవాడికి నాలుగు ఎకరాలు వ్రాయటం జరుగుతున్నాయని కంప్లయింట్స్ వచ్చాయి. ఇన్ని యాక్ట్సువున్నా గైతుకు తాను ఎంతడబ్బు కట్టాలి అనే విషయంలో స్థిమితంలేదు. అందువల్ల డిస్క్రిపెన్సీస్ వస్తున్నాయని ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడు అటువంటి యాక్ట్స్ అన్నీ రిపీల్ చేసి ఇన్ని ఎకరాలువున్న రైతు ఇంతశిస్తు కట్టవలసిన అవసరంవుంది అని తెలిసేవిధంగా అతని ఎక్స్‌టెంట్ ఎంత, అతను చెల్లించవలసినది ఎంత అనేవి పట్టాదారు పాస్ బుక్‌లో నమోదు చేయాలి. ఆ ఎక్స్‌టెంట్ కాని, ఇచ్చే డబ్బు కాని ఇవన్నీ రైతుయ స్థిమితంగా ఏర్పాటు కావాలనేదృష్టితో మిగతా న్యూమరస్ యాక్ట్స్ అన్నీ రిలీపీల్ చేసి ఈ విధంగా సవరించటం జరిగిందని నేను ఇదివరకే చెప్పాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మొన్న భువనేశ్వర్ కాంగ్రెస్‌లో జరిగినటువంటి డెమొక్రాటిక్ సోషలిజమ్ అనేటటువంటి ప్రధాన తీర్మానాలు కరాచీ ఫండమెంటల్స్ అమలు జరపాలని చెప్పారు. అది జ్ఞాపకం లేదా ? లేకపోతే అది మరచిపోయారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— వారు జ్ఞాపకం చేసినందుకుగాను కృతజ్ఞత కాని నేను మరచిపోలేదు. ఐతే దానికి లేకుంటే ఈలెజిస్లేషన్ అంతా అవసరం ఏమి ఉంది. సీలింగు ఆక్ట్ పెట్టి ఎందుకు పంపిణీ చేయాలి, లేనివాళ్ళకు ఎందుకు పంపిణీ చేయాలి. ఇవన్నీ ఉన్న వాళ్ళదగ్గరనుంచి ఎందుకు లాక్కోవాలి, ఎసెన్సీ ఆక్ట్స్ ఎందుకు తీసుకొని రావలసిన అవసరం ఉంటుంది. ఎసెస్‌మెంట్సు ప్రాపెక్టివ్

ఎందుకు ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. పెన్షెంట్సును బట్టేచాస్లుగా మార్చవలసిన అవసరం ఎందుకు ఉంటుంది. ఇవన్నీకూడ ఉన్నవాళ్ళకు మళ్ళీ కట్టబెట్టాలని జరుగుతున్నదా లేకుంటే లేనివాళ్ళ దగ్గరనుంచి లాగి ఉన్నవాళ్ళ కివ్వాలని జరుగుతున్నదా ? అందులో ఇది ఒకటేకాదు. దాని వెనువెంటనే ఇంకొకటి మరచిపోకూడదు. ప్రొడక్షన్ పెరుగుతినకుండా చూడవలసిన అవసరం ఉంటుంది. కొంతమంది సభ్యులు కూడ చెప్పారు. పూర్తిగా యూనిట్సుగా ప్రతి మనిషికి కూడ పెంటు, 2 పెంట్లు ఆ విధంగా పంపిణీచేస్తే ఇదిఅంతా పెరుగుతిస్తుంది. కేవలం లక్షల ఎకరాలు ఒకే వ్యక్తికి ఉండాలని కాదుకాని ప్రతి వ్యక్తికికూడ ఒక పెంటువచ్చినట్లయితే అందులో నాగలి కట్టేటెట్లా, నాగలి తిరిగేటెట్లా. అందువల్ల సబ్ డివిజన్, ప్రాగ్ మెంటేషన్ దానినికూడ ఆరికట్టడానికి ఏదైనాచెస్తే బాగుంటుందని కొంతమంది సభ్యులు మాచిన చేసినారు కనుక ఎకనమిక్ యూనిట్సులు మన జనాభాను దృష్టిలోను పెట్టుకొని పంపిణీ చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నదని తెలుపుతున్నది. సోషలిజమ్ కాని, డెమొక్రాటిక్ సోషలిజమ్ కాని వాటికి స్వస్తి చెప్పాలని ఉద్దేశంకాదు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పటికి కూడ ఈ ప్రిన్సిపుల్సును దృష్టిలో ఉంచుకొని ఏచట్టం చేసినప్పటికి కూడ ఎవరైతే సంఘంలో శక్తిహీనులు ఉంటారో ఆ శక్తి ఎట్లా కలిగించాలి, ఎమిలియరేటివ్ మెజర్సు ఎట్లా తీసుకొని రావాలని ప్రయత్నం చేస్తున్నదేకాని ఉన్నవాళ్ళకే కట్టబెట్టాలి, లేనివాళ్ళకు పూర్తిగా ఎగగొట్టాలి, అనే ఉద్దేశంకాదు. దానినుంచి ఎక్కువ అనర్థకాలు బయలు చేరుతాయి అనే దృష్టితో గ్రేడెడ్ టాక్సెన్‌వల్ల అనర్థకాలు హెచ్చుగా క్రీప్ ఇన్ కావటానికి అవకాశం ఉన్నది. సొసైటీలో ఉండే మాలడీస్ ఏవైతే ఉన్నాయో వాటిలో అమలుపెట్టేటప్పుడు చిక్కులు హెచ్చుగా వస్తాయనే దృష్టితో ఆ విధంగా గ్రేడెడ్ టాక్సేషన్ అంతవరకు అది సాధ్యంకాదని మనవిచేశాను కాని లేకుంటే టాక్సేషన్ ఆ విధంగా ఉపయోగం కాదు అనే వాదన సక్రమంగానే ఉంటుందికాని ఆచరణలో మాత్రం దానిలో హెచ్చుగా చిక్కులు రావడానికి ఉన్నదని మనవిచేస్తున్నాను. —ఇంటరప్షన్—

స్పెషల్ డ్రైవ్ మాత్రం అమలు పెట్టవద్దు అన్నారు వెంకన్నగారు. అయితే స్పెషల్ డ్రైవ్ అసలు ఒరిజినల్ డ్రైవ్ పెట్టకుంటే బాగుంటుందేమో. ఒరిజినల్ డ్రైవ్ లేకుంటే, భూమి శిస్తులేకుంటే మాత్రం రాజగోపాలనాయుడుగారికి సంతృప్తి ఉంటుంది.

శ్రీ పి. రాజగోపాలనాయుడు:— అది చెస్తే మంచిదే...

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:— అదే మనవిచేశాను. కాని మ్యూ వ్యవహారాలు జరిగేటట్లూ. కార్యక్రమాలు ముందుకు పోయేటట్లూ, రైతులకు సౌకర్యాలు కలిగేటట్లూ, ఈ విధంగా ఉన్నప్పుడు డ్రైవ్ కూడ ఉంటుంది, ఒరిజినల్ కలెక్షన్ చేయవలసి ఉంటుంది. బకాయిలు పడితే స్పెషల్ డ్రైవ్ చేయవలసి ఉంటుంది. కాని ప్రత్యేకంగా అధికారులకు అందరికి కూడ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఎక్కడైతే హార్డ్ కేసెస్ ఉంటాయో ఆ హార్డ్ కేసెస్ మాత్రం తప్పకుండా దృష్టిలోకి తీసుకొని కేవలం మొత్తంకూడ ఒకసారి వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆంధ్ర ప్రాంతంలో 4 కిస్తీలుగా వసూలుచేసే అవకాశం ఉన్నప్పటికి మీరు ఒకే కిస్తీలో ఇస్తావా లేదా అని ఒత్తిడి వీడైతేజరుగుతున్నది అని చెప్పినారో అది మాత్రం ఎక్కడైనా స్టే కేసెస్ ఉంటే మా దృష్టికి తీసుకొనివస్తే దానిని సవరించడానికి ప్రయత్నం చేస్తాను. కాని సాధారణంగా మాత్రం ఆ విధంగా ఎక్కడెక్కడైతే కిస్తీలవారీగా వసూలు చేస్తున్నారో అదేవిధంగా ఆంధ్ర ప్రాంతములో జరుగుచున్నది. అయితే ఈ స్పెషల్ డ్రైవ్ ఎందుకు లాన్స్ చేయవలసి వచ్చినప్పుడు మరి 6 సంవత్సరాలు — ఏదో ఒక సంవత్సరం 2 సంవత్సరాలో వంట పోయినప్పుడు ఆ విధంగా బకాయి పడితే మరల వంట పండిన సంవత్సరం వసూలు చేసుకోవడం న్యాయం కాని పంటలు పండిన సంవత్సరం కూడ ఇవ్వని ఉదాహరణలున్నాయి. గత సంవత్సరం స్పెషల్ డ్రైవ్ చేయడం జరిగింది. ఈసంవత్సరం కూడ చేసినారు. ఎక్కడైతే డిఫికల్టీస్ ఉంటాయో ఎక్కడెక్కడైతే హార్డుషిప్సు ఉంటాయో వాళ్ళకు ప్రత్యేకంగా రిలీఫ్ ఇవ్వవలసినది, ఎంత ఇస్తే ఆవిధంగా తీసుకోవలసినదని కూడ కలెక్టరుగారికి చెప్పినాము. తహశీల్ దార్సుకు ఆవిధంగా ఉత్తర్వులు ఉన్నాయి. కాని వీరో జప్తులుచేసి, బాధ పెట్టి బండీలు ఎత్తించి వసూలు చేయాలని ప్రభుత్వ ఉద్దేశం కాదు. ప్రభుత్వానికి పెర్సనేజీవ్ మెజర్సు ముఖ్యంగా ఉపయోగంచేసి వసూలు చేయవలసినదని ఆ విధంగా ఉత్తర్వులున్నాయి కనుక వాటిని చాలవరకు అమలు పెడుతున్నారు. ఎక్కడైనా స్టే కేసెస్ ఉంటే వాటిని సరిద్దడానికి ఉత్తర్వులు ఇవ్వడానికి నాకు అభ్యంతరంలేదు అని చెప్పి మనవి చేస్తున్నాను. ఐతే తెలంగాణా ప్రాంతం గురించి వెంకటేశ్వర రావుగారు తదితర సభ్యులు మాట్లాడినారు. వారు ఏమి చెప్పినారుఅంటే డేట్సు లోఅన్నీ ఏదో జగ్లరీ చేస్తున్నారు అన్నారు. తెలంగాణాలో డేట్సు మార్పులు చేసినారని చెప్పినారు. ఇంటెన నల్ గా చేసినారు అని కూడ అన్నారు. మరి ఇంటెన్షనల్ గా చేసి రైతులను బాధ పెట్టాలనే అవసరం రెవిన్యూ డిపార్ట్ మెంటుకు ఎందుకు కల్గినదో శాశే ఊహించాలి. ఇది కొత్తగా వచ్చిన డేట్సుకావు

అధ్యక్షా. ప్రథమంనుంచి అమలులో ఉన్న డేట్సు ఏవైతే ఉన్నాయో 21వ జనవరి తెలంగాణ ప్రాంతంలో లాస్టు డేట్. 21వ జాన్యువరీకే మనం వసూలు చేయవలసి ఉంటుంది. కిస్తీ డేట్సు తెలంగాణ ప్రాంతంలో వేరువేరుగా ఉన్నాయి. మొదటి కిస్తీగాని రెండవ కిస్తీగాని మూడవ కిస్తీగాని ఆవిధంగా డేట్సు అన్ని కూడ ఇదివరకే నిర్ణయించబడి ఉన్నాయి. ఐతే గత సంవత్సరం మాత్రం తాత్కాలికంగా మార్పుచేయడం జరిగింది. ఆడీషనల్ ఎసెస్‌మెంటు ఆర్డర్ వచ్చినప్పుడు 21వ జనవరిలోపుగా అకౌంట్సు తయారు కాలేను కనుక దానిలో కొంత extend చేస్తే బాగుంటుందిఅనిచెప్పి సభ్యులదగ్గరనుంచి వచ్చిన సూచనమీద కాకుండా ప్రభుత్వం మా మోటో దానిపైన వీక్షన్ తీసుకొని మార్చివరకు పొడిగిస్తే బాగుంటుందని చెప్పి కూడ ఒక సంవత్సరంకొరకు పొడిగించడం జరిగింది. జరిగిన తరువాత ఆ ఆకౌంటింగు పీరియడ్ ఎప్పుడైతే అయిపోయినదో దానిని మరల ఒరిజినల్ ప్రొసీజర్‌కు, 21వ జనవరికి దానిని రిజర్వు చేయడానికి బదులు 31వ జనవరికి దానిని extend చేస్తే బాగుంటుందని ఆ విధంగా రివర్సు చేయబడినది. కాని కేవలం ఏదో కక్ష సాధించాలనిచెప్పి ఆవిధంగా చేసిన వ్యవహారం కాదని నేను స్పష్టం చేస్తున్నాను. కనుక ఒరిజినల్ ప్రొసీజరును అమలు పరచడం జరిగింది. ఇప్పుడు ఉభయ ప్రాంతములలోకూడ ఒకే ప్రొసీజర్ అమలులోకి రావాలని మనం అనుకొన్నప్పుడు మనం పునరాలోచించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు లాండ్ రెవిన్యూ కోడ్ ఇవన్నీకూడ మనం అమలుపెడుతున్నప్పుడు ప్రత్యేకంగా వాటికిరూల్సు ఏర్పాటు చేస్తున్నప్పుడు ఉభయ ప్రాంతములలోకూడ వాటిని సమన్వయం చేయమని ఇంకా కొంతమంది సభ్యులు సూచనలు ఇచ్చారు. జమాబంది ప్రొసీజర్ ఏవైతే ఉన్నాయో ఆ జమాబంది ప్రొసీజరును సక్రమంగా ఉభయప్రాంతములలో సరిచేయడానికి, ఇక్కడ ఉన్న మంచి విషయాలను సేకరించడానికి, మరి ఆ ప్రాంతంలో ఉన్నటువంటి మంచివాటిని సమన్వయం చేయడానికి సూచనలు ఏవైతే ఇచ్చినారో వాటిని తప్పకుండా పరిశీలనచేసి ఈ విధంగా రెండు జమాబంది ప్రొసీజర్సును అయితేనేమి, లేకపోతే ఈ కలెక్షన్ డేట్సు అయితేనేమి రెండింటిని సమన్వయం చేయడానికి ప్రయత్నం చేయడానికి అవకాశంఉన్నది. అయితే ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క తేడా అక్కడక్కడకనిపిస్తున్నది. ఆంధ్ర ప్రాంతంలోనే ఇప్పుడు నెల్లూరు జిల్లాలకు మిగతాజిల్లాలకు చూస్తే కొంత తేడా ఉంటుంది. ఇప్పుడు రెండవపంట ఎప్పుడైతే వేస్తారో అప్పుడు నెల్లూరు జిల్లాలో వేసే కాల పరిస్థితినిబట్టి కొద్దిగా ఆలస్యంగా అక్కడ వేయడం జరుగుతుంది. వాటిని అనుసరించి డేట్సు ఏవిధంగా పెట్టుకుంటే బాగుంటుందో వాటిని మనం పరిశీలనచేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆ సూచనలను గ్రహించి సందర్భాను

సారంగా వాటిలో మార్పులు తీసుకొని రావడానికి తప్పకుండా ప్రయత్నం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అయితే డిమాండు విషయంకూడ కొంతమంది సభ్యులు సూచనలు ఇచ్చినారు. డిమాండు ఇవ్వకుండానే వసూలు చేస్తున్నారు. డిమాండులో వచ్చేవి ఏవీ చూపించే అవకాశంకూడ లేకుండా ఇంత ఇవ్వండి అంటున్నారు. వసూలు చేసిన తరువాత మరల ఇస్తారా? లేదా అని అడుగుతున్నారు అన్నారు. అటువంటివి ఏవైనా ప్రత్యేకంగా specific instances ఇచ్చినట్లయితే వాటినిదృష్టిలోకి తీసుకొని చర్య గైకొనడానికి అవకాశం ఉంటుంది. పాపారావుగారు కొన్ని ఎంబెజిల్‌మెంటు కేసెస్ చెప్పినారు. రామారావుగారు కొన్ని సూచనలు ఇచ్చినారు. స్పెసిఫిక్ ఇన్‌స్టెన్సెస్ ఎవరైతే ఇచ్చినారో అవన్నీకూడ నోటు చేసుకొన్నాను. ఆ specific instancesను తప్పకుండా దృష్టిలోకి తీసుకొనివచ్చి రిపోర్టు తెప్పించి ఎక్కడెక్కడైతే ఎంబెజిల్‌మెంట్సు ఉన్నవో చూస్తాను. రామగోపాలరెడ్డిగారు కూడ సెలవిచ్చారు. ప్రత్యేకంగా తీసుకొస్తే చర్య గైకొనబడుతుంది. మిగతా కేసులలోకూడ ఆ విధంగా specificగా ఇచ్చినప్పుడు వాటిపై తప్పకుండా చర్యలు తీసుకోబడడం జరుగుతుంది. ఇంకా కొంతమంది భూస్వాములు బంజరు లాండ్సు ప్రభుత్వంయొక్క స్వాధీనంలో ఉన్న భూములను వారి ఆక్రమణలో అవిధంగా పెట్టుకొని అనుభవిస్తున్నారని కొందరు చెప్పినారు. సుమిత్రాదేవిగారుకూడ చెప్పినారు కనుక వాటినికూడ నోట్ చేసుకోవడం జరిగింది. ఎక్కడెక్కడైతే భూస్వాముల స్వాధీనంలో ఉంటాయో వారిని తొలగించి బీదలకు పంచడానికి ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. అయితే అక్కడక్కడ ఏదైతే ఇటువంటి డిస్క్రిపాన్సీ కనిపెట్టినప్పుడు దానిపై చర్య గైకొనాలంటే డాక్యుమెంటరీ ఎవిడెన్సు అవసరానికి మనం ప్రాముఖ్యత ఇవ్వవలసి ఉంటుంది. ఆ డాక్యుమెంటరీ ఎవిడెన్సు క్రియేట్ చేసుకోవాలి. తరువాత చేసినప్పుడు కొంత అన్యాయం జరిగితే జరగవచ్చు; లోయర్ లెవెల్సులో జరిగితే జరగడం లేదు; ఎక్కడాకూడ అన్యాయం జరిగడంలేదు అనిచెప్పి మాత్రం నేను ధిక్కరించడంలేదు. అయితే ఆ విలేజ్ లెవెల్‌లో ఆక్కడక్కడ ఎల్లయ్య సేద్యం చేస్తే ఇంకెవరో ఫుల్లయ్యో పేరున వ్రాసి ఆటువంటి అన్యాయం జరిగినప్పుడు మరి పైకోర్డులో అపీల్సుకు పెట్టుకున్నప్పుడు సాధారణంగా డాక్యుమెంటరీ ఎవిడెన్సు చూసి నిర్ణయం చేయించడం జరుగుతుంది. కొంత మరి ఆక్కడక్కడ జరిగితే జరిగి ఉండవచ్చు. దానిని సరిచేయడానికి స్పాట్ ఇన్‌స్పెక్షన్ లేకపోతే ఎవిడెన్సు ఆది, ఇది చూసుకున్నప్పుడు అవిధంగా స్పెసిఫిక్ కేసెస్ ఇస్తే వాటిని ఆలోచన చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ రికార్డ్సును రెక్టిఫైచేయడానికికూడ అవకాశం ఉంటుంది. అయితే రైతులలోకూడ ఒక విధమైన చైతన్యం

కలగాలి. పేద రైతులైనా ఎవరైనా ఈ భూమి నాది, ఈ భూమి నేను సేద్యం చేస్తున్నాను; అడంగల్‌లో నా పేరు ఉంటుందా లేదా? ఖాస్రాపాణిలో నా పేరు ఉంటుందా లేదా నేను కట్టినపిడబ్బుకు నాకు రశీదు వస్తుందా లేదా, నేను కట్టిన తరువాత నాకు రశీదు ఇస్తారా లేదా అనే శక్తి రైతుకు కలగాలి. ఆ శక్తి ఎప్పుడు వస్తుందో ఆనాడు సంఘంలోకూడ కొంత మార్పు రావాలి. సంఘంలో మెనుకబడ్డ వాళ్లు ఎవరైతే ఉన్నారో ఇది నాది అని అడిగే శక్తి, ఇది ఎందుకు చేస్తావు, ఇది న్యాయమైన చర్య ఎందుకుచేయవు అనిఅడిగేశక్తి ఎప్పటివరకైతే రూరల్ అప్పటివరకు ఈ డిస్క్రిపాన్సీస్ అక్కడక్కడకూడ ఆది కేవలం డాక్యుమెంటరీ - రిజిస్టర్‌లోనే కాదు, మిగతా వాటిలోకూడ ఈ డిస్క్రిపాన్సీ వస్తూనే ఉంటుంది కనుక అటువంటి ధైర్యం కల్పించడానికి, అటువంటి శక్తి కల్పించడానికి, సంఘంలో ఉండేటటువంటి లోటుపాట్లను సరిదిద్దుకోడానికి, మార్పులు తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు, వీటిని నిజముగాఆరికట్టడానికి వీలవుతుంది. లేకుంటే స్పెసిఫిక్ కేసెస్ ఏవైనా ఉంటే ఆ స్పెసిఫిక్ కేసెస్ అన్నీ ప్రభుత్వదృష్టిలోకి తీసుకుని వస్తే ఆ స్పెసిఫిక్ కేసెస్‌ను ఎన్‌క్వయిరీచేసి ఇటువంటి డిస్క్రిపాన్సీస్ ఉన్నవాటిని తొలగించి ఎవరైతే శిక్షార్హులో వారికి శిక్ష ఇచ్చినప్పుడు వీటన్నింటిలోను మార్పు తీసుకొని రావడానికి అవకాశం ఉంటుంది అని మనవి చేస్తున్నాను. రెక్టిఫికేషన్ విషయం ఇది వరకు నేను మనవిచేశాను. ఆ రెక్టిఫికేషన్ స్టాఫ్ వేసి ఆ కార్యక్రమాన్ని కొనసాగించడానికి ప్రయత్నం జరుగుతూ ఉన్నది.కనుక ప్రత్యేకంగా వేరే చెప్పవలసినది... వంక సత్యనారాయణగారు సత్యాగ్రహం విషయం అదే మనవి చేసినారు. 72వ ఫసలీ మాఫీలుకూడ దీనిలో రాలేదని చెప్పినారు. ఆవన్నీ తప్పకుండా చూడడం జరుగుతుంది. 72వ సంవత్సరం, 73వ సంవత్సరం, ఏ ఏ జిల్లాలలో యింతవరకు relief యిచ్చివేరు. అది అదనంగా లేదా అనే విషయం తప్పకుండా పరిశీలనచేసి వాటికి తగిన action తీసుకోబడుతుందని మనవి చేస్తున్నాను. Demand notice యివ్వాలని చెప్పినారు. Demand noticeలు యివ్వకూడదని చెప్పడం లేదు. కాన్ని దానిలో practical difficulty ఉన్నదని మాత్రం గౌరవ సభ్యులు దృష్టిలో పెట్టుకోవాలి. లక్షలాది మంది ఉంటే- Village Officers యొక్క strengthను మళ్ళీ ఎక్కువ చేయవలసి ఉంటుంది. ఒక గ్రామానికి నలుగురు, అయిదుగురు Village Officers అయితేనే ప్రతివ్యక్తికికూడ demand notice యివ్వడానికి అవకాశం ఉంటుంది. Demand notice గ్రామానికి సంబంధించిన చావడిలోనో ఎక్కడో అక్కడ ప్రచురణ చేస్తే, లేకుంటే ఆ Village Officer అక్కడ చావడిలో కూర్చుంటేనో రైతులందరు వచ్చి నేను ఎంత కట్టాలి అని అక్కడ

చూసుకొని వెళ్ళే అభ్యాసం అయితే– అంతటా లేకపోవచ్చును – మొత్తం అంతటా ఆ విధంగా జరుగుతున్నదని నేను మనవి చేయడం లేదు. కాని చాలవరకు ఆవిధంగా జరుగుతుందని భావిస్తున్నాను. జరగక పోయినట్లతే instructions యిచ్చి అమలులో పెట్టాలని తప్పకుండా ప్రయత్నం జరుగుతుంది. Demand notices చావడిలోనో ఎక్కడనో ప్రచురణ జరిగినప్పుడు, లేకుంటే Village Officers దగ్గరకు వచ్చి ప్రతి రైతు నేను ఎంత కట్టాలి అని చూచుకొని వెడతాడు. కనుక ఆ విధంగా కొంతవరకు discrepancy దూరం అవుతుంది. పట్టేదారు pass book వచ్చిన తరువాత స్థిమితం ఏర్పడుతుంది. అతని extent, assessment ఎంతో అదంతా దానిలో చేర్చినప్పుడు, ఏవైన penalities వచ్చినప్పుడు, second crop cultivation వచ్చినప్పుడు అది vary అవుతుందిగాని లేకుంటే land revenue మాత్రం స్థిమితంగా చెప్పుకోడానికి అవకాశం ఉంటుంది. కనుక పట్టేదారు pass book వచ్చినతరువాత ఆ discrepancy దూరం అవుతుందని మనవి చేస్తున్నాను. Auction of lanka lands విషయం లక్ష్మీనారాయణగారు చెప్పినారు. దానిలో discremination అనే ఉద్దేశం కాదు. Auction జరిగినపుడు amounts హెచ్చుగా పెంచుకోడానికి, competetive rates రావడానికి అవకాశం ఉంటుంది. కేవలం lease out చేసినపుడు competetive rates రావడానికి అవకాశం లేదు. ఆతేడా ఆ విధంగా కన్పిస్తున్నది. Competetive ratesపైన తీసుకున్న వాళ్ళకు ఎక్కువ నష్టం కాకూడదు. Competetive rates ప్రకారం కాకుండా, leaseపైన తీసుకుంటే ఆవిధమైన వ్యత్యాసం కనబడుతుందని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు చాలమంది మాట్లాడినారు. Anomalies ను దూరం చేయడానికి మాల్లారెడ్డిగారు, తదితర సభ్యులు కొంతమంది చెప్పినారు. ఇంకా కొన్ని జిల్లాలలో అక్కడక్కడ anomalies ఉన్నమాట వాస్తవము. నాదృష్టిలోకూడ ఉన్నాయి. కరీంనగర్ జిల్లాలో వరంగల్ జిల్లాలో, వేరే జిల్లాలలో anomalies ఉన్నాయి. పట్టెకాలవలు open mouth channels, వీటిని చాలవరకు remove చేయడం జరిగింది. ఇంకా ఎక్కడెక్కడ anomalies ఉన్నాయో పరిశీలన చేసి వాటన్నిటిని తొలగించడానికి తప్పకుండా ప్రయత్నం జరుగుతుందని మనవి చేస్తున్నాను. సలావుద్దీన్‌గారు మాట్లాడుతూ 67 (A), 47 sections గురించి చెప్పినారు. దాని విషయం నేను యిదివరకే మనవి చేశాను. దానివలన రైతులకు చాలవరకు relief వస్తుంది. ఇదివరకు పట్టేదారులుగా మారడానికి అవకాశం లేకపోయేది. ఆ అవకాశం యిప్పుడు కల్పించబడుతుంది. Tenancy cases విషయంలో 145ని 107 sections రెవెన్యూ ఆఫీసర్స్‌వద

తీసి, మునిసిఫ్ మేజిస్ట్రేట్స్‌కు యివ్వాలని సూచన చేసినారు. Tenancy విషయం అయితే ప్రత్యేకంగా నేను చెప్పవలసిన అవసరం లేదు. Joint Select Committe ముందు పరిశీలనలో వున్నది. Select Committee వారు పరిశీలన చేస్తారు. Whether it should be transferred to the Courts or whether it should be retained with the Revenue Department that will be considered in the Joint Select Committee. ఇప్పుడు 145, 107 sections విషయంలో జాప్యం జరుగుతోంది అని చెప్పినారు. జాప్యం వాస్తవంగా జరుగుతున్నదా లేదా అనే విషయం, ఆ సమాచారం తెప్పించుకొన్న తరువాత ఆలోచన చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రామగోపాలరెడ్డిగారు misappropriationగురించి చెప్పినారు. దానికి యిది వరకే సమాధానం చెప్పినాను. ఆంధ్రప్రాంతంలో జరిగినట్లుగా తెలంగాణా ప్రాంతంలో surveyలో కొన్ని discrepancies వస్తున్నాయని చెప్పినారు. ఫ్రూట్ క్రాప్‌ను ఆ పట్టీదారునుంచి తొలగించి communal landsలో చేర్చడం జరుగుతోందని చెప్పినారు. అదిమాత్రం వాస్తవం కాదు. ఫ్రూట్ క్రాప్ అనేది communal useగా ఉపయోగం చేస్తున్నప్పుడు, అందులో అది పెద్ద tractsగా ఉన్నప్పుడే ఆ విధంగా పోర్షం బోకులలో చేర్చడం జరుగుతుందిగాని రైతుస్వాధీనంలో ఉండి, రైతు అనుభవంలో ఉండి చిన్న చిన్న tractsగా ఉన్నప్పుడు ఆ రైతుయొక్క పట్టాలోనే ఉంటుందిగాని అది పోరంబోకులో చేర్చడం జరగడంలేదు. ఆ రైతుల స్వాధీనంలోనే ఉంటుంది. ఫ్రూట్ క్రాప్‌కు land assessment చేసే ఉద్దేశ్యంకూడ లేదని మనవి చేస్తున్నాను. రాజగోపాలనాయుడుగారు చాల quote చేసినారు. వ్యవధి లేనందున క్లుప్తంగా మనవి చేస్తాను. Cost of cultivation మొదలైన వన్నీ దృష్టిలోకి తీసుకోకుండానే పన్నులు వేసినారు. అధిక పన్నులు వేయడం కూడ జరిగిందని చెప్పినారు. Cost of cultivation, ఏ భూమిపై ఎంత వేయాలి అనేది తరాల వారిగా చూచుకొన్న తరువాతనే levy చేయడం జరిగిందిగాని ప్రత్యేకంగా మోయలేని బరువు రైతులపైన వేయాలని ఉద్దేశ్యం కాదు. Additional Tax Actను మొత్తం తీసివేస్తే బాగా ఉంటుదన్నారు. ఇదిమాత్రం సాధ్యం కాదు. Flood control schemes సక్రమంగా తీసుకోవాని సూచనచేశారు. ఈ సూచనను P. W. D. శాఖామాత్యులకు అందజేస్తాను. కేంద్రం నుంచి హెచ్చుగా grant సంపాదించి ఈ schemes ను అమలులోకి తీసుకువచ్చినప్పుడు, Flood affected areasలో ప్రతిసంవత్సరం యిస్తున్న remissions మొదలైనవాటినన్నిటిని ఆరికట్టిన వాళ్ళం అవుతాము. ఈ సూచనలన్నీ గ్రహించి

అమలుచేయడానికి ప్రయత్నం జరుగుతుందని మనవి చేస్తున్నాను. కమ్మిలి అప్పారావుగారు లక్ష్మణ్ దాసుగారు మాట్లాడినారు. ఈ సూచనలన్నిటిని గ్రహించి ఎక్కడెక్కడ ఏవిధంగా సాధ్యంఅవుతాయో వాటన్నిటికిప్రయత్నం చేయడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు సుందరయ్యగారు మాట్లాడిన విషయాలన్నిటికి చాలవరకు సమాధానం చెప్పినాను. Additional Assessment Act గురించి specific ఎంత తగ్గిస్తారు, ఎక్కడ తగ్గిస్తారు. సగం తగ్గిస్తారా, 1/4 తగ్గిస్తారా, 1/8 తగ్గిస్తారా, బంజరు భూముల పంపిణి ఏ విధంగా చేస్తారు? మొదలైన విషయాలలో ఏవైతే సూచనలు యిచ్చారో వాటన్నిటికి సమాధానం యిదివరకే నేను మనవి చేసినాను. ఇక్కడ యిచ్చిన figuresలో దానిలో ఏమి వ్యత్యాసం లేదు. 4.8 crores అనేది స్థిమితం, వారుకూడ 6.5 crores అనే దానికి agree అయినారు. ఇంకా ఏమైన వ్యత్యాసం వచ్చినట్లు ఉంటే actuals వచ్చినప్పుడు ఏమైనా తేడా ఉన్నట్లయితే దానిని సరిదిద్దడానికి నాకేమీ అభ్యంతరం లేదు. దానికి సమాధానం ముఖ్యమంత్రిగారు యిదివరకే చెప్పినారు. కనుక actualsను తీసుకొని proceed అయితేనే బాగా ఉంటుందిగాని, D. C. B. Statement గాని, Estimates గాని, revised estimates తీసుకొని యింత భారం పడుతున్నదని అనుకోడానికి అవకాశం లేదు. ఇంకా Taluk-wise figures వచ్చినప్పుడు మనం ఇటు అటు కదలడానికి వీలులేకుండా ఆ break up కూడ మనముందు ఉన్నప్పుడు ఆ విధంగా చేసుకోడానికి అవకాశం ఉంటుంది. Assessment యివన్నీ ఎప్పుడెప్పుడు ఏ విధంగా చేయాల్సిన అవసరం ఉంటుందో, ఆ సూచనలన్నీ గ్రహించి, వాటిని సానుభూతితో పరిశీలనచేసి అమలు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం చెప్పి ముగిస్తాను. ఆది ఈ సమావేశంలో ఎవరు దానిని లేవనెత్తలేదుగాని నాకుమాత్రం మనస్సుకు బాధ కలిగింది కనుక నేను చెప్పదలచుకున్నాను. ఎవరికో భూములుపంచి యివ్వకుండా, పెద్ద పెద్ద వాళ్ళందరు భూములు పంచుకున్నారని ఒక ప్రశ్నకూడ వచ్చినది. దానికి సమాధానం చెప్పదలచుకున్నాను. 4 ఏళ్ళక్రితం సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పిడతల రంగారెడ్డిగారు ప్లానింగ్ మంత్రిగా ఉన్నప్పుడు యిళ్లు కట్టుకోడానికి అవకాశం లేదు కనుక ఒక సొసైటి ఎక్కడైనా ఫారమ్ చేయాలని ఆలోచన చేసినారట. నా దగ్గరకు వచ్చిన సమాచారం చెపుతున్నాను. కాని చుట్టుముట్టు స్థలాలు దొరికే అవకాశం లేదు. ఈ పట్టణంలో దినదినం జనం వృద్ధి అవుతున్నారు. ధరలు బాగా పెరిగిపోతున్నాయి. ఇల్లు కట్టుకొందామనేవారికికూడ స్థలం దొరకకుండా పోయింది. కనుక ఒక సొసైటి ఫారం చేస్తే బాగా ఉంటుందని ఆలోచన

చేయడం జరిగింది. జరిగిన తరువాత లా సెక్రటరీగారికి ఈ కార్యక్రమం స్వీకరించాలని వప్పజెప్పడింది. నేనే ఈ కార్యక్రమం చేస్తానని వారుస్వీకరించలేదు. నేను వారితో మాట్లాడాను. జూబిలీ హిల్సునుంచి 6 మైళ్ళు ఆవతలకు వెళ్లాలంటే 1 వెయ్యిమంది ఇక్కడనుంచి వెళ్ళుతున్నారంటే కొంతమంది వెళ్లడానికి అవకాశం ఉన్నదిగాని లేకపోతే పట్టణం వదిలి బయటకపోయి ఇళ్ళు కట్టుకోవాలంటే తయారుగా లేరు, కనుక సైకాలజికల్ ఎఫెక్ట్ క్రియేట్ చేయడానికి అందరివద్దకు వెళ్ళి సంతకాలు తీసుకున్నారు. మంత్రులు, మాజీ మంత్రులు జడ్జీలు, గౌరవసభ్యులు, అందరి వద్దకు వెళ్ళి సంతకాలు పెట్టండని సైకలాజికల్ effectఅయినా క్రియేట్ అయితే బయటకు వెళ్ళడానికి వీలుంటుంది. అక్కడ ఒక బౌన్డిఫ్ డెవలప్ కావడానికి అవకాశం ఉంటుంది, అని అందరి సంతకాలు తీసుకున్నారు; అందరి సంతకాలు ఇందులో ఉన్నవి.

శ్రీ పి. సుందరయ్య :—నా సంతకం లేదు.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— మీది లేకుండవచ్చును. అందరిని అడిగినామని చెప్పినారు. సుందరయ్యగారుగాని, విశ్వనాథంగారుగాని, గోపాలకృష్ణయ్యగారుగాని, అవసరం ఉన్నవారు పెట్టారు, అవసరం లేనివారు పెట్టలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నుమ్మలను అడిగారు. చేయము అని చెప్పినాము.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—నన్ను పూర్తిగా చెప్పనివ్వండి, తరువాత గౌ. సభ్యులు చెప్పవచ్చును. నాలుగేళ్ళు పట్టింది— ఆ సొసైటీని రిజిష్టరు చేయడానికి. ఆ భూమి ఎక్కడో ఉందిట. దానిని పరిశీలన చేయడానికి బోర్డు మెంబర్సు, రెవిన్యూ సెక్రటరీ, చీఫ్ సెక్రటరీ వెళ్లి చూశారు. తరువాత రిపోర్టు వచ్చింది. రు. 200 ఎకరానికి ధర ఇస్తే బాగుంటుందని చెప్పారు. ప్రభుత్వం దానిని approve చేసింది. రు. 200లు తక్కువ ఆనేదికూడ ఉన్నది. ఇది సక్రమమం, అక్రమమం, అని విచారణ చేయడంకూడ జరిగింది. ఆప్రదేశం అంతా బౌల్డర్సు ఉన్నవని, దానిని ఒక లెవెల్‌లోకు తెచ్చి ఇళ్ళు కట్టుకొనుటకు చాల ఖర్చు అవుతుందన్నారు. Air Port Academyకి భూమి తీసుకొన్నప్పుడు, తరువాత రామచంద్రపురంలో ఎక్వైర్ చేసినప్పుడు– ఆదికూడ cultivable land where grapes can be grown— అక్కడకూడ రు. 200; 250; ఎకరానికి కాంపెన్సేషన్ ఇవ్వడం జరిగింది గనుక ఇది సక్రమంగానే ఉన్నది; ఇది fallow land,

barren land, boulders ఉన్నాయి; లెవెల్ చేయడానికి, ఇంకా betterment charges ఆవి అవుతవి గనుక, ఈ ధర నిర్ణయించినారుగాని ఎవరికీ ఏమీ దురుద్దేశం లేదు. కనీసం 2 వేలమంది వెళ్ళితే ఒక township develop అవుతుందని, ఆ విధంగా ఒక సైకలాజికల్ ఫీలింగ్ డెవలప్ అయితే అంత దూరం వెళ్ళడానికి తయారవుతారని చేయడం జరిగిందిగాని ఇక్కడ ఉన్నవారిలో పెద్ద పెద్ద జర్నైస్‌గాని, మంత్రులుగాని, ఇంకెవరైనాగాని లాభం పొందాలనే ఉద్దేశం ఎవరికీ లేదని మనవి చేస్తున్నాను. ఉర్దూలో ఒక సామెత ఉన్నది- ఏక్ నాల్ మిలాహై, ఘూంకేకో తలాష్ కర్నాహై– అని. ఒక నాడా దొరికిందట, ఇక గుట్టాన్ని కొనాలిట. ఆరకంగా ఇక్కడ జాగా తక్కువధరకు వస్తోందిగనుక తీసుకొని రు. 40,000 లతో బిల్డింగ్ కట్టేయాలనే ఆసక్తి ఎవరికి కావాలన్నా, చిన్నవారికిగాని, పెద్దవారికిగాని,– ఎవరికి కావాలన్నా, అందరికీ అవకాశం కల్పిస్తామని లా సెక్రటరీగారు నాకు చెప్పారు. ఆడేమీ close కాలేదు. ఇంకెవరికైనా కావలిస్తే ఇప్పించడానికి అభ్యంతరం లేదు; కనుక ఈ విషయం స్పష్టం చేయండి అని ఆ సొసైటీ ప్రెసిడెంట్, సెక్రటరీ, చెప్పారు గనుకనే, షార్ట్ నోటీసు క్వశ్చన్ గోపాలకృష్ణయ్యగారు వేసినారు గనుకనే, దానికి సంబంధించిన ఈ వివరాలు క్వశ్చన్ అవర్‌లో చెప్పడానికి అవకాశం ఉంటుందో లేదో అని ఇప్పుడు చెబుతున్నాను. కనుక దీనిలో ఎవరికీ అమీ దురుద్దేశం లేదు. ఇక్కడ లౌనులో కన్‌జెషన్ తీసివేయాలని యున్నదికూడ. ఏక్కడ ఇల్లు ఉన్నవాడే అక్కడకూడ కట్టుకొంటున్నాడు అనుకోకండి. కనీసం ఇరాయి ఇచ్చుకొనుటకైనా ఒక ఇల్లు ఇక్కడ దొరకటానికి అవకాశం ఉంటుంది. లేగాని ఇందులో వేరే దురుద్దేశం లేదని స్పష్టం చేస్తున్నాను.

ఈ రెవిన్యూ డిమాండుమీద 25 మంది గౌ. సభ్యులు ఇచ్చిన సూచనలు ఏ విధంగా అమలు చేయగలమో వేది ఆలోచిస్తున్నాము. ప్రతిపక్ష నాయకులుచెప్పారు– కొంతవరకు అది నిజమయితే కావచ్చుగాని నావరకు అది నిజం కాదని మనవి చేస్తున్నాను. కట్ మోషన్సుకు సమాధానం ఇవ్వలేదని అన్నారు. నాలుగు సంవత్సరాలనుంచి ప్రతిసంవత్సరం అన్నింటికి సమాధానం పంపిస్తున్నాము. ఈ సంవత్సరం పంపించాలంటే అభ్యంతరం లేదు. ఏమైనా follow-up programme తప్పక ఉంటుంది. అది లేదనడం న్యాయం కాదు. సాధ్యంగాక ఎంక్వైరీలో సంవత్సరాలతరబడి delay జరిగితే జరగవచ్చుగాని, కట్ మోషన్సుకు సంబంధించి సమాధానం ఇవ్వగలిగిన వెంటనే ఇస్తున్నాము. ఎంక్వైరీలో ఉంటే — "The matter is being enquired" అంటున్నాము' లోయర్ లెవెల్‌లో ఉంటే —

"The matter is subjudice" – అని చెప్పడం జరుగుతోంది. ఏదైనంత వరకు, specificగా చెప్పిన పాయింట్సుమీద చర్య తీసుకోవడం జరుగుతుంది. Assessment Actకు సంబంధించిన విషయాలుకూడ మనవి చేశాను; ఈ కట్ మోషన్సు అన్నీ ఉపసంహరించుకొని ఈ డిమాండును ఏకగ్రీవంగా బలపరచాలని మనవి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—Settlement rates కన్నా assessment-cent percent చేస్తామన్నారు. ఆ assessment 1956-57 సంలో చూస్తే తెలుస్తుంది. 1956–57 figures ఎంత? Assessment figure ఎంత? అప్పటికీ ఉన్న arrears ఎంత? అని అడిగాము. మొదటినుంచి అడుగుతూనే ఉన్నాము. ఇప్పుడయినా ఉంటే చెప్పండి. ఇప్పుడు సెక్షన్ 4 క్రింద కొత్తగా వేసిన చేట్సు - భూములను 7 రకాలుగా divide చేసి, 7 different rates, minimumలో difference, maximumలో difference వేశారు. ఏ కేటగిరీకి మినిమమ్? ఏ కేటగిరీక్రింద ఎన్ని ఎకరాలు ఉన్నవి, ఏ కేటగిరీక్రింద ఎంత అసెస్ మెంటు అయినదీ అని ప్రశ్న వేశాము. రాష్ట్రం మొత్తంమీద లెక్కలు అడిగాము. ఇప్పటికైనా అవి ఉంటే ఇవ్వించండి. వారు సప్లయిచేసిన బ్రాకెట్ పేపరుమీద ఇచ్చిన స్టేటుమెంటు నికరమని చెప్పారు. అన్నీ verify చేసేందుకు ఇప్పుడు అవకాశం లేదు. తూర్పుగోదావరికి verify చేశాను. First categoryలో ఉన్న భూములు 4,04,000 ఎకరాలకుపైగా ఉంది. వాటిపైన ఆసెస్ మెంట్ calculate చేస్తే— ప్రభుత్వం చెప్పిన maximum, minimumతో అది 76 లక్షల సింగిల్ క్రాప్‌గా వస్తుంది. Double crop land – స్టేటిస్టికల్ రిజిస్టరుచూస్తే 1,07,000 ఉన్నది. మామూలుగా అక్కడ చెప్పడం రెండులక్షల కంటె ఎక్కువ ఉందని అంటున్నారు. అదిగాక tanks క్రింద ఉన్న wet land 1,42,000 ఎకరాలు ఉన్నది. అదికూడ కలిపితే ప్రభుత్వం చెప్పినది నికరం క్రింద తీసుకొనుటకు వీలులేదని గోచరం అవుతోంది. ప్రభుత్వం చెప్పే అంకె నికరంగా తీసుకొని అదిచూచేసరికి కంటికి ఇబ్బందిగాఉండి ఈ సందేహాలు వస్తున్నవి. ఇందులో రు. 5,70,00,000 వచ్చినమాట వాస్తవమేగాని అందులో రు. 90 లక్షలు తీసేస్తామన్నారు. ఆది రెండేళ్ళక్రిందట ఉన్న సర్ చార్జి — commercial crop rates కలిపి. ఇపుడు consequent on the additional assessment ప్రభుత్వం చెప్పిన 5 కోట్ల 70 లక్షలు రైటు అయినా అందులో ఈ 90 లక్షలు తీసేసి 4 కోట్ల 80 లక్షలు వచ్చిందని ఎలా చెప్పారు? అది పదే

పదే చెప్పడంలో ఒక impression create అవుతోంది– 4 కోట్ల 80 లక్షలు హెచ్చు చేయటం చాలన్యాయమైనదని మిగిలిన దానికి ఏమైనా ఆలోచిస్తామని. అది మా అభిప్రాయం కాదు. ప్రభుత్వం ఏదైనా హెచ్చు చేస్తే మొట్టమొదట సెటిల్‌మెంటు రేట్సుకంటె సెంట్ పర్సెంట్ అంటే 1956-57 దానికి 4 కోట్ల 80 లక్షలు కలిపినాగాని కొంత తగాదా ఉండదుకాని 71 ఫసలీదానికి 4 కోట్ల 80 లక్షలు కలిపితే చాల ఇబ్బంది వస్తుంది. ఆ బరువు భరించలేరు. వీటి విషయమై మంత్రిగారి జవాబులో చెబుతారనుకొన్నాము, చెప్పలేదు.

ఇప్పుడు మాకు బడ్జెటులో చూచినదానిలో ఉన్న arrears అన్నీ చూపిస్తున్నారా, లేదా ? బడ్జెటు ఎస్టిమేట్సు ఉన్నవి. 16 కోట్ల 99 లక్షలు వేశారు క్రిందటి సంవత్సరం. అందులో arrears current డిమాండ్ కలిపే ఉంటుందా? కొంత వదిలి పెట్టుతున్నారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— అంచనాలో, ఎంతవరకు వసూలు అవుతుందో అంతవరకు దృష్టిలోకి తీసుకొనుట జరిగింది. మొత్తం arrears అన్నీ చేర్చడం లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—ఏ అకౌంటులో ఉంటాయి ? కొన్ని అరియర్స్ ఇందులో కలిపితే మిగిలిన అరియర్స్ ఏ అక్కౌంటులో దొరుకుతాయి ? మా లెజిస్లేచర్ ముందు పెట్టడానికి నికరమైన అక్కౌంటు ఉంటుందా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—Carry over ఉంటాయి. అంచనాలు వేసుకొని estimates తయారు చేసేటప్పుడు ఎంతవరకు వసూలు చేయగలుగుతామో అంతవరకు వేయడం జరిగింది. Actuals 8 నెలలకే అయితే అంతవరకు దృష్టికి తీసుకొని, అరియర్సు కొంతవరకు తీసుకొని ఆవిధంగా తయారుచేయడం జరుగుతుంది. 37-1/2%, 18-3/4% అది standardization Act ఎప్పుడైతే వచ్చిందో, అదివరకు రేట్సులో ఎనామలీస్, వ్యత్యాసాలు ఉన్నవనే దృష్టితో సెటిల్‌మెంట్స్ అయినతరువాత 1927లో మొదట బేసిక్ రేట్సు ఏవైతే ఉన్నవో, వాటిపైన standardization Act తెచ్చి ad hocగా increase చేయడం జరిగింది; అంటే. ఎడిషనల్ ఎసెస్‌మెంటు యాక్టు వచ్చినప్పుడు – 57-58లోఏదైతే ad hoc increase జరిగినదో; అదికూడ కలుపుకొని, 100 % అయినది. అదిగాక 100% ఇంక్రీజ్ కాలేదు. తరాలవారిగా ఫిగర్స్ కావాలన్నా, రేటుగిరివైజ్ ఫిగర్స్ కావాలన్నా, తప్పకుండా తీసుకురావచ్చును. కాని, అందుకు కొంత టైమ్ పడుతుంది.

ఆ ఫిగర్స్ తప్పకుండా రీసుకురావచ్చును; ఇంకుక నాకు ఆభ్యంతరం లేదు. గౌరవ సభ్యులు చెప్పినతర్వాత, తాలూకావైజ్ ఫిగర్స్ వెంటనే పంపించవలసిందని ఉత్తరువులు ఇదివరకే ఇవ్వటం జరిగింది. కేటగిరివైజ్ ఫిగర్స్ వేయాలంటే, ప్రతి విలేజ్ వైజ్ కూడ సేకరించవలసి ఉంటుంది. కొంత టైమ్ ఇచ్చినట్లయితే ఆలోచించవచ్చును. 1-5 తరగ్స్‌లో ఇంత, 5-9 తరగ్స్‌లో ఇంత-అని తరాలవారీగా లెక్కలు కావాలి; కేటగిరివైజ్ కావాలి, సోర్స్‌వైజ్ కావాలి, తాలూకావైజ్ కావాలి అంటే- ఇది లెబోరియస్ వర్క్ అవుతుంది. ఆ లెక్కలు చెప్పించాలంటే తప్పకుండా చెప్పించవచ్చును; ఇంకుకు నాకు ఆభ్యంతరం లేదు. కాని దానికొరకు మరికొంత టైమ్ పడుతుంది.

Sri Tenneti Viswanatham :—I am sorry, I did not ask for so many details. I asked only figures under categories; what is the acreage; what is the assessment and what was the basic assessment in 1953 when Andhra State was formed and what is the present assessment. If we know these figures, then we can work out the figures for ourselves.

Sri N. Ramachandra Reddy :— I cannot give those figures off hand.

Sri Tenneti Viswanatham :—Even from the beginning I have been asking for those figures. If you are pleased, we will be very glad.

Mr. Speaker :—It seems he has been making that request from the beginning; at least try to give those figures after some time.

శ్రీ పి. సుందరయ్య:— అధ్యక్షా, నా ప్రశ్నలు రెండు ఉన్నవి. ఇండ్లస్థలాలు గురించి ఏదో ఆఫీసర్స్ అంతా చేసుకొంటున్నారని ఏదో స్టేటుమెంట్ ఇచ్చారు. ఆ స్టేట్ మెంట్‌లో మా పేర్లు ఉదహరించకపోతే మేము మాట్లాడక పోదుము.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— మిమ్మల్ని అడిగినారనిచెప్పాను. మీరు సంతకం పెట్టారనిచెప్పలేదు. అపొజిషన్ మెంబర్స్ అందరినిఅడిగినారని చెప్పినాను. మీరు సంతకం పెట్టినారని నేను చెప్పలేదు. మీకు కావాలన్నారని చెప్పలేదు.

శ్రీ పి. సుందరయ్య:— అది క్లారిఫై చేయమని చెబుతున్నాను. వారు వచ్చి అడిగారు.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— ఇప్పుడు కావాలంటే — ఎవరెవరికి కావాలో వారికి ఇస్తామని ... ...

శ్రీ పి. సుందరయ్య:— అదే సమస్య వస్తుంది. కొంతమంది ఆఫీసర్స్ వచ్చి "మేము కాలనీ పెట్టబోతున్నాము; భూమి చౌకగా గిట్టుబాటు అవుతున్నది; మీరుకూడ ప్రముఖులు; 2,500 గజాలు చొప్పున మీరుకూడ తీసుకోమని" అన్నారు. నాకు ఇండ్లస్థలంకోసం ఇంటరెస్టులేదు. ఈరోజు ఇండ్లస్థలంకొని, దానిద్వారా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంలేదు. అందుచేత దానిమీద సంతకముచేయము; దాంతో మాకేమీ సంబంధంలేదని; స్పష్టముగా చెప్పటం జరిగింది. మేము సంతకం పెట్టలేదని ఇప్పుడు మంత్రిగారు స్పష్టంచేశారు; బ్రతికాము. ఆ తెలివితేటలు కాస్త మాకు దేవుడు ఇచ్చినది ఉండబట్టి మేము జాగ్రత్తగా దానిమీద సంతకం చేయలేదు. కాని, మంత్రిగారు యీనాడు స్టేట్‌మెంట్ చేసింది మాత్రం అన్యాయం. ఇళ్ళస్థలాలు జడ్జీలు, మంత్రులు, మాజీమంత్రులు, శాసనసభ్యులు, ప్రముఖులు — యీ వి. వి. పి లంతా సంతకంచేసి అక్కడ తీసుకొంటున్నారు; ఎకరానికి 200 రు. ఇచ్చారు; అని వారు చెప్పారు. ఇళ్ళస్థలాలు బాగుచేసుకోవాలి; ఇళ్ళస్థలాలు బాగు చేసుకొంటేనే భవనాలు కట్టటానికి వీలుగా ఉంటుంది అని చెప్పటం — అది సరైనది. దానినిగురించి ప్రభుత్వంమీద ప్రతిపక్ష సభ్యులు ప్రజలు అనుకొంటున్నారు. దానిని మంత్రిగారు యీ రోజు స్టేట్ మెంట్ ఇచ్చి నిజమే అని అది స్పష్టంగా అంగీకరించినందుకు నాకు సంతోషమే. కాని మాకు మాత్రం అందులో భాగంలేదు. గవర్నమెంట్ యీ పెద్దపెద్ద ఉద్యోగస్థులకు, మాజీ ఉద్యోగస్థులకు, మాజీ మంత్రులకు, మాజీ న్యాయాధిపతులకు అందరికి, ఇప్పటి మంత్రులకు మీరు ఇండ్లుకట్టుకొని సుఖంగా ఉండండి, బొన్‌లో ఒక ఇల్లు ఉన్నా ఇంకో ఇల్లు కట్టుకోండి; ఆ ఇల్లు అద్దెకు ఇచ్చుకొంటారుకదా — అనే రీతిగా చెప్పటం అది ప్రభుత్వపాలసీ అయితేమాత్రం అది బొరపాటు పాలసీ అని చెప్పవలసివస్తుంది. అది నేను పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ క్రింద

చెబుతున్నాను. పన్నులు గురించి, వాటి లెక్కలు గురించి అనేక తర్జనభర్జనలు జరుగుతున్నవి. ఆసలు పన్ను ఎంత తగ్గించటానికి ప్రభుత్వం తయారుగాఉంది? దానిని గురించి సంప్రతించటానికి ప్రభుత్వం తయారుగాఉందా? అంటే, దానికి సమాధానం లేదు. 4 కోట్ల, 80 లక్షల రు. వనూలు చేస్తున్నాము; అంతకంటె ఏమీలేదని అంటున్నారు. అది ఒక్కటేనా మీ ఆఖరుమాట? లేక, ఏమైనా కన్సిడరేషన్ చేసేదానికిగాని, డిస్కషన్ చేసేదానికిగాని తయారుగా ఉన్నారా? మేము ప్రతిష్ట మీద నిలబడటంలేదు. రైతాంగంమీద ఉన్నభారాన్ని తగ్గించటానికి ప్రభుత్వంతో ఒకటికి నాలుగు పర్యాయాలు కూర్చుని చర్చించటానికి సిద్ధంగా ఉన్నాము. మీరు ఎంత వరకు తగ్గించుతారని అడిగాము. దానికి తాము ఏమీ సమాధానం చెప్పకుండా, తాము పట్టిన కుందేలుకు మూడేకాళ్ళని చెప్పిన మోస్తరుగా వారు వనూలు చేస్తున్నది 4 కోట్ల 80 లక్షలేనని చెప్పటం, (మేము ఆ లెక్కలను ఇవ్వమని అడిగితే,) మూడు నెలలు ఆగండి, నాలుగు నెలలు ఆగండి, ఆ లెక్కలు తెప్పించి యిస్తామని అనటం— అదేనా గవర్నమెంట్ యొక్క ఆఖరుమాట? ఇంకా ఏదైనా ఉన్నదా? ఉన్నదే నేను మరొక పర్యాయం అడుగుతున్నాను.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— దేనికైనా — ఇదే చివరి మాట అని ఎక్కడ ఉన్నదండి? దేనికీ చివరిమాట అన్నదిలేదు. ప్రపంచంలో రిజిడిటీ దేనికీ కూడ ఉండదు. ఏ సమస్య అయినా ఆలోచించటానికి అవకాశం ఉంటుంది. చివరి మాట ఏమిటో చెప్పండి అంటే ఎట్లా? చట్టాలు చేసుకొంటున్నాము; సవరణలు చేసుకొంటున్నాము. దేనికీ చివరిదశ అనేది ఉండదని మనవిచేస్తున్నాను. ఎంత తక్కువ చేస్తారు?— అని అడుగుతున్నారు? 4 కోట్ల 80 లక్షలూ వస్తుందని, ఆ మూడుకోట్లుకూడ కలుపుకొంటే, 6 కోట్ల 5 లక్షలు అన్నది ఒప్పుకోక తప్పదు. అది ఇదివరకే ఒప్పుకొన్నాము. కాబట్టి ప్రతిష్టమీద నిలబడతారా, లేక ప్రభుత్వం అన్న దానికి వెనక్కుపోతారా, అన్న ప్రశ్న ఉద్భవించదు. ఇందులో ప్రతిష్ట సమస్య ఏమీ లేదు. ఏ చిక్కులు ఉన్నాయి, వాటిని దూరం చేయటానికి ఆలోచించుతో వచ్చును. ఇందులో ప్రతిష్ట ఏమి ఉన్నదిలో చివరి దశ ఏమి ఉన్నది? ఏ సమస్య అయినా, ఎప్పుడైనా ఆలోచించుకోవటానికి అవకాశము ఉంటుంది. గోజా సుందరయ్యగారు కలుస్తూనే ఉన్నారు; విశ్వనాథంగారు కలుస్తూనే ఉన్నారు. ఎన్నో వ్యవహారాలు మాట్లాడుకొంటున్నాము. ఏ సమస్య అయినా, ఎప్పుడైనా మాట్లాడుకోటానికి అవకాశం ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఈ సబ్‌జక్ట ఎప్పుడైనా మాట్లాడినానా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— ఈ సబ్‌జక్ట కాదండి. ఏ వ్యవహారమైనా మాట్లాడుకొంటూనే ఉన్నాము. ఇప్పుడు ఇదమిద్ధంగా సగం తగ్గిస్తారా ? నాలుగోవంతు తగ్గిస్తారా, అని ఆడిగితే అది ఎట్లా చెప్పటానికి వీలవుతుంది ? వారు రోజూ మాట్లాడుతున్నారు; మాట్లాడవచ్చును. మాట్లాడటానికి సమయం అన్నది ఏమీ లేదు. ఎప్పుడైనా మాట్లాడవచ్చును. ముఖ్య మంత్రిగారితో మాట్లాడవచ్చును; నాతో మాట్లాడవచ్చును. మాట్లాడటానికి కూడా ఏదో అడ్డం వస్తుందనుకోవటం ఉక్రమమైనదికాదు తప్పకుండా మాట్లాడుకోవచ్చును.

శ్రీ ఎం. రాంగోపాల్ రెడ్డి (మైదారం) :— మంత్రిగారి దృష్టికి జగ్యాల గ్రామంలో ఒక సంవత్సరం లోపల 9 వేల రు. లు మిస్ ఎప్రోప్రియేషన్ చేశారనే విషయం తీసుకు వచ్చాను. మంత్రిగారు దానిని విచారణచేసి 9 వేల రు. ను మిస్ ఎప్రోప్రియేషన్ అయినట్లు రుజువైన తర్వాత ఆ పటేల్ పట్వారీల దగ్గరనుండి ఆడబ్బు రికవర్ చేసివారు. ఇంకా ఆ విధంగా మిస్ఎప్రోప్రియేషన్ చేసిన గ్రామాలు 50, 60 దాకా ఉన్నవి. ఆ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చిన వ్యక్తులకు 100 రు. లు బహుమతి ఇస్తామని డిక్లేర్ చేయకపోతే, ఆ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వటానికి ప్రజలు ముందుకురారు కాబట్టి, ఆ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చినవారికి ఏదైనా బహుమతి ఇచ్చే విషయం ఆలోచిస్తారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— ఇన్‌ఫర్మేషన్ ఇచ్చినవారికి ఏదైనా ఇవ్వాలనే విషయం ఆలోచన చేస్తాము.

శ్రీ కె. గోవిందరావు:— డిమాండ్ నోటీసులు ఇచ్చే విషయంలో మంత్రిగారు సమాధానం చెబుతూ ప్రతి రైతుకు డిమాండ్ నోటీసు ఇవ్వటం కష్టతరమైన పని అని, గ్రామ చావిడికివచ్చి రైతులు ఆడిగితే ఇచ్చే విషయం ఆలోచిస్తామని అన్నారు. ఇవ్వాడు జప్తునోటీసులు అనేక వందల మందికి ఇస్తున్న ఘటనలుఉన్నవి. ఇవ్వాలను కొంటే, వ్రాతమూలకంగా ఇవ్వటం అసాధ్యమైనదికాదు. రైతులు ఎంత చెల్లించాలనేది వ్రాతమూలకంగా తెలియజేయకపోవటంవల్ల రైతు తను ఎంత చెల్లించాలో, గ్రామాధికారులు తాము రైతులనుండి ఎంత వసూలు చేయాలో తెలియని అయోమయ

పరిస్థితి ఏర్పడుతున్నది. మునసబు కరణాలు వారు లోచినది చెప్పటం, వారు చెప్పింది రైతులు చెల్లించకపోతే జప్తు చేయడం యీ పరిస్థితి ఉన్నదిశాబట్టి, తప్పనిసరిగా డిమాండ్ నోటీసులు as a rule ప్రతి ఒక్కరికీ ఇచ్చితీరాలనే ఇన్‌స్ట్రక్షన్స్ ప్రభుత్వం పంపిస్తుందా ?

యస్. రామచంద్రారెడ్డి:— వేరే instructions అక్కరలేదు Demand notices యివ్వాలని యిప్పుడు instructions ఉన్నాయి. కాని అమలు జరగడంలేదని వారు చెప్పినారు అది కొంతవరకు వాస్తవమని మనవి చేస్తున్నాను. Practical difficulty ఉన్నదని మనవిచేశాను కానిdemand notice యివ్వకూడదని నేను అనలేదు.

శ్రీ కె. గోవిందరావు:— ఇవ్వకూడదని వారు అనలేదు. ఇవ్వాలని instructions పంపితేగాని వారు యివ్వడంలేదని తమ దృష్టికి తెసుకవస్తున్నాను.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:— అదే మనవిచేశాను. Practical గా యిది అసాధ్యం. Difficulties ఉన్నాయి. ఒక్కొక్క Village officer. యింతమందికి యివ్వగలుగుతామా ? చావడిలో తప్పకుండా పెట్టాలని instructions యిస్తాము. Demand notices కూడా యివ్వాలని చెబుతే నాకేమి అభ్యంతరంలేదు. తప్పకుండా యిప్పించిచూస్తాము.

శ్రీ పి. సుందరయ్య:— మంత్రిగారు బంజరు భూముల సమస్యలోమాత్రం కాస్త ఆలోచించడం, దానిని గురించి liberal గా చూస్తారు అనేది వారి ఉపన్యాసాన్ని బట్టి మాకు అర్థం అవుతున్నది. కాని ఆదనపు పన్నుల గురించి తాము పట్టినకుందేలుకు మూడేకాళ్ళు అనే వాదం తప్పితే మరొకటిలేదు. సామాన్య రైతుల మీద విపరీతమైన భారం పడిన దానిని గురించి consideration చేసుకొనే స్థితిలోకూడ ఉన్నట్లుగా, వారు యిచ్చిన సమాధానాన్నిబట్టి, మేము అడిగిన ప్రశ్నలకు సమాధానాన్నిబట్టి, లేదు. ఈ పరిస్థితులలో మేము ఈ demands మీద voting లో పాల్గొనడంకూడ నిరుపయోగం. అందుచేత ఈ వైఖరికి వ్యతిరేకత తెలియజేస్తూ మేము ఈ demands మీద voting లో పాల్గొనకుండా వెళ్ళిపోతున్నాము.

(So saying, Sri P. Sundarayya led by his party Members walked out of the House.)

శ్రీ పి. రాజగోపాలనాయుడు:— స్వతంత్ర పార్టీ తరపున మేముకూడ పోతున్నాము.

(So sayiny, Sri P. Rajagopala Naidu led by his Members walked out of the House.)

Mr. Speaker:—The question is,

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

To bring to the notice of the Government the imperative need for a reconsideration of and rethinking on the provisions of Andhra Pradesh Land Revenue (Additional Assessment and Cess Revision) Act of 1962 which have been formulated without having due regard to important considerations such as

i. rationalisation of land tax;

ii. taxable capacity and to the circumstances of the tax payer;

iii. sound land classification system.

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

రాష్ట్రీవ్యాప్తంగ రైతాంగం అదనపు భూమి శిస్తు చట్టాన్ని ఎత్తి వేయాలని, బంజర్లు పంచాలని, సత్యాగ్రహోద్యమాన్ని సాగిస్తూ తమ నిరసనను తెలియ జేస్తున్న ప్పటికి ప్రభుత్వం నిరసించుము ఖాతరు చేయకపోవటం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

శిస్తు వసూళ్ళగురించి ఆంధ్రప్రాంతం వరె 15 మార్చి చివరి తేదీగా నిర్ణయిస్తూ చేసిన ప్రభుత్వ ఆర్డరును అమలు జరుపుటకు బదులు, ఉపసంహరించుకొన్న ప్రభుత్వ వైఖరిని నిరసించుటకుగాను

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

For not abolishing wet cess under precarious water sources in all the districts in the State.

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

For not abolishing wet cess under the spring channels and Kasam Kalavas in the State as in Anantapuar District

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

For not conducting resettlement in the State.

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

For not withdrawing the Additional Land Revenue Assessment Act of 1962.

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

For not distributing Banjar lands to the landless poor

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

For collecting the whole land revenue by force at a time instead of collecting it in four instalments.

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100/-

For not recommending to the Central Government to withdraw the 17th Amendment to the Constitution of India.

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

For levying heavy penalties for taking water from the water sources for dry lands.

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

For not including drylands receiving water from recognised water sources for the last 6 years in the Ayacut,

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

For not solving the problems of the village officers.

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

For not fixing up standards for the tanks in the State.

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

For the failure of the Government in conducting sub-divisions of joint patta lands,

To reduce the allotment of Rs, 93,97,000 for Land Revenue by Rs. 100

రాష్ట్రంలో నున్న గ్రామోద్యోగుల కోర్కెల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయనందున

To reduce the allotment of Rs, 93,97,000 for Land Revenue by Rs. 100

అఖిలపక్ష సమితి నాయకత్వమున ఈ నెల 3 వ తేదీనుండి 30 వేలమంది సత్యాగ్రహులు తక్షణమే బంజర్లను పంచమని సత్యాగ్రహం చేసినను ప్రభుత్వం బంజర్లను పంచుటకు తన పాలసీని ప్రకటించనందున.

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

అఖిల పక్ష కమిటీ నాయకత్వమున రాష్ట్రమంతా ఆదివాసుల భూమి కస్తు బిల్లు రద్దు పర్చమని ఇంతవరకు 30 వేలమంది సత్యాగ్రహం చేసినా బిల్లు ఉపసంహరించ నందున.

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

గోదావరి లంక భూములను పూర్తిగా లేబర్ కోఆపరేటివ్ సొసైటీలకు యివ్వ నందున

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

పశ్చిమ గోదావరి జిల్లాలో అధిక వర్షములవల్ల ముయ్యనుముంపువల్ల నష్టపడ్డ భూము లకు రెమిషన్ యివ్వనందున

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

తణుకు తాలూకాలో యిడూరు గ్రామంలో నున్న రెవిన్యూ పుంత నివసించు చున్న పేద హరిజనులకు ఇండ్ల స్థలముల కొరకు పట్టాలు యివ్వనందున

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

తణుకు తాలూకా చెఱుకువాడపాలెం ఖండ్రిక గ్రామంలో గ్రామకంఠలో నివ సించుచున్న పేదలకు పట్టాలు యివ్వనందున.

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

తణుకు తాలూకా అజ్జరం గ్రామంలో హరిజనులకు భూములు ఇండ్లస్థలముల కొరకు గ్రామంటు అయి స్థలములు విడగ్రొక్కనప్పటికి ఆ యిళ్ళ స్థలములకు పట్టాలు యింతవర్కు యివ్వనందులకు

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

తణుకు తాలూకా అన్నవరప్పాడు గ్రామ మునసబు 12 వేల రూపాయలు ప్రభుత్వపు సొమ్ము అపహరించినా యింతవర్కు ఎట్టి శిక్షను విధించనందుకు.

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs, 100

ఆఖిలపక్ష కమిటీఆదేశానుసారం అదనపుశిస్తు రద్దు–బంజర్లు పంపకంకొరకు సత్యాగ్రహం ప్రారంభించినా యింతవరకు ప్రభుత్వం యీ రెండు కోర్కెలను ఆమోదిస్తూ ప్రకటన చేయనందున

To reduce the allotment of Rs, 93,97,000 for Land Revenue by Rs, 100

తణుకు తాలూకా ఖండవల్లి లంక మాలపల్లి సొసైటీ భూములకు అదనంగా పొగాకు పన్ను కట్టినందున సొసైటీ భూములలో వీటి గట్టు ఎత్తు చేయుటకు త్రవ్విన తుంటల విస్తీర్ణమును భూములనుండి మినహాయించనందున

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs, 100

గోదావరి లంక భూములలో ఎఫ్. ఎల్. సొసైటీలకు యిచ్చిన భూములలో పొగాకుపై అదనంగా పన్ను వసూలు చేయుచున్నందున

To reduce the allotment of Rs, 93,97,000 for Land Revenue by Rs, 100

తణుకు తాలూకా ఉసులుమర్రు గ్రామంలోని భూములను 'బి' షెడ్యూలులో నమోదు చేయనందున

To reduce the allotment of Rs. 93,97,000 for Land Reuenue by Rs. 100

పశ్చిమ గోదావరి జిల్లాలో ఆదనపు రెండవ పంటకు భూమి కేటాయించుటలో ముంపు నష్టము, తక్కువ పంట పండిన భూములకు క్రమానుగతంగా రెండవ పంట యివ్వనందులకు

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

తణుకు తాలూకా ఇలపర్రు గ్రామ మునసబు 16 వేల రూపాయలు రైతులవద్ద పన్నులు వసూలుచేసి తిని వేసినా ఆ మునసబుపై యింతవరకు ఎట్టి కేసు పెట్టనందున

To reduce the allotment of Rs. 93,97,000 for Land Revenue by Rs. 100

తణుకు తాలూకా ఏలేటిపాడు అగ్రహారం లేకిన్ ఓవరు అయినా ఆ గ్రామంలో చాలాకాలంగా గ్రామకంఠములో నివసించుచున్న ఇండ్లస్థలముల వారికి పట్టాలు యివ్వనందున

To reduce the allotment of Rs, 93,97,000 for Land Revenue by Rs, 100

teachers ratio maintain చేయడానికి ఈ కేటాయించిన డబ్బు చాలదనే అనుమానం ఉన్నది. అందుకుగాను, విద్యామంత్రిగారు ఏ విధంగానైనా, కేంద్రం నుంచి ఏదైనా సహాయం తెప్పించుకొని గాని, లేక, ఇతర బడ్జలనుండి సర్దిగాని ఆ అయిదు కోట్లు నింపడానికి ప్రయత్నం చేసినట్లయితే భాగుంటుంది. అంతకు, ప్రణాళిక మంత్రిగారు అప్పుడప్పుడు వారు సంభాషించినప్పుడు గాని, లేక Legislature Floorమీద వాగ్దానం చేసినట్లు తెలుస్తుంది కాని తప్పకుండా ప్రణాళికా మంత్రిగారు, విద్యామంత్రిగారు ప్రయత్నం చేసి 5 కోట్లు కూడా కేటాయించినట్లయితే, వచ్చే 2 సంవత్సరముల లోపల మనము వేసుకొన్న compulsory education కార్యక్రమము పూర్తి చేసేదానికి అవకాశంఉంటుంది గనుక దీన్నిగురించి తప్పకుండా వారు ప్రయత్నం చేయవలెనని వారితో నేను మనవి చేస్తున్నాను. ఇందులో ముఖ్యంగా కొన్ని ప్రతిపాదనలు ఉన్నాయి. వాటినిగురించి తప్పకుండా విద్యాశాఖ మంత్రిని అభినందించక తప్పదు. తెలంగ medium లో University Education ఇప్పించడానికి ఒక seminar. వచ్చే వేసవి కాలంలో ఏర్పాటు చేయ బోతున్నారు. అది తప్పకుండా welcome చేస్తున్నాను. దీనికొరకు ముఖ్యంగా మంచి educationistsను Legislature Membersను ఇంకా ఎవరినైనా ముఖ్యమైన వారిని పిలిచి, వారందరు అందులో పాల్గొని దానియందు శ్రద్ధ వహించి, అది జయప్రదంగా బాగుగా జరిగేటట్లు చూడవలెనని, నాల్గవ పంచవర్ష ప్రణాళికలో అయినాగాని మన విశ్వవిద్యాలయాలలో బోధనా పద్ధతి తెలుగులో ఉన్నట్లయితే, బాగుంటుందని మనవిచేస్తూ, దాన్నిగురించి విపులంగా శ్రద్ధతీసుకొని దాన్ని పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను. ఏ కాలమునుంచో తెలంగాణాలో ఉస్మానియా యూనివర్సిటీ ఒకటే ఉన్నది. మరి ఎప్పుడైతే ఇది ఆంధ్రప్రదేశ్‌కు capitalగా ఏర్పడినదో, బయటనుంచి వచ్చేటటువంటి వారియొక్క కుటుంబాల పిల్లవాళ్ళకుగాని, లేక ఇక్కడ ఉండేటటువంటి పిల్లవాళ్ళకుగాని ఎక్కువ సౌకర్యము ఉన్నది. అయినప్పటికిని ఈ ప్రాంతమును మిగతా ప్రాంతములలో పోల్చిచూచినట్లయితే, ఇక్కడ technical educationలో చాలా అవకాశం తక్కువగా ఉన్నది. ఇక్కడ అయిదు జిల్లాలలో polytechnics లేవు. కరీంనగర్ జిల్లాలలో 16 లక్షల జనాభా ఉన్నటికీ, అక్కడ polytechnic లేదు. అక్కడ ఒక polytechnic కావాలని ఎన్నిసార్లు ప్రయత్నం చేసినప్పటికిని, ఇదివరకు ఏర్పాటు చేయడం జరగలేదు. ముఖ్యంగా ఇక్కడ ఈ polytechnic లేనటువంటి 5 జిల్లాలలో శ్రద్ధవహించి, ఇంతవరకు దాని ఏర్పాటుకు పూనుకొనడం జరగలేదు. అంతే కాకుండా వరంగల్‌లో ఒక కాకతీయ విద్యాలయం కావాలని

ఎన్నోసార్లు మేము చెప్పడం జరిగింది. దాన్నిగురించికూడా విద్యాశాఖా మాత్యులు తప్పకుండా శ్రద్ధ వహిస్తారని ఆశిస్తున్నాను. తరువాత, ఉపాధ్యాయుల scales విషయంలో, 1956 తరువాత training కానటువంటి graduatesకు, 1956 లోపల, అంతకుముందు ఇక్కడ training పొందిన వాళ్ళకు, పొందనివాళ్ళకు ఇక్కడ వేరే వేరే scales ఉండేవి. కాని 1956 వచ్చేటప్పటికి, తెలంగాణా ప్రాంతములో దాదాపు 14 వేలమంది teachers untrained ఉన్నారు. అటువంటి వాళ్ళకు ఎటువంటి training ఇవ్వవలెను అనే విషయంగురించి 1958లో ఒక Teachers Union agitate చేసింది. 1956 తరువాత ఇక్కడ untrained graduatesకు మామూలుగా మొదట్లో 80-175 scale ఇచ్చేది. ఆ తరువాత 5 రు.లు ఎక్కించినతరువాత అవే scale 90-200కు మారింది. తరువాత ఎప్పుడైతే, D. A. merge చేశారో scaleలో అప్పుడు 130-250 అయింది. కాని ఆ తరువాత appoint చేసినటువంటి teachers lower gradeలో మామూలుగా 100 నుంచి start చేస్తున్నారు. ఇది న్యాయంగా చూస్తే, తెలంగాణాలో 60 సంవత్సరాలక్రితం, మామూలుగా untrained graduatesకు 130-190 ఇచ్చేవాళ్ళు. మరి నిజంగా ఆనాటికి ఈనాటికి ఉపాధ్యాయుల scales తగ్గిపోవడము వాళ్ళ standards అవన్నీకూడా తగ్గిపోవడం జరుగుతూఉందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. కనుక ప్రభుత్వం శ్రద్ధవహించి ఇట్లాంటి వారందరికి 130-250 వరకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారని వారితో మనని చేస్తున్నాను అంతే కాకుండా, ఇక్కడ ఉండేటటువంటి మొత్తం matriculatesగాని, graduatesగాని, ఎవరైతే untrained ఉన్నారో అటువంటి వాళ్ళకుకూడా ప్రభుత్వమునుంచి ఇంతకుముందు ఆంధ్రప్రాంతములో ఉన్నట్లుగానే ఇక్కడ training కళాశాలలు లేవు. అటువంటి సౌకర్యము తెలంగాణాకు మొదటినుంచి లేదు ముఖ్యంగా ఈ untrained matriculatesకు, graduatesకు, pay ఇస్తూ వాళ్ళకు training కళాశాలలో training ఇప్పించడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. పి. వజ్రవేలు చెట్టి (కుప్పం) : అధ్యక్షా, మన ప్రజాస్వామ్యంలో ప్రతి ఒకరు విద్యను పొందడం అనేది ఒక ప్రజాస్వామిక హక్కుగా ఏర్పడింది. ఆ హక్కును అనుభవించుటకు అవకాశాలను ఏర్పాటు చేయవలసి యున్నది. ఆభాధ్యత ప్రభుత్వంమీద ఉన్నదని నేను వేరుగా చెప్పవలసిన పని లేదు. కాని ఈ నాడు దేశంలోగాని మన రాష్ట్రంలోగాని దానికి తగిన ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని చూచినప్పుడు., పరిస్థితులు సంతృప్తికరంగా మాత్రం లేవని గట్టిగా చెప్పవలసిన

అవసరం ఉన్నది. మన దేశంలో national incomeలో చాలా కొద్ది భాగము మాత్రమే ఈ విద్యకుగాను ఖర్చుపెడుతున్నాము. అది 22.3 అని చెప్పారు. విద్యకుగాను ప్రపంచంలో మొత్తంమీద ఖర్చుపెట్టే దానిని బట్టిచూస్తే, ఇక్కడ మనము ఖర్చుపెట్టేది చాలా తక్కువైన అంశంగా కన్పడుతుంది. ముఖ్యంగా రష్యా వంటి సోషలిస్టు దేశాలలో ఆక్కడ నూటికి నూరు పాళ్ళు మంది విద్యావంతులుగా ఏర్పడినారంటే national income దాదాపు 40 per cent వరకు వాళ్ళు విద్యకుగాను ఖర్చు పెడుతున్నారు. అందువల్లనే ఆదర్శప్రాయమైన ఫలితాలను వారు పొందగలిగారు. ఈనాడు మనదేశంలోచూస్తే పరిస్థితులు బాగా లేవని ప్రభుత్వంవారు అంగీకరించినా, అవగాహనలోకి వచ్చినా, కొంత ముందు వెనుక ఆడుతున్నారు. ఇప్పుడు ఇంకొక స్పెషలిస్టు కమిటీని వేయడానికి పూనుకుంటున్నారు. కమిటీలు వేయడం మంచిదే. కాని ఫలితం లేకుండ పోతున్నదని అనుభవం చూపిస్తున్నది. ఈ స్పెషల్ కమిటీస్‌కు ఆగతి పట్టకుండ ఈనాడు విద్యారంగం ఎదుర్కొంటున్న విపరీత సమస్యలు ఆలోచించేటప్పుడు జాగ్రత్తగా ఏర్పాటు చేసుకోవాలి. Over crowding, syllabus, examinations, టీచర్సు పరిస్థితులు, యూనివర్శిటీల ఆటానమీ వీటన్నిటిని గురించి ఆలోచించేటప్పుడు ఆ కమిటీ సరైన తీర్మానాలు, సరైన రికమెండేషన్సు చేసి ప్రభుత్వముందు, ప్రజలముందు పెట్టడానికి అనుకూలమైన వాతావరణం ఏర్పరచాలి. ఈ అసెంబ్లీ సభ్యులుగాని, ప్రజలుగాని, దానిముందర చెప్పుకొనే అవకాశం ఉండాలి. మన ఆంధ్రరాష్ట్రం పరిస్థితిచూచినప్పుడు ఇంకా తక్కువ స్థాయిలో ఉన్నాము. మన లిటరసీ 20% అని మిత్రులందరూచెప్పారు. ఈ పరిస్థితులలో దీనిని అభివృద్ధి చేయవలసిన బాధ్యత, అవసరం, ఉన్నప్పుడు మన మంత్రులు ఎలా ప్రవర్తిస్తున్నారో కొంత ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈ అసెంబ్లీలో మంత్రులు చేసే స్టేటుమెంట్సు కొంత పరస్పర విరుద్ధముగా ఉన్నవని కనబడుతున్నవి. షైనాన్సు మినిష్టరు (ముఖ్యమంత్రి) గారు తమ బడ్జెటు ఉపన్యాసములో అనేక విధములైన అభివృద్ధి ప్రోగ్రామ్సుగురించి చెబుతూ ఎడ్యుకేషన్ గురించిఖూడ చెప్పారు. "The education has been receiving adequate attention. ఆనాడు అది చదివినప్పుడు 26 కోట్లు ప్రత్యేకించామన్నప్పుడు సంతోషముగా ఉన్నది. 22 కోట్లనుంచి ఇంకొక 4 కోట్లు ఎక్కువైనదని అనుకున్నాము. కాని ఎడ్యుకేషన్ మంత్రిగారు ఈ డిమాండు ప్రవేశపెట్టుతూ వారు ఇచ్చిన నోట్ 2వ పేజీలో :

Thereafter no teacher could be appointed under this programme, as provision had to be diverted for Power and Irrigation projects"

అంటే ఇచ్చిన ఆ కొద్ది మొత్తాన్ని Power and Irrigation కు divert చేశారన్నారు. అది ఎంత మొత్తమో ఇవ్వలేదు జాగ్రత్తగా కప్పిపుచ్చారు :

"The provisions originally earmarked for Education had to be diverted to Power and Irrigation projects and therefore it was not possible to appoint teachers as programmed originally"

దానినే repeat చేశారు. 7వ పేజీలో ఇంకొక ఆశ్చర్యకరమైన విషయం : "in view of the reduction in the plan out lay .. " అంటే plan outlayలో అసెంబ్లీ ముందు గత బడ్జెటు సమావేశంలో ఇచ్చినదానిలో reduce చేశారని చెప్పారు. చేసిన allotments, divert చేయడం జరుగుతోంది అంటే ఈ పరిపాలనలో లోపం ఉన్నదని, అది పరిశీలించి తొలగించాలని కోరుతున్నాను. ఈ మధ్యన ఆంధ్రప్రభలో ఆశ్చర్యకరమైన విషయాలు front pageలో వేశారు. మునిసిపాలిటీస్‌లో, జిల్లా పరిషత్తులలో, సమితులలో పేరుకు పోయిన 28 కోట్లు, ఎడ్యుకేషన్ వద్దుక్రింద, వివిధరంగాలలో ఖర్చు పెట్టవలసిన ఎమౌంటు, 28 కోట్లు చేరిఉన్నవని, అది ఆ సంస్థలు ఖర్చుచేసే పరిస్థితిలో లేవుకాబట్టి కో-ఆపరేషన్‌కు డైవర్ట్ చేయాలని గవర్నమెంటు అనుకొంటున్నారని, ఇటీవల డా॥ చెన్నారెడ్డిగారు కో-ఆపరేషన్‌కు సంబంధించిన కాన్ఫరెన్సులో మాట్లాడుతూ చెప్పారు. 28 కోట్లు ఇదివరకే మునిసిపాలిటీస్‌లో, జిల్లా పరిషత్తులలో పేరుకపోయి ఉన్నదంటే దానికి విద్యకు సంబంధించి ఖర్చుపెట్టకుండ వేరే వాటికి డైవర్ట్ చేయుట సరైనది కాదని, ఆ మొత్తాన్ని విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికి తప్పక ఉపయోగించాలని కోరుతున్నాము

ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ అనేది ప్రూనాదివంటిదని ఆంధ్రోనిరెడ్డిగారు చెప్పారు. కాని అదిమాత్రం చాల badly neglectedగా కనబడుతోంది. మూడవ ప్రణాళికలో 16 లక్షల studentsను చేర్చి, అదనంగా 28వేల టీచర్సులు నియమించాలని అనుకొన్నాము. గత మూడేండ్లలో ఎంతవరకు చేశామో చూస్తే 5-1/2 లక్షల స్టూడెంట్సును చేర్చాము; 9300 టీచర్సును నియమించాము అనుకున్నదానిలో 1/3 పూర్తిచేయగలిగాము, 2/3 మిగిలి యున్నది. ఈ మూడవ ప్లానులో మిగిలిన రెండేండ్లలో పూర్తిచేయగలరా అంటే ఈ targets, reach చేయలేమని తెలుస్తోంది. Pupils, teachers ratio చూస్తే భారం ఎక్కువలోనని ఈ లెక్కలవల్ల తెలుస్తోంది. 1956లో ratio 32 ఉన్నది. 1962-63లో 44కు పెరిగింది. ఇక వచ్చే రెండేండ్లలో అదనంగా టీచర్సును పెంచరు. కాని 50 వేల

మందికి తక్కువ లేకుండ స్టూడెంట్సును చేర్చుకుంటామంటే— ఈ రెండు factors చూస్తే ఆ భారం ratio 66 వరకు పెరుగుతుంది. అంటే Primary Education గురించి seriousగా tackle చేయడానికి పూనుకొనుటలేదు. కావలసిన మొత్తాలు allot చేసి, వాటిని మళ్లీ ఇతర పద్దులకు divert చేయకుండ, సక్రమంగా ఖర్చుచేయాలి, ఈ ratioను తగ్గించాలి, అని మనవి చేస్తున్నాను.

Teachers' service conditions improve చేయడానికి ప్రయత్నంచేయాలి.గుంటూరుజిల్లాకుసంబంధించి ఉప్పరపాలెం, సీతారాంపురం, అక్కడఉపాధ్యాయులకు ఒకటి రెండు నెలలు కాదు 21 నెలలకు జీతాలు బకాయి పెట్టారు. అనేకసార్లు పైఅధికారులకు చెప్పినా చర్య తీసుకోలేదు అంటే అది చాల ఖండించదగిన విషయం. ఇది వెంటనే మంత్రిగారు విచారించి తగు చర్యలు తీసుకోవాలి. సెకండరీ ఎడ్యుకేషన్ స్కూల్సులోకూడ upgrade చేయవలసినవి ఉన్నవి. Funds లేక నిలిపివేశామన్నారు. 440 చేయాలంటే 93 మాత్రం చేశారు. 3/4వంతులు అట్లాగే ఉన్నవి. ఆ ప్రోగ్రాం పూర్తిగా నిలిపివేయుట health trend కాదు. Phasedగా అయినా backwardగా ఉన్నచోట్ల economic గానైనాhelp చేసి కొన్ని స్కూల్సును upgradeచేసే అవకాశం ఇవ్వాలని లని కోరుతున్నాను.

ఇంకొక ముఖ్యమైన విషయం మంత్రిగారిదృష్టికి తేవాలనుకొంటున్నాను. ఢిల్లీలో ప్రచారం జరుగుతోంది. Constitutionలో ఉన్న state subejctsతీసి కంకరెంట్ లిస్టులో — కేంద్రానికి స్టేటుకు, రెండింటికీ సంబంధం ఉండే రీతిగా మార్చాలని అనుకొంటున్నారు. ఇది ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి. ఇప్పుడు రాష్ట్రాలకు ఉన్న అధికారాలే చాల తక్కువ. అదికూడ తీసివేయడమనేది తప్పు కొనకూడదు.

All India Educational Service ఏర్పాటు చేయుటకు మన ప్రభుత్వం తప్పుకున్నారని చెప్పారు. ఆ వివరాలు ఆసెంబ్లీముందు పెట్టలేదు.

1.30 P. M. The House then adjourned for lunch till Four of the Clock.

The House re-assembled at Four of the Clock.

(Mr. Deputy Speaker in the Chair.)

శ్రీ కె. రాజమల్లు (చిన్నూర్):— అధ్యక్షా, ఎడ్యుకేషన్ మినిష్టరుగారు ప్రవేశపెట్టిన డిమాండ్స్ బలపరుస్తూ రెండు మూడు విషయాలు చెప్పదలచుకొన్నాను.

గత పది సంవత్సరాల నుండి షెడ్యూల్డు కాస్ట్ షెడ్యూల్డు ట్రయిబ్స్ తరగతులవారికి ఒక స్పెషల్ కన్‌సిడరేషన్ ఉందేది. వీరియొక్క బేక్‌వర్డ్‌నెస్‌ను దృష్టిలో పెట్టుకొని పది సంవత్సరాలనుండి ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఇంజనీరింగ్, మెడికల్ కోర్సెస్‌లో మొత్తం సీట్స్‌లో 25 పర్సెంట్ వారికి కేటాయించడం జరిగింది. ఇది ఎవరో ఒకరిద్దరు చేసినపనికాదు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు యీవిషయం సమగ్రంగా ఆలోచించి యీఏర్పాటుచేస్తే బాగుంటుందని, మనం వెనుకబడిన తరగతులవారికి న్యాయం చేసినవారం అవుతామనే ఉద్దేశ్యంతో వారికొరకు 25 పర్సెంట్ సీట్స్ రిజర్వు చేయడం జరిగింది. ఈ రిజర్వేషన్ షెడ్యూల్డు కాస్టుకు ఇచ్చారు. బాక్‌వర్డ్ క్లాసెస్‌కు రిజర్వేషన్స్ ఇవ్వటమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాగా ఆలోచించి తెలంగాణా రీజినల్ కమిటీకి పంపించటం జరిగింది. తెలంగాణా రీజినల్ కమిటీలో ముఖ్యులు—శ్రీ పి. వి. నరసింహారావుగారు మొదలైనవారు మెంబర్స్‌గా ఉండిరి. ఇది ఇవ్వటం చాలా సరైన విషయమని, ఇది ఒక్కటే మనం చేయదగిన సోషల్ మెజర్ అని భావించి, సబ్‌కమిటీకూడ అందుకు రికమెండ్ చేసింది. తరువాత, దురదృష్టవశాత్తు ఎవరో కోర్టులలో రిట్ పిటీషన్ పెట్టటం, ఆవిషయం కోర్టుకు పోవటం, చివరకు అది లేకుండా చెయటం జరిగింది. అది విచారకరమైన విషయము. ఇది కోర్టుకు ఎందుకు పోవలసివచ్చిందో, హైకోర్టు జడ్జి ఇచ్చిన తీర్మానం దేనిపైన ఆధారపడి ఉన్నదో నాకు తెలియకుండాఉంది. కాన్‌స్టిట్యూషన్‌లో ఆర్టికిల్ 15 సెక్షన్ 4 క్రింద స్టేటు గవర్నమెంట్ స్పెషల్ మెజర్ ఇవ్వటానికి అవకాశంఉంది. ప్రభుత్వంనుండి దీనికి సరైన ఇన్‌ఫర్మేషన్ హైకోర్టు ముందు పెట్టలేనందువల్లనే ఇది పోగిపోయిందనేది మనకు తెలిసిన విషయము. వెనుకబడిన జాతులవారికి ఈహక్కును ఇంతకాలం ఇస్తున్నాము; ఇది ఇస్తే బాగుండదని ప్రభుత్వంవారు ఆలోచించినారో ఏమో—లేక, ఇవ్వటానికి వారికి ఇష్టంలేక పోయిందో ఏమో — వెనుకబడిన జాతుల వారికి యీ హక్కు లేకుండాచేసే నిమిత్తమే దీనికి సరైన ఇన్‌ఫర్మేషన్ ఏదైతే కోర్టులలో పెట్టవలసి ఉండెనో ఆ ఇన్‌ఫర్మేషన్ మన అడ్వకేట్ జనరల్ సప్లయి చేయనందువల్ల, హైకోర్టు జడ్జి సరైన ఇన్‌ఫర్మేషన్ లేనందువల్ల యీ కేస్ కొట్టివేయటం జరిగింది. ఇది చాలా విచారకరమైన విషయము. ఇంతవరకు వెనుకబడిన జాతులవారి ఈ హక్కులు కలుగజేసింది కేవలం బేసిస్ మీదకాదు వారి సోషల్ బేక్‌వర్డ్‌నెస్‌ను దృష్టిలో పెట్టుకొని చేసిన కార్యక్రమం ఇది. సెంట్రల్ గవర్నమెంట్, ఇతర పెద్దలు ఆలోచించి చేసినటువంటిది హైకోర్టు తీసిపారేశారు. ఈ సోషల్ మెజర్

ఒక్కటే మనకు పది సంవత్సరాలనుండి ఉండినది. ఈ పది సంవత్సరాలలో ఈ పేద తరగతులనుండి వెయ్యిమందివరకు డాక్టర్స్‌గా ఇంజనీర్స్‌గా వచ్చినారు. ఇప్పుడు ఆ అవకాశం లేకుండా పొయింది. ఒక పేదవాడి కొడుకును—నా కొడుకును హైకోర్టు జడ్జితో పోలిస్తే ఎట్లా ? ఈ రోజువరకు నా కొడుకుకు సోఫాలు ఎట్లా ఉంటాయో, రెఫ్రిజేటర్స్ ఎట్లా ఉంటాయో తెలియనటువంటి పరిస్థితిఉంది. ఏదో ఒక సాకు తీసుకు వచ్చి ఇది చేయటం అన్యాయం. తెలంగాణా రీజినల్ కమిటీలో తిరిగి ప్రభుత్వం ఆలోచించి, ఇంతవరకు ఏదైతే యీ ఫెసిలిటీస్ ఉన్నదో, అవి మళ్ళీ ఇవ్వటానికి ఆలోచిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మనకు ఉన్న ఎడ్యుకేషన్ ఎందుకు ఉపయోగ పడుతున్నది ? ఈ ఎడ్యుకేషన్ విద్యార్థులకు ఏదైనా అక్కరకు వచ్చేదా ? దేశానికి అక్కరకు వచ్చేదా ? ఇది ఎవరికి అక్కరకు వచ్చేదికాదు. మనం భువనేశ్వర్ కాన్‌ఫరెన్స్‌లో డెమోక్రటిక్ సోషలిస్టు వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలను కొన్నాము. కాబట్టి మనం డెమాక్రటిక్ సోషలిస్టు వ్యవస్థ ఏర్పాటుచేసుకోవాలంటే దానికి తగిన విద్య ఉండాలి. డెమాక్రటిక్ సోషలిజాన్ని ఇమిడ్చిఉన్న విద్య మనకు కావాలి. దానికి అనుగుణ్యంగా ఇప్పుడున్న కరెక్యులమ్ పూర్తిగా చేంజ్ చేయాలి. ప్రస్తుతం ఉన్న విద్య పూర్తిగా మార్పు చేయడానికి ఒక రేడికల్ రిసర్చ్ కావాలి. కొత్త ఎడ్యుకేషన్ విధానాన్ని ఏర్పాటు చేసుకోవాలి. నిన్న మనకు అందజేసిన పుస్తకంలో 3,16,767 మంది బాయ్స్, 1,18,847 మంది గరల్స్ హైస్కూల్స్ నుండి బయటకు వస్తున్నారన్నారు. ఇందులో కొంతమంది మాత్రమే ఇంజనీరింగ్ మెడికల్ కాలేజెస్‌కు పోతున్నారు. మిగిలిన వారంతా వృధాగా ఉండిపోతున్నారు. వీరు ఎక్కడా పనికిరాకుండా పోతున్నారు. మనం ఇప్పుడు డెమాక్రటిక్ సోషలిస్టు వ్యవస్థను స్థాపించుకోవాలని అనుకొంటున్నాము కాబట్టి గవర్నమెంట్, ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు అందరు ఆలోచించి, ఇది సెంట్రల్ సబ్‌జక్ట్ అయినప్పటికి డెమాక్రటిక్ సోషలిజమ్ ప్రిన్సిపుల్స్ విద్యలో ఇమిడ్చి చిన్న తరగతులనుండి మెట్రిక్యులేషన్ వరకు నేర్పితే, ఆ విద్య ఇప్పుడు డెవలప్ అయిన, టెక్నికల్ డెవలప్‌మెంట్. సైంటిఫిక్ డెవలప్‌మెంట్ దృష్టిలో పెట్టుకొని, మెట్రిక్యులేషన్ పాసై బయటకువచ్చిన స్టూడెంట్స్‌ఆధునికపద్ధతులలో వ్యవసాయం చేసుకోటానికైనా పనికిరావాలి లేకుంటే ఫ్యాక్టరీలలో క్లేజర్స్‌గా, ఫిట్టర్స్‌గా అప్రెంటీస్‌గా పనిచేయటానికి పనికి రావాలి ఈ రెండు విధాలుగా పనికిరావాలి. అప్పుడే మనం నేర్చే విద్యకు అర్థంఉంటుంది. ఈ రెండు విధాల పనికి రావాలి. అప్పుడే విద్యలో అర్థం ఉంటుంది. లేకపోతే ఎటువంటి లాభంలేదని నేను మనవి చేస్తున్నాను. Democratic socialism అని ఏదైతే మనం ఒప్పుకుంటున్నామో దానిని కొద్ది రోజులలోనో, over night నో establish చేయడ మనేది సాధ్యంకాదు. దానికి కొంతకాలం పడుతుంది. దానిని

గురించి మనం foundations వేసుకోవాలి. Foundations వేసుకోడానికి తప్పనిసరిగా విద్యావిధానం మారాలి. గ్రామాలలో schools అనేకం open చేశాము అని చెప్పుకుంటున్నారు. మన record చూస్తే నాకుకూడ సంతోషం కలుగుతోంది. ఇన్ని schools open చేశాము, ఇంత డబ్బు ఖర్చు పెడుతున్నాము. కాని వాస్తవంగా అక్కడికిపోయి చూసినట్లయితే ఎన్నోచోట్ల schools లేవు. ఎన్నోచోట్ల schools function అవడంలేదు. నేను ఈ మధ్య Constituency లో తిరిగినప్పుడు ఈ విషయాలన్నీ అక్కడ ఉన్న పంచాయితీ సమితి చైర్మన్‌ను, B.D.Oను దృష్టికి తీసుకువచ్చాను మీరు కేవలం తప్పుడు report పంపిస్తున్నారు. గవర్నమెంటుకుకూడ మీరు తప్పుడు అభిప్రాయంలో పెడుతున్నారు. ఇది సరైన పనికాదు. ఇవి మన democratic institutions. మీరే యిట్లూ అవకతవకపనులు చేస్తే సరిగాఉండదని నేను చెప్పాను. నిజానికి అక్కడ schools మాత్రంలేవు. ఎక్కడా ఉద్యోగం దొరకకుండా ఉన్నవారు అక్కడ teachers గా పని చేస్తున్నారు, Just temporarily they are joining, only to search for another job. Till they get some other job they are maintaining their names in the records, after getting jobs some where they are quitting these posts. అందు గురించి ఈ మాదిరిగా అవుతున్నది. ఎవరికీ పట్టింపు లేకుండా ఉన్నది. Education శాఖ ముగ్గురు నలుగురు అధికారులు అయిపోయినారు. సమితులు, జిల్లాపరిషత్‌లు, Education department ఇదంతా సరిగాలేదు. ఎవరికీ పట్టింపులేని పంక్షానం ఎట్లా అయిపోతుందో యిదికూడ ఆ మాదిరిగా అయిపోయింది. మనం ఖర్చుపెట్టే డబ్బుకు, తగినట్లుగా సరైనవిద్య పిల్లలకు యివ్వలేక పోతున్నాము. దానిని గురించి department వారు, మంత్రిగారు కేవలం ఒక statusquo maintain చేసినట్లుగా ఉండకుండా, routine గా ఏదో పనిచేసినట్లుగా ఉండకుండా ఈ పద్ధతి మానివేసి పల్లెటూళ్ళలో మనం ఖర్చుపెట్టే డబ్బు సద్వినియోగం అయ్యేటట్లు, సరైన ఫలితాలు వచ్చేటట్లు ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. High school education ను మాత్రం పూర్తిగా మార్చాలి. High school నుంచి ఒక matriculate బైటికి వెళ్ళితే ఎక్కడా ఉద్యోగం దొరకకపోతే వ్యవసాయం చేసుకోటానికైనా పనికిరావాలి. High school education అయిన తరువాత immediate గా ఒక factoryలో పనిచేయడానికిగాని, Village level worker గా పని చేయడానికి కూడ ఈ matriculate పనికి రావడంలేదు. ఈ education useless, worthless. వేరే polytechnics పెట్టేబదులు ఈ democra-

tic principles ను వీటిలో యిమిడ్చి high school educationలో మార్పులు తీసుకు రావాలని మనవిచేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) ఎమ్. రామగోపాలరెడ్డి:— అధ్యక్షా, మంత్రిగారు మంచి figures supply చేసినారు. దానిలో కొన్ని విషయాలు తేట తెల్లం అవుతున్నవి. 30 లక్షల పైచిలుకు నుండి పిల్లలు Primary schools లో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఆ figures middle schools వచ్చేవరకు, 3,77,000 అయింది. High School కు వచ్చేవరకు 4 లక్షల పైచిలుకు అయింది. Primary schools లో 30 లక్షలమంది పిల్లలు విద్యాభ్యాసం చేస్తున్నారంటే వారి విద్య అంతంతటితో ముగుస్తున్న దన్నమాట. దీనివలన యివ్వాడు ఎవరైతే అక్షరాస్యులు అని లెక్క వ్రాసుకుంటున్నామో, వాళ్ళు కొన్ని రోజులకు నిరక్షరాస్యులు అయ్యే ప్రమాదం ఉన్నదని ప్రభుత్వం గుర్తించుకోవాలి. 30 లక్షలమందిలో కనీసం 15 లక్షల మందికి అయినా middle school కు పోయే ఏర్పాటు ఉంటే బాగా ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. మొత్తం భారతదేశంలో 24% literacy ఉంటే మన ఆంధ్రప్రదేశ్ లో 21% మాత్రమే ఉన్నది ఆంధ్ర ఏరియాలో కొంత ఎక్కువ ఉన్నది. తెలంగాణా ఏరియాలో తక్కువ ఉన్నది. సికిందరాబాద్, హైదరాబాద్ cities లో దాదాపు 100% school going children ఉన్నారని భ్రమ అంచనా వేసుకుందాము. ఆ లెక్కన చూసినాకూడ తెలంగాణాలో literacy 13% కన్న దాటదని నేను మనవి చేస్తున్నాను. ఆ అక్షరాస్యత స్త్రీలలో 5, 6% కన్న ఎక్కువ లేదని తమద్వారా నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఎక్కడైతే హరిజనులు, వెనకబడ్డ జాతివారు ఉన్నారో అక్కడకూడ ఆర్థికంగా బాగా ఉన్నవాళ్ళ పిల్లలే బడికిపోతున్నారు. హైదరాబాద్ వంటి cities లో గ్రామాలలో ఆర్థికంగా బాగా ఉన్నవారిని తీసివేసినట్లయితే 4% or 5% of the Harijan children are going to the school. ఇదిచాల ప్రమాదకరమైన విషయం. గ్రామాలలో ఆర్థికంగా బాగా ఉన్న sections మాత్రమే 70% విద్యాభ్యాసం చేసేపరిస్థితి ఏర్పడుతుందని నేను ప్రభుత్వంతో సవాల్ చేస్తున్నాను. ఎంతవరకైతే Harijans Backward class కు విద్య నేర్చుకునే అవకాశం కలగదో అంతవరకు democracy అని, socialism అని ఎన్ని పేర్లు పెట్టుకున్నా లాభంలేదు. మీదివర్గం వారు లాభపడుతున్నారు. క్రిందివర్గాలను ఈ రకంగా చేసినట్లు ఉంటే 10 ఏండ్లకుకూడ వాళ్ళల్లో విద్య నేర్చినవారు ఉంటారని అనుకొనేదానికి వీలులేదు. మన విద్యాప్రమాణాలు అతిశోచనీయంగా ఉన్నాయి. 1948 నుంచి 1962

వరకు I.A.S. పరీక్షలోపల ఉత్తీర్ణులైనవారు ఆంధ్రప్రదేశ్ నుంచి 3, 6% మద్రాసులో 23·7% Madras is equal to seven states. పంజాబ్, మహారాష్ట్ర U. P. అవన్నీచాల ఉన్నాయి, అవన్నీ చెపితే చాల time పడుతుంది. మద్రాసులో 23% I. A. S. పరీక్ష ఉత్తీర్ణులు అవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ దానిప్రక్క రాష్ట్రం చాలకాలం వరకు మద్రాసు రాష్ట్రంలో కలసి ఉన్నరాష్ట్రంలో 3·6% అంటే చాల సిగ్గుపడవలసినవిషయం అయితే దీనికి బాధ్యులుఎవరు ? ఇక్కడ ఏవైతే educational facilities ఉన్నాయో it is not congenial for intellectual growth, అందుకోసం Primary sections నుంచి University stage దాకా ఒక్కసారి మనం cope up చేయవలసిఉంటుంది. Andhra Students, Madras students కన్న మేధా సంపత్తిలోపల తక్కువ అని ఒప్పుకునే టందుకు నేను తయారుగా లేను. కృషిలోపం ఉన్నదని గ్రహించుకోవాలి. ఇది ఒక figure ఉన్నది. ఆ figure చూచేవరకు పూర్తిగా All India లోపల చాల విచారకరంగా కనబడుతున్నది. 3, 6% యిక్కడ 23% మద్రాసు ఈ విధంగా ఉన్నది. Block development officer లో Social Education Organizers ను పెట్టినారు. వీళ్ళను తీసివేయాలి, వీళ్ళు నిరర్థకం అని ప్లానింగ్ మంత్రిగారు అంటూ ఉంటారు. Adult literacy ని ఎక్కువ చేయాలని Social education organizers ను పెట్టినారు ఏదోఒక ఆఫీసరుమాత్రం Block లోపల ఉన్నట్లు ఇతను superfluous అని ఇంతతొందరగా ప్రభుత్వం నిర్ణయానికి వస్తుంది అంటే యిది పనితనానికి నిదర్శనంగాని యింక వేరేపేమి కాదు. మహారాష్ట్రలో Adult education కొరకు వేరే ఏర్పాట్లు ఉన్నాయి. దానికి వేరే officers ఉన్నారు. మైసూరులో ఒకస్వచ్ఛంధమైన సంస్థదానికోసం ప్రయత్నం చేస్తున్నది. U. P. adult education కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి ఆ level కు మనంరావాలంటే మన దగ్గరకూడ Social Education Organizers చేసే పనిలో adult education chart కూడ యిమిడ్చి, వాళ్ళు adult education ఎంతవరకు సాధిస్తారో ప్రత్యేకంగా మూడవలసి యుంటుంది. ఇంతకు పూర్వం Special Officer for Social Education అనేది హైదరాబాద్ రాష్ట్రంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ అయిన తరువాత దానిని abolish చేసినారు. ఆవిషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హైదరాబాద్ రాష్ట్రంలో ఉన్నదానిని పున ర్నిర్మాణం చేయాలని కోరుతున్నాను. మన national income ను విశ్వవిద్యాలయంలో చదువుకొనే వాళ్ళను campare చేసినట్లయితే it is highest in the world income. మన national income చాల తక్కువ ఉన్నది. Uni-

versity లో education తీసుకొనే వారు చాలమంది ఉన్నారు. 80% professional college లో technical college లో చదువు కుంటున్నారు. Third five year plan పూర్తి అయ్యేటప్పటికి ఈ strength 40% చేయాలని ఉద్దేశ్యము ఉన్నది. Ultimate గా ఈ strength 70% పోవాలని ప్రభుత్వ లక్ష్యం ఉన్నది. ఈలక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని University, arts colleges science colleges open చేసుకుంటూ పోకుండా, ఉన్నవాటితో తృప్తిపడి, Professional colleges technical colleges ఎక్కువ చేయాలని మనవి చేస్తున్నాను. మన దేశం develop కావాలనే టట్లయితే పారిశ్రామికంగా ఏదైతే అక్కర ఉన్నదో, ఇంజనీరింగ్ institute లో ఎవైతే అక్కర ఉన్నవో ఆ అక్కరలన్నీ పూర్తి కావాలంటే professional colleges, technical colleges strength పెంచాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒక University Fourth Five year plan లో రావాలి అన్నారు. దానిని నేను సమర్థించ బోవడం లేదు. Professional education, technical education వృద్ధి కావాలని అంటున్నాను. ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో ఎక్కువరంది లేడీటీచర్స్ వుంటే బాగుంటుందని తమద్వారా మనవిచేస్తున్నాను లేడీటీచర్సు వుండాలంటే, గ్రామాలలో వారికి వుండడానికి సదుపాయాలు ఎక్కువగా చేయవలసిన అవసరమున్నది.

అన్నింటికన్న ముఖ్యమైన విషయమున్నది. మిడిల్ క్లాసెయిట్ ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. ఉపాధ్యాయుడు కావాలంటే కనీసం మెట్రిక్యులేషన్ అయినా కావాలి. ఏమీ లేకుండా గట్టిగా నియమించడం మంచిదికాదు. మన బిడ్డలకు సక్రమంగా విద్యవస్తుందా, రాదా అనేది చూడాలి. అందువలన ఇకనుండి కనీసం మెట్రిక్యులేషన్ అయినా pass కావాలని పెట్టాలని, లేకపోతే విద్యాప్రమాణాలు మరింత దిగజారిపోయే ప్రమాదమున్నదని మనవి చేస్తున్నాను. విద్యార్థులలో మేధా సంపత్తిపడిపోయింది. మెమొరైజింగ్ పద్ధతి ఎక్కువ అయిపోయింది, ముక్కున పెట్టుకుని పరీక్షలలో అప్పజెప్పేయడంలాగ తయారయినది. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పిల్లవాడు కంఠతపట్టడం కాకుండా తన మేధాసంపత్తిని వుపయోగిస్తున్నాడా, లేడా? ఈ సంవత్సరం లైబ్రరీలోనుండి ఎన్ని పుస్తకాలు తీసుకొని general knowledge కొరకు చదివాడు అనేవిషయం గమనించాలి. లేకపోతే లాభంలేదు. చిలకపలుకులవలె పరీక్ష హాల్లోకివెళ్ళి కంఠత పట్టిన వాటిని చెప్పడంవల్ల నిజమైనవిద్య ప్రమాణాలు పెరగవు

అలాగే ఈనాడు స్కూళ్లువుంటున్న పరిసరాలు ఏమీ బాగాలేవు వాతావరణం బాగాలేదు పిల్లల ఆరోగ్య పరిస్థితి చెడిపోయే విధంగా ఉంటున్నాయి. పిల్లలకు పాలుయిస్తున్నాం అంటున్నారు. కొన్నిచోట్ల మధ్యాహ్న భోజనం పెడుతున్నాం అంటున్నారు. శానిటరీ కండిషన్స్ బాగాలేవు. పిల్లలు చిన్నప్పటినుండి మంచివాతావరణంలో పెరగాలి. లేకపోతే దేశభవిష్యత్తుకు యిది గొడ్డలిపెట్టు అవుతుంది మనం పెడుతున్న ఖర్చునుచూసి, అంకెలను చూసి గర్వపడితే, సంతోషపడితేలాభంలేదు. స్కూళ్ళలోకి వెళ్ళిచూస్తే, మనపిల్లలు చాలావీక్ గా కనబడతారు. ఎన్. సి సి. ట్రెయినింగ్ యిస్తున్నారు బాగానేఉన్నది. కేర్ సంస్థనుండి వచ్చేదే గాక మన ప్రభుత్వం కూడా కొంతఖర్చుపెట్టి, పాలు, మధ్యాహ్న భోజనాల విషయంలో ఎక్కువ శ్రద్ధతీసుకొని మనదేశ భవిష్యత్తునకు పూనుకొనవలసి వున్నది. మనదేశ భవిష్యత్తు, శక్తి వారిపై ఆధారపడి వున్నదనే విషయం మరచిపోకూడదు గాంధీగారు, ఇతరదేశాలలోని పెద్దపెద్ద మేధావులు ఏమన్నారంటే–ఏదేశంయొక్క నాగరికతనైనా తెలుసుకోవాలంటే ఆ దేశంలోవారు పిల్లలపట్ల ఎంతశ్రద్ధాసక్తులను కనబరుచుతున్నారో దానినిబట్టి తెలుసుకోవచ్చును అన్నారు. ఆవిధంగాచూస్తే we cannot claim ours is a civilized country. మనం పిల్లల విషయంలో తగుశ్రద్ధ తీసుకోవడం లేదని తమద్వారా మనవిచేస్తున్నాను. అలాగే, మెట్రిక్ పాస్ అయినతర్వాత పాలిటెక్నిక్ పైప్రిమరీపాస్ కాగానే ట్రెయినింగ్ పెడితే దీనివలన కొంతలాభం కలుగుతుందని తమద్వారామనవిచేస్తూ ముగిస్తున్నాను.

Sri T.V. Raghavulu : Mr. Speaker, Sir, at the outset, I crave your indulgence for giving me at least 20 minutes so that I may be able to do justice to some of the important aspects of education. At the outset I would like to make a few observations. One thing is quite clear. When I go through the budget, the impace of the emergency is seen more on this demand than on any other demand. Of course, everybody here is quite alive to the situation that has arisen on account of the emergency and I hope and trust that the Minister concerned will leave no stone unturned for meeting the budgetary provision in this Demand. This morning, Mr. Anthony Reddy has been kind enough to give us the facts and figures showing that the progress

that we could make in the field of education at different levels may be it is primary education, secondary education or University education. I must also tell you, Sir, that we have made much headway in the field of technical education. Just now, one member is kind enough to tell us that the liberal education that is being imparted is almost useless. We must remember that most of the Universities in this country are modelled up after Macaulian concept to produce pupils to man foreign bureaucratic Government. The situation is not so bad as that. The Universities are trying to wriggle themselves out of this situation and they are trying to addict themselves to the present conditions and requirements of our society and we are quite alive to the national objectives. To-day, I would like to concentrate on one aspect of University education. Before I do so I would like to submit that I do not lay or pretend to lay claims to my being an expert or authority who can speak with authority on any matters relating to University education, but yet I feel honestly that I will be failing in my duty if I do not express myself on some of these matters being the chosen representative of the common man. That is why I am trying to confine myself to one burining problem of the day viz., Indiscipline and incidentally the impact of law on the autonomy of University. These are the two aspects I would like to concern myself with.

Of late, we have many occasions to observe in the Universites in our State that there is a tendency towards indiscipline. We have also seen mutual bickerings between the University executive and the staff and also in the staff *inter se* and matters being taken to the law courts. In this atmosphere, the students are being attracted by or drawn

into one side or the other. These personal disputes are having their adverse effect upon the students' educational career itself. This is certainly not a highly healthy atmosphere in which the Universites or any other educational institutions should function. Under these circumstances, is it not the business of the Government to see that the Universities and the educational institutions are maintained and function strictly for the purposes for which they are established?

Item 11 of the State Legislative List of the Constitution gives the necessary powers to the State in the matter of education including Universites subject to the corresponding entries in the Union and Concurrent Lists and Executive power of the State extends to the legislative powers of the State.

When this power has been conferred upon the Legislatur, the necessary duty is also imposed to undertake all such legislative and executive measures to bring educational standards and the functioning of the Universites to the required standards. How can this responsibility of the State be discharged?

On the one side there are opinions being expressed by eminent people inthis country that the already autonomous bodies like the Universities should be made more autonomous. On the other hand, opinions are being expressed that more State control is necessary over these Universities and educational institutions to make them function properly.

What do we mean by autonomy of the University? No doubt, the University has several duties. It must be remem-

bered that the Universities and other educational institutions exist for the benefit of the entire public in the State and not merely for those persons whose franchise brings into being either the Senate or the Syndicate. Of course, these two elective bodies came into being on account of the democratic process. But undoudtedly these two bodies do not represent the full public opinion for whose benefits these institutions exist and for which purpose also the State Government pays from its exchequer aids or grants to these bodies.

Very recently, I had occasion to go through a convocation address delivered by an Honourable Justice of the Supreme Court and an eminent jurist of the country. During the course of the address, he was commenting on the provisions contained in Section 12 of the Sri Venkateswara University Act 1959 and also on the mode of appointing the Vice Chancellor.

The learned Convocation orator said "If the Chancellor acts in his personal capacity, these apparently large powers of a titular head will be regulated by custom and tradition, but if he has to act on the advice of the Ministry in effect, the State Government will have power to interfere in the internal management of the University."

The executive power of the State shall extend to all matters, with respect to which the State Legislature has powers to make laws and this power is vested in the Governor to be exercised by the Council of Ministers in the name of the Governor. Vide Articles 154, 162, 163 and 166. This executive of the State is appointed by the Governor from out of the members of the Legislature.

Every such member fully represents the entire population in his constituency and the Legislature itself more fully and effectively represents the entire population of the State, The executive that is constituted with representatives is fully responsible for all its actions to the Legislature.

(*Mr. Speaker in the Chair*)

When this is the representative character of the executive and of the State Legislature can it be said that the interference on the part of the State is undesirable, as the learned Judge was pleased to point out? Pausing here for a moment, what is the representative character of the Senate or Syndicate for which better autonomy is pleaded. These bodies represent only a section of the public, residing within the jurisdiction of the University. But the entire public are interested in the Universities and when they possess the necessary qualifications, they have a right of admission into these institutions. Then the pertinent question is, is it desirable that the affairs of the Universities should be allowed to be governed by those limited representative bodies or is it also necessary and proper that the State Government and the executive which are fully representative bodies of the general public should have a say in the governance of the affairs of the University? It may not be correct to think that the State executive's interference by way of general supervision is detrimental to the proper functioning of the Universities. Having accepted the democratic principle, it may be futile to contend that the Government should not supervise the affairs of the University.

This apart, Article 46 of the Constitution, which is contained in the directive principles of the State policy says

"The State shall promote, with special care the educational and economic interests of the weaker sections of the people and in particular of the Scheduled Castes, and Scheduled Tribes and shall protect them from social injustice and all forms of exploitations." This Article clearly enjoins the above duties on the State. How can the State discharge these constitutional duties without possessing for itself the necessary powers to implement this directive? Can University autonomy, as advocated by some persons, achieve, this objective, without Governmental intervention? In fact Government's nonintervention in these matters may amount to Government's abdication of its functions and obligations towards the citizens and may even be violative of Article 46 contained in the Constitution's directive principles.

I may be surprised at the suggestions made by the Hon. Mr. Justice Subba Rao during the Convocation address at Tirupati. The learned Speaker seems to think that the original provision in the University Act of Tirupati, providing for the Chief Justice of the High Court, acting as the Chancellor was a more salutory provision than the later on amended provision, substituting the Governer for the Chief Justice. In this connection, may I ask, whether if the original provision stood unamended, and if there should be a litigation between the University headed by the Chief Justice and somebody else, does it not create an embarrassing situation, if the very same High Court has to hear and decide these matters? Moreover, if the Chief Justice were to act as Chanellor, how can human considerations be eliminated except that he is bound by the oath taken under

the Constitution ? Even if it is the executive that acts through the Governor, in the affairs of the Universities, it is also required to act in accordance with a very much similar oath administered under the Constitution. Even assuming that the Act provides for the Chief Justice to be the Chancellor is it obligatory on every Chief Justice to accept this Chancellorship ? Supposing a Chief Justice prefers not to act as the Chancellor. Can this Government or the Legislature compel him to do so? I suppose this cannot be thrust upon him.

There is another suggestion that even if the Governor is made the Vice Chancellor, he shoud be allowed to exercise the powers of the Chancellor independently of the executive as he is expected to do under the Act. The apprehension in the public mind, of the executive interference in the University affairs, may, to a large extent, be eliminated. There is a fallacy in this argument. Firstly, he is not expected to exercise these powers independent of the executive under the Act. Secondly, even if it should be desired, such a provision cannot exist in the Acts. That is not possible for the simple reason that Article 163 (1) provides that the Council of Ministers have to aid and advise the Governor in the exercise of his functions except in so far as he is by or under this Constitution, required to exercise his functions, or any of them in his discretion. Thus, it is the Constitution alone that can declare what powers should be exercised by the Governor in his discretion and certainly the Constitution has not declared like that in matters relating to Education or Universities. As such, it is highly doubtful whether this State Legislature, even if it wants, could make a law,

providing for the Governor to act in his discretion in these matters. Thus, it would be seen that while the powers of the State Legislature in the matter of making provision for appointing a Chancellor to a University are unfettered, when once the Governor is made the Chancellor, the provision is always subject to the limitations imposed by the Constitution under Article 163 (1) in the matter of exercise of these powers by the Governor. In this connection, I would like to add a few words by way of clarifying the Constitutional position. Item 11 in the State List of Legislature gives us the power to make the law regarding the University education. Sri Venkateswara University Act itself is a creation of this August body and if one thing is conceded that the executive power of the State is co-extensive, it follows that the statutory powers of the Chancellor are part of the State executive power. It should be remembered that the statutory powers under the Act are given not to an individual but to a high dignitary viz, the Governor. Therefore I submit that the statutory powers of the Chancellor under the Act are part and parcle of the executive powers of the State and they can be exercised only under the aid and advice of the Ministry. Therefore I submit with due deference to the Hon. Mr. Justice that these sentences are not correct. Can it be said that the powers of the Chancellor under the University Act are part of the executive powers of the State vested by the Governor under the Constitution ? The Statutory powers of the Chancellor are not part of the executive power of the State vested in he Governor under Article 151 of the Constitution." I beg to differ from the views and the interpretation given to the Statutory Powers given under Sri Venkateswara

University Act. They are part of the executive power because in asmuch as item 11 appears in the State List and when we also accept the proposition that the executive and legislative power are co-extensive, this is not a matter where the Governor is required to act in his own discretion. In the Constitution itself specific provisions are made providing for cases where the Governor acts independently and in his own discretion. As a matter of fact where the Governor is put in charge of a responsibility, then only a case where a Governor can act independently and also in his discretion arises. That being the Constitutional position, I submit and I hold that it is not proper to say that the powers given under the Sri Venkateswara University Act so far as the Chancellors are concerned are not given to anybody outside the executive and they are part of the executive powers of the State.

Another question has been posed by this Convocation orator. I would like to quote a few remarks and observations made by him. "The Act makes the Governor the Chancellor of the University. It need not have done so. It could have nominated any other dignitary as Chancellor." No doubt this August body has the unfettered powers to give these powers to anybody, not necessarily the Governor; but in that case it should be remembered that we are giving these powers to our exclusion. Then the question does not arise whether the gentleman is acting either on the aid or advice of the Ministry. "Indeed before the amendment of the Act, the Chief Justice of the State was the chancellor. If in the hands of the chief the powers exercised by the Chancellor could not have been part of the executive power of the state, they could not have become such when the Gover nor was substituted for the Chief Justice." If in the

opinion of the Justice, powers exercised by the Channellor could not have been the executive powers of the State, I am sorry to submit that he is putting the cart before the horse. There is a fallacy in his argument. Apart from these, the Constitution itself, the Supreme law of the land imposed an obligation on the Union and the States in the matter of University education etc., and it is only by virtue of these responsibilities that the State is making financial grants to the Universities and educational institutions and also the Union Government is granting financial assistance through the University Grants Commission brought into being by an Act of the Parliament. Whether the said grants are from the State Govt. or from in Union Govt. they are from the public revenues. Thus, while the general public are obliged to participate in the maintenance of the Universities with their funds. viz.. taxes, to say, that the public, viz., the taxpayers through their chosen representatives and their Governments should not be allowed to have a say in the affairs or management of these institutions, in the name of University autonomy, is certainly unreasonable and contrary to the spirit and letter of the Constitution.

Thank you.

శ్రీ కె. సూర్యనారాయణ (అమలాపురం):— అధ్యక్షా, కంపల్సరీ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ సోషలిస్టు సమాజ స్థాపనకు ప్రాతిపదిక అని చెప్పవచ్చును. నేషనల్ ఎమర్జెన్సీ పేరుతో విజ్ఞానాకరమైన విద్యకు మంగళం పాడి మార్గం అవలంబించడం ప్రజల దురదృష్టమని చెప్పకతప్పదు.

Mr Speaker:— I request the hon. Members to remain in the House. Otherwise, if every Member who speaks goes out, there won't be any quorum and ultimately only those Members who want to speak may remain in the House.

శ్రీ కె. సూర్యనారాయణ:— చదువులేక సంస్కారంలేక డబ్బులేక సమాజంలో గౌరవం లేకుండా ఉండే హరిజనులు; గిరిజనులు, వెనుకబడిన తరగతుల వారికి ఇది వరప్రసాదమని చెప్పవచ్చును. అయితే ప్రభుత్వ విధానాలు మాత్రం నేషనల్ ఎఫిషెన్సీ పేరుతో ముందగొడి మార్గం సాగించడానికి ప్రయత్నం చేయడం దురదృష్టకరమైన విషయం. ప్రభుత్వాన్ని ఒక విషయంలో అభినందించ వచ్చును. విద్యార్థినులకు హైస్కూల్స్, హయ్యర్ సెకండరీ స్టేజిపర్యంతం ఉచితంగా విద్యచెప్పడానికి సౌకర్యం కలిగించామని చెప్పడం సంతోషకరంగాఉంది. మద్రాసు రాష్ట్రంలో ఆడపిల్లలకే కాకుండా మగపిల్లలకు కూడా హైస్కూల్స్ స్టేజివరకు ఉచితంగా విద్య గరపడానికి తగిన సావకాశాలను కల్పించారు. కాబట్టి మన రాష్ట్రంలోకూడా హైస్కూల్స్ స్టేజివరకు అందరికి ఉచితవిద్యా బోధనకుతగిన ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందని ఆశిస్తున్నాను. కేవలం ఊరికే అంకెల గారడీతో ఆత్మసంతృప్తి కోసం హెచ్చుమొత్తాలు ఖర్చు చేస్తున్నామని చెప్పడం కంటే ఖర్చుచేసే మొత్తం. సద్వినియోగమవుతున్నదా, రిజల్ట్స్ ఏ విధంగా ఉన్నయో పరిశీలన చేసుకోవాలి గత సంవత్సరం రిజల్ట్స్ పరిశీలన చేస్తేడబ్బు అంటే ఖర్చు ఆవుతున్నది కాని standards deteriorate అవుతున్నాయనేది రిజల్ట్స్‌బట్టి స్పష్టంగాఅర్థమవుతుంది. కాబట్టి ఎందుచేత standard deteriorate అవుతోందనే విషయాన్ని ప్రభుత్వంపర్యావలోకన చేసి తగినచర్యతీసుకుంటారని ఆశిస్తున్నాను. ఇక కాలేజీఎడ్యుకేషను విషయమై అంతగా ప్రోత్సహించటానికి ప్రభుత్వం ఈసారి పూనుకోవడంలేదని చెబుతూ ఒక విషయంలో మాత్రం ప్రోత్సాహకరమైన సూచన చేశారు. ఏమంటే It is proposed to increase the facilities in the existing colleges and particularly teaching of science courses in the existing colleges అన్నారు. ప్రస్తుతం మన విద్య బంట్రోతులను తయారు చేయటానికి గుమస్తాలను తయారు చేయడానికి ఉపయోగపడుతుందిగాని బ్రతుకు తెరువుకు ఉపయోగపడే విధముగా ఉండడం లేదు. సైన్సు కోర్సులను encourage చేస్తామని చెప్పడంచాలా శుభసూచకం. ప్రభుత్వం చెప్పేదానికి చేసేదానికి ఏమయినా సంబంధంఉందా అని ఆలోచిస్తే ఒక ఉదాహరణ చెబుతున్నాను. అమలాపురంలో S. K. B. R. Collegeకి Botany కి Geology కి blocks కట్టడానికి 1960 సంవత్సరంలోనే ప్లాన్సు, ఎస్టిమేట్సు తయారైనవి. యూనివర్సిటీ వారు అప్రూపు చేసినారు. State Architect అప్రూపుచేసి పంపించాడు. ఒక లక్ష తొంభై అయిదువేల రూపాయలన్నారు. అందుమీద managment సైన్సు బ్లాక్సు కట్టడంకోసం కొండర్సు పిలిస్తే ఒక కొండరు వచ్చింది రెండులక్షల ఇరవై అయిదువేలకు కొండరు ఆమోదించి

బ్లాక్సు కట్టడం ప్రారంభించారు. ఇప్పటికి managment రెండు లక్షలు ఖర్చు చేసినది. ఇంకా అసంపూర్ణంగా ఉంది. కంట్రాక్టరు తనకు యివ్వవలసిన బిల్లు మొత్తం యిస్తే నేకాని మిగతాపని పూర్తి చేయలేనని పట్టు పడుతున్నారు. ప్రభుత్వాన్ని అడిగితే 75 వేల రూపాయలు బిల్డింగు గ్రాంటు యిస్తామని అంగీకరించారు. కాని ఎన్ని రిప్రజెంటేషన్సు చేసినప్పటికీ యింతవరకు ఆగ్రాంటు రిలీజు చేయలేదు. అందు చేత కంట్రాక్టరుకి యివ్వడానికి మేనేజిమెంటు దగ్గర డబ్బులేదు. అసంపూర్ణంగా ఉన్న ఆ బిల్డింగు ఎండకు ఎండి వానకు నాని శిధిలం అయిపోయే దుస్థితి ఏర్పడి పోతుంది. కాబట్టి నేషనల్ ఎమర్జెన్సీ సాకు చెప్పకూడదు. ఎప్పుడో 1960 లో నేషనల్ ఎమర్జెన్సీలేని సమయంలో ప్రారంభించిన పనిని అసంపూర్తిగా విడిచి పెట్టే టట్లు చేయడంకంటె కనీసం సేవింగ్సులోంచి అయినా మీరైగ్రాంటు రిలీజు చేస్తారని నేను ఆశిస్తున్నాను. ఇక ఈమధ్య హైకోర్టువారు ప్రభుత్వం తగినటువంటి ఆధారం చూపించకపోవడంవల్ల other backward classes ఉన్న రిజర్వేషన్సు రద్దు చేస్తూ తీర్పుయిచ్చారు. అందులో ప్రభుత్వం తగిన material మాకు సమకూర్చక పోవడంవల్ల మేము తగినటువంటి నిర్ణయం తీసుకొనడానికి సావకాశం లేకపోయిందని సూచన ప్రాయంగా చెప్పారు. దీనినిబట్టి చూస్తే కేవలం other backward classes కి economic backwardness criterion సబబుగా లేదని మనవి చేస్తున్నాను. వారు economic గా మాత్రమే కాక socially and educationally backward గా ఉన్నారనే విషయం పరిశీలనలోకి తీసుకోవలసి ఉంటుంది. సమాజంలో ఏవిధముగానూ అభివృద్ధికి రావడానికి తగినటువంటి అవ్కాశం అవకాశంలేని కులాలను తదితర కులాలతో సౌకర్యాలను యివ్వడంలో సమానంగా చూడాలని కోరడం సబబు కాదని మనవిచేస్తూ మరల రిజర్వేషన్సు నిలిచేటట్లుగా ప్రభుత్వం తగినటువంటికృషి చేస్తుందని విశ్వసిస్తూ ఈ అవకాశం నాకిచ్చిన తనకు ధన్యవాదాలు సమర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కాకాని వెంకటరత్నం (వుయ్యూరు):— అధ్యక్షా, ఎడ్యుకేషను మినిస్టరుగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను. డిమాండు మాత్రం చూస్తే 26 కోట్లు ఉన్నందుకు చాలా సంతోషించాలి. కాని లోపల తిరగేసి చూస్తే వారు యిచ్చిన రిపోర్టులో ప్రాథమిక విద్యకు సంబంధించినది ఏ మాత్రం ఎదుగులేదు. అదేవిధముగా సెకండరీ ఎడ్యుకేషను గురించి చెప్పుకోతగిన విషేషం కనబడడంలేదు. 26 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ ఉంటే ఆంధ్రదేశంలో ప్రధానంగా కావలసిన ప్రాథమిక విద్యగురించి ఏమీ లేకుండా ఉందంటే వారు వేసుకొన్న ప్లానుప్రకారం వేసినది యీనాడు కనబడడం లేదంటే కారణాలు వారే యోచించాలి. ఒక కారణం

మాత్రం దానిలో శలవిచ్చారు. ఎలక్ట్రిసిటీ లేక ఇరిగేషను సంబంధించినంత వరకు ఆ కారణాలచేత కొంత తగ్గించవలసి వచ్చినది అన్నారు. నిజంగా ఎలక్ట్రిసిటీకి ఇరిగేషనుకి కూడా హెచ్చుగా ఖర్చు పెట్టవలసినదే. దేశం ఆదాయం పెరగవలసినదే. కాని పసిపిల్లలకు, అనాధులకు దిక్కూ-మొక్కూ లేకుండా ఉన్న ఎలిమెంటరీ స్కూళ్ళ డబ్బును ఆపి వారికి ఎదుగులేకుండా చేయడం అంటే ప్రాథమిక విద్య ఏస్థితిలో ఉన్నదో తెలుస్తుంది, ప్రణాళికలో మాత్రం చూపించారు. 28 వేలమంది మాష్టర్లు కావాలన్నారు. 6-11 సంవత్సరాల మధ్యలో ఉన్నవారికి 84% ప్లాను ప్రకారం విద్య చెప్పాలనుకున్నాం. అటువంటి పరిస్థితులలో 28 వేలమంది ఉపాధ్యాయులుగా ఉన్న సంఖ్య 9,300 వరకు వచ్చింది మిగతాది ఆగిపోయింది. మూడవ పంచవర్ష ప్రణాళిక అయిపోబోతోంది, డబ్బులేదని ఎడ్యుకేషను మినిష్టరుగారు చెప్పవచ్చును. ఒప్పుకుంటాను. కాని కావలసినది ఎవరికి ? ఎవరికోసం యీ వెల్ఫేరుస్టేటు? ఎవరి కొరకు చేస్తున్నాం ? నిజంగా దేశంలో ప్రజలయొక్క జీవన ప్రమాణం పెంచవలసి నదే. చదువుకునే బాల బాలికల విషయం చూడకుండా ఎలిమెంటరీ ఎడ్యుకేషను స్థంభించిపోతే ఏమిజరుగుతుంది ? బ్రహ్మాండమైన పుస్తకం పురుషులు ఇంత మంది స్త్రీలు యింతమంది అని యిచ్చినందువల్ల ఏమి జరుగుతుంది. ప్రజలకు ఉప యోగం ఏమయినా ఉందా అని ఆడుగుతున్నాను. స్కూలు మాష్టర్ల జీతాలు చాల వంటే ఎడ్యుకేషను పెరగకుండాఉంటే ఏమిటి పెంచేది ? మనం దేనికొరకు చేస్తు న్నాం అనే సంగతికూడా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. అదే విధముగా సెకెండరీ ఎడ్యుకేషను అన్నారు. 63-64 సంవత్సరంలో క్రొత్తవాటికి పర్మిషను యివ్వలేదన్నారు. ఇచ్చినటువంటిది ఒకేపారి మూడవ పంచవర్ష ప్రణాళికలో రెండు సంవత్సరాలలో అయిపోయిందన్నారు. అయిపోతే వదిలిపెట్టవలసినదేనా ? 427 స్కూల్సు పెట్టినప్పటికీ అంతమాత్రాన వదిలిపెడితే ముందు జరుగబోయేది ఏమిటి ? కృష్ణా జిల్లాలో నాలుగు స్కూల్సుకి పర్మిషనుకూడా తీసుకువస్తే హయ్యరు ఫారం యిస్తాం అన్నారు. ఏమిటిది ? సెకెండరీ ఎడ్యుకేషనుకి జిల్లాపరిషత్తు అంటున్నారు, గవర్నమెంటు 26 కోట్లు ఎడ్యుకేషనుకి ఖర్చు పెడుతోంది. సెకెండరీ స్కూల్సులో IV ఫారం కావాలంటే V ఫారం కావాలంటే పర్మిషను యిస్తేనే చేస్తాం అనే స్థితిలో లోకల్ బోర్డ్సు ఉన్నాయా ? పిల్లలను ఇంకో చోటికి పంపించలేక ఒప్పుకున్నారు. కృష్ణాజిల్లా సంగతి చెబుతున్నాను. అన్ని జిల్లాలలో ఉండవచ్చు. అదే విధంగా ఎలిమెంటరీ పాఠశాలలో కూడా IV క్లాసు V క్లాసు కావాలన్నా తీసుకువచ్చి యిస్తేనే జిల్లాపరిషత్తు చైర్మన్లు, జిల్లా కలెక్టరు, ఎడ్యుకేషను సెక్రటరీ అంగీకరిస్తారంటే సరే అదికూడా ఇచ్చారనుకోండి. Upland schools లో జీతాలు కూడా ఇచ్చుకుంటేనే ఎడ్యుకేషను అని చెబుతున్నాను. గన్నవరం తాలూకాలో

(నిజంగా) కావాలంటే మాస్టర్ల జీతాలు కుర్చీలు యిచ్చుకుంటే స్కూలు యిస్తాం అన్నారు. ఆస్సీ ఇచ్చుకుంటే జిల్లాపరిషత్తు చేసేది ఏమిటి? గవర్నమెంటు చేసేది ఏమిటి? అని అడుగుతున్నాను. ఎందుకు ఆటువంటిది పెట్టాలి? మరొక రెండు కోట్లు అప్పుచేసి ఆయినాసరే విద్యచూపించాలి. ప్రయివేటు వారికి అనుమతి యిచ్చినామని విద్యాశాఖామాత్యులు డిమాండులో వ్రాశారు. స్కూలు పిల్లల జీతాలకు మాంపెసోరీ మాదిరి ఆటువంటి స్కూలు పెట్టండి. అంతేగాని జిల్లాపరిషత్తు కుర్చీలకు డబ్బు యివ్వండి ఏ డాక్టర్యాభ్యుడైన మాస్టరునువేస్తే జీతాలు యివ్వండి, ఇవన్నీ యిచ్చుకుంటే మేము మైన పెత్తనం చెలాయిస్తాం అని జిల్లాపరిషత్తు అంటుంది. మొచ్చు డబ్బు ఖర్చు పెడుతున్నామని గవర్నమెంటు అంటుంది.

ఇది న్యాయమా అని అడుగుతున్నాను. శివ ప్రణాళికలలో కోట్లకొలది రూపాయలను ఖర్చుపెడుతున్నారు. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ స్థంభించి ఆగిపోయింది. ఇక సెకండరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి కుర్చీలు, బల్లలు కొనుక్కొని తెచ్చుకొంటే, టీచర్సుకు జీతాలు ఇస్తే చదువు చెబుతామనే స్థితిలోకి వచ్చింది. అది న్యాయమా అని అడుగుతున్నాను. న్యాయము కాదు. జిల్లా పరిషత్తులు భరించనివ్వండి. లేక గవర్నమెంటు భరించనివ్వండి. సెకండరీ ఎడ్యుకేషన్ విషయములో బాగా శ్రద్ధ తీసుకోవాలి. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌ను అంతకన్న ప్రోత్సహించాలి. ఎడ్యుకేషన్ బాగా అభివృద్ధి అయినదని అనుకొంటున్నాము. కాని పిల్లలకు ఒక్క అక్షరము కూడ రావడములేదు. కృష్ణాజిల్లా వ్యవహారము గురించి చెబుతాము. ఇతరజిల్లాలలో ఎలా వుందో తెలియదు. వారికి స్కూల్సు లేవు అంటే ఆశ్చర్యపడవలసిన అవసరము లేదు. ఒక స్కూలు పెట్టడానికి ౫ ఎకరాలు, బిల్డింగ్సు కట్టి ఇస్తాము అని అనగలరు. కాని టీచర్సుకు జీతాలుకూడ ఇవ్వాలి అంటే ఎక్కడనుంచి ఇవ్వగలరు. ఈ సంవత్సరము కష్టపడి ఇస్తారు. రాబోయే సంవత్సరము ఎవరు ఇస్తారు. స్కూలుమూసేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అటువంటి స్థితిలో సెకండరీ ఎడ్యుకేషన్ వుంటే బాగా అభివృద్ధి జరుగుతోందని చెప్పడానికి వీలులేదు. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ పూర్తిగా fail అయినది సెకండరీ ఎడ్యుకేషన్‌కి సంబంధించి గత సంవత్సరము కొత్తస్కూల్సు లేవు. కొత్తగా స్కూల్సు కావాలంటే ఎవరికైనా ఓపికవుంటే పెట్టుకోమన్నారు. జీతాలు ఇచ్చుకోమంటున్నారు. ఈ పద్ధతి మంచిదికాదు తప్పకుండా గవర్నమెంటు take up చేయాలి అని మనవి చేస్తున్నాను.

ఇక లైబ్రరీల విషయము చెప్పారు. ఆంధ్రలో లైబ్రరీ ఆక్ట్ బాగానే ఆమలు జరుగుతోంది అని అనుకొంటున్నాము. ఎలిమెంటరీ స్కూల్సాయొక్క టీచరు మాదిరిగా ఆ లైబ్రరీలకుకూడ సరిగా గ్రాంటు ఇవ్వడంలేదు. ఈనాటికి కృష్ణా

జిల్లాకు గ్రాంటు ఇవ్వలేదు. ఎందుకు ఆలస్యము చేస్తున్నారో తెలియదు. గ్రాంటు ఇవ్వకపోతే అక్కడున్న టీచర్సు పుస్తకాలను అమ్ముకొని తింటారు అటువంటి స్థితి ఎందుకు రానివ్వాలిఅంటున్నాను. ఈ లైబ్రరీ అధారిటీలకు ఎప్పటికప్పుడు grantsని ఇప్పించే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

ఇక టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు 2 కోట్ల 95 లక్షలు ఖర్చు పెడుతున్నారు. చాలదు 4 కోట్లు ఖర్చుపెట్టినా నష్టము లేదు టెక్నికల్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థి బాగుపడేదానికి ఎక్కువ అవకాశాలున్నవి. అందువల్ల దానికోసరకు 4 కోట్లు ఖర్చుపెట్టినా విలువవుంటుంది. విద్యార్థియోగ్యుడు అవుతాడు. యోధుడు అవుతాడు. స్వంతముగా జీవనము చేసుకోగలుగుతాడు. అంగువల్ల పూర్తి ప్రోత్సాహము ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఇంకా కేటాయింపును ఎక్కువ చేయాలని కోరుతున్నాను.

10 వేల merit schoralships ఇస్తాము అని అన్నారు. 10 వేలుకాదు. 20 వేల scholarships ఇవ్వాలని అంటున్నాను 20 జిల్లాలలు వున్నవి. 20 జిల్లాలలోను 10 వేల scholarships ఇస్తే చాలదు. ఇంకా ఎక్కువ మందికి ఈ అవకాశాన్ని కల్పించండి. మద్రాసు ప్రభుత్వము బాలురందరకు హైస్కూలు చదువు ఉచితముగా చేసినది. ఆదేపద్ధతిని మనముకూడ అవలంబించబోతున్నట్లు మన ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ సంవత్సరమో, వచ్చే సంవత్సరమో అవలంబించబోతున్నట్లుగా వారి జవాబులోస్పష్టముగా చెప్పారు చాల సంతోషము. అట్లా విద్యా విధానములో ముందుకు పోవాలి. ప్లానుకు డబ్బు కావాలి. నిజమే మన రాష్ట్రములో 3 యూనివర్శిటీలు వున్నవి. అనేక కాలేజీలు వున్నవి. అన్ని స్థాయిలలోను విద్యను అభివృద్ధి పరచక పోతే Welfare State అని ఎట్లా చెప్పుకోగలుగుతామో ఆలోచించాలని కోరుతున్నాను.

ఇక ఎలిమెంటరీ టీచర్సు వ్యవహారము వుంది వీరి transfers విషయము హద్దులు దాటిపోయి గవర్నమెంటువరకు వచ్చినది. విద్యామంత్రిగారికి తెలుసో తెలియదో నాకు తెలియదు. కాని ఒక కేసు మాత్రము సెక్రటేరియట్ వరకు వచ్చింది. అంటే ఎటువంటి దుస్థితిలో పడిపోతున్నామో ఆలోచించాలని మనవి చేస్తున్నాను. బాలురకు బాలికలకు అందరికికూడ స్కూలుమైనల్ వరకు ఉచితముగా విద్యను గరిపే విధానాన్ని అవలంబించాలని, ప్రాథమిక విద్య విషయము మరచి పోవద్దు అని మనవి చేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ యమ్. లక్ష్మణస్వామి (కంకిపాడు) :— అధ్యక్షా, విద్యావిధానము గురించి మాట్లాడేటప్పుడు ప్రభుత్వము తీసుకొన్న చర్యలు ప్రజల అవసరాలను సరిపుచ్చేవిగా వున్నవా అనేది ప్రధానముగా పరిశీలించాలి. ఎలిమెంటరీ విద్య, సెకండరీ విద్య, కాలేజి విద్య, టెక్నికల్ ఎడ్యుకేషన్ అని నాలుగు భాగాలుగా పరిశీలించి చూడవలసి వుంటుంది. విద్యా శాఖామంత్రిగారు ప్రజలకు చేసిన వాగ్దానము విషయము వేరుగా చెప్పకుండానే కొన్ని చదివి వినిపిస్తాను. మూడవ ప్రణాళిక పుస్తకములోని 121 వ పేజీలో ఇలా చెప్పారు.

It was proposed to enrol 16 lakhs of additional children during the Third-plan period. Though 40,000 teachers were required for enrolling 16 lakhs of additional children at the rate of one teacher per every 40 pupils, the provision available in the original plan was sufficent to appoint only 28,000 teachers. It was proposed to take in the rest of the children in the existing schools by raising the teacher-pupil ratio. In view of this reduction, the original outlay of 20.56 crores was reduced to 15.134. In view of this reduction, it has not been possible to undertake any programme of appreciable expansion during the year 1963–64. The outlook for the next two years also is not very encouraging. ఇవి ఎలిమెంటరీ విద్యకు సంబంధించి వారు చెప్పిన విషయాలు. ఇక సెకండరీ విద్యగురించి 123వ పేజీలో ఏమి వుందో చదివి వినిపిస్తాను.

427 high schools were opened in the first two years. In view of the opening of large number of schools ahead of the schedule and also inadequate plan outlay it has not been possible to open new schools during 1963–64. There is no provision for the opening of new schools even during the last two years of the plan.

ఇవన్నీ మనస్సు గమనముతోకి తీసుకొంటే సెకండరీ విద్యనుగురించి మంత్రిగారు చేసిన వాగ్దానము ఏమిటో బోధపడుతుంది. ప్రభుత్వము సప్లయి చేసిన noteలో కాలేజి విద్యను గురించి ఇలా చెప్పారు. "కళాశాలా విద్యారంగములో క్రొత్తగా కళాశాలలను ప్రారంభించడాన్ని ప్రోత్సహించదలచలేదు. ఇప్పుడున్న కళాశాలలో

సౌకర్యాలను, ప్రత్యేకించి సైన్సుకోర్సుల బోధనకు సంబంధించిన సౌకర్యాలను అధికం చేయడానికి ప్రతిపాదింపబడింది. అయినా 14 ఆర్ట్సు, సైన్సు కళాశాలలు ప్రారంభించబడినాయి. ఇందులో మొదటి రెండు సంవత్సరాల కాలంలో ప్రారంభించబడిన రెండు కళాశాలలకు ఆర్థిక సహాయము అనుమతించబడింది. నిధులు చాలినంతగా లేనందువల్ల 1963–64లో ప్రారంభించిన కళాశాలకు సహాయము ఇవ్వడము లేదు. అని చెప్పారు. 40 వేల మంది టీచర్సు కావలసి వున్నది. కాని 5 సంవత్సరాలలో నియమించదలచుకొన్నది 28 వేలు. నియమించినది 9500. దీనివల్ల వస్తున్న ఇబ్బందులను విద్యామంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను. ఆలా ఎప్పటికప్పుడు పరిశీలించడము లేదని సవినయముగా చెప్పదలచుకొన్నాను. ఆ ఇబ్బందు లేమిటి ? పిల్లలకు చదువు చెప్పవలసిన ఉపాధ్యాయులు వుండవలసిన వారిలో ఇంకోవంతు వుండడమువల్ల విద్యార్థుల విద్యా సమస్య ఎలా పరిష్కారం అవుతుంది ? గ్రామాలలో ఎలిమెంటరి స్కూల్ అని బోర్డు వుండవచ్చు. అది పిల్లలు ఒకచోట కూర్చునటానికి పనికివస్తుంది తప్ప చదువు చెప్పడానికి మాత్రం పనికి రాదు. ఇప్పటికే పట్టణాలలో కాస్త ఆర్థిక స్థోమత వున్నవారెవరూ తమ పిల్లలను మునిసిపల్ ఎలిమెంటరి స్కూల్సుకు పంపించటానికి ఇష్టపడరు. ఏ ప్రైవేటు స్కూలుకి పంపిచటమో, ట్యూషన్ ఏర్పాటు చేసుకోవటమో చేస్తారు కాని మునిసిపల్ స్కూల్సుకి మాత్రం పంపరు. తగినంతమంది టీచర్స్ లేకపోయినా ఏదో కాన్‌స్టిట్యూషన్ ప్రకారమో లేక ప్రజల వత్తిడి తట్టుకోలేకో లేక వాగ్దానం చేసినందువల్లనో స్కూల్స్ తెరిచారు కాని అవి పిల్లలకు ఉపయోగపడే పద్ధతిలో లేకపోవడంవల్ల అందరకూ అసంతృప్తి వస్తున్నదనే విషయం గమనించాలి. 1961–62 సంవత్సరంలో చాలమంది పిల్లలు ఎలిమెంటరి స్కూల్సుకు వచ్చారని చెప్పారు. వచ్చే సంవత్సరం ఫస్టుఫారమ్‌లో చేరటానికి వస్తారు. వారికి ప్రభుత్వం చేసే సౌకర్యాలు ఎమిటని నేనడుగుతున్నాను. ప్రభుత్వం అందరూ నిర్భంధంగా చదువుకోవాలని పెట్టటంతోపాటు థర్డ్‌ఫారమ్ వరకు ఉచితవిద్య అవకాశం కల్పించారు. అందువల్ల ఎక్కువమంది పిల్లలు స్కూల్సులో చేరుతారు. అంతేగాక ఫస్ట్‌ఫారమ్ నుండి మిడిల్ స్కూల్సులో చదవాలనే మరొక నిర్ణయం చేయటంవల్ల తప్పకుండా మిడిల్ స్కూల్సులో అన్ని వసతులు సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది. ప్లాన్ ప్రకారం అనుకొన్నదానికంటె ఎక్కువ స్కూల్స్ పెట్టవలసివచ్చింది. అటువంటప్పుడు ఎక్కడా పెట్టము అని చెప్పితే ప్రభుత్వం తన బాధ్యత నెరవేర్చినట్లు అనిపించుకోదు. అంచనా ప్రకారం కృష్ణాజిల్లాలో, నా కాన్‌స్టిట్యూయన్సీలో చూస్తే ప్రతి రెండు వేలజనాభా గల్గిన గ్రామానికి ఒక మాధ్యమిక పాఠశాల పెట్టవలసిన అవసరం వుంది. అయినా

అలా పెట్టటానికి ప్రభుత్వం నిరాకరించినప్పుడు ఎక్కువ వత్తిడి రావటానికి అవకాశం వుంది. అందువల్ల కొత్తగా ఉన్నత పాఠశాలలు పెట్టకూడదనే పాలసిని ప్రభుత్వం మార్చుకోవాలి. ఏది కావాలని కోరినా మాటిమాటికి డబ్బు విషయంప్రస్థావించటం జరుగుతున్నది. ప్రజల అవసరాల దృష్ట్యా ఏదోవిధంగా డబ్బు సమకూర్చాలి. విద్యారంగానికి డబ్బు తీసుకురావటానికి యువకులైన విద్యామంత్రిగారు కృషి చేయాలి. డబ్బు లేదనే సమాధానం చెప్పటంవల్ల ఏ సమస్యా పరిష్కారం కాదు. డబ్బు ఎలా తేవాలనేది తీవ్రంగా ఆలోచించాలి. ఆడపిల్లల విద్యకు సంబంధించి కొన్ని కన్సెషన్స్ ప్రభుత్వం ప్రకటించింది. వారి విషయంలో మరికొన్ని విషయాలు కూడా ప్రభుత్వం ఆలోచించాలి. కాలేజి విద్య విషయంలో ముగపిల్లలు చదివే వారిలో 8వ వంతు మాత్రమే ఆడపిల్లలు చదువుతున్నారు. ఇప్పుడు గవర్నమెంటు ఇచ్చిన లెక్కల ప్రకారంచూస్తే మన రాష్ట్రంలో ఆడపిల్లల కాలేజీలు 9 వున్నాయి నాకు తెలిసినంతవరకు పదికి తక్కువ కాకుండా వున్నాయి. అందువల్ల గరల్స్ ఎడ్యుకేషన్ వృద్ధిచేయటానికి చర్యలు తీసికోవాలి. అందుకు ప్రత్యేకంగా స్త్రీవిద్య కొరకు ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి. నాకు తెలిసినంతవరకు ఒక్క బొంబాయిలో స్త్రీలకొరకు ప్రత్యేకంగా యూనివర్సిటి వుంది. అలాగే ఈ రాష్ట్రంలోకూడా ప్రత్యేకంగా వారికి ఒక యూనివర్సిటీ ఏర్పాటు చేయటానికి విద్యామంత్రిగారు తీవ్రంగా ఆలోచించాలని మరోసారి కోరుతున్నాను. మా నియోజకవర్గానికి సంబంధించిన విషయాలు జనరల్ డిబేట్‌లో చెప్పాను. కంకిపాడు చుట్టూ 9 హైస్కూల్సు వున్నాయి. అక్కడి విద్యార్థులకు ఒక కాలేజి పెట్టవలసిన అవసరం వుంది అందుకు ఒక ఆర్ట్సు అండ్ సైన్స్ కాలేజి ఏర్పాటు చేయాలి. ఆ 9 హైస్కూల్సు ముగపిల్లలవే అవటం వల్ల ఆడపిల్లలకు ఇబ్బందిగా వుంది. అందువల్ల ప్రత్యేకంగా బాలికలకు ఒక హైస్కూలు ఏర్పాటు చేయాలి. ఈ రెండూ ఏర్పాటు చేయడానికి మంత్రిగారు చెప్పే విధానాలు ఆడ్డువస్తాయి. కాని ప్రజల క్షేమం దృష్ట్యా ఆ విధానాన్ని మార్చుకోవాలని మరోసారి కోరుతున్నాను. మంత్రిగారు ఇచ్చిన స్టేటుమెంటులో అంకెలు తప్పితే విద్యకు సంబంధించిన మంచి చెడ్డలగురించి లేదు. మూడవతరగతిలో ఇంగ్లీషు ప్రవేశ పెట్టారు. దానివల్ల ఫలితం

ఏమిటి ? ఎవరికిఉపయోగం జరిగిందనే విషయాన్నిగురించి తీవ్రంగా ఆలోచించవలసి వుంది. ఆ విషయం గురించి ఆలోచించేటప్పుడు సెకండరీ ఎడ్యుకేషన్ కమిటి వారు ఇచ్చిన రిపోర్టులో 84 పేజిలో ఇలా వుంది.

With two other languages, besides the mother-tongue the course in languages will be rather heavy.

అయితే చాలమంది ఎలిమెంటరి స్టేజిలో విద్యాప్రమాణాలు బాగా పడిపోతున్నాయని చెప్పారు. దానికి ప్రభుత్వంకూడా కారణమని మనవి చేస్తున్నాను. అందులో ముఖ్యమయినది టీచర్స్‌ను వేసే విషయంలో ఎక్కువమంది పిల్లలకు తక్కువమంది ఉపాధ్యాయులను వేయటం ఒకటి. అందువల్ల బోధనలో కష్టం వస్తున్నది సిలబస్‌లో అనేక subjects చేర్చటం మరొకటి. అయిదవ క్లాసుకు తెలుగు మాతృ భాషగా వుంటే కొంత రావటానికి అవకాశం వుంటుంది. కాని అది పూర్తి కాక ముందే మూడవ తరగతిలో ఇంగ్లీషు పెట్టి, ఇంకా రెండు మూడు subjects పెట్టి వాటికి తగినంత టైమ్ ఇవ్వకపోతే ఏ subject రాని పరిస్థితి వుంది. అందువల్ల ఒక్కదానికే ప్రాముఖ్యత ఇవ్వవలసిన విషయం గురించి పరిశీలించవలసి వుంది. మంత్రి గారిచ్చిన స్టేటుమెంటును పరిశీలించినప్పుడు కొన్ని విషయాలు బోధ పడతాయి. రాబోయే ప్లాన్ పిరియడ్‌లో ప్రభుత్వం ఎలిమెంటరీ విద్య విషయంలోకాని, ఉన్నత విద్య విషయంలోకాని, కాలేజి విద్య విషయంలోకాని ప్రజలకు ఎలాంటి వాగ్దానం చేయటం లేదు. దానియొక్క అభివృద్ధిగురించి ఎలాంటి వాగ్దానం చేయటం లేదు. ఉదాహరణకు లాగడ ప్రభుత్వం వున్న కాలేజీలను అభివృద్ధి చేద్దామని అనుకొంది కాని కొత్తగా కాలేజీలను పెట్టకూడదు అని అనుకొన్నది. కాని తరువాత ఇష్టం వున్నా లేకపోయినా ?) కాలేజీలు పెట్టారు. దానిబట్టి ప్రజల వాంఛ, ఆలోచనలు ఎలా వుంటాయి ! ప్రభుత్వం అది గమనించకపోతే ప్రజలకు నష్టం కలుగుతుంది. అందువల్ల దానిని ప్రభుత్వం గుర్తించాలని, ఇందాక మనవి చేసినట్లు నా నియోజక వర్గంలో ఆడపిల్లలకు హైస్కూల్సు పెట్టాలని, ప్రతి రెండువేల జనాభాగల గ్రామంలో మాధ్యమిక పాఠశాల ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం వాటిని చేకూర్చాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

श्री रामचन्द्रराव कल्याणी - (मकभल) माननीय सभापतिजी। श्री माननीय विद्ययशाखा मंत्री दवारा प्रसवित डिमेंडस का समर्थन करते हुअे इस अवसर पर मैं कुछ विषयों पर सरकार का ध्यान आकर्षित करता उचित समफता हूँ।

यह बात सराहनोय है कि ग्रामीण वालकों और विद्यार्थियों को ध्यानमें रखते हुअे एजूकैशन डिपार्टमेंटग्रमों में अधिक से अधिक संख्या में प्राइमरि - मिडिल - और हाइ स्कूल्स खोलने का प्रयत्न कररहे हैं। जिसके कारण ग्रामीण विद्यार्थियों को काफी सुविधा मिल रही है। इससे पूर्व करीब के स्थानों में स्कूल्स न होने के कारण बालकों को ५० - ६० मील दूर पर जाकर विद्या प्राप्त करना पडता था। आज वह सुविधा उनहीके ग्राम में होने से प्रत्येक बालक आसानी से विद्या ग्रहण कररहा है ओर उनको काफी सुविधा होगई है। लेकिन में एक बात क हे बिना नहीं रहसकता कि हमारी विध्याका स्थर दिन प्रति दिन गिरता जारहाहै जिसके कारण हमारे लोगों मे एक प्रकार की बैचैनी पैदा होरही है। इसके क्या कारण है मे उन सब को दोहराना नहीं चाहता। मै केवल दो चार वातें आपके दवारा सभा के सामने रखूंगा। इसका एक कारण तो यह है कि समय पर स्कूल्रों मे अध्यापकों की व्यवस्था नहीं कीजाती। कई स्कूल्स अैसे हैं जहां दो दो चार चार वर्ष से साइंस और मेथमेटिक्स के टीचर्स का प्रबन्ध नहीं किया गया हैं। इससे उन स्कूलों का नतीज़ा गिर रहा है। उदाहरण के तौर पर मैं आपके सामने यह बात रखूंगा कि नारायणपेट गर्ल्स स्कूल में दो वर्ष से साइंस और मेथमेटिक्स के टीचर्स नहीं है जिसके कारण वहां

के विद्यार्थियों को काफी बाधा होरही है। इसी प्रकार मक्थल में धनवाडा में एक स्कूल है गहां गतवर्ष स्कूल का नतीजा सिफर रहा-एक विद्यार्थी भी पास नहीं होसका। आप समझसकते हैं कि उनके मांबाप कीं क्या हालत हुअी होगी जब वे अपने बच्चों को इतने वर्ष तक एक स्कूल में भेजते हैं ओर यह देकते हैं कि उस स्कूल से एक बालक भी पास नहीं होसकता तो उनको कितना दुःख होता होगा। इसका कारण यही है कि समय पर वहां टीचर्स का प्रबन्ध नहीं होता। जब वहां से एक विद्यार्थी भी पास नही होता तो इस बात पर बडी गम्भीरता से विचार करने की आवश्यकता है। मांबाप यह सोचने पर विवश हैं कि अैसे स्कूल्स में हमारे बच्चों को भेजकर क्या लाभ जब कि वहां एक बालक भी पढकर सफल नहीं होसकता। सरकार का तो यह मनशा है कि अधिक से अधिक स्कूल्स खोलकर जनता को सुविधा पहुँचाये लेकिन जब उन स्कूल्स में सही व्यवस्था न हो तो स्कूल खोलने का मकसद ही खतम होजाता है। हम देखते हैं कि आमतौर पर एम. ए; एम; एड टीचर्स को मिडिल स्कूल्स में भेजते हैं जहां उनकी कोअी आवश्यकता नही होती। यदि इन ही टीचर्स को हाइ स्कूल्स पर भेजा जाये तो इन से कम से कम हाइ स्कूल्स के विद्यर्थी लाभ उठा सकते हैं।

मैं एक और बात आपके ध्यान मे लाना चाहता हूँ। आजकल आम तौर पैर समों ओर अजलास में और विशेषकर मध्यवर्ती में यह चर्चा चलरही है कि सरकारी स्कूलों के मुकाबले में

प्राइवेट और इंग्लीश मीडियम स्कूलों में शिक्षा अच्छी होती है और लोग यह भी देखते हैं कि स्वयं सरकारी अधिकारी और विशेषकर एजुकेशन डिपार्टमेंट के अधिकारी भी अपने बच्चों को ऐसी ही स्कूलों में भेजते हैं। इसका अर्थ यही है कि हमारे स्कूल्स में विद्या का स्थर दिन प्रतिदिन गिरता जारहा है। इस लिये आम जनता अपने बच्चों की पढाई सरकारी स्कूल्स के अधिकारियों के हाथमें सो पना नहीं चाहती। इससे गरीब जनत में अबहेलना पैदा हीरही है। में कहूँगा कि यह गरीब जनता के साथ एक प्रकार का मजाक है। मध्यवर्ग के लोग यह चर्चा करहेहैं कि सरकारी स्कूल्स में कोओी पूछनेवाला नहीं है और हम में इतनी शक्ति नहीं है कि हम अपने बच्चों को प्राइवेट कूल्स में भिजवासकें क्योंकि वे वहां की कोस बरदाश्त नहीं करसकते। तो क्या हमको विद्या प्राप्त करने काअधिकार ही नहीं हैं। में यह नहीं कहता कि एजूकेशन विभाग के अधिकारी अपने बच्चों को प्राइवेट स्कूल्स में नहीं पढाये। लेकिन में यह कहूँगा कि वे सरकारी स्कुल्स का स्थर उन प्रइवेट और अंग्रजी स्कुल्स के बराबर करे ताकि लोगों में एक प्रकार का समाधान आजाये। मैं हुकुमत से प्रार्थना करूंगा कि सरकारी स्कुल्स का स्थर ऊँचा किया जाये ताकि जब हम इतना रूपया खर्च करहै हैं तो इससे अधिक से अधिक लाभ उठाया जासके।

अब मैं अन्धो की विद्या के संबन्ध में कुछ कहूँगा। आंध्र प्रदेश मे मैं समझताहूँ कि अन्धों के लिये दो स्कूल्स है। एक आंध्र मे है और दूसरा हैदराबाद मे है। आप वहां जाकर देखे तो आपको मालूम होगा कि इन स्कूल्स मे टीचर्स की बराबर व्यवस्था हिं है। आम तोर मर अन्धे बालको को पढाने के लिये अधिक टीचर्स की अवश्यकता होती है। क्योंकि अन्धों कीं तालीम ओर दूसरे बालकों की तालीम मे काफी मेद होता है। आम स्कूल्स मे एक ठीचर ३०-४० बालकों को पढासकता है। लेकिन एक टीजर १० से अधिक अन्धे बच्चों को नहीं पढासकता। क्योंकि वहां की लिपि अलग होती है उनको पढाने का ढंग अलग होता है। इस लिये इन स्कूल्स मे अधिक टीचर्स की संख्या होनी आवश्इक है। इसका प्रबन्ध नहोने के कारण अन्धे बालकों की शिक्षा बराबर नहीं होरही है। इसके अतिरिकत बहां बिलडिंग भी बहुत छोटी है। वहां ७'×२०' के वरांडे में ६०–७० बच्चे खाना खाते है। इससे आपको अन्दाजा होगा कि वहां उनको कितनी तकलीफ है। इस लिये सरकार को वहां की स्थिति सुधारने की और विशेष ध्यान देना चाहिये। विशेषकर वहां एकामेडेशा न की समस्या को तुरंत हल करना चाहिये ताकि न केवल बहां के अन्धे विद्यार्थि ठीक तौर पर शिक्षा पासकरे बल्कि हमारे स्टेट के और दूसरें अन्धे भी वहां शरीक होकर अपने जीवन को सुधार सके।

हम यह भी देखरहे हैं कि टीचर्स मे एक प्रकार की मायूसी फैलती जारही है क्योंकि उनकी तनखाहे नहीं बढाअी जातीं उनको वक्त पर ग्रंडस नहिं मिलते उन्हे जब प्रोमोशन का अधिकार होता है तो उनको प्रोमोशन नहीं

दियाजाता। इसके लिये उनको काफी पैरवी करना पडता है। इसपर भी महीनों और वर्षों तक उनको उनका हक नहीं मिलता। इससे वे बहुत मायूस होजाते है। इस लिये सरकार का कर्तव्य है कि वह समय पर उनको उनका हक दिलाये। जो अधिकारी इस काम पर मृतैयन है वे इस काम को ईमानदारी से पूरा करे और कमसे कम साल में एक बार यह तखता बनाकर पेश करते रहें कि किन किन को ग्रेडस या प्रोमोशन मिलना है और कितनों को दियागया। और इसपेर काफी निगरानी रखी जाये। इससे अध्यापकों में एक प्रकार का संतोश होगा कि हमको समय पर हमारा हक मिल सकता है।

आजकल हम देखरहे है कि विद्यार्थियों में डिसिपिलिन बाकी नही रहा है। इसका कारण यह है कि हमारे स्कूलें मे कोअी क्लास या घंटा अैसा नही है जिसमे बच्चों के चरित्र के निर्माण का सबक दिया जाना हो। इससे पूर्व एक समय था जब कि स्कूलों मे अखलाकियात का एक घंटा रखा जाता था जिसमे बतलाया जाता था कि हमारे पूर्वज कितने चरित्रवान थे कितने बलवान थे। कितने महान थे उन्हों ने देश के लिये क्या किया। उनका चरित्र पढनेसे बच्चों का जीवन सुधरता था–इससे बच्चों मे डिसिपिलिन पैदा होता था– उनका चरित्र निर्माण होता था और वे बेहतर शहरी बनसकते थे। लेकिन अब अैसी कोअी बात न होने के कारण बच्चों में बुराइयां पैदा होती जारही हैं–उनका चरित्र गिरता जारहा है। इसपर ध्यान देना आवश्यक है।

आखिर में मै एक और बात की और आपका ध्यान आकर्षित करना

चाहताहूँ। सरकार से एक जी. ओ. निकाला गया है कि ग्रल्स स्कूल्स में फ्री-एजूकेशन (free education) दिया जायेगा। लेकिन यह जी. ओ. स्पष्ट नही है। क्योंकि जिन स्कूल्स में को-एजूकेशन है वहां लडकों के साथ लडकियां भी पढती हैं तो क्या उनकी फीस माफ नहिं रहेगी-इस को स्पष्ठ करने की आवश्यकता है। यह क्लरिफिकेशन करदिया जाये तो को-एजूकेशन के स्कूल्स में भी जहां गर्ल स्टूडेंट्स हैं उनकी फीस को वांपस क्लेम (claim) किया जासकता है। और उनको भी सरकार की इस पालिसी से सुविधा मिलसकती है। मै फिर एक बार इस ओर ध्यान दिलाऊंगा कि वर्षों तक अध्यापकों का प्रबन्ध न होनेके कारण स्कूल्स के नताएज गिरते जारहे हैं सरकार को चाहिये कि जब स्कूल्स शुरु हो ते हैं तो १५ दिन के अन्दर स्कूल्स पर अध्यापकों को भेजदे। खास तौर पर साइंस और मेथमेटिक्स के टीचर्स स मय पर भेजदें ताकि वे बच्चों को समय पर ठीक ढंग से पढा सके। दूसरे विषेय तो बच्चे कुछ पढले सकते हैं लेकिन साइंस और मेथमेटिक्स औसे विषय है जो अध्यापक के बिना पढना कठिन है। इन विषयों में विद्यार्थी कमजोर होजाने के कारण पूरा नतीजा हीं गिरजाता है। और ग्रामीन बालकोंके लिये इसका प्रबन्ध करना भी कठीन होजाता है। इसलिये इसपर ध्यान देना आवश्यक है। आशा है कि इन बातों पर विचार कियां जायेगा।

इन. शब्दों के साथ मैं अपने विचारों को समाप्त करता हूँ।

شری سلطان صلاح الدین اویسی — مسٹر اسپیکر سر۔ آج ہمارے سامنے وزیر تعلیم کے جو مطالبات ہیں اُن کے متعلق میں یہ کہوں گا کہ اس ڈیمانڈ کے سلسلہ میں وزیر تعلیم نے جو بیان پیش کیا ہے اوس میں کہیں بھی انھوں نے یہ بات واضح نہیں کی کہ امرجنسی کے سلسلہ میں تعلیمی مصارف میں جو کمی کر دی گئی تھی کیا اس کو اس بجٹ میں بڑھا دیا گیا؟ آج سے دو تین دن پہلے ہمارے وزیر منصوبہ بندی ڈاکٹر چنا ریڈی صاحب نے نظام آباد میں تقریر کرتے ہوئے کہا تھا کہ گزشتہ سال جن چیزوں میں کٹوتی کر دی گئی تھی اس سال اون کے رقومات میں اضافہ کر دیا گیا ہے۔ لیکن ہم تعلیم کا بجٹ دیکھتے ہیں تو معلوم ہوتا ہے کہ اوسمیں اضافہ نہیں کیا گیا۔ تعلیم ایک ایسا مسئلہ ہے کہ چاہے ہنگامی حالات ہوں یا پُر امن حالات ہوں اوس کے بجٹ میں کسی وقت بھی کوئی کمی نہیں کیجانی چاہیئے۔ میں خاص طور پر وزیر تعلیم کی توجہ شہر حیدرآباد کی طرف مبذول کراؤں گا۔ جہاں کے حالات بیحد ناقص ہو چکے ہیں۔ یہاں ہر سال بچوں کو مدرسوں میں شرکت کیلئے سفارشوں کے باوجود داخلہ نہیں ملتا۔ خاص طور پر مشن اسکولس میں تو بغیر چندے کے کسی کو شریک نہیں کیا جاتا۔ ایک طرف تو کانگریس سوشلسٹ پیٹرن انفنسو صاحبہ کا نعرہ لگاتی ہے اور دوسری طرف یہاں کے اسکولوں کا یہ حال ہے کہ بغیر چندے کے بچوں کو شریک نہیں کیا جاتا۔ ہمارے سامنے ایسی بھی مثالیں ہیں کہ چندہ لینے کے بعد بھی اُن بچوں کو عمر کی زیادتی کے بہانے یا کسی اور بہانے سے نکال دیا جاتا ہے اور پھر دوبارہ دوسرے لڑکوں کو شریک کیا جاتا ہے۔ تاکہ اون سے بھی چندہ مل سکے اس طرح سے جو حرکتیں ہو رہی ہیں وہ انتہائی نازیبا ہیں۔

ایک اور چیز کی طرف میں توجہ دلاؤں گا کہ علی گڈھ میٹرک کے امتحان دینے کیلئے بہت سے بچوں کو حیدرآباد سے جانا پڑتا ہے اس کی وجہ سے ہمارے پاس کا لاکھوں روپیہ علی گڈھ

چلا جاتا ہے۔ حال ہی میں علی گڑھ والوں نے اس بات کی کوشش کی کہ حیدرآباد میں علی گڈھ کے امتحانات کا سنٹر کھولا جائے۔ لیکن کتنے افسوس کی بات ہے اس کو منظور نہیں کیا گیا۔ جس طرح سے کسی زمانے میں یہاں معاشی ناکہ بندی کیجاتی تھی۔ اوسی طرح آج یہاں تعلیمی ناکہ بندی کی جارہی ہے۔ جب وہ لوگ یہاں سنٹر کھولنے کیلئے راضی ہیں تو پتہ نہیں سمجھتا کہ یہ سہولتیں طلباء کو دینے سے کیوں انکار کیا جارہا ہے یہ امتحانات یہاں آسانی سے ہوسکتے ہیں۔ اور ہمارا لاکھوں روپیہ جو فیس کی شکل میں وہاں جاتا ہے وہ بچ سکتا ہے۔ اور اوس کو ہم یہاں صرف کرسکتے ہیں۔ وہ غریب طالبات جو وہاں جانے کی استطاعت نہیں رکھتے یہاں امتحان دیسکتے ہیں۔ لیکن افسوس کی بات ہے ہم اس کو قبول نہیں کیا جارہا ہے۔ ہماری حکومت کا رویہ تعلیم کے سلسلہ میں بھی ٹھیک نہیں ہے میں اس چیز کو وزیر تعلیم پر ہی چھوڑتا ہوں کہ حکومت کا یہ رویہ قوم پرستانہ ہے یا کیا؟ ایک سیکولر اسٹیٹ میں کیا اس قسم کا رویہ مناسب ہوسکتا ہے؟ محض علیگڑھ یونیورسٹی ایک مسلم یونیورسٹی ہے۔ اسکے ساتھ یہ رویہ نامناسب ہے۔

اس کے علاوہ حیدرآباد شہر میں جو اسکولس ہیں اُن کے تعلق سے میں کہوں گا کہ اُنکی حالت انتہائی ناقص ہوچکی ہے۔ آندھرا پردیش بننے کے بعد ہمارے شہر کی آبادی دن بدن بڑھتی جارہی ہے۔ لیکن ہم دیکھیں تو معلوم ہوگا کہ اسکولس کی عمارتوں میں اضافہ نہیں کیا جارہا ہے اور نئی عمارتیں تعمیر نہیں کیجارہی ہیں۔ پرانے جو اسکولس ہیں اُن کی عمارتیں خراب ہوچکی ہیں۔ دارالشفاء اور دبیرپورہ میں جو اسکولس ہیں اون کی عمارتیں گر چکی ہیں لیکن اون کی تعمیر کی طرف توجہ نہیں کیجارہی ہے۔ بلکہ بچوں کو جلدی ہی چھوڑ دیا جاتا ہے۔ اسطرح دوسرے اسکولوں کا بھی یہی حال ہے۔ اس کے علاوہ ان اسکولوں میں داخلہ کیلئے بھی

بچوں کو دشواریاں اور دقتیں محسوس ہو رہی ہیں اس لئے میں حکومت سے کہوں گا کہ شہر حیدرآباد میں زیادہ اسکوس کھولنے کی طرف توجہ کرے۔ ہمارے تیسرے پلان کا جائیزہ لیں تو معلوم ہوگا کہ اسکولوں کی عمارات کی تعمیر کا ڈویلپمنٹ نہیں ہوا۔

مسٹر اسپیکر سر! اب میں آپ کی توجہ خاص طور پر لائبریری سس کی طرف مبذول کراؤں گا۔ ایک طرف تو قانون بلدیہ میں بھی اس کی گنجائش ہے کہ وہ اپنے طور پر لائبریز کھولے۔ چنانچہ اس سلسلہ میں لائبریری سس مکانات کے ٹیکسس کے ساتھ وصول کیا جاتا ہے

(*Mr. Deputy Speaker in the Chair.*)

دوسری طرف لوکل لائبریری اتھاریٹی بھی لائبریز چلا رہے ہیں۔ اس کی وجہ سے دوعملی اور مشکلات پیدا ہو رہے ہیں کسی ایک طرف پیسہ خرچ کرنا مناسب ہے۔ یا تو لائبریز چلانے کا اختیار لوکل لائبریری اتھاریٹی کو دیدیا جائے یا پھر اس کو بلدیہ کے تحت کر دیا جائے۔ خود بلدیہ کے قانون میں اس کی گنجائش ہے اور اس کے فرائض میں داخل ہے کہ وہ لائبریریز چلائے۔ اسلئے میں کہوں گا کہ یہ دوعملی جاری رکھنے کی ضرورت نہیں۔ کیونکہ اس سے مشکلات پیدا ہو رہی ہیں اور لائبریریز ٹھیک طور پر نہیں چل رہی ہیں۔

مجھے افسوس کے ساتھ یہ بھی کہنا پڑتا ہے کہ لائبریری سس کے تحت شہر حیدرآباد سے تقریباً چار لاکھ روپے وصول کئے جاتے ہیں۔ لیکن اس کے منجملہ صرف پچاس (۵۰) ہزار روپیہ کتابوں کے شائع کرنے پر صرف ہوتے ہیں۔ اور بقیہ رقم دوسری چیزوں پر خرچ ہو رہی ہے

جس چیز کی ہم اشاعت کرنا چاہتے ہیں اس پر تو صرف پچاس ہزار روپیہ خرچ کئے جاتے ہیں۔ لیکن دوسری چیزوں مثلاً فرنیچر وغیرہ پر تین ساڑھے تین لاکھ روپے خرچ کئے جاتے ہیں۔ اسکے علاوہ لائبریریز کے سلسلہ میں اُردو زبان کے ساتھ ناانصافی کیجارہی ہے۔ اُردو کی کتابوں پر جو رقم خرچ کیگئی ہے شہر حیدرآباد میں (۹۹) فیصد اُردو جاننے والے لوگ رہتے ہیں۔ لیکن اس کے باوجود یہاں پر اُردو کی سہولتیں نہیں رکھی گئی ہیں۔ لوکل لائبریریز اتھاریٹی کے تحت اُردو کتابوں پر خرچ کا فیصد گھٹا دیا گیا ہے اور دوسری زبانوں کی کتابوں کا فیصد بڑھا دیا گیا ہے۔ حالانکہ ان زبانوں کے بولنے والے یہاں پر ایک فیصد بھی نہیں ہیں۔ اردو داں طبقہ کے ساتھ خاص طور پر جو سلوک تعلیم کے سلسلہ میں کیا جارہا ہے اس کی وجہ سے ان کا تعلیمی معیار گرتا جارہا ہے۔ آپ غور کیجئے کہ ایک بچے کو تین تین چار چار اور بعض وقت پانچ زبانیں سیکھنی پڑتی ہیں۔ خاص طور پر جن لوگوں کو مادری زبان اردو میں تعلیم حاصل کرنا پڑ رہا ہے ان کی مشکلات میں اضافہ ہوگیا ہے۔ مضامین بھی کافی زیادہ رکھے گئے ہیں جسکی وجہ سے اُن کا تعلیمی معیار گرتا جارہا ہے حال ہی میں حیدرآباد میں انجمن تحفظ اُردو کی کانفرنس ہوئی۔ اس سلسلہ میں اخبارات میں جو اعلان ہوئے میں نے اون کو پڑھا مجھے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ اس سلسلے میں بھی دوعملی برتی جارہی ہے۔ چیف منسٹر صاحب وہاں اعلان کرتے ہیں کہ ہم اُردو کے سلسلہ میں مراعات دینے کیلئے تیار ہیں۔ اُردو کو برقرار رکھا جائیگا اور اس کی ترقی کی کوشش کی جائے گی لیکن عملی طور پر ہم دیکھتے ہیں تو کچھ بھی نہیں ہے۔ حیدرآباد میں لازمی تعلیم کے سلسلہ میں (۷۰) ہزار بچوں کا ٹارگٹ تھا اوس کے منجملہ اُردو داں بچوں کے لئے صرف (۱۷) سو کی گنجائش ہے۔ عادل آباد نلگنڈہ، میدک، محبوب نگر وغیرہ میں اردو کی کلاسس کھولنے کیلئے پندرہ (۱۵) سو روپیہ ہزار ہزار روپے لئے جاتے ہیں۔ پھر حکومت اسی فلوریا اعلان کرتی ہے

ایسا نہیں ہوگا۔ میری سمجھ میں نہیں آتا کہ آخر اس قسم کی دوعملی کیوں اختیار کیجارہی ہے پبلک میٹنگس میں چونکہ لوگ تالیاں بجاتے ہیں۔ اور تالیاں سنکر خوش ہونے کا موقع ملتا ہے۔ اسلئے وہاں تو اعلان کئے جاتے ہیں لیکن عملی طور پر ہم دیکھتے ہیں تو کچھ بھی نہیں ہے۔ میں سمجھتا ہوں کہ اس چیز کی اصلاح ہونی چاہئے۔ اور باقاعدہ طور پر اس پالیسی کا جائیزہ لینا چاہئے جو انجمن تحفظ اُردو نے پیش کیا ہے۔ اُردو کے تعلق سے حکومت کو صحیح موقف اختیار کرنا چاہئے۔ مجھے یہ چیز انتہائی افسوس سے کہنا پڑتا ہے کہ انگریزوں کی غلامی کے دور میں تو اردو زبان حیدرآباد میں ترقی کرتی رہی لیکن آزادی ملنے کے بعد اردو زبان کا گلا گھونٹا جارہا ہے۔ اس سلسلہ میں حقائق ہمارے سامنے آرہے ہیں۔ اُردو زبان کے جو پی۔ او۔ یل کے طلباء ہیں اون کے ساتھ ناانصافی کیجارہی ہے۔ تعلیم ایک ایسی اہم چیز ہے کہ اوس پر جمہوریت کی بنیاد قائم ہوتی ہے۔ اوس پر جمہوریت کی بنیاد قائم ہوتی ہے دوسری عالمگیر جنگ کے بعد جن جن ممالک میں تعلیم کی کمی تھی وہاں جمہوریت ختم ہوگئی اسلئے میں سمجھتا ہوں کہ تعلیم کے مسئلہ پر زیادہ سے زیادہ توجہ دینے کی ضرورت ہے۔ میں دو تین باتیں اور عرض کے اپنی تقریر ختم کروں گا۔

ہم ایک طرف تو سوشلسٹ پیٹرن آف سوسائٹی کا نعرہ لگاتے ہیں اور دوسری طرف ہم دیکھیں تو معلوم ہوگا کہ ہمارے اسکولوں میں فیس ایکساں نہیں لیجاتی۔ مدرسہ عالیہ کی فیس زیادہ ہے۔ چادرگھاٹ کالج اورنٹل کالج کی فیس کم ہے۔ ایک زمانہ میں یہاں جاگیردار کالج قائم تھا جو جاگیردار دور کی یادگار ہے کہکر ختم کردیا گیا اور اوس کا نام بدل دیا گیا لیکن وہاں بھی فیس زیادہ لیجاتی ہے۔ شائد وہاں کی فیس کو جاگیردار دور کی یادگار کے طور پر باقی رکھا گیا ہے۔ جب مدرسہ عالیہ میں زیادہ فیس رکھی گئی ہے تو کیا وہاں پر اے گریڈ کے اساتذہ بھی رکھے گئے ہیں۔ ایک طرف تو اوس اسکول میں زیادہ فیس لیجاتی ہے لیکن دوسری طرف اساتذہ اے گریڈ کے نہیں ہیں۔ اسکے علاوہ بچے جب شریک ہوجاتے ہیں تو پھر چندوں کا مسلسل سلسلہ چلتا رہتا ہے۔ ایک ایک مضمون کیلئے تین تین کاپیاں منگائی جاتی ہیں مثلاً اسکوسس کا حال

یہ ہے کہ کبھی مدر کی سالگرہ کے نام سے چندہ لیا جاتا ہے۔ کبھی سسٹر کی سالگرہ کے نام سے چندہ لیا جاتا ہے۔ غرض چندوں کا ایک ہنگامہ چلتا رہتا ہے۔ میں یہ پوچھنا چاہتا ہوں کہ کیا چھوٹے بچوں کی سالگرہ ہوتی ہے اون کو بھی چندے دینے دیئے جاتے ہیں۔ بظاہر یہ بات معمولی معلوم ہوتی ہے لیکن اون غریب والدین سے پوچھنا چاہیئے جو اس قسم کے چندے دینے کی استطاعت نہیں رکھتے۔ غریب لوگ جو رکشائیں چلا کر اپنے بچوں کو اسکول بھیجتے ہیں وہ کیسے اس قسم کے بار کو برداشت کر سکتے ہیں۔ خاص طور پر مشن اسکولس تو چندوں کے اڈے بن گئے ہیں۔ اس لئے میں کہوں گا کہ گورنمنٹ خاص طور پر اس طرف توجہ کرے۔ ہمارے پاس امریکہ اور دوسرے ممالک سے دودھ کا پاؤڈر امداد کے طور پر ملتا ہے لیکن جہاں ضرورت ہے وہاں یہ دودھ تقسیم نہیں کیا جاتا۔ ہمیں اس پر موثر کنٹرول رکھنا چاہیئے۔ مدد کے طور پر اگر یہ دودھ ہمیں ملتا ہے تو اوس کے یہ معنی نہیں کہ اس کو کھلا چھوڑ دیا جائے اور کوئی کنٹرول نہ رکھا جائے وہ لوگ اپنے چہروں پر مقدس نقاب ڈال کر من مانی کرتے ہیں یہ نہایت افسوس کی بات ہے اس لئے میں یہ کہوں گا کہ اس پر توجہ دینے کی ضرورت ہے۔ میں آخر میں اردو کے تعلق سے یہ کہوں گا کہ اردو کے معاملہ میں خاص طور پر حکومت توجہ دے تو مناسب ہے۔

(*Mr. Deputy Speaker in the Chair*)

శ్రీ బి. నాగభూషణరావు (వరంగల్):—అధ్యక్షా, ఈవిద్యాశాఖ బడ్జెట్ మొత్తం బడ్జెటులో 5 వ వంతుతో లెక్కింపబడుతున్నది. దాదాపు 26 కోట్ల రూపాయలు విద్యాశాఖ బడ్జెటుగా వేసినారనేది చూస్తే ఆనందం కలుగుతోంది. అయితే విద్యాశాఖలో traditional గా వస్తున్న లోపాలు సరిదిద్దుకునే పరిస్థితులు ఏర్పడితే చక్కగా అభివృద్ధి జరుగుతుంది. Multipurpose High Schools విషయంచూస్తే 440 ఏర్పాటు చేయాలని ఉంటే 93 మాత్రమే ఉన్నవని, తక్కినవి ఇప్పుడు చేయడానికి వీలులేదని, కారణం బడ్జెటులేదని, స్పష్టంగా చెప్పారు అయితే ఈ మల్టీపర్పస్ హైస్కూల్సు విద్యార్థులకు లాభమా, లేక నష్టంకలుగుతోందా అనేది చూడాలి. ఈ కోర్సుగాని, duration గాని చాల చికాకుగా ఉంటోంది. P.U.C. చదువుకొనడంలో విద్యార్థికి ఎంత సులభంగా ఉన్నదో, multipurpose course చదివి అంత సులభముగా కాలేజికి వెళ్ళలేక పోతున్నాడు. ఇందులో మార్కుల్ని తెచ్చుకొనుట కష్టముగా ఉన్నది. స్కూలు రికార్డు, మార్కుల్నకూడ ఆ స్కూలు యొక్క తరహానుబట్టి ఇస్తున్నారు. Strict గా ఉన్న స్కూలులో 25 మార్కులకు 13, 14 ఇస్తే లీనియంట్‌గా ఉన్న స్కూలులో 25 మార్కులు ఇస్తున్నారు. ఈ మార్కులు పరీక్షలలో వచ్చే మార్కులు కలిపితే మెరిట్, క్లాస్ ఇచ్చేటప్పుడు న్యాయం జరుగుటలేదు. యూనివర్సిటీలెవెల్‌లో క్లాసుమార్కుల్ని తీసివేశారని తెలుస్తోంది. అదే విధంగా multipurpose school record marks తీసేస్తే బాగుంటుంది. ఈకోర్సుకు యింతవరకు సరైన సిలబస్ కూడ ఏర్పాటు చేయలేదు. ఈసిలబస్ సులభతరంచేసి 13, 14, 15 సంవత్సరముల వయస్సు గలిగిన విద్యార్థులకు వారికి మించిన శ్రమ లేకుండ చేయాలి.

గరల్సు స్కూల్సులో ఉచిత విద్య ఇస్తామన్నారు. అయితే Co-education ఉన్నచోట్ల అక్కడ గరల్సుకు fees లేకుండ ఉచిత విద్య ఇస్తారో, లేదో తేట తెల్లంగాలేదు. లేకపోతే ఇబ్బంది అవుతుంటే గరల్సు ఏరకమైన స్కూలులో చదువుతున్నాసరే free compensation ఇవ్వాలి.

ఇప్పుడే ఒవేసిగారుచెప్పారు. ఆలిఘర్ యూనివర్సిటీ పరీక్షలకు వేలమంది విద్యార్థులు వెళ్ళుతున్నారన్నారు. ఇంకా, ఆజ్మీర్, భోపాల్, యూనివర్సిటీల పరీక్షలకు కూడ వెళ్ళుతున్నారు. ఈ స్టేటునుంచి వందలాది విద్యార్థులు బయటి యూనివర్సిటీల పరీక్షలకు వెళ్ళుతున్నారు. ఇక్కడనుండి ఈ స్టేటులోనుంచి ఇంకొక యూనివర్సిటీకి

కూడ వెళ్ళుతున్నారు. విద్యకు మైగ్రేషన్ చాల ఎక్కువగా జరుగుతోంది. ముఖ్యంగా H. S. C., B. A., M. A., M. Sc., పరీక్షలకు బయటకు పోతున్నారు. సాగర్ యూనివర్సిటీలో అంతా ఆంధ్ర విద్యార్థులే. వరంగల్, బెజవాడలలో M. A. Course పెట్టాలని ఒక డిమాండు చాలకాలంగా ఉన్నది. అక్కడ కావలసిన హంగులు ఉన్నవి. యూనివర్సిటీ లెవెల్‌లో మూవ్ చేసి వరంగల్, విజయవాడ, గుంటూరులలో M.A, M.Sc., కోర్సులు పెట్టితే మన విద్యార్థులు ఇతర ప్రాంతాలకుపోరు. ప్రైవేటుగా పరీక్షలకు కట్టడం గరల్సుకు అవకాశం ఇచ్చినట్లు boys కు కూడా అవకాశంఇస్తే లాభంగా ఉంటుంది. యూనివర్సిటీకి కొంత ధనం కూడ సమకూరుతుంది. మన విద్యార్థులకు ఇతర యూనివర్సిటీస్‌కువెళ్ళి పరీక్షలు ఇచ్చే ఇబ్బందులు ఉండవు. గరల్సుకు, బాయిస్‌కుకూడ ప్రైవేటుగా పరీక్షలకు కూర్చునే అవకాశం కల్పించాలి. పరీక్షలకు లోకల్ వారు రు. 15లు examination fees కట్టితే ప్రైవేటుగా వీరు రు. 50 లుకట్టుకొంటారు. ప్రైవేటు వారివల్ల వచ్చేడబ్బు యూనివర్సిటీ డెవలప్‌మెంటుకు ఉపయోగించవచ్చును. వొకేషనల్ గైడెన్స్ బ్యూరో పెట్టారు. మల్టి పర్పస్ హైస్కూల్సులో కెరీర్ మాస్టర్సు, కౌన్సిలర్సు, professional tests ఇప్పించాలని పెట్టారు. 14, 15 కౌన్సిలర్సు 30 కెరీర్ మాస్టర్సును Multipurpose High Schools కోసం plan క్రింద ఖర్చుపెట్టి ట్రైనింగ్ ఇప్పించి మిడిల్ స్కూల్సులో వేస్తున్నారు. వారిని మిడిల్ స్కూల్సులో పడేస్తే దానివల్ల లాభం ఏమిటో తెలుసుకోవాలి.

(Sri K. Punnaiah in the Chair)

Technical education విషయంగురించి చూచినప్పుడు, ఆంధ్రరాష్ట్రంలో spinning mills, weaving mills ఎక్కడ ఉన్నవి. దానికొరకు textile technology చాలా అవసరం. గత బడ్జెటు సమావేశంలో చెప్పాను. ఇప్పుడుకూడ మనవి చేసుకొంటున్నాను. మన రాష్ట్రంలో ఈ ఇండస్ట్రీలో technieal personnel కావలిస్తే ఇతర రాష్ట్రాలమీద కొంత ఆధారపడవలసి ఉంటోంది. ఆలోపం లేకుండా చేసుకోవాలి. వరంగల్ handloom నకు ముఖ్యకేంద్రం composite mill spinning and weaving mill పెద్దది ఉన్నది. అక్కడ ఈtextile technology కి స్కూలు ఏర్పాటుచేస్తే ఈ రాష్ట్రి అవసరాలు తీరుతాయి.

D. E. O. Offices ఉన్నది. అక్కడ వారికి table work ఎక్కువైనది. Supervision కు పైములేకుండా ఉన్నది. ఇదివరకు D. E. O. ప్రతి

పాఠశాలకెళ్ళి education ఎలా అన్నది, డిసిప్లైన్ ఎట్లా ఉన్నదో చూసేవాము. ఇప్పుడు ఆఫీసులో కాగితాలమీద సంతకాలు పెట్టడంతో సరిపోతుంది. కనీసం నెలకు 10 రోజులయినా Supervision work చేయడానికి అవకాశం లేకుండా ఉన్నది. ఇంకొక D. E. O. నైనా పెట్టాలిగాని లేకపోతే Supervision లేక పాఠశాలల్లో indiscipline ఏర్పడి విద్యా ప్రమాణాలుతగ్గి అధ్వాన్న పరిస్థితులు ఏర్పడుతున్నవి. దీనిలో మార్పు తీసుకురావలసిన అవసరం ఎంతో ఉన్నది. టెక్ట్స్‌బుక్స్ విషయంలో యీ మధ్య ఒక ప్రోబ్ జరిగిందని తెలుస్తున్నది. మనం టెక్ట్స్‌బుక్స్ గవర్నమెంట్ ప్రెస్‌లో ప్రింటు చేయిస్తున్నాము. మన అవసరం ఎంతో, మనకు కావలసిన పుస్తకాలసంఖ్య ఎంతో మనం ముందే తెలుసుకొని పుస్తకాలు ప్రింటు చేస్తున్నాము. కాని పుస్తకాలు చాలా మిగిలిపోతున్నాయని రిపోర్టు వస్తున్నాయి. ఆవతలచెప్పే వదంతినిబట్టిచూస్తే యీ పుస్తకాలను ప్రయివేట్ ఏజన్సీస్ ప్రింటు చేయించి అమ్ముతున్నారని తెలుస్తున్నది. దీనిమీద మీరు ఎంక్వయిరీ కమిటీ వేయించాలి. ఇది నిజమా, కాదా. ఇన్ని పుస్తకాలు మిగలటానికి కారణం ఏమిటి, అసలు యీ వార్తలు నిజమా, అన్నది తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను. ఆడిట్ పార్టీస్ గురించి మనవి చేయదలచుకొన్నాను. పాఠశాలలలో ఏదైతే కొంత డబ్బు దుర్వినియోగం జరుగుతున్నదో అది ఆడిట్ పార్టీస్ నాలుగైదు సంవత్సరాల తర్వాత పట్టుకొంటున్నవి. అసలు పట్టుకోవటమే తక్కువ. పట్టుకొన్నా, నాలుగైదు సంవత్సరాల తర్వాత పట్టుకొంటున్నవి. ప్రతి సంవత్సరం లెక్కలు ఆడిట్ చేసే పద్ధతి మన దగ్గర సరిగాలేదు. కనీసం రెండు సంవత్సరాలకు ఒకసారైనా ఆడిట్ పార్టీస్ వెళ్ళి ఆ పాఠశాలలయొక్క ఎకౌంట్స్ చూడటం, సర్‌ప్లస్ ఉంటే, సర్‌ప్లస్ చూపించటం, లేక తక్కువ పడితే తక్కువచూపించి, దాని సంగతి ఆలోచన చేయటం—ఇదంతా లేకుండా ఐదారు సంవత్సరాలకు ఒకసారి యీ ఆడిట్ పార్టీస్ వెళ్ళటంవల్ల యీ దుర్వినియోగం ఎక్కువగా జరుగుతున్నది కాబట్టి దాని విషయంలో శద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. జిల్లా పరిషత్తులలో మరియు పట్టణాలలో పనిచేసే టీచర్స్‌కు హౌసింగ్ ప్రాబ్‌లమ్ ఎక్కువ అవుతున్నది. ఈ సంగతి నేను తెలంగాణా రీజినల్ కమిటీలోకూడ విద్యాశాఖా మంత్రిగారికి చెప్పాను. పల్లెటూళ్ళలో పనిచేసే టీచర్స్‌కు ఇండ్లవసతి లేక, వాళ్ళు గ్రామాలకు వెళ్ళిపాఠాలు చెప్పటానికి వెనకాముందు ఆడుతున్నారు. లేడీటీచర్స్‌గాని, మేల్ టీచర్స్‌గాని బాక్‌వర్డు ఏరియాస్‌కుపోయి ఉపాధ్యాయపదవి పొందటానికి వెనకాడుతున్నారు. కాబట్టి టీచర్స హౌసింగ్ ప్రాబ్‌లమ్ తీర్చటానికి ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటు ద్వారా వారికి ఉండటానికి వసతులు ఏర్పాటుచేస్తే బాగుంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. గున్నయ్య:— అధ్యక్షా, ఈ డిమాండ్ నేను బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మన ప్రభుత్వము, మన ప్రియతమ నాయకులైన సంజీవరెడ్డిగారు గత ఐదారు సంవత్సరాలనుండి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా విషయంలో చేస్తున్న కృషి ఎంతో గణనీయమైనటువంటిది. శ్రీకాకుళం జిల్లాలో 1952 ఆ ప్రాంతంలో 11, 12 హైస్కూల్సు ఉండేవి. ఈ నాటికి పూజ్యులు సంజీవరెడ్డిగారి నాయకత్వమున అక్కడ 160 హైస్కూల్సు అయినవి. ఆ జిల్లాలో ఉపాధ్యాయుల కొరకు 70, 80 లక్షల రూపాయల ఆ జిల్లాలో ఖర్చు వుతున్నది. అలాగే రాష్ట్రం మొత్తంమీద ఎన్నో విధాలుగా యీ విద్య విషయంలో ఎంతో అభివృద్ధి జరుగుతున్నది అందుకు ప్రభుత్వానికి, మా ప్రియతమ నాయకులైన సంజీవరెడ్డిగారికి తమద్వారా హృదయపూర్వక ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. ఎడ్యుకేషన్‌పై ప్రభుత్వం డబ్బు హెచ్చుగానే ఖర్చవుతున్నది. హెచ్చుగ ఉపాధ్యాయులు కూడ ఉన్నారు. కాని జిల్లా లెవెల్‌లో, గ్రామ లెవెల్‌లో విద్య చాలా వెనక పడిపోతున్నది. గ్రామాలలో 17 సం.ల క్రితం నూటికి 5, 6 గురు చదువుకొన్నారు. ఇప్పుడు కూడ గ్రామాలలో నూటికి పదిమందికంటే చదువుకొన్నవారు ఉన్నారని నేను అనుకోను. దానికి కారణం ఎవరంటే — ఎలిమెంటరీ స్కూలులలో ఉన్న ఉపాధ్యాయులు నా ఏరియానుండి రెండు మూడు ఉత్తరాలు వచ్చాయి. నా ఏరియాలో తాలూడ అనే గ్రామంలో ఉన్నటువంటి ముగ్గురు ఉపాధ్యాయులుకూడ పని చేయకుండా సమితి ఏరియాలో కమ్యూనిస్టుపార్టీ ప్రబోధం చేస్తున్నారు. అక్కడున్న విద్యాశాఖాధికారులకు అక్కడ ఉపాధ్యాయులు ఎలాంటి పనులు చేస్తున్నారన్న విచారణ లేకుండాపోతున్నది. అక్కడ టీచర్స్ సమితి ఏరియాలో తిరుగుతూ సంచులు పట్టుకొని కూరలు కొనుక్కురావటమే కాని, చదువు చెప్పటంలేదు హైస్కూల్‌లో చదువుకొంటున్న విద్యార్థులు, ఉపాధ్యాయులుకూడ జిల్లా పరిషత్ చైర్‌మన్ వెనకాల తిరుగుతున్నారు. జిల్లాలో ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ ఒకరిద్దరు ఉంటారు. ఈ టీచర్స్ మనచుట్టూ ఎందుకు పిరుగుతున్నారు; వీరు పెలవు పెట్టారా, లేదా, అన్నది చూడకుండా ఉన్నారు నా ఏరియాలో చూస్తున్నాను. మాస్టర్స్ పేపర్స్ చదువుకోవటము, పిల్లలు దెబ్బలాడుకోవటము జరుగుతున్నది విద్యాశాఖాధికారులకు అనేక రిపోర్టులు పంపిస్తున్నా ఎందుకు విచారణ జరిపించరో నాకు బోధపడటంలేదు. ప్రజలయొక్క డబ్బును సద్వినియోగం చేయటానికి పూజ్యులు విద్యాశాఖా మంత్రిగారు తగిన శ్రద్ధ తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను. హైస్కూల్‌లలో చదువు కొనేవారికి ప్రయివేట్ ఉంటేనే పరీక్ష పాస్ అవుతున్నారు. గ్రామాలలో ఉన్న

వారు ధనవంతులుకారు. వెనుకబడిన తెరగతులవారు, రైతులకు ఒక ఉధ్యాయునికి నెలకు 5 రు ఇచ్చి ప్రయివేట్ చెప్పించుకొని, నెలకు ఐదు, పది రు. లు స్కూలుశీతం కట్టుకొని చదువుకోవటం ఎంతో కష్టమవుతుంది. ప్రయివేట్ చెప్పే మాస్టర్ పైచర్య తీసుకోవటానికి ప్రభుత్వం ఎందుకు పూనుకోదో ఆర్థంకాదు. నెలకు 300 రు. జీతం తెచ్చుకొ చేటటువంటి హెడ్ మాస్టరుకూడ 20 మంది పిల్లలను తనచుట్టూకూర్చోబెట్టు కొని ప్రయివేట్ చెబుతున్నారు. అది డి. ఇ ఒ కు తెలియుదా, ప్రభుత్వానికి తెలి యదా ? అసలు విద్యార్థి పరీక్షకు కూర్చున్నప్పుడే నీవు ప్రయివేట్ చదివావా ? అని అడుగుతున్నారు. ఈ విధంగా అయితే రష్యా, యూరప్, ఫ్రాన్సు దేశాలలో మాదిరి ఇక్కడ కూడా ధనవంతుల బిడ్డలే చదువుకోగలరుకాని, పేదవారి కొడుకులు, రైతుబిడ్డలు చదువుకోలేరు. కాబట్టి ఉపాధ్యాయులు ప్రయివేట్స్ చెప్పకుండా చేయాలి. కావాలంటే వారికి ఎక్కువ జీతాలు ఇవ్వండి గ్రామ లెవెల్ లో పంచా యితీబోర్డు ప్రెసిడెంట్ ఇంటిదగ్గర మాస్టర్ను కూర్చోవటం పిల్లలు స్కూలులో చెబ్బ లాడుకోవటం జరుగుతున్నది. ఇట్లాంటి అన్యాయాలు అరికట్టటానికి ఇవాళ ఎలాగు స్త్రీలు చదువుకొంటున్నారు కాబట్టి, గ్రామ లెవెల్ లో ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ సెక్షన్ లో స్త్రీలనే టీచర్స్గా నియమించినట్లయితే, వారు పిల్లలకు మంచి విద్య, మంచి అలవాట్లు నేర్పుతారు. దానివల్ల చిన్నతనంనుండియే ఆదర్శవంతమైన బాలబాలికలను తయారు చేయటానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ సెక్షనులో స్త్రీలనే టీచర్స్గా నియమించిన, బాలబాలికలలో విద్యను అభివృద్ధిచేసి జనాభాలో నూటికి 50 మందికి విద్య అలవర్చే పరిస్థితి ఉన ప్రజాస్వా మ్యానికి పెద్ద దేవతగా ఉన్న మన విద్యాశాఖామంత్రిగారు చేయవలసిందిగా ప్రార్థి స్తున్నాను- మా వీరియూలో హైస్కూల్సు షెరడులలో, చావిళ్ళలో పెట్టారు. వాటి బిల్డింగ్సకు అక్కడ కొందరు దాతలు కొంత సహాయం చేస్తామన్నారు. ఈ బడ్జెట్ లో అందుకు కేటాయించిన మొత్తంబట్టి చూస్తే జిల్లాకు రూపాయలు వస్తుండను కొంటున్నాను. జిల్లాకు కనీసం 5 లక్షల చొప్పున అయినా స్కూలు బిల్డింగ్స కట్టటానికిఇచ్చి, విద్యాభివృద్ధికి తోడ్పడవలసిందిగా కోరుతున్నాను. హరిజన, గిరిజన, వెనకబడిన జాతుల పిల్లలయొక్క స్కాలర్షిప్స గొడవ చాలా సార్లు యీ అసెంబ్లీలో చెప్పాను. ఆంధ్ర యూనివర్సిటీలో చదువుకొంటున్న హరిజన, గిరిజన, వెనుకబడిన జాతుల విద్యార్థులు స్కాలర్షిప్స కొరకు ఎప్పటినుండో ఎడ్యుకేషన్ ఆఫీ సర్స్కకు, డైరెక్టర్ గారి ఉత్తరాలు వ్రాస్తూఉండినామని, ఇంతవరకు స్కాలర్షిప్స్ ఇట్టలేదని, తాము విద్య అభ్యసించటానికి ఎంతో కష్టపడుతున్నామని మాకు ఉత్త

రాలు వ్రాస్తున్నారు. యూనివర్శిటీలో చదువుకొంటున్న మెడికల్ తదితర షెడ్యూల్డు కాస్టు, షెడ్యూల్డు ట్రయిబ్స్ వెనకబడిన జాతుల విద్యార్థులకు 4 మాసాలముందే స్కాలర్‌షిప్స్ వగైరా లిప్పించి, వారికి కావలసిన సౌకర్యాలు చేయటానికి వీను కోవలసిందిగా కోరుతున్నాను. హైస్కూల్స్‌లో స్పెషల్ ఫీజు అని హరిజన విద్యార్థులనుండి డబ్బు పుచ్చుకొంటున్నారు. ఆది లేకుండా చేయాలని ప్రార్థిస్తున్నాను. మా జిల్లాలో 160 హైస్కూల్సు ఉన్నవి.

వ్యవసాయ పరికరాలు తయారుచేయడం నేర్పించే school ఒకటి ఒంగోలులో ఉన్నదనుకుంటాను. గ్రామాలలో నాబోటివారి కుమారులందరు S. S. L. C. పోయినవారే ఎక్కువమంది ఉన్నారు. అలాంటివారికి ఉద్యోగంలేకుండా పోతుంది. వాళ్ళు పూజ్యులు సుందరయ్యగారి పార్టీలోకి పోతున్నారు. అలాంటి పరిస్థితిలో జిల్లా level లో వ్యవసాయ పనిముట్లు చేయడం మొదలైనవి నేర్చుకోడానికి 5, 10 high schools పెట్టి, వ్యవసాయదారులకు పనికివచ్చే బిడ్డలను, కొంతమంది వ్యవసాయాన్ని చేసుకుండే అవకాశాన్ని కలుగచేసుకోడానికి చదివించుకుంటారు. కాబట్టి పూజ్యులువ్యవసాయశాఖమంత్రిగారు ఘననీయంగాఆలోచించి S.S.L.C పోయి నటువంటి పిల్లలనంతా కమ్యూనిస్టుపార్టీకి చేజేతులా అప్పజెప్పకుండా వ్యవసాయాన్ని నేర్చుకుండే పద్ధతిలో high schools ప్రతి జిల్లాలో పెట్టి ఆ విధంగా వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతారని ఆశిస్తున్నాను.

అతిముఖ్యమైన విషయాలు – స్త్రీలను elementary schoolలో ఉపాధ్యాయినులుగా వేయడం. జిల్లాలలో high schoolలో వ్యవసాయరంగంలో పనికివచ్చే విద్యను అభ్యసించడం, scholar ships విషయం పూజ్యులు మంత్రిగారు మరచిపోకుండా సమాధానం చెప్పి దేశకళ్యాణానికి, విద్యాభివృద్ధికి తోడ్పడవలెనని ప్రార్థిస్తూ. నాకు ఈ అవకాశం యిచ్చినందుకు హృదయపూర్వకంగా తమకు నమస్కరిస్తూ శెలవు లీసుకుంటున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి (సుల్తానాబాద్) :–ఆధ్యక్షా, దేశ దురదృష్టమే విద్య విషయంలో అట్లాఉన్నప్పుడు యింక రాష్ట్రంగురించి చెప్పడానికి అంత అలవిగాదు, ఇవ్వాళ ఒకనిర్దిష్టమైన విద్యా విధానం మన దేశంలోలేదని Central Government మంత్రి చాగ్లాగారు మొన్న మొన్ననే వివరంగా చెప్పినారు. అంతేకాకుండా బహు తొందరగా ఒక కమిటి వేస్తాము అన్నారు. ఆ కమిటికి ప్రపంచంలోని అన్ని

దేశాలనుండి experts ను పిలుస్తామని చెప్పినారు. చాల సంతోషకరమైన విషయం. ఆ కమిటీలో మన మంత్రిగారుకూడ మెంబరు అయి మన రాష్ట్రానికి అవసరమైన — యిక్కడ విద్యాపరిస్థితులు చాల చెడ్డగా ఉన్నాయి వాటి దృష్టిలో భారత ప్రభుత్వానికి వారు సిఫారసు చేసి అధికంగా సెంట్రల్ గవర్నమెంటునుండి — సొత్తు రాబట్టవలెనని మనవిచేస్తూ ఉన్నాను. అంతేకాకుండా వారి విలువైన అభిప్రాయంకూడ ఆ కమిటికి చెబుతారనికూడ ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. B. Ed., లో short course training classes ఏర్పాటు చేసినారు. దాని వల్ల ఏమి లాభం కాదని మనవి చేస్తున్నాను. ముందు రెండు సంవత్సరాలు యిచ్చినారు. ఇప్పుడు పరిస్థితులు బాగాలేక, teachers ను మనం రెండు ఏండ్లు చదివించలేని పరిస్థితులలో ఉన్నామని ఒక సంవత్సరమని చెప్పినారు. అందులో teachers కొన్నాళ్ళు service లో ఉన్నవారికి 6 నెలలు short B. Ed., course పెడితే సరిపోతుంది అంటున్నారు. కాని నా అనుభవంలో, నేను విన్నంతవరకు వారునేర్చుకొనేది ఏమీలేదు. కాబట్టి అందరికీకూడ ఒక సంవత్సరం course ఉండాలని మనవి చేస్తున్నాను. ఇవ్వాళ technical education కు ఎంత ప్రోత్సాహంయిచ్చినా తక్కువేనని మనవి చేస్తున్నాను. మనదేశం ఒకనాడువిద్యా విహీనత, శూన్యత ఉన్నప్పటికికూడ మనం కాస్తోకూస్తో యితర విధంగా మన పిల్లలకు చదువు చెప్పిన్నూ వస్తున్నాము. ఈనాడు మామూలు చదువువల్ల మన బ్రతుకు తెరువు చాల కష్టమైపోయింది అనుకుంటున్నాము. మన దేశము agriculture తో పాటు industrialise కూడ కావలసివస్తున్నది. పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం యిచ్చేదానికొరకు technical education మన పిల్లలకు ప్రాథమిక దశనుంచి యిప్పించాలని మనవి చేస్తున్నాను. ఒక్క మన భారతదేశం ఈవిధంగా ఆలోచించడం లేదు. ఇన్నాళ్ళు మనకన్న ముందుకు పోయినటువంటి అమెరికాదేశం వాళ్ళుకూడ యివ్వాళ ఈ ఆవస్థలోనే ఉన్నారు. ప్రాథమికదశనుంచి పిల్లలందరిని technical గా తయారు చేయాలి. తయారు చేయవలసినటువంటి పరిస్థితి ఏర్పడ్డదని వాళ్లు ఆప్పుడే ఆలోచనలు మొదలుపెట్టినసంగతి మన భారతీయులందరికి తెలుసు. అందులో మన విద్యామంత్రిగారికి ముఖ్యంగా తెలుసునని మనవి చేస్తున్నాను. ఇప్పుడు మన ప్రాంతిపదిక కేవలం technical education కు యిచ్చినప్పటినుంచి పిల్లలను ఆ విధంగా తయారు చేసుకురావాలని మనవి చేస్తున్నాను. ఇంతకుముందు intermediate 2 ఏండ్లు, B.A., 2 ఏండ్లు 4 ఏండ్ల course ఉండేది. ఇప్పుడు ఒక class multipurpose లో ఎక్కువ చేసినారు. కాని ఆక్కడ చదువు చెప్పేవారు B. A., B. Eds., దానివల్ల multipurpose high schools లో standard

పూర్తిగా పడిపోతున్నది. M. A., B. Eds.,ను వేయాలని మనవి చేస్తున్నాను. Teachers ఏమి పాపం చేశారోగాని మన రాష్ట్రప్రభుత్వం వారికి నిషేధ ఆజ్ఞలు పంపింది. పట్టణంలో అయితే సికింద్రాబాద్‌లోగాని హైదరాబాదులోగాని తల్లి తండ్రులు తమ పిల్లలకు చదువు చెప్పించుకోవేందుకొరకు teachersను ఏర్పాటు చేస్తున్నారు. పల్లెటూళ్ళలో ఆ విధమైన పరిస్థితులు లేవు. అక్కడ తగినటువంటి సౌకర్యం ఉపాధ్యాయులకు ఉండదు. Schools మాత్రం upgrade చేస్తున్నాము. Science teacher ఉండడు, graduates అసలే ఉండరు. చురుకైనటువంటి పిల్లలుకూడ చదువుకోలేని పరిస్థితి ఏర్పడుతున్నది. పంతుళ్ళే లేకపోతే ఎక్కడికిపోయి చదువుతారని అడగవచ్చు. కేవలం పల్లెటూళ్ళగురించే అనడంలేదు. ఎక్కడైతే teachers దొరుకుతారో అక్కడైనా వాళ్ళ పిల్లలను ప్రోత్సహించి చదివించే కొరకు తల్లి దండ్రులు యిష్టపడితే, tution చెప్పవద్దు అనే ఆజ్ఞలు సడలించాలని నేను ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. రు. 1500 వరకు సంవత్సరానికి ఆదాయం ఉంటే ఆ పిల్లలకు merit scholarships యివ్వము అన్నారు. 1500 రూపాయల ఆదాయం సంవత్సరానికి అంటే మామూలీ ఆదాయం. బీద కుటుంబాలకు చెందినటువంటివారు అందులో వస్తారు. 1500 రూపాయల ఆదాయం ఉన్నవారి పిల్లలకు merit scholarships యివ్వము అని చెప్పడం మంచిదికాదు. బీద కుటుంబానికి చెందిన scholarships అని రు. 2,500 -3000 వరకు ఆదాయం వాళ్ళకు merit scholarships యివ్వాలని కోరుతూ, ఆ ఆజ్ఞలు ఆ విధంగా యివ్వాలని మనవి చేస్తున్నాను. High School పరిస్థితులు జిల్లా పరిషత్‌లో మనం చూచినంతవరకు అధ్వాన్నంగా ఉన్నాయి ఇది గౌరవనీయులైన మంత్రి గారిదృష్టికి Regional Committee ద్వారా విద్యా కమిటీద్వారా పదే పదే తెచ్చినాము. టీచర్సు లేరని, emergency వల్ల ద్రవ్యం లేదని మంత్రిగారు చెపుతూ ఉన్నారు. విద్యావ్యాప్తి చేస్తామని ఒక వైపు చెపుతూ రెండవ వైపు వాళ్ళ చదువులు కొనసాగించకపోతే పల్లెటూళ్ళలో పిల్లలకు చాల అన్యాయం జేసిన వాళ్ళం అవుతాము. కాబట్టి దీని విషయంగా సమాలోచనలు చేసి ఈ సంవత్సరం నుండి పంతుళ్ళను ప్రతి high schoolకు పంపాలని మనవి చేస్తున్నాను. పంతుళ్ళను సమితులలో, జిల్లా పరిషత్‌లలో నిలకడ లేకుండా transfer చేస్తూ ఉంటారు. అది చాల అన్యాయం. వాళ్ళది మొదలే మామూలీ జీవితం. 70, 80, 100 రూపాయలకన్న ఎక్కువ పల్లెటూళ్ళలో Teachersకు జీతం ఉండదు. ఈబడులన్నీ సమితులకు, జిల్లాపరిషత్తులకు అప్పగించి teacherకు నానా బాధలు కలుగుతున్నాయి. నిర్దిష్టంగా 5 ఏండ్లవరకు ఉన్నా తప్పు ఏమి లేదు. Teachers లంచాలు

తీసుకుంటూ రేది ఏమి లేదు; వాళ్ళకు ఆక్కడ supervision ఉంటుంది. Inspection ఉంటుంది. D. E. O. ఉంటాడు. మిగతావారు ఉంటారు. వాళ్ళను ఎప్పటికప్పుడు transfers చేయడం మంచి పద్ధతి కాదు అని మనవి చేస్తున్నాను. చాలనాళ్ళనుంచి ఒకమంచి విషయం చెప్పాలి అనుకుంటున్నాను. ఒక చిన్నపుస్తకం 160 దినములకు సరిపడేటట్లు, agriculture, medical, health, education, national integration అని చిన్న చిన్న subjects బాగా వ్రాయండి. ప్రాథమిక దశనుండి high school వరకు ప్రతిరోజు ఒకపాఠం వల్లించేటట్లు చేయాలని, పంతులు అయినా లేక పోతే ఒక పెద్ద పిల్లవానితోనైనా చదివించాలని నా ఉద్దేశ్యం. అది prayerకు ముందు 15 నిమిషాలు time ఇచ్చి ప్రతిరోజు ఒక subject తయారుచేస్తూ ఉంటే పిల్లలకు రానురాను బాగా జ్ఞానం వచ్చి వాళ్ళు high school standardకు వచ్చేవరకు దేశంయొక్క పరిస్థితి, nutritionఅంటే ఏమిటి, balanced diet అంటే ఏమిటి ? ఆరోగ్యం అంటే ఏమిటి ? Agriculture అంటే ఏమిటి ? National intregrity అంటే ఏమిటి. విషయాలన్నీ బాగా తెలుసుకొని పిల్లలు బాగా చురుకుగా తయారు అవుతారని నా కొక అభిప్రాయం ఉన్నది. మంత్రిగారు దానినిగురించి శ్రద్ధ తీసుకోవలెనని మనవిచేస్తూ ఈఅవకాశం యిచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. అప్పారావు (కైకలూర్):—అధ్యక్షా, విద్యామంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను.

వారి స్పీచ్‌లో ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ విషయంలో నిస్పృహ ప్రకటించారు Funds లేవని, pupil-teacher ratio గురించి – సంఖ్య తగ్గించుకోవలసినందుకు బాధ కలుగుతున్నది. టార్గెట్ 11 లక్షలు వున్నా, 5.64 లక్షలు యీ మూడు సంవత్సరాలలో మనం చేర్చుకోవడం జరిగింది అయితే, మిడిల్ స్కూల్సులో కానివ్వండి, సెకండరీ ఎడ్యుకేషన్ విషయంలో కానివ్వండి, మన టార్గెట్స్ రెండు సంవత్సరాలలోనే సాధించుకున్నాం. అయిదేళ్ళలో సాధించుకోవలసింది రెండేళ్లలోనే సాధించుకొనడం జరిగింది. అయితే, ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ విషయంలో ఎంతమాత్రం ప్రోత్సాహకరంగా లేదు. దీనికి ఏ కారణాలు చెప్పినప్పటికి, ప్రధానంగా ఆర్థికకారణాలు చెప్పినప్పుడు ఎక్కువగా మాట్లాడడానికి మాకు సావకాశం వుండదు. ఇతర పవర్ ప్రాజెక్ట్స్ మొదలైనవి ఎక్కువగా take up చేయవలసి వచ్చినందువల్ల యిందులో కొరత చేయవలసి వచ్చిందని వారి స్పీచ్‌లో ప్రస్తావిం

చారు. ఇది దురదృష్టకరమైన విషయం. దేశం అభివృద్ధి చెందవలసిందే. మాగాణి లన్నీ పచ్చగా, సస్యశ్యామలంగా వుండవలసిందే. పరిశ్రమల అభివృద్ధికి కరెంటు కావలసిందే. దానికెవరమూ కాదనలేము. అయితే ఆ విద్య అనే దానిపై మనం యుద్ధం ప్రకటించి వున్నాం. ఈనాడు పంచాయితీ సమితి, జిల్లాపరిషత్తు యింకా అనేక కొత్త కార్యక్రమాలను రచించుకుంటూ గ్రామ సీమలలో నవచైతన్యాన్ని తీసుకురావాలనుకుంటున్న సమయంలో ప్రాథమిక విద్యలో కోత పెట్టడం సమంజసంగా లేదు. అందుచేత, రాబోవురెండు సంవత్సరాలలో ప్రత్యేకశ్రద్ధ వహించి, మిడిల్ స్కూల్స్, సెకండరీ స్కూల్సు విషయంలో విధించిన అభివృద్ధిని దీనిలోకూడా సాధిస్తారనే ఆశ వున్నది. మంత్రిగారిని ఒకందుకు అభినందించవలసి ఉన్నది. మూడో ప్రణాళికలో 575 మిడిల్ స్కూల్సు పెట్టుకోవాలనే టార్గెట్ వుంటే, రెండేండ్లలో 366 మిడిల్ స్కూల్స్ పెట్టుకొనడం జరిగింది. Aid లేకుండా 49 స్కూల్సు పెట్టుకున్నాం. అలాగే, యీఅయిదు సంవత్సరాలలో 400 హైస్కూల్సు టార్గెట్ వుంటే రెండు సంవత్సరాలలో 427 హైస్కూల్సు పెట్టుకొనడం జరిగింది. without aid 98 స్కూల్సు యివ్వడం జరిగింది. ఇది చాలా పెద్ద విషయం. విద్యామంత్రిగారు ఎంతో వుత్సాహంతో యీ కార్యక్రమాన్ని చేపట్టి చేస్తున్నారని చెప్పడంలో ఏమీ సందేహం లేదు. ఈ సందర్భంలోవారికొక విజ్ఞాపన చేస్తాను. 1963-64వ సంవత్సరంలో without aid కొన్ని స్కూల్సు పెట్టడం జరిగింది. 49 మిడిల్ స్కూల్సు, 92 హైస్కూల్సు పెట్టుకున్నాం. ఈ నాడు ఆ హైస్కూల్సులో తగినంత సిబ్బంది లేదు. ఆ పైపేటు యిండివిడ్యువల్స్ గాని, లోకల్ బాడీస్ గాని, వారినే పెట్టుకో మంటున్నారు. వారు వెళ్లి జిల్లాపరిషత్తులమ అప్రోచ్ అయితే 'మీరు ప్రామిస్ చేసిన డబ్బు యివ్వాలి' అంటున్నారు. ఈ పైపేటు స్కూల్సుకు ఎక్కువగా సహాయపడవలసిందిగా నేను కోరుతున్నాను. సంస్కృత విద్యా విషయంలో expertsతో ఒక కమిటీ వేస్తున్నామన్నారు. ఒక సంస్కృత హైస్కూలు వున్నది. అక్కడ సౌకర్యాలేమీ సరిగా లేవు. లేబరేటరీ వుంటే ఎక్విప్‌మెంటు వుండదు. ఎక్విప్‌మెంట్ వుంటే ఫర్నిచర్ వుండదు. వీటిని take up చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సెకండరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఎడ్యుకేషనిస్టులతో ఒక కాన్ఫరెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. యూనివర్సిటీ స్థాయిలో ఒక సెమినార్ ఏర్పాటు చేస్తామన్నారు. దాదాపుగా ఆన్ని రంగాలలో కాన్ఫరెన్సులద్వారానో, కమిటీలద్వారానో, సెమినార్‌లద్వారానో అభివృద్ధిని సాధిస్తామన్నారు. అయితే, కేంద్రప్రభుత్వం యిదివరకు నియమించిన కమిటీలన్నింటినీ రద్దుచేస్తున్న విషయం యీ సందర్భంలో గుర్తుకువస్తున్నది. ఈ కాన్ఫ

రున్నులు కమిటీలే గాకుండా మంత్రులు కొంత లీడ్ తీసుకుని ఉత్సాహంతో నడిపి స్తారని అశిస్తున్నాను, ఈనాడు విద్యారంగంలో మనం చేయవలసినది ఎంతో వున్నది. కరిఖలం చాలా కఠినంగా వుంటున్నది. స్కూలు ఫైనల్‌లోనో బి ఎ. లోనో చదివే విషయాలు, చిన్నయసూరి, శ్రీనాథుడు, తిక్కన పద్యాలు 3rd form, 4th formలో కనబడుతున్నాయి, జటిల పద భూయిష్టమైన సంస్కృత పదాలతో చిన్నపిల్లల పాఠాలు వున్నాయి. మార్కులైతే ఎలాగో తెచ్చుకుంటారు. ఇంటర్వ్యూలకు వెళ్ళినప్పుడు మనవారు ఏ విధంగా జవాబులు చెబుతున్నదీ, ఆ రిపోర్టు చూస్తే తెలుస్తుంది. చాలా విషాదకరంగా వున్నది పరిస్థితి. ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి. తెలుగు మీడియం ఆఫ్ యిన్‌స్ట్రక్షను ఆంటున్నాగు. అందులో చాలా కష్టాలున్నాయి. క్రింద హైస్కూలు స్థాయివరకు తెలుగులో వుండి, ఆ తర్వాత కాలేజి స్థాయి యింగ్లీషులో వుండేప్పటికి కష్టమై పోతున్నది. మేము చదువుకునే రోజుల్లో క్రిందనుండి ఇంగ్లీషు వుండేది. దానివలన పైనకూడా తేలికగా వుండేది. ఇప్పుడు అన్నింటికీ తెలుగులో చెప్పడంకూడకష్టమే. ఆందువలన కెమిస్ట్రీ, బీకర్ మొదలైనవాటికి యింగ్లీషు పదాలు బోధిస్తే కొంత వరకు తేలిక అవుతుంది. కాన్ఫరెన్సులకు, కమిటీలకు యీ విషయాలను వదిలి పెట్ట కుండా తగు శ్రద్ధ తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

విద్యా రంగంలో మనం యింత అభివృద్ధి చెందుతూ పోతున్నప్పటికీ మరొక ప్రక్కవ నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్నది. B. A., pass అయిన కుర్రవాడితో తలిదండ్రులు ఒకటికి నాలుగైదుసార్లు తిరుగుతూ వుంటే వారికి సమాధానం చెప్పలేని స్థితిలో వుంటున్నాము. కొల్లేటిలో, పెద్దఎడ్లపూడి, చిన్నఎడ్లపూడి, 10, 15 లక్షల ఖరీదుచేసే స్కీములను మంత్రులతోచెప్పి సాధించుకోగలుగు తున్నాముగాని, మా కుర్రవాడికి మాత్రం మేము ఉద్యోగం చూపించలేము అని చెప్పే పరిస్థితి వస్తున్నది. కే. శే. రాళ్లపల్లి అచ్యుతరామయ్యగారు, అప్పుడు శాసనసభ్యులు, చెబుతూ వుండే వారు. జిల్లా పరిషత్తు అప్పాయింట్ మెంట్స్ కమిటీలో వేశారు వారిని మమ్ములను. ఆయన ఓటమికి ఆకమిటీలో వేయడం కారణంగా చెప్పినప్పుడు చాలా విచారం కలుగు తుంది. ఎన్నో నిస్టూరాలు ఎన్నో పరీక్షలు పాసయి అంతులేని ప్రయాస పడు తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి మంత్రులు పూనుకోవాలి. మంత్రిగారు కాన్ఫరెన్సులో, యీ కమిటీలను నియమిస్తూ విద్యారంగములో అభివృద్ధి సాధించ డానికి ఎంతో కృషి చేయుచున్నందువ వారిని అభినందిస్తూ యింతటితో సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :— అధ్యక్షా, ఈనాడు దేశంలో విద్యా విధానం చాలా ఆందోళన కరమైన పరిస్థితిలో వున్నదని మీద్వారా చెప్పడానికి సాహసిస్తున్నాను. గతంలో ఎవరో ఢిల్లీలో పాదుషాగావుండి రాజధానిని ఢిల్లీ నుండి దేవనాగరికి, తిరిగి కొన్నిరోజులలో ఢిల్లీకి మార్చినందుకు వారిని 'పిచ్చివాడు' అన్నాం కారణాలు తెలియకుండా. మనవిద్యావిధానంకూడ ఆలాగేవున్నది. స్వరాజ్యం వచ్చిన తర్వాత ఇంగ్లీషులో బోధన పనికిరాదు అన్నాం. తిరిగి యిప్పుడు మూడవ తరగతినుండే ఇంగ్లీషు బోధనవుంటుంది అంటున్నారు. అంతేగాక, ఒకఖచ్చిత మైన విద్యావిధానం మనకు లేదు. ఒకరినాగరికమైన విధానం మనకులేదు. స్వరాజ్యం వచ్చి 16 ఏండ్లు దాటినా ఒక నిశ్చయమైన విధానం మనదేశానికిగాని, మన రాష్ట్రానికి గానిలేదు. భావి భారత పౌరులుగా తయారుచేయడానికి యిచ్చే ఇన్‌స్ట్రక్షను యీవిధంగా వుంటుంది అని చెప్పలేని పరిస్థితిలో మనదేశం ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ వుండడం చాల శోచనీయమని ప్రత్యేకంగా మీద్వారా తెలియజేయవలసిన ఆవసరం వుంది. ఎడ్యుకేషనులో 3 వ తరగతినుంచి ఇంగ్లీషు ఇంట్రడ్యూస్ చేశాను. కాని, ఇంగ్లీషులో బోధించడానికి టీచర్సు లేరని ఇక్కడ, కాన్సిలులోను కూడ పదేపదే చెప్పడం జరిగింది. తగిన సౌకర్యాలు లేకుండా, ఉపాధ్యాయులు కూడ లేకుండా ఇంగ్లీషును కంపల్సరీగా ఇంట్రడ్యూస్ చేస్తే విపరీతాలకు దారి తీస్తుం దని విద్యావేత్తలు, టీచర్సు టీచర్సు రిప్రజెంటేటివ్స్ ఆందోళన వెలిబుచ్చిన విషయం మనందరకూ తెలిసినదే. కంపల్సరీ ఎడ్యుకేషను, ప్రారంభించాము. మానేశాము ఎందుకుఅంటే ఎమర్జన్సీవల్ల అంటారు. ఎమర్జన్సీ డిక్లేర్ అవగానే కొత్తగా ఎలాంటి స్కూల్స్ తెరవబడవు. కాంపోరరీ టీచర్సు తొలగించబడతారు. వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండిచరును తొలగించడంకోసం యివన్నీ చేయడం జరుగుతోంది అని ఒక గవర్నమెంటు ఆర్డరు ఇన్యూ చేశారు. చదువులో ప్రాథమికవిద్యకు ప్రాధాన్య యివ్వవలసివుంది. నిరక్ష రాస్యతను దేశంలో పూర్తిగా రూపుమాపుతామని కంకణం కట్టుకున్నతరువాతి ఎమర్జన్సీ వచ్చినందువలన విద్యకు డబ్బు కట్ చేస్తామనడం సరైనది కాదని అప్పుడు కేంద్ర విద్యామంత్రిగావున్న శ్రీ మాలీగారు చెప్పినప్పటికీ ఎక్ట్రావల్‌గా కోతలు పెట్టడం జరిగింది. గోరుచుట్టుపై రోకలిపోటన్నట్లు వేస్టుఫుల్ ఎక్స్‌పెండిచరును అవాయిడ్ చేయడానికి టీచర్సును తీసేస్తున్నామన్నారు. ఇది చాల అసహ్యమైన పదజాలం. ఆ దృష్టితోనే విద్యానిధానాన్ని, విద్యాసంస్థలను, విద్యా బోధకులను చూచినట్లయితే దేశంలో సరైన పద్ధతిలో విద్యను వ్యాపింప చేసినవారము కామని మీ ద్వారా మనవిచేస్తున్నాను. యూనివర్సిటీ ఎడ్యుకేషను విషయంలో ఆన్నిటికంటె విపరీతమైన పరిస్థితివుంది. మనకు మూడు యూనివర్సిటీస్ వున్నాయి,

ఒకేరాష్ట్రంలో మూడు యూనివర్శిటీ లున్ననూ, మూడింటికి వేరువేరు చట్టాలు వున్నప్పటికీ, వెంకటేశ్వర యూనివర్శిటీలో పద్ధతులు, ఆంధ్ర యూనివర్శిటీలో పద్ధతులు, ఉస్మానియా యునివర్శిటీలో పద్ధతులు—ఒకదానికొకటి భిన్నంగా వున్నాయి. ఒక యూనివర్శిటీలో ఒకతరగతిలో పాసైప్రమోట్ అయినతరువాత ఆదేరాష్ట్రంలో యింకొక యూనివర్శిటీలో వైతరగతిలో చేరాలంటే చాల యిబ్బందులుంటున్నాయి. ఈ మూడు యూనివర్శిటీలు మూడు ఇండిపెండెంట్ స్టేట్స్ వలె వ్యవహరించే పరిస్థితి ఏర్పడింది. వాటి వ్యవహారం, విభేదాల గురించి ఇక్కడ ప్రశ్నల సందర్భంలోను, ఇతర సందర్భములలోనుకూడ బయటకు వచ్చాయి. యీ సభవారికి తెలియనివికావు. పీటిమీద ప్రభుత్వం ప్రోపర్ కంట్రోలు చూపించాలని చెబితే యూనివర్సిటీలు ఆటానమస్ బాడీస్ అంటారు. ఇంతకుముందు మాట్లాడిన రాఘవులుగారు యూనివర్శిటీకి ఎంత ఆటానమీ వున్నప్పటికీ ప్రభుత్వానికి కంట్రోలు వుండితీరాలి. ఇప్పటి వుండే చట్టములోకూడ వుంది అని కాన్స్టిట్యూషనల్ ప్రొవిజన్స్ ఆవీ, ఇవీ చదివి చెప్పారు చదువు చెప్పేపద్ధతులు నిర్ణయించడంలోను, సిలబస్ విషయంలోను, ఎకడమిక్ వ్యవహారాలలోను యూనివర్సిటీలకు ఆటానమీ వుండవచ్చునుగాని, టెక్నిక్ పద్ధతులలో—విద్యావిధానానికి సంబంధించిన విషయాలలో—కామన్ సిలబస్ వంటి వాటిని తారుమారు చేయడానికి వారికి అధికారం వుండకూడదు. ప్రభుత్వానికి యీ చట్టంలో అధికారంలేదనేది ఏర్పడితే ప్రభుత్వం తప్పకుండా అట్టి అధికారం తీసుకొని యీ నాడు గోడలవలె ఏర్పడివున్న తేడాలను తక్షణం తొలగించవలసిన అవసరం ఎంతైనా వున్నదని మనవి చేస్తున్నాను. ఇంకొక ముఖ్యవిషయ మున్నది. ఈ మధ్య విద్యాశాఖవారు సదుద్దేశంతోనే ఒక పద్ధతి ప్రవేశపెట్టారు. గవర్నమెంటు ఎలిమెంటరీ స్కూల్సులో పాసైనవారు సెకండరీ స్కూల్సులో ప్రవేశించడానికి ప్రత్యేకంగా టెస్ట్స్ వ్రాయవక్కరలేదని—మంచివుద్దేశంతోనే ఒక ఉత్తరువు జారీ చేశారు. కాని, దానివల్ల ఒకవిధమైన అవాంతరపరిస్థితి ఏర్పడింది. ఈ నాడు మన రాష్ట్రంలో చాలచోట్ల ఎయిడెడ్ పాఠశాలలు, ప్రయివేట్ ఎలిమెంటరీ స్కూల్స్ వుంటున్నాయి. చాలమంది స్కూల్సు నడుపుతున్నారు. గవర్నమెంటు ఎలిమెంటరీ స్కూల్స్‌లో పాసైనవారికి టెస్ట్స్ పెట్టని పరిస్థితిలో వారు హైస్కూల్సులోకి ప్రవేశించ గలుగుతారు. కాని ప్రయివేటు స్కూల్స్, ఎయిడెడ్ స్కూల్సులో వీరి తర గతి పాసైన విద్యార్థులు హైస్కూల్సులో చేరడానికి వీలులేని పరిస్థితివస్తే మరి వారంతా ఏమికావాలి ? ప్రభుత్వం తనంతట తను కంపల్సరీ ఎడ్యుకేషన్ పెట్టలేని పరిస్థితి వున్నప్పుడు ప్రయివేట్ ఇన్స్టిట్యూషన్స్, ఎయిడెడ్ స్కూల్స్‌కూడా ఆంతోయింతో యీ కార్యక్రమానికి కృషి చేస్తున్నాయి. ఇప్పుడు యీ జి. ఓ.

వల్ల ఆటికూడ యీ కార్యక్రమం జరపక పోయేపరిస్థితి వస్తుంది. ప్రభుత్వం యీ విషయం పునఃపరిశీలించాలి. పెట్స్ పెట్టినట్లయితేనే యీ స్కూల్స్ కంటిన్యూ అవ్వడానికి వీలుంటుంది. ఈనాడు టీచర్సు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నారనటంలో అతిశయోక్తిలేదు. ఈ నాడు టీచర్సు భవిష్యత్తు స్థానికసంస్థలలో, స్థానికంగా అధికారంలోవుండేవారి మెహర్బానీ, మెప్పులపై ఆధారపడివుంది. బాగా చదువుచెప్పే ఉపాధ్యాయుడైనాసరే ఆ పంచాయతిసమితి అధ్యక్షునికి ద్వేషం గలిగితే అక్కడ నుంచి పంపించేసే అవకాశాలుంటున్నాయి. అందుచేత ట్రాన్సఫర్సు మున్నగు విషయాలమీద సమితులకు కాకుండా, ప్రభుత్వం చేతిలోనే డైరెక్టు కంట్రోలు వుంటే మేలుగా వుంటుందని భావిస్తున్నాను. కొన్నికొన్ని ప్రయివేట్ ఇన్‌స్టిట్యూషన్సులో కమ్యూనలిజం పెరిజియనుకు సంబంధించిన వ్యవహారాలు మాదృష్టికి అప్పుడప్పుడు రావడం జరుగుతోంది కర్నూలు పట్టణంలో ఉస్మానియా కాలేజీఅని ఒక ప్రయివేటు కాలేజివుంది. అందులో స్టాండర్డ్సు బ్రహ్మాండంగా పడిపోతున్నాయని నిన్ననో, మొన్ననోగాని డక్కన్ క్రానికల్‌లో ఎడిటోరియల్ కూడ వ్రాశారు. కర్నూలు కాలేజీలో వుండే విద్యార్థులు చెడ్డవారనికాని staff చెడ్డదనికాని నేను చెప్పక పోయినా ఉస్మానియా కళాశాల management లో మాత్రం తప్పకుండా బ్రహ్మాండమైన లోపాలున్నాయనిమాత్రం తమద్వారా ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాను. ఆ mismanagement వల్లనే బ్రహ్మాండమైన బయటకురాని అవకతవకల వల్లనే కర్నూలు కళాశాలలోని standards పడిపోవడం తటస్థిస్తోంది. ఈ విషయాలు తమదృష్టికి తీసుకువస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య:— అధ్యక్షా, విద్యాపద్దుపైన కొన్ని ముఖ్యమైన విధానాలను గూర్చి మాట్లాడాలని అనుకుంటున్నాను. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారు 1961-62 వరకు వివిధ జిల్లాలలో ఏరీతిగా విద్యాభివృద్ధి ఉన్నదో తెలియ జేస్తూ లెక్కలు ఇవ్వడం సంతోషకరం. ఇటువంటి రిపోర్టు డి. పి. ఐ. ఇవ్వాలని చెప్పినప్పటికి గత 7, 8 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ సంబంధించినంతవరకు అటువంటి రిపోర్టును ఇవ్వలేదు. 1961-62 మార్చి వరకే ఈ లెక్కలు ఉన్నాయి అనుకోండి. 1963 మార్చివరకైనా ఈ బడ్జెటు సమావేశంలో లెక్కలు ఇవ్వగలిగితే రెండు సంవత్సరాల క్రితం లెక్కలనుబట్టి విద్యాభివృద్ధి ఇంత అని చెప్పేదానికంటె ఒక్క- సంవత్సరం క్రితం వరకు ఇస్తే కొంతవరకు వీలుగా ఉంటుంది. దానికి మంత్రిగారు డిపార్టుమెంటుద్వారా కృషి చేస్తారని ఆశిస్తున్నాను. ఆదేరీతిగా 1956-57 కు ముందు ఇచ్చే భత్యాలు జిల్లాల వారీగా ఇస్తే ఏ జిల్లాలో ఏ విధంగా అభివృద్ధి అయిందనే comparative study చేసుకోవడానికి వీలుగా ఉంటుంది. ఇదికూడా ఒక సూచన. ఈ రిపోర్టులో మరొక సూచ్యాంశము కూడా ఉండి. ఇదివరకు డి. పి. ఐ.

రిపోర్టులో వెనుకబడిన జాతుల షెడ్యూల్డు క్లాసులు, షెడ్యూల్డు ట్రైబ్సుకు సంబంధించి విద్యాభివృద్ధి వివిధ classes లో ఏరీతిగా ఉన్నదో ఇచ్చారు. వెనుకబడిన తరగతులకు కాకపోయినా షెల్యూల్డు కాస్ట్, షెడ్యూల్డు ట్రైబులకు ప్రత్యేక పరిస్థితిఉంది కాబట్టి వారి విషయంలో మనం ఆనేక లక్షలు స్కాలర్ షిప్పులురూపంగానో మరొక రీతిగానో ఇస్తున్నప్పటికి విద్యాభివృద్ధి విషయంలోకూడా కాస్తో కూస్తో జరుగుతున్నప్పటికి, జనరల్ గా జరిగే ఆభివృద్ధితోబాటు వారి విద్యాభివృద్ధి సాగుతున్నదాలేదా, లేకపోతే దానికి ఏమి చర్యలు తీసుకోవలసి ఉంటుందనే దృష్టితో ఆ వివరాలుకూడా ఉంటే ఎక్కువ ఉపయోగకరంగా ఉండేది. ఏమైనా ఏడు సంవత్సరాలై ఆంధ్ర ప్రదేశ్ పుట్టిన తరువాత వివిధ జిల్లాలలో ఏరీతిగా విద్యాభివృద్ధి ఉన్నదో చెప్పిన ఈ లెక్కలు ఒక రకంగా సంతోషదాయకమైనవే అయితే ఈ విషయంలో కొన్ని సూచనలున్నాయి ప్రాథమిక విద్యగురించి ముందు తీసుకుంటాను. 1956–57 తో 1961–62 ను పోల్చుకుని ఆయా వయస్సులలో ఉన్న బాల బాలికల మొత్తంసంఖ్య ఎంత, అందులో నూటికి ఎంతమంది ప్రాథమిక విద్యకు వస్తున్నారో వివరాలుచూస్తే– నూటికి 75 ఉండవచ్చును అనుకోండి– కొన్ని జిల్లాలలో నూటికి నూరుకుపైగా, 120 కూడా, రావచ్చును ఒకటినుంచి 5 వ తరగతి వరకు చదివేవారు. చాలాకాలంనుంచి విద్య డిపార్టుమెంటు వారితో నాకు ఒక పేచీఉంది. 6-11 సంవత్సరముల లోపల ఉన్న బాల బాలికల సంఖ్యను తీసుకొని ఇంతమంది ఆ క్లాసులలో చదువుతున్నారు. కాబట్టి ఇంతి పర్సంటేజి అంటున్నారు. కాని మొదటి క్లాసులో చదివేవారు ఆరు సంవత్సరములవారేకాదు ఆయిదు సంవత్సరములునిండిన తరువాత వచ్చేవారుఉంటారు; నాలుగు సంవత్సరములు నిండిన తరువాతకూడ ఇంట్లోవుంటే ఆల్లరి చేస్తారని పంపితే వచ్చి నవారుకూడా ఉంటారు. మొదటి తరగతికి వేసేలెక్క సరియైన లెక్కకాదు. ఆట్లాగే రెండవ తరగతిలోను మూడవ తరగతిలోను చేరిన బాలబాలికలలో సగం మాత్రమే ఆ వయస్సు గ్రూపుల క్రింద తీసుకోవడం న్యాయంకాని మొత్తం సంఖ్యను తీసుకుని ఆవయస్సు గ్రూపులో శాతం కట్టడం సరియైనదికాదు. అందువల్ల ప్రాథమిక పాఠశాలల్లో ఏ వయస్సులోనివారు ఎంత పర్సంటేజి చేరాలనే లెక్కలు అతిశయోక్తిగానే ఉంటాయి. 75% వరకు వచ్చిందంటే న్యాయంగా 55, 60 ఉంటుంది తప్ప అంతకంటేకాదు. 5–11 సంవత్సరాలలోపు ఉన్నవారు 1–5 తరగతులు చదువుతున్నవారు నూటికి 75 మంది పాఠశాలకు పోతున్నారా లేదా అనేది, గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఎక్కువమంది వెడుతున్నారా లేదా అనేది, అయిదు సంవత్సరాల పూర్వంకంటె ఇప్పుడు బాగా ఉందా లేదా అనేది – వాటితోనే మనం సంతృప్తిపడితే మాత్రం ప్రాథమిక విద్యలో ఉండేచిక్కు, నష్టదాయకమైన విధానం

మనం ఆర్థం చేసుకోలేము. 1955 లో 1–5 తరగతులలో ఆ age groups లో ఎంత శాతం చదువుతున్నారు, 1962–63 లో ఎంతమంది చదువుతున్నారంటేఎంతో అభివృద్ధి కనిపిస్తుంది; నూటికి 80 కనిపిస్తుంది. మన ఆశయానికి దగ్గరలో ఉన్నట్లే కనిపిస్తుంది. నిజమైన పోలికకు మొదటి తరగతి వదలివేయండి. రెండవ తరగతి నుంచి 5 వ తరగతి ఆఖరు వరకు ఎంతమంది పాఠశాలల్లో చదువుతున్నారు, ఆనేది చూడాలి. 5 వ తరగతిసైనా పూర్తి చేయకపోతే ఎండాకాలం చదువైనా వానాకాలం చదువైనా ఆది మరచిపోయే చదువుతప్ప మరొకటికాదు. ఉద్యోగాలుకోసం పైచదువులకోసం ఎట్లాగుకాదు. అంతకరకుచదివితే. అక్షర జ్ఞానానికైనా తోడ్పడుతుంది అనుకుంటే 5 వ తరగతిలో ఆ age group లోనివారు ఎంతమంది ఉన్నారని పరిశీలిస్తే నిజమైన లెక్కలు తేలుతాయి. ఆ రీతిగా 1956–57 లో లెక్కలు చూచాను. 1961–62 వరకు కూడా చూచాను. ఆంధ్ర, తెలంగాణా జిల్లాల వివరాలున్నాయి. ఆ వివరాలలోనికి వెళ్ళదలచలేదు. ఆంధ్ర తెలంగాణాలలో 1956–57 లో మూడవ తరగతిలో 398 వేలు మంది బాలబాలికలు చదువుతున్నారు; 5 వ తరగతికి వచ్చేసరికి 251 వేలు అయినారు. అంటే దాదాపు 40% పడిపోయింది. 6 వ తరగతికి చూస్తే 251 వేల నుంచి 131 వేలకు, అంటే దాదాపు సగానికి పడిపోయింది. 8 వ తరగతికి వచ్చేసరికి 85 వేలుకు వచ్చింది. 4 లక్షల నుండి 85 వేలకు దిగాము! ప్రాథమిక విద్య – ఇంగ్లీషులో ప్రైమరీ ఎడ్యుకేషన్, ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ అంటాము; 6 నుంచి 8 వరకు మాధ్యమిక విద్య అంటున్నప్పటికి, ఒకటినుంచి 8 వరకు మనం ప్రాథమిక విద్య క్రిందనే తీసుకోకపోతే – కనీసం 8 వ తరగతి అయినా పాస్ కాకపోతే - చదువుకున్న దానిని అభివృద్ధి చేసుకోవడానికికాని ఉపయోగంలోనికి తీసుకు రావడానికి కాని ఏమాత్రం అవకాశంఉండదు. ప్రభుత్వం 8 వ తరగతి వరకు చదువుకోడానికి అవకాశాలు కలుగజేసి 8 వ తరగతి వరకు ఎంతమంది రాగలిగారనేది చూడాలి. అయితే 6–11 సంవత్సరాలలోపు వారిని 5 వ తరగతి వరకు నిర్బంధంగా చేర్పిస్తామనే కార్యక్రమంకూడా 1965 అయిపోతోంది కాబట్టి అప్పటికి పూర్తికాదని 1975 వరకు సాధ్యంకాదని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. అది న్యాయంకాదు. డబ్బులేదు కాబట్టి 1975 నాటికి కాని ఇది కూడా సాధ్యం కాదని అంటున్నారు. మూడవ ప్రణాళికలో ఈ ఎడ్యుకేషన్‌కు 15 కోట్లు కేటాయిస్తే ఇపుడు 7 కోట్లువరకు ఖర్చు చేశాము; మరొకమూడు నాలుగు కోట్లు ఖర్చు చేస్తాము అని మిగతా 5 కోట్లు త్రోసి పారేశారు. ఎమర్జెన్సీ ఆనండి, ఇరిగేషన్ ఆనండి, మరొకటి ఆనండి - విద్య బడ్జెట్టును ఈ రకంగా cut చేయడం మనం గొంతుకను కోసుకొని తరువాత ఆది పెరుగలేదు, ఇది పెరుగలేదు, అనడంతప్ప మరేమీకాదు. ఎందుకు ప్రభుత్వం ఈ రీతిగాచేసినదీ? ఇది ఏరీతిగాను

తుంతవ్యంకాదు; ఏ కారణంచెప్పినా అంగీకరించవలసిన అవసరంలేదు 1961-62 లో 425 వేలమందిని ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించామని మంత్రిగారు లెక్కలు చెప్పారు. 1962-63 లో 90 వేలు. 1963-64 లో 50 వేలు అని కూడా చెప్పారు. 1964-65 లో టీచర్లను క్రొత్తగా తీసుకునే అవకాశంలేదు కాబట్టి no appreciable change, అంటే 50 వేలుకూడా చేర్చగలమో లేదో అను మానం అన్నమాట. ఇదేనా ప్రాథమిక విద్యను అభివృద్ధి చేసేపద్ధతి అంటున్నాను. పర్సంటేజి విషయం అట్లా ఉంచండి; జనాభా పెరిగిన దామాషాలోనైనా చేర్చుకొనక పోయి నట్లయితే 1961-62 position కంటె కూడా వెనుకకు పోతున్నాము అన్న మాట; retrograde అవుతుంది. పరిశ్రమలు కడుతున్నాము; అవి కడుతున్నాము; ఇవి కడుతున్నాము అని చెప్పి బాలబాలికలకు అక్షర జ్ఞానంకూడా ఇవ్వలేక క్రొత్తగా పుట్టినవారు వెనుకబడి ఉండేటట్లు విద్యావిధానం ఉండడం చాలా అన్యాయమైనది. ఈ నిర్ణయానికి ఏరీతిగా చూచినా ఏ కారణం చెప్పినా క్షమార్హణ ఉండదు. ఎమర్జెన్సీ అన్నారు ఆనుకోండి ఒక సంవత్సరం. 1962-63, 1963-64, 1964-65 అదే రీతిగా పోతూంటే ఏమీ అర్థంలేదు. ప్రాథమిక విద్యకు ఈ గతి పట్టినపుడు ఇక మాధ్యమిక విద్య, సెకండరీవిద్య, యూనివర్సిటీ ఎడ్యుకేషన్‌లోనికి నేను పోదలచ లేదు. 7 వ తరగతి వరకు integrated courseను పెడతామని సిలబస్ తయారు చేసారు. 1958-59 లో అమలుచేసి 1965-66 కు మొత్తం ఆంధ్రదేశంలో integrated elementary course పెడతామని అన్నారు. అది ఇపుడు ఏమైనట్లు? బుట్టదాఖలు చేసినట్లేనా? ప్రతి గ్రామంలోను 7 వ తరగతి వరకు ఉండే integrated elementary course ను పెట్టడానికి ప్రభుత్వం కించత్తు పనికూడా చేయలేదు. పట్టణాలలో 500 మాధ్యమిక పాఠశాలలు పెట్టినమాట నిజమే. వాటిలో 6, 7 లకు integrated courses ఉన్నాయి. కాని గ్రామ సీమలలో లేకపోవడం విద్యాభివృద్ధికి ఏరీతిగాను సహాయ పడకుండా అడ్డంకు అవుతుంది. 1956-57 సంవత్సరంలో 5 వ తరగతిలో 251 వేలమంది ఉన్నారు. గ్రామాలలో 6, 7 తరగతులు లేకపోయేసరికి 130 వేలకు పడిపోయింది. 1961-62 లో position చూసుకున్నా 3 వ తరపతి 517 వేలుంటే 5 వ తరగతికి వచ్చేసరికి 3 లక్షలు అయినా. 6 వ తరగతికి వచ్చేసరికి 176 వేలు అయినా. అంటే సగానికి సగం తగ్గుతున్నారు.

ఆ పరిస్థితులలో నేను ప్రభుత్వానికి ప్రాథమిక విద్యకు ముందు ప్రయారిటీ యివ్వాలని చెబుతున్నాను. ప్రాథమిక పాఠశాలలో కంపల్సరీ చేస్తామని తిండి లేనివారికి తిండి పెడతాం అని, ఇంటిలో వారికి సహాయంచేసి చదువు చెబుతాం అని

పెద్దపెద్దవి ప్లానులో కాగితంమీద ఉండేవి, అమలు జరిగేవి కావు. పది, ఇరవై సంవత్సరాలతరువాత చేయగలిగినప్పుడు చేయండి. నేను దానినిగురించి రోజూ చెప్పినా ఉపయోగం లేదు. చదువుకున్నవారు చదువై నిలబడేదానికోసం ఆ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో అయిదవ తరగతి ఉన్నదగ్గర integrated course, elementary course 6-7 క్లాసు వెనువెంటనే ప్రభుత్వం తెచ్చినట్లయితే టీచర్సును వేసుకోవలసి వస్తుంది. వారందరూ కలిసి ఐదో తరగతివరకు ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ప్రతిగ్రామంలో అందుబాటులో ఉండడానికి వీలుంటుంది. దీనిని సీరియస్‌గా కన్సిడరు చేయాలి. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి చేయాలంటే ఏదో కాలేజీలో ఇంతమంది చదువుకున్నవారు ఉన్నారు. హైస్కూలులో యింతమంది చదువుకున్నవారు ఉన్నారు హయ్యరు సెకండరీ స్కూలులో ఇంతమంది ఉన్నారు. ఇంత ఇంతమంది స్కూలు హైనలుకి మెట్రిక్యులేషన్‌కి appear అయేవారున్నారు అని చెబితే ప్రయోజనం లేదు. గ్రామ గ్రామాలలో వేద ప్రజానీకం బాలికలు చదువుకోవాలంటే ఇప్పుడే వారు వెనుకబడి ఉన్నారు, ఆరవ తరగతి వచ్చివప్పుడు బాలురశాతంకంటె బాలికలశాతం తగ్గి పోతున్నది. అందుచేత గ్రామసీమలలో ఇతర స్థలాలలో ప్రాథమిక పాఠశాలలో ఏడవతరగతిదాకా— అయిదవ తరగతి మరచిపోయి— ఏడోతరగతిదాకా ఉంటేనే ప్రాథమిక పాఠశాల. ఏడవ తరగతి పూర్తి చేస్తేనే ప్రాథమికవిద్య యిచ్చినట్లు. 8వ తరగతి వదిలిపెట్టండి. కాన్‌స్టిట్యూషన్ లోపల 10 సంవత్సరాలలో 8వ తరగతి, 14 ఏండ్లలోపల కాకపోయినా 7వ తరగతిపెట్టి 12 సంవత్సరాలలో 5నుంచి చేర్చుకొని 7+5=12 సంవత్సరాలు పూర్తవుతుంది. ఏడు సంవత్సరాల కోర్సు 12 సంవత్సరాలలో పూర్తిచేస్తాం అవతలవారు తంటాలు పడతారు అనుకునే దానికంటె నేను చెప్పిన దానికోసం ప్రభుత్వం శ్రద్ధతీసుకోవాలని నా కోరిక. అయితే ఈ సందర్భం చెప్పినప్పుడు కొన్ని విద్యావిధానాలగురించి చెప్పక తప్పదు. డబ్బులేదు, చేయలేము అంటే అదివేరే సంగతి, చేయగలిగింది ఏమీలేదు. మూడవ తరగతినుంచి ఇంగ్లీషు పెట్టారన్నారు. కారణం ఏమిచెబుతున్నారంటే ఈరోజుయూనివర్సిటీ కోర్సుకి పోవలసివచ్చినప్పుడు సైన్సు నేర్చుకోవలసివచ్చినప్పుడు మాతృభాషలో పుస్తకాలు లెవుకాబట్టి ఆ పుస్తకాలు రావడానికి 17 సంవత్సరాలై స్వరాజ్యం వచ్చినా ఆంధ్రా యూనివర్సిటీ — వైస్ చాన్సలరు సెనేటులో చెబుతూ 15 సంవత్సరాలు నోరెత్తకండి, కించిత్తు advance కాలేమని చెప్పారు. వారి అభిప్రాయం వారిది కావచ్చు. 15 సంవత్సరాలవరకు ఆ ఊసే ఎత్తవద్దన్న పరిస్థితులున్నప్పుడు యూనివర్సిటీలో medium of instruction ఇంగ్లీషుగానే ఉంటుందని చెబుతూ ఇంగ్లీషులో standards చదవకుండా

సాధ్యంకాదని మూడవ తరగతినుంచి ఇంగ్లీషు నేర్పుతాం అంటున్నారు. ఇది ఎట్లా ఉంది అంటే పిచ్చికుదిరింది రోకలి తలకు కట్టమన్నారట. ఆ పద్ధతి ప్రతిదానిలో ఏ మాత్రం అర్థం లేదు. Educationists చెప్పవచ్చు. చిన్న వయస్సులో రెండవ భాష తేలిక అని, మూడవ తరగతి నుంచి ఇంగ్లీషు అయిదు లేక ఆరవ తరగతినుండి హిందీ నిర్బంధం చేస్తూ ఉంటారు. చేయవచ్చు. Educationists చాలా చెప్పవచ్చు. Psychologists చాలా చెప్పవచ్చును. మెడికల్ పీపుల్ మూడవతరగతిలో మూడు భాషలు నేర్చుకోవచ్చునని చెప్పవచ్చును. నేను దానిని questionచేయదలచుకోలేదు. మనముందు education statisticsలో 5 సంవత్సరాలలో కన బడేది ఏమిటి? మూడవ తరగతిలో 1956-57లో 3,98,000 మంది ఆంధ్ర ప్రదేశ్‌లో ఉండే వారు. మెట్రిక్యులేషనుగాని S. S. L. C. గాని వచ్చేటప్పటికి 50 వేలు అయ్యారు. సుమారు నాలుగు లక్షలమంది నుంచి 50 వేలకు తగ్గినట్లు అయితే యూనివర్సిటీలో medium of instruction ఇంగ్లీషు ఉండికాబట్టి సైన్సు నేర్చుకోవడానికి standard ఉండాలి కాబట్టి మూడవతరగతినుంచి ఇంగ్లీషు నిర్బంధంగా పెడితే స్కూల్‌ఫైనలు పాసయేవరకు 50 వేలు అయితే మిగిలిన 3 లక్షల 50 వేలమందికి ఏ రకంగానూ ఉపయోగపడదు. వారిని నిర్బంధంచేసి పాసయితే గాని బంట్రోతుపనికూడారాదు, 8వ తరగతి చదివితే గాని బంట్రోతుపని రాదు. ఇంగ్లీషు లోపాసయితేతప్ప ఇంక ఆంధ్రదేశంలో ఏ గ్రామంలోను ఏపట్టణంలోను బంట్రోతు ఉద్యోగంరాదు. ఇంగ్లీషు పాసుకాలేదుకాబట్టి వాడిగతి ఇంతే అనేటటువంటి విధానం ఎక్కడికి దారితీస్తుంది? అది నిరుపయోగం. మూడవతరగతినుంచి ఇంగ్లీషు నేర్పవచ్చునని ఎడ్యుకేమనిస్టులు చెబితే ఆచరణలో నిరుపయోగం. ఇంత డబ్బు ఖర్చుపెట్టడం ఏ 50 వేలమందికోసమో లక్షలకొలది పైకి రానీయకుండా చేసే పద్ధతితప్ప ఇంకోటి కాదు. అయితే, ఇంగ్లీషు నేర్చుకొనకూడదని కాదు. యూనివర్సిటీలో సైన్సు రావాలంటే ఇంగ్లీషే medium of instructionగా మా వైస్ చాన్సలర్ చెప్పినట్లు 50 సంవత్సరాలదాకా అవసరం అనుకుంటే యూనివర్సిటీ కోర్సుకి వచ్చినప్పుడు అక్కడ కంపల్సరీ చేయండి. సైన్సు సబ్జెక్టులు తీసుకునే వారు యూనివర్సిటీలో తప్పకుండా ఇంగ్లీషు పాసై ఉండి తీరాలి. ఇంగ్లీషులో స్టాండర్డు ఉండాలంటే అక్కడ నిర్బంధం పెట్టండి. మూడవతరగతినుంచి నిర్బంధం అంటే అర్థం ఏమిటి? స్కూల్ ఫైనల్ పాసయివతరువాత ఆప్షనల్‌గా ఇంగ్లీషు నేర్చుకుంటారా అంటే గుజరాతులో చేసినట్లు ఎలిమెంట్టరీనుంచి తీసిపారేసి 5, 6 తరగతులలో optional చేయండి. యూనివర్సిటీలలో చదువుకునే చదువు, అది పాసైతే తేలికగా ఆవుతుంది. లేదా ఇంగ్లీషు చదువుకోకుండా స్కూల్‌ఫైనల్ పాసయిన తరువాత ఆరేళ్ళలు second

language క్రింద నేర్చుకొనడానికి వీలుంటుంది. యూనివర్శిటీకి ఉపయోగించు తుంది కాబట్టి మూడవతరగతినుంచి పెడతామనడం న్యాయం కాదు. అదేరకంగా హిందీ సమస్య వస్తుంది. హిందీని ఆరవతరగతినుంచి అనుకుంటూ, నిర్బంధం చేస్తు న్నారు. ఎందుకంటే మనం భారత దేశంలో ఉన్నాం. వివిధ భాషారాష్ట్రాలు ఉన్నాయి. ఒక link language కావాలి. ఎల్లకాలం ఇంగ్లీషుతో ఊగలేము కదా. మా వైస్ చాన్సలర్ గారు చెప్పినట్లు 50 సంవత్సరాల తరువాతైనా replace చేయాలి. కాబట్టి దానితరువాత హిందీ రావలసి ఉంటుంది కాబట్టి ఆరవ తరగతినుంచి నిర్బంధంగా చెబుతాం అనే విషయంకూడా జయప్రదం అయ్యేటటువంటి సూచన కాదు. స్కూల్సుపైనలు పాసు కావాలంటే యూనివర్శిటీకి పోయేదానికి హిందీలో 15% వరకు వస్తే చాలు. ఒక భాషలో 15% రావడం అంటే భాష ఏమీ రాదన్నమాట. అ, ఆ లు కూడా రావు. 15% వస్తే పాసుచేసే దాని కంటె ఎందుకు వచ్చింది ఈ నాటకం? హిందీ పాసు కావలసిన అవసరం లేదు. తెలుగులో జనరల్ సబ్జెక్టులలో పాసైతే ఆ knowledgeతో ఆంధ్రదేశంలో కావ లసిన ఉద్యోగాలు చేసుకోవచ్చు. ఏ ఢిల్లీకో ఇతర రాష్ట్రాలకో వెళ్ళితే అక్కడ peons, గుమాస్తాలు ఇతర రాష్ట్రాలలో కాదు మన రాష్ట్రంలోనే చేసుకోవచ్చు. ఆఫీసర్ల లెవెల్సులో ఇతర భాషలవారితో సంబంధం ఉండాలంటే హిందీ నేర్చుకో వాల్సి వుంటుంది. బ్రిటిషు సామ్రాజ్యవాదులు ఉన్నప్పుడు తమిళం వచ్చినవారు ఆంధ్రలో పనిచేయాలంటే తెలుగు నేర్చుకోవలసి ఉండేది. తెలుగు second language knowledge ఉండాలని చెప్పేవారు. అది చేయవచ్చును. అది చేయకుండా హిందీ నేర్చుకుంటేతప్ప స్కూల్సుఫైనలు పాసుకావు, హిందీ నేర్చు కుంటేతప్ప ఉద్యోగం లేదు. ఈ దురదృష్టం ఎంతవరకు పోతున్నదంటే మన ఆంధ్ర దేశంలో ఆంధ్రప్రభుత్వంక్రింద పనిచేస్తున్న ంటోతు, గుమాస్తాలకు మూడు సంవత్స రాలలోపల హిందీ నేర్చుకోవలసినదానిని లేకపోతే increment యివ్వము అని ఆర్డరు పాసుచేసికూర్చున్నారు. హిందీ ఎందుకోసం నేర్చుకోమంటున్నారు. గుమా స్తావని చేయడానికి బంట్రోతుపని చేయడానికి నిత్యం కరస్పాండెన్సు చేయడానికి ఏ రకంగా ఉపయోగం. ఇది అర్థం లేదు. అందుచేత ఈ నిర్బంధం పెడితే అఖ రుకి పోలీసు బంట్రోతుకి రెవ తరువాతి చదివినవానికి హిందీ నేర్చుకోకపోతే increment రాదు. గొడవ వస్తుందని represent చేస్తే తీసివేశారు. మిగిలినవారికి ఎందుకు బలవంతం పెట్టారు? జాతీయ ఐక్యత, link language కాబట్టి ప్రతి వారు నేర్చుకోవాలంటే హిందీ నేర్చుకోవడానికి కావలసిన అవకాశాలు యివ్వాలి. అంటే నిర్బంధంచేసి నేర్చుకోకపోతే increment యివ్వము, పాసు చేయము అనే

పద్ధతి మంచిది కాదు. దానివల్ల రోజురోజు తీవ్రమైన వ్యతిరేకత తిరుగుబాటువస్తే ఆశ్చర్యపడే మనిషిని కాదు. అందుచేత ప్రాథమిక విద్యగురించి integrated course ప్రతిగ్రామంలో అమలు పరచాలి. ఇంగ్లీషు మూడవ తరగతినుంచి మానేయాలి. హిందీ ఆరవతరగతిలో నిర్బంధం చేయకండి. న్యూక్లుస్‌వరకు వదిలిపెట్టి optional చెయండి. పైతరగతిలో encourage చేయండి. ఆంతేకాని తెలుగులో బాగా వచ్చినా, లెక్కలు బాగా వచ్చినా, జనరల్ నాలెడ్జి బాగా వచ్చినా హిందీలో 15% రాలేదు కనుక పాసుచేయము అనే పద్ధతి మాత్రం నిరుపయోగమైనది.

ఇక బాలికల విద్యకు సంబంధించి, ప్రాథమిక, మాధ్యమిక, సెకండరీ యూనివర్సిటీ అన్ని స్థాయిలలోను వెనుక పడివున్నారు. పురుషులలో 60 శాతము చదువుకొంటూవుంటే స్త్రీలలో 12 శాతమువరకే S. S. L. C. వరకు చదువుతున్నవారున్నట్లు లెక్కలనుబట్టి తెలుస్తున్నది. తెలంగాణాలో ఇంకా వెనుకబడివున్నారు. వీరో social welfare officers గా వేశాము. Education organisers గా వేశానుఅంటే లాభములేదు. బాలికలు చదువుకొనేదానికి దగ్గరగా న్యూక్లుస్‌ను ఏర్పాటుచేయాలి. స్త్రీలకు ఉచితముగా చదువుకొనేదానికి, అవకాశము కల్పిస్తున్నామని చెబుతూ ఇంకొక మాట అన్నారు. స్పెషల్ ఫీజు ప్రభుత్వము కట్టదు. పిల్లలే కట్టుకోవాలని అన్నారు. అసలు ఫీజులేదు కాబట్టి స్పెషల్ ఫీజులను మాత్రము ఎందుకు వసూలు చేయాలని అడుగుతున్నాను. ఆందువల్ల అదికూడ మినహాయించాలని కోరుతున్నాను.

10 వేల merit scholarships ఇస్తాము అన్నారు. Class కి 2 చొప్పున ఇస్తున్నాము అన్నారు. 1, 2 సంవత్సరాలలో బాలురకుకూడ సెకండరీ విద్యవరకు ఉచితముచేయాలనేది ప్రభుత్వ ఉద్దేశము అనిచెప్పారు. అందువల్ల games fee అని, library fee అని వసూలు చేస్తే ఉపయోగములేదు. అదికూడ ఆలోచించాలని కోరుతున్నాను.

ఇక యూనివర్సిటీలలో medium of instruction గురించి చెప్పవలసివుంది. 15 సంవత్సరాలు గడచిపోయినది. ఆంధ్ర యూనివర్సిటీలో ప్రతిసారి చర్చిస్తూవుండే ఇంకొక 15 సంవత్సరాలవరకు ఈమాట ఎత్తుకోవద్దు అని వైస్ ఛాన్సలర్ గారు అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూరులో పెట్టారు. ఎవరూ రాలేదని అన్నారు. కొన్ని కాలేజీలలో కొన్ని కోర్సులు అయినా తెలుగులో చెప్పేదానికి వీలు వుంటుందేమో పరిశీలనచేసి ప్రవేశ పెడతాము అని అన్నారు. కొన్ని కాలే

జీలలో experiment గా కొన్నికోర్సులు పెడతాము అంటే అదిజయప్రదముకాదు. Medium of instruction in Telugu ఎప్పుడు చేస్తారో చెప్పండి, ఒక గడువు పెట్టండి. 1965 ఏప్రిల్ నుంచో, 1966 ఎప్రిల్ నుంచో చేస్తామని పెడితే బాగుంటుంది. Administration అంతా తెలుగులోజరిపేదానికి నిశ్చయించుకొని దానికి కావలసిన పైపుపైటర్లు తీసుకొని మొదలు పెడితే, ఆంధ్రదేశములో ఏ ఉద్యోగము కావాలన్న తెలుగులో నేర్చుకొంటేనే దొరుకుతుంది అనే ఉద్దేశ్యముతో యూనివర్సిటీలలో ఆటోమేటిక్ గా medium of instruction తెలుగు చేస్తుంది కాని ప్రభుత్వము administration ని ఇంగ్లీషులో జరుపుతూ వుంటాను. యూనివర్సిటీలోని కొన్ని కాలేజీలలో తెలుగులో నేర్చుకోండి అంటే ఎందుకు తెలుగులో నేర్చుకోవాలి అని అడుగుతున్నాను. ఉద్యోగము కోసము ఇంగ్లీషు నేర్చుకోవాలని ఆ కొద్దిమంది ఇంగ్లీషులోనే చదివి ఉద్యోగాలకోసము ప్రయత్నము చేస్తారు. అది ఉపయోగములేని పద్ధతి. ప్రభుత్వానికి ఈవిషయములో ఒక పాలసీ వుందాఅంటే లేదనే చెప్పవలసి వుంటుంది. మంత్రిగారు చెప్పవచ్చు. సెనేట్ లో చెప్పారు. చాలసార్లు ముఖ్యమంత్రులు చెప్పారు. తెలుగులోనే విద్యా బోధన. పరిపాలన కోన సాగించాలని అదే ప్రభుత్వ ఆశయమని 15 సంవత్సరాల నుంచి చెబుతున్నారు. ఇంకా ఎన్ని సంవత్సరాలు చెబుతారు? అసలు దీనిని అమలు జరపడానికి తయారుగా వున్నారా? తెలుగు పైపుపైటరుకి బోర్డు ఇంతవరకు finalise చేయబడలేదు. 1958 లో స్పీకరుగారు ఓక కమిటీని వేసి 2 key boards ఇచ్చి రిపోర్టును ఇవ్వమన్నారు. మేము, కాంగ్రెసు సభ్యులు అందరము కలసి ఒకరి రిపోర్టును ఇచ్చాము. దానితో satisfy కాక ఇంకొక కమిటీని వేశారు. ఆకమిటీకూడ ఒక రిపోర్టును ఇచ్చినది. 6 సంవత్సరాలు అయిపోయింది. కాని తెలుగులో administration ఎందుకు పెట్టరు అని అడిగితే తెలుగుపైపుపైటర్లు లేవు అని అంటున్నారు. ఈరీతిగా administration తెలుగు భాషద్వారా జరుపకుండా medium of instruction తెలుగులోరావడము అసంభవము. ఇలా రాకపోవడము వల్ల వచ్చేప్రమాదము ఏమంటే ఇంగ్లీషుబదులు హిందీలోనే యూనివర్సిటీలలో విద్యాబోధన చేస్తాము అనే పరిస్థితి కేంద్రము పోతున్నది అని మనవి చేస్తున్నాను. హిందీకి ఇచ్చే ప్రోత్సాహము చేసేఖర్చు, ఏ భాషకలేదు. ఈరోజున ఇంగ్లీషు medium of instruction ఏ విధముగా వుంటున్నదో ఆ విధముగా హిందీని medium of instraction గా చేయడానికి వూనుకొన్నట్లయితే అది దేశాన్ని ఐక్యముచేసే మార్గముకాదు అని, చిన్నాభిన్నముచేసే మార్గము అని చెప్పక తప్పదు. ఎప్పుడో ఇంగ్లీషుతో medium of instruction ప్రారంభించారు,

కాని ఈ రోజున జాతీయప్రభుత్వముకూడ హిందీద్వారా పరిపాలన, విద్యాబోధన జరగాలి అంటే అర్థములేని మాట అని మనవి చేస్తున్నాను. విద్యాబోధన, పరిపాలన రాష్ట్రభాషలో చేసుకొనడానికి ఏమీ చేయకుండా విద్యాబోధన, పరిపాలన రాష్ట్రభాషలో చేసుకోవచ్చు అంటే అర్థములేదు. U. P. S. C. examination I. A. S. examinations వ్రాయడానికి alternative language గా హిందీనికూడ పెట్టుతాము అని ప్రతిసంవత్సరము ప్రతిపాదన చేస్తున్నారు. అది competitive examination కాజాలదు. అని చెప్పినా మరల కన్నుగప్పి ఏదోరూపముగా తీసుకొని వస్తున్నారు. ఈ రీతిగా అయితే పరిపాలన సాగడము సాధ్యముకాదు. ప్రభుత్వము జాగ్రత్తగా గుర్తించవలసిన అవసరము వుంది.

ఇక యూనివర్శిటీల గురించి మనకు ఏవో ఆశలు, కలలువున్నవి. ఎటువంటి వత్తిడి లేకుండా స్వేచ్ఛగా అన్నివిషయాలు సేర్చుకొనే దానికి స్వేచ్ఛగా చర్చించుకొనేదానికి స్వేచ్ఛా వాతావరణముతో కూడుకొన్నదే విశ్వవిద్యాలయము అని మన ఆశయము. అలాంటి పరిస్థితి ఈ నాడు ఎక్కడైన వుందా ? కనీసము 10 శాతము అయినా వుందా ? అంటే లేదని చెప్పవలసి వుంటుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయములో ఆవాతావరణము లేదని స్వానుభవాన్నిబట్టి చెప్పగలను. యూనివర్సిటీలు autonomous bodies అంటారు. ప్రభుత్వము బోక్యము చేసుకోకూడదు. ప్రజలు బోక్యము చేసుకోకూడదు అని చెబుతారు. గోవిందరాజులు నాయ్డుగారు చెప్పారు. శాసనసభ్యులు బోక్యము చేసుకోబట్టే విద్య నాశనమయి పోతోందని చెప్పారు. Autonomous in University అనే పేరుతో ఏరూలు, ఏ చట్టము లేకుండా వైస్ చాన్స్‌లర్ తన యిష్టము వచ్చినట్లు పనిచేసుకొనే దానికి తయారైన సంస్థలుగా వున్నవి. తప్ప స్వేచ్ఛావాతావరణముతో ఏమీ జరగడము లేదని మనవి చేస్తున్నాను. Autonomy అనే మాటకు, academic freedom అనే మాటకు ఏమీ అర్థములేదు. సెనేట్‌లో జరిగే విషయమే చూసుకోండి. ఇది అన్నింటి కన్న highest body. సిండికేట్ చేసిన ప్రతిపనిని review చేయవచ్చు. Academic council చేసిన ప్రతి పనిని review చేయవచ్చుకాని ఈ సంస్థ చేసేపని ఏమిటి ? సంవత్సరానికి 2 పర్యాయాలు కలుస్తుంది. డిసెంబరు 7వ తేదీన meet అవుతుంది. convocation కేపు జరుగుతుందనగా సెనేట్ కూర్చొని ఎజండా వేస్తుంది. ప్రశ్నలు వస్తాయి. 5, 6 గంటలు కూర్చొని లేచి పోతుంది. తరువాత మార్చి 7వ తేదీన జరుగుతుంది. ఒక ప్రక్కన పరీక్షలు వస్తూ వుటాయి. మార్చి 7వ తేదీన సమావేశపరచి గతసంవత్సరము యొక్క working report ని review చేయాలి. పాత బడ్జెటును ఆమోదించి కొత్త బడ్జెటుకు ఆమో-

దము తెలియచేయవలసి వుంటుంది. సిండికేట్ చేసిన అనేక తీర్మానాలకు ఆమోదము తెలియచేయాలి. సభ్యులు తమకు వున్న అనుమానాలను ప్రశ్నల రూపములో అడిగితే అడగవచ్చు. ఇవన్నీ 1, 2 రోజులలో అయిపోతుంది. ఒకరోజు అంటే 5, 6 గంటలు. ఇది సెనేటా? 5,6 గంటల సమావేశములో ఏమిచేయ గలుగు తారు. మార్చితరువాత డిసెంబరు వరకు సమావేశములేదు. సెనేటుకు అధికారాలు లేవు అనికాదు. Review చేసే అధికారమువుంది. కాని సెనేటు, academic council నామ మాత్రముగాఉన్నది. వైస్ ఛాన్సలర్ తన ఇష్టము వచ్చినట్లు చేసి సెనేటును అంగీకరించమని సెనేటుముందు వుంచుతారు. Autonmy in university acadimic freedom అనే మాటలు గాలికి చెప్పేమాటలు తప్ప వాస్తవముకాదు. ఆంధ్రయూనివర్శిటీకి సంబంధించి irregularities అనేకము వున్నవి. అంతకంటే గట్టిపదము ఉపయోగించకోదలచు కోలేదు. 4, 5 గురు కలసి 160 ప్రశ్నలు పంపించాము. 140 ప్రశ్నలు అంగీకరించి మిగిలిన త్రోసిపారవేశారు. ఫలానా రూలుక్రింద ఈ ప్రశ్నను త్రోసిపార వేశాము అని కారణము చెప్పరు. త్రోసిపారాసే అధికారమువుంది కాబట్టి త్రోసివేశాము అని. కాని కారణము చెప్పరు. ప్రో చాన్సలర్ కూర్చొని అది న్యాయముకాదు. ఎన్ని ప్రశ్నలు త్రోసేసి సమాధానాలు దాచాలని అనుకొంటే ప్రజలలో అంత అనుమానము పెరుగుతుంది. అడిగిన ప్రశ్నలకు స్పష్టముగా సమాధానాలు చెప్పండి అని అంటే ఏదో 2 రోజులు సమావేశము జరిగింది. జరిగిన తరువాత, జరిగిన వాటిని ఆంతటితో వదలపుండా చర్చ సారాంసాన్ని, వైస్ ఛాన్సలర్ ఇచ్చిన సమాధానాన్ని దృష్టిలో పెట్టుకొని, పునరాలోచిస్తామని చెప్పిన తరువాత వాటిననన్నిటిని 40 ఐటమ్స్ క్రింద ఒక మెమొరాండం పంపించాము. అంతేగాక మాట్లాడటానికి ప్రయత్నించాను. రెండు గంటలు మాట్లాడాను. కానీఏమీ ఆమలు కాలేదు. రెండవ సెనేట్ మీటింగుకు ప్రశ్నలు పంపితే 20 ప్రశ్నలు త్రోసేసి 90 వరకూ అనుమతించారు. ఎలాంటి ప్రశ్నలను అనుమతించలేదో సభముందుకు, మంత్రిగారికి దృష్టికి తీసుకువస్తాను.

"Whether there are any maximum and minimum hours prescribed for teaching staff in the medical colleges?' మెడికల్ కాలేజీలలో టీచింగ్ స్టాఫ్‌కు ఎన్ని గంటలు మాక్సిమమ్ చేయాలి, ఎన్ని గంటలు మినియమ్ చేయాలి, దానికి ఏమైనా రూల్స్ వున్నాయా, వుంటే ఆంధ్రా మెడికల్ కాలేజ్ విశాఖపట్టణంలో ఇంటిగ్రేటెడ్ కోర్స్ మొదటి సంవత్సరంలో బాటని, జ్యూయాలజి, కెమిస్ట్రీకి ఎన్నెన్ని గంటలు ఫిక్సప్ చేశారు. ఎన్నిగంటలు పనిచేస్తున్నాము అనే ప్రశ్నవేశాను. ఇది విశ్వవిద్యాలయ రహస్యాలను బైటపెట్టే, విశ్వవిద్యాలయంను అప్రదిష్టపాలు చేసే ప్రశ్నకాదు. ఈ ప్రశ్నను గత డిసెంబరులో

డిస్ ఎలౌవ్ చేశారు. మార్చిలో కూడా డిస్ ఎలౌవ్ చేశారు. ఎందుకు డిస్ ఎలౌవ్ చేశారని అడిగితే మా రూల్స్ ప్రకారం చేశామనే చెబుతారు కాని వేరే కారణం చెప్పరు. కొన్ని ప్రశ్నలలో ఎ. బి. సి. లు వుంటే ఎ కి సమాధానం ఇస్తారు. సి కి మా నేస్తారు. ఎందుకు సమాధానం ఇవ్వరు అడిగితే డిస్ ఎలౌ చేయటానికి మాకు రూల్స్ వున్నాయి, ఆ రూల్స్ ప్రకారం డిస్ ఎలౌవ్ చేస్తాము, దాని గురించి అడిగే అధికారం మీకు లేదు అని చెబుతారు. సప్లిమెంటరీస్ వేస్తామంటే వారికి ఇష్టం అయితే సమాధానం ఇస్తారు, లేకపోతే వాటిని కూడా మానేస్తారు. ఈ సారి ప్రో ఛాన్సలర్ లేరు కాబట్టి అధ్యక్షత వహించేది వైస్ ఛాన్సలరే, సమాధానాలు చెప్పేది వైస్ ఛాన్సలరే, ప్రతి పని చేసేదీ వైస్ ఛాన్సలరే. భారత దేశంలోని మిగిలిన వైస్ ఛాన్సలర్స్‌ను నేను ఈ రోజు కామెంట్ చేయకపోయినా డిక్టేటర్ ఎక్కడయినా వున్నారంటే, అధికారాలు తక్కువ వున్నా వున్న అధికారాలను వెదజల్లే డిక్టేటర్ ఎక్కడయినా వున్నారంటే ఆంధ్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ వున్నారు. ఆయనకు ఏ రూలు అవసరములేదు. ఏ చట్టము అవసరములేదు. ఏమిటి మీరు చేస్తున్నారని అడిగితే ముప్ఫయి సంవత్సరాలుగా ఇలా ఇది జరుగుతున్నది. రామలింగారెడ్డి గారు వున్న కాలంలో, రాధాకృష్ణన్ గారు వున్న కాలంలో, కృష్ణాగారు వున్నప్పటి నుండి ఇదేవిధంగా జరుగుతున్నది, 5, 6 గంటలకంటే ఎక్కువకాలం సెనేట్ లేదు. ఇప్పుడు మీరు గొడవ చేస్తుంటే ఈ రోజు 85 ప్రశ్నలు ఎలా చేశాను అని కొత్త ఎడ్మినిస్ట్రేషన్ ప్రవేశ పెట్టినట్లు మాట్లాడుతారు. అసలు మొన్న జరిగింది ఏమిటి? మొన్న 50 ప్రశ్నలు వచ్చాయి. ప్రతి సప్లిమెంటరీకి అడ్డమే ఎందుకు చేశారని అడిగితే కారణం చెప్పవలసిన అవసరంలేదు. అది మా రూల్ అంటే దానితోనే సంతృప్తి పడి ఊరుకోవాలి. ఈ రోజు చెప్పింది గతసారి చెప్పిన దానికి పరస్పర విరుద్ధంగా వుందని అంటే లేదు సరిగానే వుందని అంటారు. కావాలంటే సెనేటుకు ఎక్కువ అధికారాలు వుండేటట్లు చేయించండి అంటారు. వున్న అధికారాలు మాకు చాలయ్యా, కొత్త అధికారాలు అక్కరలేదు, వున్న అధికారాలను ఆమలు చేయించండి అంటే చేయరు. ఏ ప్రశ్న అడిగినా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పవలసిన అవసరంలేదు, లెట్ అజ్ ప్రొసీడ్ టు ది నెక్ట్స్ బిజినెస్ (let us proceed to the next business) 150 ప్రశ్నలలో 50 ప్రశ్నలు ఆయ్యేసరికి మూడుగంటలు అయినది. మిగిలిన 100 ప్రశ్నలు వదలివేశారు. అన్ని ప్రశ్నలు చర్చించటానికి రెండు రోజులు కేటాయించండి, ఇతర సమస్యలకు రెండు రోజులు కేటాయించండి. సెనేట్ నాలుగైదు రోజులు వుండేటట్లు చూడండి; అంటే 9 వ తేదీ పరీక్షలు వున్నాయి. ఈ రోజు 7 వ తేది అని, సమాధానం ఇస్తారు. ఎల్లుండి పరీక్షలు

పెట్టుకొని ఇవాళ సెనేట్ మీటింగ్ ఎవరు పెట్టుకోమన్నారు? ఎజెండాలోని విషయాలు చర్చించటానికి అవకాశం లేకుండా బడ్జెటు ఆమోదంకోసం, గత సంవత్సరం రిపోర్టు ఆమోదించటం, ఇవన్నీ ఒకరోజులో పూర్తి చేయాలనుకోవటం సరైన పద్ధతి కాదు; అని రైజ్ చేస్తే అది సరైనదే అని చేతులు ఎత్తేవారు వున్నారు. 30, 34 తప్ప అంతా చేతులుఎత్తే వారే. మేము అపోజిషన్‌గావుండి మీరు త్రెజరి బెంచెస్‌లో కూర్చున్నారని విచర్శించటానికి మేము ఇక్కడకు రాలేదు, దానికి మాకు ఎసంబ్లివుంది. అక్కడ ఆవి చూసుకొంటాము. ఇక్కడ కొన్ని రూల్స్ ప్రకారం జరుగవలసినవి జరుగటంలేదు, కాని మా దృష్టికి వచ్చినవి అని చెప్పినా వినిపించుకోక మా రూల్ ప్రకారం తోసేస్తాం అంటే ఇలావుంటుంది. అక్కడ జరిగిన కొన్ని విషయాలు సభ ముందుకు తీసుకువస్తాను. సీటింగ్ విషయంలోకూడా సెనేట్‌లో దెబ్బలాట ఎందుకు? ఎక్కడ కూర్చోమన్నా కూర్చుంటాము కాని దానికీ ఒక సూత్రం వుండాలి. సిండికేట్ సెనేట్ కన్నా పై స్థాయి కాబట్టి వారికి పై స్థానంఇస్తే అభ్యంతరంలేదు. స్త్రీలకు ప్రత్యేక స్థానం ఇస్తే మాకు అభ్యంతరంలేదు. వీరిద్దరిని మినహాయించిన తరువాత మిగిలిన సెనేటర్స్ అందరనూ ఒకే హోదాలో చూడాలి. ఆ రకంగా యూనివర్శిటీలో జరుగుతున్నదా అంటే లేదు. ఆఫీసర్లకు ఎక్స్ ఆఫిషియో సెనేటర్స్‌గా వచ్చి వారికి సిండికేటర్స్‌తో పాటు స్థానం ఏర్పాటుచేసి వారికి ప్రయారిటి ఇస్తున్నారు. వారు సిండికేటర్స్‌కారు, స్త్రీలు కారు అయినా వారికి మొదటి స్థానం ఇచ్చివారికి మించి మీకు స్థానంలేదు అని అంటున్నారు. ఇది సరైనపద్ధతికాదని నేను గత సెనేట్ మీటింగ్‌లో చెబితే మీరు చెప్పింది దృష్టిలో పెట్టుకొని నెక్స్ట్ టైమ్ చూస్తానని చెప్పారు. అప్పుడు అక్కడ హాజరయిన శాసనసభ్యులు వున్నారు. ప్రో ఛాన్సలర్ వున్నారు, ఈ రోజు కావాలని, పని పెట్టుకొని పాత సీటింగ్ పెట్టారు. అదేమిటని నేను అడిగితే మీకు ఎరేంజ్ చేసిన సీట్‌లో మీరు కూర్చోవాలన్నారు. వైస్ ఎదురుగా కూర్చుంచే ప్రశ్నలు అడగటానికి వీలుంటుంది. ఎక్కడో మూల కూర్చుంచే చూడటం సాధ్యంకాదు కనుక నేను ఎవరికి అడ్డం లేకుండా ప్రత్యేకంగా కుర్చీ వేసుకొని కూరున్నాను. నీ సీట్‌లో నెనక్కువెళ్ళి కూర్చోవాలి అన్నారు. మీరు సిండకేటర్స్, స్త్రీలు కాని ఉద్యోగులకు, ఎక్స్ ఆఫిషియో సెనేటర్స్‌కమందు ఎందుకు స్థానం కల్పించారు అని అడిగితే అది మాఇష్టం, రూల్స్‌ను నువ్వు ఒకే చేస్తావా లేదా అని అడిగారు. మిగిలిన ఎమ్. ఎల్. ఎ. లు ఎందుకు వచ్చిన దెబ్బలాట అని ఊరుకొంటారు. నాలాంటి మొండివాడు సరైన పద్ధతి కాదంటూ దెబ్బలాడ తాడు. దానిమీద కొంతసేపు ఘర్షణ జరిగింది. కేవలం సీటింగ్ విషయంలోనే కాక, ప్రతి విషయంలోనూ వైస్ ఛాన్సలర్‌తో ఎంతసేపని దెబ్బలాట ఆడాలని,

చివరకు వైస్ ఛాన్సలర్ నా రూలింగ్ ప్రకారం చేస్తావా లేదా అని అన్నారు. ఆ పిదప నేను ప్రతి ప్రశ్నకు సప్లిమెంటరీలు వేద్దామంటే ఆడ్డు రావటం జరిగింది. 30, 40 ప్రశ్నలు అయ్యాక విసుగెత్తి ఒకటి నెనేటర్ ద్వారా ప్రశ్నలు వదలిపెట్టమనటం జరిగింది. ప్రశ్నలలో జరుగుతున్న అవకతవకలను గురించి అడుగుతున్నప్పుడు కోపం ఎందుకు? వారికి సమాధానం చెప్పటం ఇష్టంలేక సప్లిమెంటరీలను ఎలా చేయకుండా చివరకు కొన్ని వదలేసి సైమ్ అయిందని అంటారు. ఇది ఏరీతిగా ఎకడమిక్ ఫ్రీడమ్? ఏ రీతిగా యూనివర్శిటీ ఎటానమి అనిఅడుగుతున్నాను. ఇది ఏరీతిగా ఎకడమిక్ ఫ్రీడమ్? ఏ రీతిగా యూనివర్శిటీ ఆకాడమీ అని నేను ఏఏ ప్రశ్నలు వేసినది చెబితే అది ఎంతలా కొలది అవుతుంది. మా దగ్గర క్వశ్చన్స్ ఉన్నాయి. ఎలాక్వశ్చన్స్ చేశారు. ఎలా చేసిన క్వశ్చన్స్ వేసిన సప్లిమెంటరీస్ ఇవన్నికూడా వున్నాయి ఆ రికార్డు కావలసినంత వుంది. తగువాత యీ ప్రశ్నలు అన్నిటిలో మేము తెచ్చిన విషయాలు ఏమిటి? ఈ యూనివర్శిటీలో జరుగుతున్నటువంటి గొడవలను గురించి మేము తెచ్చిన విషయాలు ఏమిటి? మేము అడిగినది ఏమిటన్నట్లయితే లెక్చరర్స్‌ను అపాయింటు చేసేటప్పుడు రీడర్స్‌ను అపాయింట్ చేసేటప్పుడు ప్రొఫెసర్స్‌ను అపాయింట్ చేసేటప్పుడు న్యూ అపాయింట్‌మెంట్స్ వేసేటప్పుడు కొత్తగా ప్రమోషన్స్‌చేసేటప్పుడు కొన్ని రూల్సు వున్నాయి. ఉన్నాసరే ఆ రూల్సుసుబట్టి చేస్తున్నారా? చేయడం లేదు. దేనినిబట్టి చేస్తున్నారు. ఆ వైస్‌ఛాన్స్‌లర్‌గారికి, లేకపోతే ఆ సెండికేట్‌కి వారు వారికిష్టమువచ్చిన మనిషికి ఏ ఉద్యోగం కావాలంటే ఆ ఉద్యోగం ఎప్పుడు ఏ రూలు కావలసివస్తే ఆ రూలు మానిపేసేయడం, ఏ రూలు తొక్కిపారేయడం జరుగుతున్నది. వారికిష్టము వచ్చిన కొత్తరూల్సు వస్తున్నాయి. ప్రతి దానికి ఒక్కొక్క రకమైనటువంటి ఒక రూలు. రూల్సు ప్రకారం చేయడమనేది లేనేలేదు. ఏమనిషికి అనుకూలం కావాలంటున్నారో ఎవరు కావాలనుకుంటే వారికి తగినట్లు కొత్త రూల్సు వస్తాయి. పాత రూల్సు పనికొస్తే పాత రూల్సు వస్తాయి. కాని కొన్ని రూలు పెట్టి ఆ రూల్సు ప్రకారం చేసేదానికేమిలేదు. పోస్టు చూసుకున్నప్పుడు ఎడ్వర్ టైజ్ చేయకుండా ఒకవేళ ఎడ్వర్ టైజ్ చేయవలసివస్తే ఆ క్వాలిఫికేషన్స్ ఎవరికి అర్థంకాని రీతిగా ఎడ్వర్ టైజ్ చేసి తనకు యిష్టం వున్నవాళ్ళకు ఆ క్వాలిఫికేషన్స్ ఉన్నాయని చెప్పి ఎపాయింట్ చేసిన కేసెస్ ఉన్నాయి. అందుచేత కేవలం పక్ష పాతంతో యీ ఉద్యోగాలు లెక్చరర్ పోస్టును నింపేటప్పుడు గాని ఏవైనా పోస్టును ఫిలప్ చేసేటప్పుడు కాని అనేక ఉదాహరణలు వున్నాయి. అవన్నీ అడిగితే కొంచెం కష్టంగానే ఉంటాయి, కంఠకంగానే ఉంటాయి. కాని దిద్దుకునే దానికి ప్రయత్నం చేస్తారా అంటే ఏమీలేదు. ఈ పర్యాయం తానే అధ్యక్షులు కాబట్టి రూలెట్.

రూశాట్ అని చెప్పడం తప్పితే యింకేమీ లేదు. ఇంకా వివరాలు కావాలంటే నాదగ్గర వున్నాయి. సరే, ఏదో సిండికేటులో ఏదో సబ్ కమిటీని వేశారు. ఈ ఇరిగ్యులారిటీస్ను గురించి యిదివరకు చర్చకు వస్తే దానిని విచారించే దానికి సిండికేటు నుంచి అబ్బాసిగారి అధ్యక్షతన క్రింద ఒక సబ్ కమిటీని వేశారు. అసలు సిండికేటు మీదనే మా చార్జెస్ అయితే ఆ సిండికేట్ సబ్కమిటీవారు నిజమైన విషయం బయట పెడతారా అని అడుగుతున్నాను. ఏదో వైస్ ఛాన్స్లర్ మీద చెబితే వైస్ ఛాన్స్లర్ వ్యతిరేకంగా సిండికేటు ఏదైనా చెబితే అర్థంవున్నది. అసలు ఆ సిండికేట్ వైస్ ఛాన్స్లర్ పిరందరూ కలసి చేస్తున్నారు; అని చెబితే యీ ఉద్యోగస్థుల కమిటీ వేస్తే ఏమిటి? కొన్ని నెలలు అయింది ఇంతవరకు ఆ రిపోర్టు బయటకు రాలేదు. ఎప్పుడు వస్తుందో మాకు తెలియదు. ఏమి చేస్తున్నారో మాకు తెలియదు. ఈ లోపల జరిగే అక్రమాలన్నీ జరిగిపోతున్నాయి. ఇంతేకాదు, 135 టీచింగ్ పోస్టులు ఖాళీగా వున్నాయి. సంవత్సరంనుంచి, రెండేండ్లు నుంచి ఖాళీగా వున్నాయి. దానిని గురించి డిసెంబరులో కేకలేస్తే, ప్రశ్న వేస్తే త్వరగా భర్తీ చేస్తామన్నారు. మొన్న మార్చిలో అడిగితే 22 పోస్టులు లెంపరరీగా భర్తీ అయినాయన్నారు. మిగిలిన 113 ఎమిటి? ఎందుకని చేయలేదు. మాకు ఒక పేట్రన్ ఉన్నడు; ఎంతమంది టీచర్స్ఉండాలి. ఎంతమంది ప్రొఫెసర్స్ ఉండాలనేది అన్నారు. ఇన్ని ఉద్యోగాలు ఖాళీగా పెడితే విద్యార్థులను ఏ విధంగా కోచప్ చేస్తున్నారు అని అడిగితే మేము కొత్త కమిటీని ఒక దానిని వేశాము, యీ టీచింగ్ పేటన్ అంతా మార్చదలచుకున్నాం, ప్లాక్ పేట్రన్ దానినిబట్టి వస్తుంది; ఆ ఫైనల్ రిపోర్టు వచ్చేదాకా మేము యీ టీచర్స్ పోస్టును ఫిలప్ చేయలేదని చెప్పారు. ఇవి ఎక్కడి రూల్సో నాకేమీ అర్థం కావడంలేదు. ఏ నాడో శాంక్షన్ అయిన పోస్టును ఫిలప్ చేయకుండా మేము ఏదో కొత్త పేట్రన్ వచ్చేదాకా పెట్టుంటాంలేదు, అయితే 22 ఎందుకు తీసుకున్నారు అంటే దానికి సమాధానంలేదు. కొన్ని కొత్త పోస్టులు సృష్టిస్తున్నారు. కొత్త వాళ్ళకు ఉద్యోగాలు యిస్తున్నారు. ఆ పేట్రన్, ఆ సబ్కమిటీ రిపోర్టు వచ్చేదాకా ఎందుకని ఆగరు. అంటే యీ అత్యంత అవసరం కాబట్టి తనకు యిస్తుంటే ఇచ్చిన ప్పుడు అవసరం అవుతుంది తనకు యిస్తుంటే లేనప్పుడు అవసరంకాదు. దీనికి సూత్రం ఏమిటి? ఆఖరుపని మార్చి 31 వ తారీఖు నెలాఖరు జరుగుతూ వున్నది. మూడవ తారీఖున సర్క్యులర్ ఇన్యూ చేశారు 40 మంది టీచర్స్ను, లెక్చరర్స్ను, డిమాన్స్ట్రేటర్స్ను యీ ఉద్యోగాలు.యింటర్వ్యూతో పూర్తి; లేపు నెలవు వచ్చేలోపల యీ ఉద్యోగాలు పూర్తి; అని ఇది ఎందుకయ్యా యీ ఆర్డర్లు వేశావు అంటే, 135 పోస్టుల పర్మనెంటివి వుంటే నీవు అందులో లెంపరరీగా ఫిలప్ చేసినవి 22 ఉంటే నలభైరండిని

తీసివేయమని కొత్త ఆర్డరు ఏమిటి అంటే వచ్చే ఏడాది అవసరమయితే పెట్టుకుంటాము అంటారు. ముందు అవసరం లేకుండా ఎవరు వేసుకోమన్నారు. అవసరం కనుకనే తీసుకున్నారు. వాళ్ళకు నల్లటి ముందికి నోటీసు యివ్వడం జరిగింది. ఇది ఎక్కడి న్యాయం అంటే న్యాయమేట. దానికి ఒక రూలు గైడు అనేది ఏమీ కూడా లేదు. ఆఖరుకి యీ రకంగా జరుగుతోంది. సరే ప్రమోషన్ చేసేటప్పుడు యిష్టం వచ్చినట్లు ఫేవరేటిజమ్ తప్ప ఒక రూలు, ఒక సిద్ధాంతం, ఒక మేరిట్ అనే ప్రిన్సిపుల్ ఆంధ్రా యూనివర్సిటీలో జరుగుతుందనేది ఏదీలేదు. నేను యీస్టేటుమెంట్సు యిక్కడ చేస్తున్నానంటే నా బాధ్యతతో పూర్తి బాధ్యతతో నేను కన్‌విన్స్ అయినాను కనుక చేస్తున్నాను కాని ఏదో పత్రికలలో వచ్చిందో లేక యింకో విధంగా ఆపా మాషీగా చెప్పిన విషయాలు మాత్రంకావు. అది నా మెమొరాండంలో వున్నది. మెమోరాండంను సమగ్రంగా చేసి 40 పాయింట్ల మీద మీరు చర్య తీసుకోవలసి వుంటుందని దృష్టికి తెచ్చినటువంటి విషయాలు వున్నాయి. ఆఖరుకు ఒక చిన్న విషయం చెబుతాను. అక్కడ యూనివర్సిటీలో యీ సెనేటు సభ్యులు తమ కర్తవ్యాన్ని ఏ విధంగా నిర్వహిస్తున్నారో ఒక చిన్న ఉదాహరణ. ఇది ఏమిటంటే ఎమ్. ఇ. కెక్ ఎగ్జామినేషన్స్ కొత్తగా పెట్టారు. పెట్టినప్పుడు వాళ్ళ ఎగ్జామినేషన్ ఫీజు ఎంత ఉండాలి? ట్యూషన్ ఫీజు ఎంత ఉండాలి అనేది చర్చకు వచ్చింది. సిండికేటు చేసిన తీర్మానం ఇది అని చెప్పి–

The Syndicate at its meeting held on 27th February, 1964, resolved that M. E. examination fees be fixed as per M. Tech grades. As M. Tech examination fee for the first year is Rs. 50 the examination for each of the three semester examinations and also for submission of thesis at the end of the fourth semester.

సిమిస్టర్ అనే ఎకడమిక్ లాంగ్వేజ్ అనుకోండి. ఎమ్ కెక్. వన్ ఇయరు కోర్సు అయితే సంవత్సరానికి ఎనిమిది పేపర్లు ఉంటాయి. సంవత్సరం ఆఖరున ఒక పరీక్ష పెడతారు వాళ్ళకు ఏమిటంటే 50 రూపాయలు ఎగ్జామినేషన్ ఫీజు క్రింద పెడతారు. ఈ వన్ ఇయర్ కోర్సును టూ సిమిస్టర్స్ క్రింద డివైడ్ చేసి రెండు పరీక్షలు పెట్టారు. ఫస్ట్ సిమిస్టర్ అని, సెకండ్ సిమిస్టర్ అని. అందుచేత ఒక సిమిస్టర్ అనస్థాడు ఒక దానిలో నాలుగు, పేపర్లు పెడతారు, రెండవ దానిలో నాల్గు పేపర్లు పెడతారు. అందుచేత స్టూడెంటు నేర్చుకోవలసిన సబ్జెక్ట్సు ఆ ఎనిమిదే, ఆన్సరు చేయవలసిన సబ్జెక్ట్సు ఆ ఎనిమిదే. అయితే ఒక వర్యాయం సంవత్సరం ఆఖరున నాల్గు,

సబ్జెక్ట్స్ చూప్పున పరీక్ష చేస్తారు. నాల్గు, నాల్గు చేసే పద్ధతి పెట్టిన తర్వాత యీ సిమిస్టర్స్‌కు సంవత్సరానికి సమానం అని లెక్క-కట్టి ఒక్కొక్క సిమిస్టర్‌కు 50 రూపాయలని వేశారు. అంటే ఎమ్. టెక్ వాళ్ళకు 50 రూపాయలు పరీక్షలకు అయితే వీళ్ళకు నూరు రూపాయలు. సిండికేటు చేసిన దానిని ఇది వ్యతిరేకం అంటే ఇది సరైనదే పొమ్మంటారు. ఇది సరైనదికాదు తగ్గించాలని పెడితే ఓటుకు పెడితే మిగిలిన ప్రొఫెసర్స్ చేతులెత్తారు. మేము ఒక మున్గురం మాత్రం ఇది సరైనది కాదని ఓటు చేశాము. దీనిని గురించి కొందరు కన్‌వినర్స్ అయి వుండవచ్చు. కాని నాకు కనపడినది ఏమంటే కన్‌వినర్స్ అయి చేతులెత్తడానికి నాకేమీ కనపడలేదు. రెండవది వాళ్ళకు స్పెషల్ ఫీజు పెట్టారు, ఎమ్. ఇన్‌స్ట్రూమెంట్స్‌కు. గేమ్స్ ఫీ, లేబరేటరీ ఫీ, రీడింగురూం ఫీ, సైన్స్ ఫీ అని చెప్పి వాళ్ళు చెప్పినది ఏమిటంటే మిగిలిన కొల్లిక్ల్ కోర్సెస్‌లో వాళ్ళకు ఏవీ స్పెషల్ ఫీజ్ లున్నాయో అవే వీళ్ళకూ వర్తింపచేయాలి. కాని రెండు రెట్లు వర్తింపచేశారు. ఇది ఎక్కడి న్యాయమయ్యా ?

కొంపరరీ చైర్‌మన్ :— సెనేటర్సు కాండక్టు గురించి మాత్రం చెప్పవద్దు. సెనేటర్సు యీ విధంగా ప్రవర్తిస్తున్నారని చెప్పి ఆ యింప్యుటేషన్ చేయవద్దని వారిప్రార్థన.

శ్రీ పి. సుందరయ్య:— వైస్ ఛాన్స్‌లర్స్‌ను చేసినపుడు సెనేటర్సును ఎందుకు చేయకూడదు ?

Temporary Chairman :— There should be no imputation.

శ్రీ పి. సుందరయ్య:— సరే అనుకోండి. అక్కడ ఏదో సమస్య వస్తూ వున్నది. వచ్చిన చిక్కు అది.

Temporary Chairman:— That is different; Administration is different

కొంపొరరీ చైర్మన్ :—వారు చేతులు ఎత్తారు అని యీ రకమైనటువంటి

శ్రీ పి. సుందరయ్య .—వాస్తవం అది. ఫేఫొట్టఅరడి అది.

Mr Temporary Chairman :— That is conduct and there should be no imuptations.

Sri S. Sundarayya :—I am only giving the fact. All the senators, except we, raise the hand.

నేను అంతకన్నా ఏమీ చెప్పదలచుకోలేదు. నేను చెప్పేది అక్కడ వున్నవాళ్ళ గురించి, లేనివాళ్ళ గురించి కాదు. నేనడిగేది ఏమిటన్నట్లయితే నిజమేనా, డిఫరెన్సి యేషన్ ఉన్నదా అని. ఉన్నది. ఐతే ఎందుకు చేస్తున్నారు? సమాధానంలేదు. కాని మళ్లీ దానిని దీనిని సమానం చేయమని ఓటుకు పెడితే ముగ్గురుతప్ప మిగిలిన వాళ్ళంతా దానికి ఓటు చేశారు. ఇదీ జరిగింది. ఇంక స్టూడెంట్సు సమస్యలు వచ్చి నప్పుడు, యీ బి. ఏ. ఫస్టు ఇయర్, సెకండు ఇయర్ వచ్చినప్పుడు ఎకడమిక్‌గా ఏమి టంటే, పనికి రాదు. వాళ్ళు తప్పకుండా పెట్టిన పరీక్షలు పాసైతేగాని వాళ్ళు ముందుకు రారు అందుచేత పాస్ కావలసినదే డిసెక్షన్సు జరుగవలసిందే అన్నారు. సరే ఇక ఎకడమిక్ కాన్సిల్‌కు మాకు చెబ్బలాటలు ఉన్నాయనుకోండి. ఆ విషయం వేరే సంగతి. ఏ రీతిగా జరుగుతోంది. ఇక ఆఖరుకు చెండర్సుకు వస్తే యిట్టము వచ్చిన వాళ్ళకు హాస్టలులో యీ భోజనం వగైరాలకు చెండర్సు పిలవమంటే పిలుస్తామంటారు గాని పిలవరు. అక్కడ హాస్టల్సులో పనిచేసే వాళ్ళకు జీతాలుకొంచెం ఎక్కువ యివ్వమంటే లేదు, యూనివర్శిటీ ఎంప్లాయీస్ యూనియన్‌ను గుర్తించ మంటే ఇది ట్రేడ్ యూనియన్ కాదు, ఇది యూనివర్శిటీ ఇక్కడ గుర్తించే సమస్య ఏదీ లేదు అంటారు. ఇక అక్కడ వార్డెన్సును ఏర్పాటు చేస్తారు ప్రొఫెసర్సును. స్టూడెంట్సు అంతా వచ్చి చెప్పేకొద్దీ ఏమిటంటే ఆయా యీ ప్రొఫెసర్సు ఏమిచేసినా యీ లెక్చరర్స్ ఏమి చేసినా మేము నోరెత్తేదానికి వీలులేదు. మేము ఏమన్నా నోరెత్తితే రేపు పరీక్షలలో ఏమి చేస్తారో అని చెప్పేసి మేము నోరు మూసుకొను జాగ్రత్తగా ఉండవలసి ఉంటుందని చెబితే దానికి సమాధానం ఏమి యిచ్చారు. వార్డెన్సు ప్రొఫెసర్సో, లెక్చరర్సో అయినట్లయితే స్టూడెంట్సుగుంచి శ్రద్ధ తీసుకుంటారు. స్టూడెంట్సుకును యీ లెక్చరర్స్‌కును అవినాభావ సంబంధం ఉంటుంది కాబట్టి స్వేచ్ఛగా తమ కష్ట సుఖాలు యీ ప్రొఫెసర్సుతో, లెక్చరర్సుతో చెబుతారు; అని చెప్పేసి అందుచేత ఇది పెట్టామని చెబుతారు. మంచి ఉద్దేశమే కావచ్చు కాని జరిగేదిమాత్రం దానికి విరుద్ధంగా ఉంటుంది. అందుచేత ఏమిటంటే ఇలాంటివి అనేకము ఉన్నాయి. నేను యింకా ఈ రకంగా ఎన్నెన్నో చెప్పగలను అనుకోండి. ఈ రోజు ఆంధ్ర యూనివర్శిటీ యాక్టు మార్పుచేయాలన్నా సెనేటుకు ఎక్కువ అధికారాలు యివ్వాలనా, సెనేటు కాంపోజిషను మార్చాలన్నా సిండికేటు ఏ అధికారాలు ఉండాలి అనే విషయాలను గురించి యీరోజు చెప్పదలచుకోలేదు. యీ రోజు ఉన్నవి సక్రమంగా వినియోగించుకుంటే అవి ఉప

యోగం చేసుకోవచ్చు. ఉపయోగించుకోలేకపోతే ఇక ఏ చట్టం చేసినా యీగతే దానికి వదుతుంది. ఇది ఉన్నటువంటి పరిస్థితి. ఏమి చేయాలని మేము మంత్రిగారిని అడుగుతున్నాము. అటానమీ ఆఫ్ యూనివర్సిటీ, అటానమీ ఆఫ్ ఎకడమిక్ కోర్సెస్ అని చెప్పేసి వాళ్ళ యిష్టము వచ్చినది చేస్తున్నా సెనేటులో అడిగినా లేదు శాసన సభలో అడిగినా లేదు మరి అటానమీ కాబట్టి మనము యూనివర్సిటీమీద దాడి చేస్తే మంచిది కాదని యిక్కడ ఒప్పుకోము అంటే ఏమి చేయాలి. ఈ జరుగుతున్నటు వంటి అవకతవకలకు ఏమి చేయాలో తమను కోరుతున్నాను. అందుచేత ఏమిటన్నట్ల యితే నాకు తోచినది ఏమిటంటే యీ సమాజంలో యింతకన్నా మనము చేయగలిగింది ఏమీలేదు రోజూ ఎక్కడవీలుదొరికితే అక్కడ శాసనసభవేదికలో, బహిరంగ వేదికలో సెనేటునివేదికలో ఎక్కడ వీలుదొరికితే అక్కడ యీజరుగుతున్న అన్యాయాలనుగురించి చేసి నిబ్బరంగా కేకలెయ్. కొంత కాలానికి ఆ కేకలు వినిపించేకొని ప్రజలంతా కూడా లేచి యీ పద్ధతి పోవాలంటే పోతుంది తప్పితే యింకొక మార్గం ఏమీ కూడ కనపడదు. అది ఉన్న పరిస్థితి, అక్కడ జరుగుతున్నది. అంతే కాదు అసలు యీ సిండికేటులో ఫైనాన్స్ సెక్రటరీ, ఎడ్యుకేషన్ సెక్రటరీ, డి. పి. ఐ. గారిని ఇట్లాగ కొంత మంది ఆఫీసర్సును స్థానిక కలెక్టరును సిండికేటులో మెంబర్సును చేశారు. వాళ్లు తమ ఆఫీషియల్ డ్యూటీస్‌ను చేసి సిండికేటులో తమ పాత్ర నిర్వహించి ఆ యూనివర్సిటీ నడిపేదానికి శ్రద్ధ తీసుకుంటారా అంటే లేదు. ఆఫీషియల్ అక్కడ ఉండడం నిరుపయోగం అని చెప్పినా దృఢమైన అభిప్రాయం. పైగా దానిలో సభ్యులు కాకపోతే కొన్ని విషయాలలోనైనా జోక్యం కలుగజేసుకొనే దానికి నాము మాత్రం సభ్యులు వాళ్లకు తీరికలేదు. హాజరు ఆయ్యేదానికి. ఏమి జరుగుతుందో తెలియదు. చేసిన తరువాత, ఈ Syndicate సభ్యులుగా దానికంతా బాధ్యులు వాళ్ళేనని చెప్పేదానికి ప్రయత్నం చేస్తే చేయవచ్చు. అందుచేత వెను వెంటనే పని చేసినా, చేయక పోయినా ఇతరులమీద కేకలు వేసినా, ఈ ఉద్యోగస్తులను నమ్మేదానికన్నాకూడా ఆ Syndicateనుంచి Senate నుంచి తీసి పారేయమనండి. ఎందుకంటే వాళ్ళు పనిచేయరు. వాళ్ళకు time లేదు. ఆ పరిస్థితులలో వాళ్ళు అక్కడ ఉండి అక్కడ జరిగిన నాటన్నిటికి, తమ ముద్ర వేసుకొని కూర్చుంటే మాత్రము ఉపయోగము లేదు. ఈ రోజు దాదాపు అది జరుగుతూ ఉన్నది. అసలు విద్యార్థులు examination విషయంలో, చదువు చెప్పే పద్ధతిలో, వాటన్నిటిని గురించి చాలా ఉన్నది. అవన్నీకూడ ఈ రోజు శాసనసభమీద వివరంగా చెప్పదలచుకోలేదు. ఎందుకంటే అవన్నిచాలా లోతుకు పోయే విషయాలు. అవన్నీకూడా అక్కడ Vice-Chancellorదృష్టికిగాని, లేకపోతే Regis-

trar దృష్టికిగాని, మంత్రుల దృష్టికిగాని తీసుకరాకుండా ఏదోమొదటి పర్యాయము దొరికిందేసందు అని బట్ట బయలు చేయడంకాదు. వాళ్ళను బట్టబయలుచేస్తే వచ్చినఉప యోగం ఏమిటి? ఇవన్నీజరగకుండా, మన విశ్వవిద్యాలయాలు కొంచెం ఖచ్చితంగా నడపాలనే ఉద్దేశ్యంతో చూస్తే, వాళ్లు దానికి ప్రతిబంధంగాఉన్నారు. ఈవిధగా30 ఏళ్ళనుంచి వస్తూఉన్నదని చెప్పవచ్చు. 30 ఏళ్ళు కాదు 300 ఏళ్ళనుంచికూడా ఉండ వచ్చు. కాని ఆపాత పద్ధతిలోనే ఈరోజుకూడావాటినినడపాలంటే మాత్రం University autonomous అని పేరు పెట్టుకొన్నా academic freedom అని పేరు పెట్టుకొన్నా, British వాళ్ల కాలంలో, వాళ్ళకు వ్యతిరేకంగా అటువంటి freedom of autonomy తప్ప జాతీయ ప్రభుత్వానికి ప్రజలచేత ఎన్నుకొన్న ప్రభుత్వానికి, మీరు బోక్యం చేసుకొనేదానికి వీలులేదు. మా ఇష్టం వచ్చినట్లు చేస్తామని, విద్యా విషయాలు మాకే తెలుసు అంటే మాత్రం, ఆ విధానం సరి అయినది కాదు. ఆ యా subjectsలో వాళ్ళు proficient కావచ్చు. Professors కావచ్చు. నేను దేంట్లోను profecient కాదు. నేను pass అయింది Metriculation మాత్రమే. Academic qualificationగురించి కాదు. నేను చెప్పేది. కాని వాళ్ళు చేసే పనులు ఈ రకంగా జరుగుచున్నప్పుడు, ఇదేదో మేము విద్యావేత్తలంతా కలిసి ఆలోచిస్తాము. మీకేమీ తెలియదు అన్నట్లయితే, ఈరోజు గోవిందరాజులు నాయుడుగారు చెప్పారు. కాసన సభ్యులు యీ విద్యా విషయంలో బోక్యము చేసుకోకుండా ఎంతో దూరము ఉంటే, అంత విద్య బ్రతుకుతుంది, లేక పోతే విద్యా విధానము నాశనం అయిపోతుందని, అసలు, ఇలాంటి Vice-Chancellors, Professors ఉన్నంతకాలము అసలు విద్యా విషయాలు బాగుపడవు, students బాగుపడరు. నేను కొంత broadగా చెప్పాను. నేను చెప్పేది, ప్రతి ఒకదానికి నేను రుజువు చేసేదానికి సిద్ధముగా ఉన్నాను. మళ్ళీ అబ్జాన్ కమిటీ అంటే ఉపయోగం లేదు. ఎందుకంటె వాళ్లు వాటన్నింటిలో భాగస్వాములవు తారు. ఇప్పుడు వీదో రిపోర్టు వ్రాస్తామంటున్నారు. ఎవరికి వ్రాస్తారు. ఎప్పుడు వ్రాస్తారు. తెలియడం లేదు. అందుచేత మావ ఉన్న విషయాలు చెప్పడానికి మంత్రిగారితో కూర్చోమంటే కూర్చుంటాము. మాకు వచ్చిన facts చెబుతాము మా అవగాహన తప్పు అని చెప్పనివ్వండి. అంతేగాని, బుకాయించి అక్కడ మీరు supplementaries వేసేదానికి వీలులేదంటే, అక్కడ వేయకుండా ఉంటే ఉంటాముకాని, బయట ఊరికే ఉంటారా ? అప్పుడు మరల ప్రభుత్వము Defence of India Rules తీసుకువచ్చి, వీళ్లు బయట ఉంటే ఇబ్బందిగా ఉంటుందని

జైలులో వేసేదాకా, మమ్ములను ఆపడం ఎవరి తరమూ కాదు. మా మొరలను కట్టి పెట్టడం ఎవరి తరమూ కాదు. మా మొరలు ఆ విధంగా కట్టిపెట్టినప్పటికి విశ్వవిద్యాలయాలు బాగు పడతాయని నేను అనుకోను. మన శాసనసభ్యులు ఇట్టంవచ్చినట్లు గట్టిగా నోరుచేసుకొని మాట్లాడితే ఏమైనా బాగుంటుందిగాని ఎప్పటికై నాకూడా, లేకపోతే లేదు. ఇది చాలా serious విషయము అని చెప్పవలసి యున్నది. ఈ విషయాలన్నీ శాసనసభ వేదికమీద చెప్పవలసిన అవసరం ఉన్నదని చెప్పాను. మరొక పర్యాయము చెబుతున్నాను. ప్రతిదీ, ప్రతి ఘటనకూడా విచారించి దానిమీద నిలబడేదానికి తయారయ్యే, అక్కడ ప్రశ్న వేశారు. ఇక్కడ శాసనసభలో కూడా చెబుతున్నాను. అందుచేత ఈ విశ్వ విద్యాలయాలన్నీ మరమ్మతు చేసేదానికి నిజంగా ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబింపచేసేదానికోసం, ప్రభుత్వం Emergency Committees అంటే, అవి చాలా ఉన్నాయి. Enquiry Committeeలో కాదు చేయవలసింది. ఉన్న విషయంగురించి emergency పెట్టి, ఏ చర్య తీసుకోవాలని నిర్ణయించి, చర్య తీసుకొనడం తప్పితే, కాలయాపన చేస్తేమాత్రం రోజు రోజుకు వికృతరూపము దాలుస్తుంది. అందుచేత విద్యా విషయంలో మూలవిధానాలకు సంబంధించినవి, మన విశ్వ విద్యాలయాలు నడిచే పద్ధతి గురించి ప్రభుత్వము, శాసనసభ, ప్రజలు తీవ్రంగా ఆలోచించకపోతేమాత్రం, ఏదో ప్రణాళికలలో ఉంటున్నాము. మనదేశం ముందుకు పోతుంది అంటే, ఆ రీతిగా ముందుకు పోయేది కాదు. ఏదో ఇంగ్లీషు వాళ్ళక్రింద ఉన్నట్లు కొంతమంది తెలుగు, కొంతమంది ఇంగ్లీషులోను, కొంతమంది హిందీలోను పాండిత్యం సంపాదించుకొని ఇతరులకు లేనటువంటి పాండిత్యం ప్రదర్శించుకొని పరిపాలన చేస్తే చేయవచ్చు. Englishవాళ్ళు ఆరువేల మైళ్ళ దూరమునుంచి కొంతమంది ఉద్యోగస్థులను తయారుచేసుకొని 200 ఏళ్ళు పరిపాలన చేయగలిగినప్పుడు ఈ జాతీయ ప్రభుత్వము చేయలేదా అంటే చేయవచ్చు. కాని ఆ యుగం వేరు ఈ యుగం వేరు. అందుచేత అది మన దేశాన్ని అభివృద్ధిచేసే మార్గం కాదు. అందుచేత ఈ విద్యా విషయాలన్నిటినిగురించి జాగ్రత్తగా ప్రభుత్వము ఆలోచించి వెంటనే చర్యలు తీసుకొనవలెనని కోరుతూ నేను ముగిస్తున్నాను.

The House then adjourned till Half past Eight of the clock on Wednesday, the 18th March, 1964.

